





# C.C.E.

## నిరంతర సమగ్ర మూల్యాంకనం

విద్య మా హక్కు
సర్వ శిక్షా అభియాన్
అందరూ చదవాలి - అందరూ ఎదగాలి

రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.

రాజీవ్ విద్యా మిషన్,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.

## నచ్చని పరీక్ష

బాల్యంలో పరీక్ష అనే భూతం నన్ను పట్టింది. జీవితాంతం అది నన్ను వదలలేదు. ప్రస్తుతం కూడా అది నా వెనుకే వస్తోంది. నేడు ఎన్నో పరీక్షలు దాటి పరీక్షల నుంచి విముక్తి చెందాను. అయినా దాని భయం నుంచి మాత్రం ఎన్నటికీ విముక్తి చెందలేను. పరీక్ష పేరు వినగానే శరీరంలో వణకు పుడుతుంది. శరీరం అంతగా ముద్దగా తడవకపోయినా చమటలు మాత్రం తప్పకుండా పడతాయి. మనసంతా వికలమైపోతుంది. ఇప్పుడు కూడా అకస్మాత్తుగా పరీక్షల కలలు వస్తాయి. నేను ఏదో పరీక్ష రాస్తున్నట్లు అనిపిస్తుంది. పరీక్షా హాలులో నన్ను తదేకంగా గుడ్లురిమి చూసే పరీక్షాధికారి కనబడతాడు. నేను వెంటనే భయపడిపోతాను. గుండె దడ్ దడ్‌మని కొట్టుకుంటుంది. నేను ఉలిక్కిపడి నిద్రనుంచి లేచి కేకలు పెట్టినట్లు తోస్తుంది. ఇంత వయస్సు వచ్చినా కూడా నాకు పరీక్ష అంటే భయం పోలేదు.

స్పృహలోకి వచ్చిన తర్వాత నేను అనుకుంటాను – 'నిజంగానే పరీక్ష ఒక భయంకర విషయం. ఎన్నో సంవత్సరాలు గడిచిపోయినా దాని దుష్ప్రభావం నాపైన ఉంది. 'నాకు ఇప్పటికీ గుర్తు, మేము పరీక్ష రాయడానికి వెళ్ళేటప్పుడు దారిలో ఉన్న ప్రతి దేవాలయానికి వెళ్ళి ప్రార్థించేవారం. 'ఓ భగవంతుడా! నన్ను ఎలాగైనా ఈ పరీక్ష నుంచి గట్టెకించు. నీకు కొబ్బరి కాయలు కొడతాను'. పరీక్ష అనేది మా చేత దేవుళ్ళకు కూడా లంచం ఇప్పిస్తుంది. వారికి ముఖ స్తుతి చేయిస్తుంది.

'పరీక్ష పేరెత్తితే, ఇప్పుడు కూడా నాకు నిద్రలో పరీక్షలు దుస్వప్నాలుగా వస్తాయి. నా ఎదుట మేజాపై ప్రశ్నపత్రం ఉంచినట్టు, దానిని నేను త్వరత్వరగా చదువుతున్నట్టు కలవస్తోంది. ఆ ప్రశ్నపత్రం నాకు బొత్తిగా అర్థం కావడంలేదు. ఏమైపోతానో! పరీక్ష ప్యాసవుతానో లేదో! నా శరీరమంతా చెమటతో ముద్దయిపోయేది. ఫెయిల్ అయ్యానంటే ఒక సంవత్సర కాలం వ్యర్థమైపోతుంది కదా' అనుకోగానే పెద్ద కేక వేసి లేచి కూర్చొంటాను. లేచి నలువైపులా చూచిన తర్వాత ఇక ఏమీ ఫర్వాలేదు. అనిపిస్తుంది నాకు' అంటూ నా స్నేహితుడొకడు తరచుగా చెప్పేవాడు.

ప్రస్తుతం విద్యార్థులు పరీక్షా భయం నుంచి చాలా వరకు విముక్తులయ్యారని నిన్నటి వరకు నేను భావించాను. మా తరంలాగా అంతగా ఈనాటి విద్యార్థులు భయపడడం లేదని అనుకున్నాను. కానీ ఈనాడు కూడా విద్యార్థులకు ఆనాటి లాగానే పరీక్షలంటే మహా భయంగానే ఉంది.

నా మిత్రుడి తమ్ముడు ఎందుకు స్కూలు మానుకోవాలి? నేటికి కూడా పరీక్షలు, పరీక్షాధికారుల ప్రాబల్యమే ఉంది. ఇది కొనసాగినంత కాలం పరీక్షలంటే భయం కూడా అలాగే ఉంటుంది. అయితే అందరూ పరీక్షలకు ప్రాధాన్యతనివ్వకుండా, జ్ఞానార్జనకు ప్రాధాన్యతనిచ్చే కాలం వస్తే, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందరూ సమైక్యంగా భయంకరమైన పరీక్షల వ్యవస్థకు వ్యతిరేకంగా సంఘర్షిస్తే ఒక నాటికి ఈ పరీక్షా భూతం అదృశ్యమవుతుందేమో!

**– గిజుభాయి**

## పిల్లల అభివృద్ధి – మన బాధ్యత

పిల్లల చదువులు వెనకబడడానికి ముఖ్యకారణం భాషా సామర్థ్యాలు లేకపోవడం మరియు గణితంలో చతుర్విధ ప్రక్రియలు చేయలేకపోవడం. అనగా ధారాళంగా చదవడం, చదివింది అర్థంచేసుకొని, తన భావనలు సొంత మాటలలో రాయడం, గణితంలో కనీస సామర్థ్యాలు అనగా కూడిక, తీసివేత గుణకార, భాగహారం (రాత లెక్కలు) చేయలేకపోవడం. ఏ సబ్జెక్టు చదవాలన్నా కూడా భాషాసామర్థ్యాలు అవసరం. ఈ సామర్థ్యాలు రెండూ కూడా 3వ తరగతిలోనే పిల్లలందరకు రావాలి. ఇవి వస్తేనే మూడు నుండి పై తరగతుల్లో పిల్లలు స్వయంగా చదువుకుంటారు. అర్థంచేసుకుంటారు. సొంత మాటలలో తాము అవగాహన చేసుకున్నది రాస్తారు. కాని ప్రస్తుతం ఈ సామర్థ్యాలు లేకున్నాకూడా ఉపాధ్యాయులు వీటిపైన శ్రద్ధ పెట్టకుండా syllabus పూర్తికానిస్తున్నారు. ఒక పాఠానికి నిర్దేశించిన సామర్థ్యాలు వచ్చినా, రాకున్నా తదుపరి పాఠాలకు వెళుతున్నారు. ఇక్కడ ఎక్కువ శాతం ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు పాఠాలు పూర్తయ్యాయా అనే లక్ష్యమే కానీ, పిల్లలు నేర్చుకుంటున్నారా లేదా అనేది లక్ష్యంగా ఉండడంలేదు. పిల్లలు నేర్చుకునేదే లక్ష్యమైనప్పుడు, ఆ ఉపాధ్యాయులు, కనీస భాష & గణిత సామర్థ్యాలు లేని పిల్లలకు పాఠశాల ఆరంభ సమయంలో రెండు మూడు నెలలు కృషిచేసి తగిన బోధనా పద్ధతులు మరియు సామాగ్రి ఎంచుకొని పిల్లలు ఈ కనీస సామర్థ్యాలు సాధించేలా చూస్తారు. ఇవి వచ్చిన తరువాతనే పాఠాలు మొదలుపెడతారు. ఇలా చేస్తే విద్యార్థి అభ్యసనంలో, తరగతి గదిలో జరిగే చర్చలలో పాల్గొనడంద్వారా స్వయంగా చదువుకుంటాడు. దీనివల్ల నేను నేర్చుకుంటున్నాననే ఆనందం, మరింతగా కృషిచేయడానికి చదవడం, రాయడం వంటివి అలవాటుగామారి ఆలోచనాపరునిగా, స్వయం ప్రేరణతో పిల్లలు ముందుకుపోతారు.

దీనికోసం పాఠశాల ఆరంభ సమయంలోనే ఈ వ్యూహాలపై, కార్యాచరణపై ప్రధానోపాధ్యాయులు మరియు అందరు ఉపాధ్యాయులు సమిష్టిగా చర్చించుకొనాలి. ఒక లక్ష్యాన్ని పెట్టుకొని ఏవైతే సాధించాల్సి ఉన్నవో వాటిపై ఒక ఎరుకతో, విద్యార్థులకు కూడా వారు సాధించాల్సిన వాటిపై ఒక అవగాహన కల్పించి, చిత్తశుద్ధిగా కృషిచెయ్యాలి. ఇది అందరి ఉపాధ్యాయుల బాధ్యత. లక్ష్యం లేని ఏ పనిలో కూడా ఒక సవాలు ఉండదు. లక్ష్యం, సవాలు, కృషి, సాధన ప్రతి ఒక్కరికి సంతృప్తిని, ఆనందాన్ని ఇస్తాయి. గౌరవాన్ని పెంచుతాయి. పనిపట్ల నిబద్ధత లోపించినప్పుడు పిల్లలకు కనీస సామార్థ్యాలైన చదవడం, రాయడం రాకపోవడానికి తల్లిదండ్రులేకారణమని వారు పట్టించుకోకపోవడం, ఇంటిలో ఒకటి రెండు గంటలు చదివించకపోవడం అని చాలా మంది ఉపాధ్యాయుల ప్రగాఢ విశ్వాసం. ఇంకొందరు ఇంకా ముందుకు వెళ్ళి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు ట్యూషన్ సౌకర్యం లేదని, దాన్ని పెట్టించాలని అంటున్నారు. పిల్లలు ఎలా నేర్చుకుంటారు? ఉపాధ్యాయుని వృత్తిపరమైన తయారీ, తరగతి గదిలో పిల్లల భాగస్వామ్యం, ఎవరికి ఎలా సహాయం చేయాలనే ఆలోచన లేకపోవడమే ఈ నమ్మకాలకు కారణం.

ప్రస్తుత పాఠ్యప్రణాళిక, పాఠ్యపుస్తకాలలోని విషయాలను గమనిస్తే ప్రాథమిక పాఠశాలలో పిల్లలు తరగతికి చెందిన సామర్థ్యాలు సాధించడానికి బడి సమయం (school time) చాలు. ఇంటి దగ్గర చదివించడం, ట్యూషన్‌లు పెట్టించడం అవసరం లేదు. పిల్లల చదువు బాధ్యత పూర్తిగా ఉపాధ్యాయులు స్వీకరించాలి. బడి నుంచి ఇంటికి వెళ్ళిన తరువాత, సాయంకాలం పిల్లలు ఆటలు, క్రీడలతో గడపాలి. శారీరకంగా, చురుకుగా ఉండి తోటి పిల్లలతో బయట ఆడుకోవాలి. మాట్లాడుకోవాలి. ఈ కార్యక్రమాలు వారి శారీరక, సామాజిక, మానసిక పెరుగుదలకు అతి ముఖ్యమైనవి. పిల్లలు స్నేహితులతో గడపాలి. అంతేగాని ఉదయం 9 నుండి సాయంత్రం 4 వరకు పాఠశాలలో అదే రకంగా కూర్చొని, అలిపిసోయి మరలా ఇంటికి వచ్చిన తరువాత 5 నుండి 8 వరకు ట్యూషన్‌ల పేరుతో / చదువు పేరుతో పిల్లలను క్రియారహితంగా చేస్తున్నారు. పిల్లలు విసుగుతో (Bored), అసహనంగా, అచేతనంగా తయారవుతున్నారు. సాయంకాలం అనేది **"పిల్లల సమయం". ఆటలు, పాటలు, స్నేహితులతో గడిపే సమయం. అది వారి హక్కు మరియు వారి అభివృద్ధికి అవసరం కూడా.**

# రూపొందించినవారు.....

**శ్రీ సువర్ణ వినాయక్,** కోఆర్డినేటర్, పాఠ్యపుస్తక విభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాదు

**శ్రీ కె.రాజేందర్ రెడ్డి,** కోఆర్డినేటర్, పాఠ్యపుస్తక విభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాదు

**డా॥ టి.వి.ఎస్. రమేష్,** కోఆర్డినేటర్, పాఠ్యపుస్తక విభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాదు

**డా॥ పి. జానీ రెడ్డి,** కోఆర్డినేటర్, పాఠ్యపుస్తక విభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాదు

**శ్రీ యం. పాపయ్య,** ఉపన్యాసకులు, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాదు

**శ్రీమతి కె.ఆర్.టి.ఎల్. జ్యోతిర్మయి,** ఉపన్యాసకురాలు, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాదు

**శ్రీమతి యు. బుగ్గమ్మ,** ఉపాధ్యాయురాలు, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాదు

## ఎడిటింగ్ - సమన్వయం

**డా॥ ఎన్. ఉపేందర్ రెడ్డి,** ప్రొఫెసర్, విద్యాప్రణాళిక మరియు పాఠ్యపుస్తక విభాగం,

ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాదు

## సలహాదారులు

**శ్రీ జి. గోపాల్ రెడ్డి,** సంచాలకులు, ఎస్.సి.ఇ.ఆర్.టి.,

ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు

## ప్రధాన సలహాదారులు

**శ్రీమతి వి. ఉషారాణి, ఐ.ఎ.ఎస్,**

రాష్ట్ర పథక సంచాలకులు, రాజీవ్ విద్యా మిషన్,

ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు

**కరదీపిక గురించి....**

బాలలందరూ సర్వతోముఖాభివృద్ధి సాధించేలా చేయడమే పాఠశాల విద్యాశాఖ లక్ష్యం. ఇందుకనుగుణంగా విద్యా లక్ష్యాలు, విద్యా ప్రణాళికలు, పాఠ్య ప్రణాళికలు, పాఠ్యపుస్తకాలు, మూల్యాంకన విధానాలు ఉంటాయి. పిల్లల సర్వతోముఖాభివృద్ధి జరుగుతున్నదా? ఏ మేరకు జరిగింది? ఎక్కడ లోపముంది? ఏం చర్యలు చేపట్టాలని నిర్ణయించేది మూల్యాంకన విధానాలు. అయితే ఈ విధంగా వ్యవస్థ కొనసాగుతున్నదా? అనేది ఆలోచించాల్సిన అంశం.

పాఠశాలల్లో బాలల సర్వతోముఖాభివృద్ధికి బదులు మార్కులు, పరీక్షలకు పాఠశాల విద్యా వ్యవస్థ పరిమితమైన పరిస్థితులు నెలకొన్నవా? పరీక్షలకు సంబంధించిన అంశాలకే ప్రాధాన్యత, వాటిని అభ్యాసం చేయించడానికే పాఠశాల సమయాన్ని వెచ్చిస్తున్నారు. ఈ క్రమంలో పాఠశాలలు విద్యా లక్ష్యాల సాధనకు కృషి చేయడానికి బదులు శిక్షణ కేంద్రాలు (coaching centres) గా మారుతున్నాయి. విద్య వ్యాపారమయమౌతున్నది. ఆటలు, నైతిక విలువలు, పని అనుభవం, కళలు వంటి వాటికి పీరియడ్లు ఉన్నా వాటిని పట్టించుకోవడం లేదు. వీటికి పరీక్షలు ఉండవు కాబట్టి వీటికి కేటాయించాల్సిన పీరియడ్లను కూడా ఇతర సబ్జక్టుల బోధనకు వినియోగిస్తున్నారు. వీటి వల్ల పిల్లలు కేవలం పాఠ్య విషయానికే పరిమితమై సమగ్ర వికాసం నుండి దూరమవుతున్నారు. పిల్లలు తమ తోటివారితో ముచ్చటించడం, చర్చించడం, ఆడుకోవడం వంటి వాటిలో ఆనందంగా తమ బాల్యాన్ని అనుభవించడానికి బదులు తమ తోటి విద్యార్థులను మార్కులు/ ర్యాంకుల కోసం పోటీదారునిగా చూస్తున్నాడు. ఇలాంటి పరిస్థితులు పిల్లలను బాల్యం నుండి దూరం చేయడంతోపాటు, వారిలో అసహనాన్ని, ఆత్మన్యూనతను పెంచి ఆత్మ విశ్వాసాన్ని, సమస్యా పరిష్కార శక్తిని, విచక్షణాశక్తిని కోల్పోయేలా చేస్తున్నాయి.

ఇలాంటి అపసవ్య విధానాల గురించి 2003లో యశ్‌పాల్ కమిటీ తీవ్రంగా విమర్శిస్తూ 'భారం లేని విద్య' ఆవశ్యకతను గురించి భారత ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. దీని ఆధారంగా జాతీయ విద్యా ప్రణాళిక చట్రం,2005 అమలులోకి వచ్చింది. పిల్లలు ఆనందంగా, అర్థవంతంగా నేర్చుకోవడానికి పరీక్షల విధానాలను సంస్కరించాలని NCF-2005 పేర్కొన్నది. వీటి అమలును చట్టబద్ధం చేస్తూ పిల్లలందరూ న్యాయమైన విద్యను సాధించడానికి తమ బాల్యాన్ని పాఠశాల విద్య ద్వారా అర్థవంతంగా, ఆనందంగా గడపడానికి, బాలల హక్కులను పరిరక్షించడానికి నిర్బంధ ఉచిత విద్యాహక్కు చట్టం–2009 (ఆర్.టి.ఇ–2009) వచ్చింది. ఆర్.టి.ఇ–2009 బాలల సర్వతోముఖాభివృద్ధి జరగాలని, ఇందుకనుగుణంగా విద్యా ప్రణాళికలు, పాఠ్య ప్రణాళికలు, పాఠ్యపుస్తకాలు, మూల్యాంకన విధానాలు ఉండాలని పేర్కొన్నది. ఇందుకోసం ఇప్పటికే మన రాష్ట్రంలో రాష్ట్ర విద్యా ప్రణాళిక పరిధి పత్రం–2011 రూపొందించారు. దీని ఆధారంగా పాఠ్య ప్రణాళికలు, నూతన పాఠ్యపుస్తకాలు రూపొందించబడి అమలులోకి వచ్చాయి.

RTE-2009 చట్టం ప్రకారం మన రాష్ట్రంలో నిరంతర సమగ్ర మూల్యాంకనం బాలల సర్వతోముఖాభివృద్ధి సాధన దిశగా పూర్తి స్థాయిలో అమలులోకి రావలసి ఉంది. ఎందుకంటే ఇప్పటి వరకు మూల్యాంకనం కేవలం పాఠ్య విషయాలకే పరిమితం కావడం, వీటిలో కూడా మౌఖిక, రాతపరీక్షల మీదనే ఆధారపడడం, పాఠ్య పుస్తకాలలోని విషయాలను జ్ఞాపకం ఉంచుకునే శక్తిని పరిశీలించడానికే మూల్యాంకన విధానాలు పరిమితమయ్యాయి.

2012–13 విద్యా సంవత్సరం నుండి మన రాష్ట్రంలో ఆర్.టి.ఇ–2009 చట్టం ప్రకారం మూల్యాంకన విధానాలతో మార్పుకు శ్రీకారం చుట్టి నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని అమలులోకి తెచ్చాం. ఇందుకోసం నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక (Formative, Summative) మూల్యాంకనాలను అమలుపర్చారు. అయితే క్షేత్ర స్థాయిలో వీటిని అమలు చేయడంలో

ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు గమనించడం జరిగింది. సామర్థ్యాల ఆధారంగా ప్రశ్నలు రూపొందించడంలో, వాటిని సరిదిద్దడంలో, గ్రేడింగ్ చేయడం వంటి అంశాలలో ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అట్లే ఆటలు, విలువలు, కళలు, పని అనుభవం వంటి అంశాలలో మూల్యాంకన విధానంపై కూడా అవగాహన కొరవడింది.

పైన తెలిపిన అంశాలను పరిగణనలోకి తీసుకొని సి.సి.ఇ. అమలు విధానాలను సమీక్షించడం జరిగింది. ఆచరణయోగ్యంగా అమలు చేయడానికి క్షేత్ర స్థాయికి వెళ్ళి ఉపాధ్యాయులతో చర్చించడం, రాష్ట్రస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడం, డైట్ ప్రిన్సిపల్స్, ఉపన్యాసకులు, విషయనిపుణులు, స్టేట్ రిసోర్స్ సభ్యులతో పలుమార్లు చర్చలు జరిపిన అనంతరం సి.సి.ఇ. అమలు విధానాలను పూర్తిగా సరళీకరించి, బాలల సర్వతోముఖాభివృద్ధిని మూల్యాంకనం చేసేలా విద్యా విధానాలను రూపొందించారు. ఇందుకోసం నిర్మాణాత్మక మూల్యాంకనాన్ని, బోధనాభ్యసన ప్రక్రియలతో అనుసంధానం చేసి పిల్లల భాగస్వామ్యం, ప్రతిస్పందనలను పరిశీలించడం, పిల్లలతో పాఠ్యపుస్తకంలోని అభ్యాసాలు/ ప్రశ్నలు సొంతంగా రాసేలా చేయడం (రాసిన అంశాలు) పిల్లలతో ప్రాజెక్టు పనులు చేయించడం, పిల్లలకు లఘుపరీక్ష నిర్వహించడం వంటి సాధనాల ద్వారా అమలు జరుపుతారు. అట్లే సంగ్రహణాత్మక మూల్యాంకనంలో రాతపరీక్షలోని ప్రశ్నల స్వభావాన్ని మార్చడంపై దృష్టి పెడతారు. పాఠ్యపుస్తకంలోని ప్రశ్నలనే ఉన్నది ఉన్నట్లు ఇవ్వకుండా పిల్లల్ని ఆలోచింపజేసేలా, అభిప్రాయాలు చెప్పేలా, విశ్లేషణాత్మకంగా, దైనందిన జీవితంలో అన్వయించే ప్రశ్నల ద్వారా రాతపరీక్ష నిర్వహించాల్సి ఉంటుంది. అట్లే పాఠ్య విషయాలతోపాటు (భాషలు, గణితం, సామాన్య, సాంఘిక), శారీరక ఆరోగ్య విద్య, కళలు-సాంస్కృతిక విద్య, పని విద్య-కంప్యూటర్ విద్య, విలువల విద్య-జీవన నైపుణ్యాలను కూడా పాఠ్య విషయాలుగానే పరిగణించి వీటిని కూడా మూల్యాంకనం చేయాల్సి ఉంటుంది. వీటికి కూడా సాధించాల్సిన సామర్థ్యాలను నిర్ధారించారు. ఇలా పాఠ్య, సహపాఠ్య విషయాలన్నింటిని మూల్యాంకనం చేయడం ద్వారా పిల్లల సమగ్ర అభివృద్ధికి ఎప్పటికప్పుడు తగు చర్యలు చేపట్టేలా నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని అమలుపరుస్తారని ఆశిస్తూ......

తేది: 09.08.2013
స్థలం: హైదరాబాదు.

**జి. గోపాల్ రెడ్డి**
సంచాలకులు,
రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ
ఆంధ్రప్రదేశ్

**పరీక్షా ఫలితాలు**

పరీక్షల ద్వారా విద్యార్థుల్లో గర్వం తలచూపుతుంది. మరి కొందరు విద్యార్థుల్లో నిరాశ చోటుచేసుకుంటుంది. పరీక్షలలో మంచి ఫలితాలు సాధించిన వారు వ్యర్థ గర్వంతో తిరుగుతారు. వెనుకబడ్డ వారు నిరాశా నిస్పృహలతో ఎక్కడో ఒక మూలలో ఒదిగివుండిపోతారు. కాలక్రమంలో బడి ఈ రెండు రకాల వారికి పరీక్షా ప్రతి కూలాలుగా తయారవుతాయి. వారి ఉన్నతికి అడ్డంకులవుతాయి. గర్వంతో మిడిసిపడేవారు, నిజమైన జ్ఞానాన్ని పొందలేకపోతారు. నిరుత్సాహంతో ఉండిపోయేవారు. జ్ఞానార్జనకు ప్రయత్నించకలేకపోతారు.

*– గిజుభాయి*

# సందేశం

మన రాష్ట్రంలో నిర్బంధ ఉచిత విద్యాహక్కు చట్టం-2009ను ఏప్రిల్ 2011 నుండి అమలుపరుస్తున్నాం. ఇందులో భాగంగా రాష్ట్ర విద్యా ప్రణాళిక పరిధి పత్రం-2011ను రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ రూపొందించింది. వీటి ప్రకారం మన రాష్ట్రంలో పరీక్షల విధానాలను సంస్కరించడానికి నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని 2012-13 విద్యా సంవత్సరం నుండి అమలుజరుపుతున్నాం. ఇందుకోసం గత విద్యా సంవత్సరం ఉపాధ్యాయులందరికి శిక్షణలు కూడా ఇచ్చారు. అయితే వీటిని అమలు చేయడంలో ప్రధానంగా నిర్మాణాత్మక మూల్యాంకన సాధనాల గురించి, గ్రేడింగ్ చేయడం గురించి ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కోవడం క్షేత్రస్థాయిలో పరిశీలించాం. కాబట్టి సి.సి.ఇ. ని మరింత సరళీకరించి ఉపాధ్యాయులందరూ అమలుపర్చేలా, బాలల సమగ్ర అభివృద్ధి కోసం సి.సి.ఇ. ని ఉపయోగించేలా చేయడానికి అనువైన విధి విధానాలను ఎస్.సి.ఇ.ఆర్.టి. రూపొందించింది. వీటి గురించి పూర్తి అవగాహనను ఉపాధ్యాయులకు కల్పించడానికి కరదీపికను రూపొందించడం అభినందనీయం.

నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని మన రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలలోని అన్ని పాఠశాలలు అమలుపర్చాలి. ఇందుకోసం పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడు, మండలానికి మండల విద్యాధికారి, డివిజన్ స్థాయిలో ఉప విద్యాధికారి, జిల్లా స్థాయిలో జిల్లా విద్యాధికారి బాధ్యత వహించాల్సి ఉంటుంది. అన్ని పాఠశాలల్లో నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక మూల్యాంకనాలు సక్రమంగా అమలు జరిగేలా సంబంధిత అధికారులు దృష్టిపెట్టాలి. నూతన పాఠ్య పుస్తకాలు కూడా సి.సి.ఇ. ని అమలుపర్చడానికి అనుగుణంగా ఉన్నాయి కాబట్టి వీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి. పిల్లలందరూ ఆలోచించి సొంతంగా రాసేలా చూడాలి. సంగ్రహణాత్మక మూల్యాంకనం కోసం రాత పరీక్ష ప్రశ్న పత్రాల్ని ఉపాధ్యాయులే తయారు చేయాలి. పాఠ్య పుస్తకంలోని ప్రశ్నలనే ఉన్నది ఉన్నట్లుగా ఇవ్వకుండా మార్చి ఇవ్వాలి. పిల్లల్లో అన్వయించే శక్తిని, విశ్లేషణా శక్తిని, ఆలోచనా శక్తిని పెంచేలా సామర్థ్యాల ఆధారంగా ప్రశ్నలు ఇవ్వాలి. నిర్మాణాత్మక మూల్యాంకనంలో పిల్లలు సొంతంగా రాసేలా ప్రోత్సహించి ప్రాజెక్టు పనులు చేయించడం, లఘు పరీక్షల ద్వారా పిల్లల సామర్థ్యాలను ఇనుమడింపజేయవచ్చు. పాఠం బోధించిన తరవాత అభ్యాసాలను గైడ్లు, స్టడీ మెటీరియల్స్‌లో చూసి రాయడాన్ని ప్రోత్సహిస్తే సంగ్రహణాత్మక మూల్యాంకనంలో పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఎన్ని పాఠాలు పూర్తయ్యాయి అనే అంశం కంటే, ఆ పాఠం ద్వారా ఆశించిన సామర్థ్యాలు సాధించబడ్డాయా? అని తెలుసుకొని సవరణ చర్యలు చేపట్టడం సత్ఫలితాలను ఇస్తుంది. సి.సి.ఇ. స్ఫూర్తి కూడా ఇదే.

కాబట్టి ఉపాధ్యాయులు సి.సి.ఇ. అమలును చట్టబద్ధమైన, నైతిక ధర్మంగా నిర్వర్తించాలి. ఉపాధ్యాయుల అవగాహన నిమిత్తం కరదీపికతోపాటు రాష్ట్ర స్థాయి నుండి నమూనా ప్రశ్న పత్రాలను కూడా అందిస్తారు. వీటిని పరీక్ష నిర్వహణ కోసం ఉపయోగించరాదు. వీటి ఆధారంగా సొంతంగా ఉపాధ్యాయులే ప్రశ్న పత్రాలను తయారు చేసుకోవాలి. నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని మరింత సమర్థంగా అమలు జరపడానికి విధి విధానాలను సరళీకరించి మార్గదర్శకాలను రూపొందించి, కరదీపికను సబ్జక్టుల వారీగా నమూనా ప్రశ్న పత్రాలు అందించడానికి కృషి చేసిన ఎస్.సి.ఇ.ఆర్.టి. విద్యా ప్రణాళిక విభాగ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు. రాజీవ్ విద్యా మిషన్ పెడగాజీ సభ్యులకు కూడా అభినందనలు. సి.సి.ఇ. అమలు ద్వారా ఉపాధ్యాయులందరూ బాలల అభివృద్ధికి బాటలు వేస్తారని ఆశిస్తున్నాం. సి.సి.ఇ. అమలులో మన రాష్ట్రాన్ని జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలుపుతారని కోరుతున్నాం.

సి.సి.ఇ. అంటే పరీక్షలు కాదు. సి.సి.ఇ. అంటే పిల్లలకు గ్రేడులు ఇవ్వడం కాదు. సి.సి.ఇ. అంటే ఒక ప్రక్రియ, విధానం. ఇది పిల్లల సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతుంది. పిల్లలు ఎలా నేర్చుకుంటున్నారు? ఎక్కడ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు? అని గుర్తించి ఉపాధ్యాయుడిని ఎప్పటికప్పుడు చైతన్యపరుస్తుంది. ఉపాధ్యాయులు తామేం చేయాలో దిశా నిర్దేశం చేస్తుంది. కాబట్టి పిల్లలు అభివృద్ధి చెందడం అంటే పాఠ్య, సహపాఠ్య విషయాలకు చెందిన సామర్థ్యాలను సాధించడం ప్రధాన లక్ష్యంగా అమలు జరగాలి.

ఈ అంశాలన్నింటి పైన ఉపాధ్యాయులందరికి అవగాహన కలిగించడానికి కరదీపికను రూపొందించారు. దీంట్లో భావనల అవగాహన, వేటిని మూల్యాంకనం చేయాలి? సామర్థ్యాలు ఏవి? నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక మూల్యాంకనాల సాధనాలు, రికార్డులు, రిజిష్టర్లు, నమూనా ప్రశ్నలు/ ప్రశ్న పత్రాల గురించి వివరాలు పొందుపర్చారు. సి.సి.ఇ. ని అమలు జరపడంలో ఈ కరదీపిక ఉపయోగపడుతుంది. సి.సి.ఇ. అమలును సమీక్షించి, సరళీకరించడానికి తోడ్పాటునందించిన 'సేవ్ ద చిల్డ్రన్ సంస్థ', హైదరాబాదు వారికి; రాజీవ్ విద్యా మిషన్ అధికారులకు ధన్యవాదాలు. సి.సి.ఇ. గురించి అదిలాబాదు, మహబూబ్‌నగర్, కర్నూలు జిల్లాలలోని ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి, చర్చించి ఎస్.సి.ఇ.ఆర్.టి. వారి సహకారంతో కార్యశాలల ద్వారా సహకారమందించిన డా॥ పి.అంజయ్య, సేవ్ ద చిల్డ్రన్ సంస్థ, ఆం.ప్ర. వారికి ప్రత్యేక కృతజ్ఞతలు. విధి విధానాలు నిర్ధారించి, కరదీపికను రూపొందించడంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విషయనిపుణులు, ఎస్.సి.ఇ.ఆర్.టి.లోని విద్యా ప్రణాళిక విభాగ సభ్యులకు అభినందనలు. ఈ కరదీపిక ఉపాధ్యాయులకు మార్గదర్శకంగా ఉపయోగపడి బాలల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతుందని ఆశిస్తున్నాం.

**శ్రీమతి వి. ఉషారాణి, ఐ.ఏ.ఎస్,**
రాష్ట్ర పథక సంచాలకులు,
రాజీవ్ విద్యా మిషన్, ఆం.ప్ర.

తేది: 09.08.2013
స్థలం: హైదరాబాదు.

'వికాసం' అనేది స్వయంగా ఆవిర్భవించేది. మానవుడు వికసించాలనే విషయంలో తన వికాసాన్ని ప్రధానంగా ఎంచుకుంటాడు. తానుగానే వికసించటానికి కార్యోన్ముఖుడవుతాడు. అయితే ఉపాధ్యాయునిలాంటి వారు వికాసానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించగలరు. ఇందుకొరకు పరిస్థితులు, సాధనాలను ఎన్నుకోవలసిన అవసరం ఉంటుంది. మనం పిల్లలకు నోటి మాటగా ఏమీ చెప్పకపోయినా వారి కొరకు మనం ఏర్పాటుచేసే వాతావరణమే వారికి దిశా నిర్దేశం చేస్తుంది. శిక్షణా సాధనాలలో సంగీతానికి సంబంధించిన వాయిద్యాలు పిల్లలను సంగీతం పట్ల సహజంగానే ప్రేరేపిస్తాయి. అలాగే పెద్దలు పిల్లల కొరకు మంచి వాతావరణం కలుగజేయగలిగితే ఏమీ చెప్పకపోయినా వారు విషయాలను గ్రహించేస్తూవుంటారు. అనగా బాలల వికాసానికి వాతావరణమే ముఖ్యమైనది. వారు అభివృద్ధి చెందాలనే తపనను వారిలో మనం కలిగిస్తే చాలు. బాలలను ప్రేరేపించే వాతావరణం, వారికి తోడ్పడే సాధనాలు – ఈ రెండూ కూడా వారిలో స్వయం స్ఫూర్తిని కలిగించటానికి దోహదం చేస్తాయి.

ఇంతకూ చెప్పవచ్చేది ఏమిటంటే 'వికాస నిర్ధారణ', 'వికాస లక్ష్యం' ఈ రెండూ తమ సంపూర్ణత్వాన్ని సాధించుకోవాలంటే వాటిలో విద్యా ఆదర్శం కూడా కలగలసి ఉండాలి. గిజూభాయి ఈ ఆదర్శాన్ని 'స్వతంత్రత' అంటారు. ఈ స్వతంత్రతను ఆయన ఎంతో విస్తారంగా చెబుతారు.

***– రోహిత్ ధన్‌కర్ , దిగంతర్, జైపూర్***

## విషయ సూచిక



| క్ర.సం. | అధ్యాయం | పేజీలు |
|---|---|---|
| 1 | నిరంతర సమగ్ర మూల్యాంకనం - ఆవశ్యకత - భావనల అవగాహన | 7 |
| 2 | విద్యాహక్కు చట్టం 2009, రాష్ట్ర విద్యా ప్రణాళిక పరిధి పత్రం-2011 | 18 |
| 3 | అభ్యసనం - మూల్యాంకనం | 19 |
| 4 | మూల్యాంకనం చేయవలసిన అంశాలు | 28 |
| 5 | మూల్యాంకన విధానాలు | 114 |
| 6 | మూల్యాంకన విధానాలు - సాధనాలు - వివరణ | 118 |
| 7 | బోధనాభ్యసన ప్రక్రియలు - సామర్థ్యాల సాధన | 125 |
| 8 | నిరంతర సమగ్ర మూల్యాంకనం - నిర్వహణ వివరాలు | 141 |
| 9 | సంగ్రహణాత్మక మూల్యాంకనం - నమూన ప్రశ్నపత్రాలు | 157 |
| 10 | నిరంతర సమగ్ర మూల్యాంకనం - ప్రగతి నమోదు | 201 |

# 1. నిరంతర సమగ్ర మూల్యాంకనం

## ఆవశ్యకత - భావనల అవగాహన

"భారతదేశం భవిష్యత్తు తరగతిగది నాలుగు గోడలమధ్య రూపుదిద్దుకుంటోంది" అని కొఠారి కమీషన్ దేశ ఉజ్వల భవిష్యత్తును కాంక్షిస్తూ పాఠశాల వ్యవస్థపై అచంచల విశ్వాసాన్ని వ్యక్తీకరించింది. విద్యద్వారా మాత్రమే ఆధునిక భారతాన్ని ఆవిష్కరించడం సాధ్యమవుతుందని రాజ్యాంగ నిర్మాతలు విద్యారంగానికి పెద్దపీట వేశారు. చదువును అందరికీ అందుబాటులోకి తీసుకురావడం కోసం వేల సంఖ్యలో పాఠశాలల స్థాపన, ఉపాధ్యాయ నియామకాలు జరుగుతూనే ఉన్నాయి. నిధులు, సామగ్రి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, వృత్యంతర శిక్షణలు పాఠశాలలను బలోపేతం చేస్తున్నాయి.

ఇది నాణేనికి ఒకవైపు మాత్రమే. మరోవైపు చదువులు తమ అర్థాన్ని, స్వభావాన్ని మార్చుకుంటున్నాయి. ఇది ఆందోళనకరమైన పరిస్థితులకు దారితీస్తోంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మొత్తం సమాజం చదువు అంటే మార్కులు, ర్యాంకులు మాత్రమే అని ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు. మార్కుల సాధనే ధ్యేయంగా పాఠశాలలు పనిచేస్తున్నాయి. ఎక్కువ మార్కులు సాధించిన పాఠశాలలను గొప్ప పాఠశాలలుగా, ఆ దిశలో పనిచేస్తున్న ఉపాధ్యాయులే మంచి ఉపాధ్యాయులని గుర్తిస్తున్నారు. ఈ ధోరణి అనారోగ్యకరమైన వాతావరణానికి తెరలేపింది. పిల్లలను నాలుగు గోడల మధ్య బందీలుగా చేసి వారి బాల్యాన్ని హరించివేసి మార్కులు సాధించే యంత్రాలుగా తయారుచేయడమే పాఠశాలల ప్రధాన ధ్యేయం అన్నట్లుగా మారిపోయింది. విద్యార్థులు గంటల తరబడి తరగతి గదిలో కూర్చొని చదివిందే పదేపదే చదివి, రాసి, బట్టీపట్టి పరీక్షలలో జవాబులు యథాతథంగా రాయడమే చదువులకు పరమార్థం అని అభ్యాసం చేయిస్తున్నారు. దీంతో పిల్లలు అలసిపోయి బోర్‌గా ఫీలయ్యి చదువంటే భయం, ఒత్తిడితో కూడినదిగా భావిస్తున్నారు.

ఇది పిల్లల శారీరక, మానసిక వికాసాలమీద తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నది. సాంఘికీకరణకు అవకాశంలేని, ఉద్వేగ నియంత్రణలేని వ్యక్తులుగా పాఠశాలల్లో ఎదుగుతున్న రేపటితరం తీవ్రమైన ఒత్తిడికి, వ్యాకులతకు గురౌతున్నారు. మూసపోసిన సాంప్రదాయక బోధనావిధానాలు, యాంత్రికమైన మూల్యాంకన పద్ధతులు పిల్లల్లో తీవ్రమైన ఆందోళనకు కారణమవుతున్నాయి. ఈ విషాదకర పరిణామాల నేపథ్యంలో పాఠశాలల్లో నేర్పుతున్న చదవులను జాతీయ విద్యా ప్రణాళికా చట్రం – 2005 నిశితంగా విమర్శించింది.

ప్రజాస్వామ్యంపేరిట పాఠశాలల్లో అమలవుతున్న విధానాలు పిల్లల ఆలోచనా శక్తిని అణచివేస్తున్నాయని, ధైర్యంగా ప్రశ్నించలేని, సృజనాత్మకంగా ప్రవర్తించలేని దుర్బలులుగా పిల్లలను మార్చివేస్తున్నాయని విమర్శించింది. ఏళ్ళతరబడి మార్పుకు నోచుకోని పాఠ్యపుస్తకాలు, బోధనా విధానాలు, పరీక్షాపద్ధతులు మొదలైనవన్నీ బట్టీపట్టడమే ఏకైక లక్ష్యంగా పాఠశాలలు పనిచేయడానికి కారణమవుతున్నాయని తీవ్రమైన అభ్యంతరాన్ని వ్యక్తంచేసింది. పిల్లల అవసరాలు, ఆకాంక్షలకు సంబంధంలేని పాఠ్యాంశాలు, నిజజీవిత అన్వయానికి నోచుకోని బోధనా పద్ధతులు, పిల్లలపై కలిగిస్తున్న ఒత్తిడి, భవిష్యత్తులో

సమాజంమీద తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుందని ఈ ధోరణిని తక్షణం సంస్కరించాల్సిన సమయం ఆసన్నమైందని హెచ్చరించింది. పట్టాలు పుచ్చుకోవడం తప్ప రోజు వారీ జీవితంలో ఎదురయ్యే అతి చిన్న సమస్యను కూడా పరిష్కరించుకోలేని వెన్నెముక లేని వ్యక్తులను తయారుచేసే విద్యాప్రణాళికలు, పాఠ్యప్రణాళికలు, పరీక్షా పద్ధతులు సమూలంగా సంస్కరించబడడం తక్షణ అవసరంగా పేర్కొంది. చదువు అంటే తరగతి గదిలో ఉపాధ్యాయుడు పాఠ్యపుస్తకం ఆధారంగా  వినిపించే సమాచారాన్ని మౌనంగా వినడం కాదని, విభిన్న కృత్యాలు/ ప్రత్యచర్యల్లో పాల్గొంటూ తమ అనుభవాలను జోడించుకుంటూ సొంతంగా జ్ఞానాన్ని నిర్మించుకోవడమని స్పష్టంగా సూచించింది. మూల్యాంకనం పేరిట నిర్వహించే పరీక్షలు పిల్లలు ఎంత ఎక్కువ సమాచారాన్ని గుర్తుపెట్టుకోగలుగుతున్నారనే అంశానికి ఎక్కువగా పరిమితమవుతున్నాయి, కానీ  పిల్లలు ఏ ఏ సామర్థ్యాలు ఎంతవరకు సాధించారో తెలుసుకోవడాన్ని అవసరమైన అంశంగా గుర్తించడం లేదు. ఈ పరిస్థితి పరీక్షలను నిర్వహించడం అత్యంత సంక్లిష్టమైన కార్యక్రమంగా మార్చివేసింది. మూల్యాంకనం ప్రధాన ఉద్దేశ్యం విద్యాలక్ష్యాల సాధనగా ఉండాలే తప్ప మార్కులు, ర్యాంకులు సాధించడం కాదని జాతీయ విద్యా ప్రణాళికా చట్రం–2005 స్పష్టం చేసింది.

విద్యా హక్కు చట్టం – 2009 కూడా పిల్లల శారీరక, మానసిక, సాంఘిక, ఉద్వేగ వికాసాలకు తోడ్పడేలా పాఠశాలల్లో అభ్యసన అనుభవాలు కల్పించాలని తరగతికి నిర్ధారించిన సామర్థ్యాలను సాధించడం అవసరమని ఇందుకు ప్రభుత్వాలు, ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని సూచించింది.  పిల్లలను మార్కులు, ర్యాంకుల పేరుతో ఒత్తిడికి గురిచేయకుండా భారంలేని విద్యను అందించాలని పిల్లల ప్రగతిని నిరంతరంగా, సమగ్రంగా మూల్యాంకనం చేయడం ద్వారా వారి సంపూర్ణ వికాసానికి కృషిచేయాలని నిర్దేశించింది.

### నిరంతర సమగ్ర మూల్యాంకనం (Coninuous Comprehensive Evaluation)

పిల్లలు సమగ్ర అభివృద్ధిని సాధించాలని ఇందుకోసం పాఠశాలలు బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆర్.టి.ఇ–2009 ద్వారా మనకు తెలుస్తుంది. పిల్లలు శారీరకంగా, మానసికంగా, నైతికంగా, భావోద్వేగపరంగా అభివృద్ధి చెందాలి. ఇందుకోసం పాఠ్య విషయాలతోపాటు పిల్లల ఆసక్తులు, విలువలు, వైఖరులు, ఆటలు, పాటలు మొదలగు వాటిలో కూడా పిల్లలు అభివృద్ధి చెందాలి.

### 'నిరంతరం' అనగా.... (What is coninuous?)

పాఠశాలలో నిర్వహించే మూల్యాంకనాన్ని, విస్తృత అర్థంలో పరిశీలించినపుడు పిల్లల పెరుగుదల వికాసాలకు ఖచ్చితమైన ప్రాధాన్యతనివ్వవలసి ఉంటుంది.

**'నిరంతరం' అంటే పిల్లల ప్రగతిని ఒక సంఘటనకో, సందర్భానికో పరిమితం చేయకుండా ఎల్లప్పుడూ పరిశీలించడం.** అనగా నిరంతరం పాఠశాలలోపల, వెలుపల పిల్లల శారీరక, మానసిక వికాసాలను తరచుగా ఒక క్రమపద్ధతిలో పరిశీలిస్తున్నామని పిల్లలకు తెలియకుండానే పరిశీలించాలి. అభ్యసన లోపాలను గుర్తించి సవరణాత్మక చర్యలు చేపట్టడం ద్వారా ఉపాధ్యాయుడు, విద్యార్థి ఇద్దరూ చదువు చెప్పడం, నేర్చుకోవడంపై  స్వీయ మూల్యాంకనం చేసుకోగలగాలి.

**'సమగ్రం' (comprehensive) అనగా.... పిల్లల సర్వతోముఖాభివృద్ధి. అంటే పిల్లల శారీరక, మానసిక, నైతిక, జ్ఞానాత్మక రంగాలలో అభివృద్ధి అని అర్థం.** ఇందుకోసం విద్యాప్రణాళికలో నిర్వచించిన పాఠ్య, పాఠ్యేతర అంశాలను విడివిడిగా చూడకుండా రెండింటికీ సమాన ప్రాధాన్యతను ఇవ్వడమే. అనగా భాష, గణితం, సైన్సు, సాంఘికం వంటి విషయాలతోపాటు కళలు, పని, విలువలు, ఆరోగ్యం, జీవన నైపుణ్యాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వడం. ఇది పిల్లల పెరుగుదల, వికాసాలను పాఠ్యాంశాల దృష్టితోనే కాకుండా వారి అభిరుచులు, వైఖరులు, సామర్థ్యాలను కూడా పరిగణనలోకి తీసుకుంటుంది.

వీటితోపాటు సృజనాత్మక, విశ్లేషణాత్మక, తార్కిక అంశాలకు కూడా మూల్యాంకనం సమాన ప్రాధాన్యతనిస్తుంది.

### మూల్యాంకనం – ఆవశ్యకత (Need for assessment)

మూల్యాంకనం అనగానే పిల్లలకు పరీక్షలు నిర్వహించడం అనే భావన మనలోఉంది. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సమాజం మొత్తం కూడా మూల్యాంకనాన్ని పరీక్షల కోణంలో మాత్రమే చూడడానికి అలవాటుపడ్డారు. పాఠ్యపుస్తకంలో ఇచ్చిన సమాచారాన్ని నిరంతరం బట్టీ పట్టించి పరీక్షలలో రాయడమే బోధనా లక్ష్యంగా మారిపోయింది. మూల్యాంకనం పేరిట నిర్వహించే పరీక్షలు పిల్లలలో పాఠశాలపట్ల, నేర్చుకోవడంపట్ల సానుకూల దృక్పథాన్ని పెంపొందించడానికి బదులుగా భయాందోళనలకు గురిచేస్తున్నాయి.

పిల్లల ప్రగతిని మాపనం చేయడానికి ఉపయోగించే మార్కులు, ర్యాంకులు పిల్లలపై నిరంతరం ఒత్తిడి కలిగిస్తున్నాయి. తమ మీద నమ్మకాన్ని కోల్పోతున్నారు. ఉపాధ్యాయులు చదువుకోవడానికి విద్యార్థులను ప్రభావితం చేసి, వారి శక్తికి అనుగుణంగా సామర్థ్యాల సాధనకు కృషి చేయడానికి బదులు మార్కుల కోసం ఒత్తిడికి గురిచేస్తున్నారు. అందువల్ల వారి శారీరక, మానసిక వికాసాలకు ఆటంకం కల్గుతుంది. మార్కుల సాధనే ధ్యేయంగా బోధనాభ్యసన ప్రక్రియలు కూడా మార్పు చెందాయి. మూల్యాంకనం పిల్లల అభిరుచులు, సామర్థ్యాలతో సంబంధం లేకుండా ఏక మొత్తంగా సాగే పరీక్షా కార్యక్రమంగా అమలవుతోంది. పరీక్షా ఫలితాల సాధనలో అవాంఛనీయ అంశాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. అసంబద్ధమైన పోటీ తత్వం పిల్లల ఉద్వేగ వికాసానికి, జీవన నైపుణ్యాల సాధనకు తావులేకుండా పోయింది. యూనిట్, టర్మినల్ పరీక్షల పేరుతో నిర్వహిస్తున్న మూల్యాంకనం, పిల్లలు ఉత్తీర్ణులయ్యారు, కాలేదు అని ముద్ర వేయడానికి మాత్రమే తోడ్పడుతోందే తప్ప లోపాలను గుర్తించి సామర్థ్యాల సాధనను మెరుగుపరచేందుకు ఉపయోగపడడం లేదు.

తల్లిదండ్రుల ఆశయాలు, ఆకాంక్షల వల్ల విద్యార్థులు చాలా మానసిక ఒత్తిడిలో ర్యాంకులు, మార్కుల కోసం ఈ పోటీ ప్రపంచంలో ఆత్మన్యూనతకు గురవుతున్నారు. ప్రస్తుత మూల్యాంకనం ఉపాధ్యాయ కేంద్రీకృతంగా అమలవుతోంది. ప్రగతి పత్రాల పేరిట పిల్లలకు అందించే సమాచారంలో పాఠ్య విషయాలపై

మూల్యాంకనం మాత్రమే చోటుచేసుకుంటుంది. చాలా సందర్భాలలో మనం నిరంతర, సమగ్ర మూల్యాంకనం నిర్వహిస్తున్నామని ప్రకటిస్తున్నప్పటికీ పాఠ్యవిషయాలకు మాత్రమే ప్రాధాన్యతనిస్తున్నాం.

సహపాఠ్యాంశాలకు అనగా ఆరోగ్య–వ్యాయామ విద్య, కళలు–సాంస్కృతిక విద్య, పని–కంప్యూటర్ విద్య, విలువల విద్య–జీవన నైపుణ్యాలు మొదలగు వాటికి తగినంత ప్రాధాన్యత నివ్వడంలేదు. పైగా నిరంతర సమగ్ర మూల్యాంకనం అంటే ఎక్కువగా పరీక్షలు పెట్టడమనే అపోహ పడుతున్నాం. విధాననిర్ణయ కర్తలు, విద్యారంగ నిపుణులు, ఉపాధ్యాయులు నిరంతర, సమగ్ర మూల్యాంకనం యొక్క నిజమైన స్వభావాన్ని అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది.

**మూల్యాంకనం – ప్రస్తుత పరిస్థితి**

- విద్యా లక్ష్యాలకు మరియు మూల్యాంకనం చేసే విధానం మరియు అడిగే ప్రశ్నలకు సంబంధం లేకపోవడం.
- విద్యార్థుల అభ్యసనాన్ని కేవలం రాతపరీక్షల ద్వారానే మాపనం చేయడం జరుగుతున్నది. మౌఖికం మరియు ప్రదర్శనలకు అవకాశం తక్కువ ఉండడం.
- పరీక్షలలో పిల్లల ప్రగతి ఆధారంగా, బోధనలో మార్పులు లేక సవరణనాత్మక బోధన జరగడం లేదు. పిల్లల ప్రగతి బాగా లేకున్నా కూడా, తరవాత సిలబస్ చెప్పడం చేస్తున్నారు. పిల్లలకు వచ్చినా రాకున్నా సిలబస్‌కు పూర్తి ప్రాముఖ్యత ఇచ్చి మా పని అయిపోయిందనిపిస్తున్నారు.
- పిల్లలలో ఆలోచనశక్తి, విశ్లేషణ సామర్థ్యాలను పరీక్షించే ప్రశ్నలు కాకుండా, కేవలం బట్టీపట్టి జవాబులు రాసే ప్రశ్నలకు ప్రాముఖ్యత ఇవ్వడం జరుగుతున్నది.
- అభ్యసనం అనేది పుస్తకాధారితం అయింది. సమాచారం ఇవ్వడం మరియు ఇచ్చిన దానిని యథాతథంగా పరీక్షించడం అనేది విద్యలో పరమార్థం అయినది.
- విద్యా ప్రణాళిక, విద్య యొక్క ముఖ్య ఉద్దేశ్యం, – విద్యార్థిని సర్వతోముఖాభివృద్ధి కలిగిన ఒక పరిపూర్ణ మానవునిగా తయారు చేయడం. కాని కేవలం, భాషలు, గణితం, సైన్సు, సాంఘికశాస్త్రాలకే ప్రాధాన్యత ఇస్తూ, కళలు, ఆటలు, ఆరోగ్యం, జీవన నైపుణ్యాలు, మానవీయ విలువలు ఏవైతే వ్యక్తి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడతాయో, వాటిని విస్మరించడం జరిగింది.
- బోధన అభ్యసనం జరుగుతున్నప్పుడు పిల్లలు ఏ విధంగా, ఎంత వరకు నేర్చుకుంటున్నారు? ఎలా నేర్చుకుంటున్నారు? అనేది అప్పటికప్పుడు తెలుసుకోకుండా పరీక్షల వరకు ఆగి, అప్పుడు తెలుసుకొని, ఎంత మంది ఎంత వరకు నేర్చుకొన్నారు అనే దాన్ని చూస్తున్నారు.
- పరీక్షల ఆధారంగా ఉపాధ్యాయులు తమ బోధనా విధానాన్ని మార్చుకోవడం కానీ అభివృద్ధి పరచుకోవడం గానీ, లేక ఎలా? ఏ పద్ధతిలో చెబితే ఫలితం బాగా వస్తుందో అని ఆలోచించడం లేదు. పిల్లల ప్రగతి కేవలం వారి ప్రతిభా పాటవాల మీదనే ఆధారపడి ఉన్నది అనేది ఎక్కువ

మంది ఉపాధ్యాయుల నమ్మకం. పిల్లలకు చదువు వచ్చినా, రాకున్నా అది పిల్లల తెలివిపైనే ఆధారపడి ఉంటుంది. వారి చదువుకు వారే బాధ్యులు అనే ప్రగాఢమైన భావన ఉన్నది.

- బోధన అనేది పరీక్షలకు అనుగుణంగా పరీక్షలకు తయారు చేయడం లేక పరీక్షలను దృష్టిలో పెట్టుకొని చేయడం జరుగుతుంది. అందువలనే గైడ్లకు, నోట్సుకు, ప్రశ్న జవాబుల సామాగ్రికి, టెస్ట్ పేపర్‌కి ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు ఉచితంగా ఇచ్చినప్పటికీ వందలాది రూపాయలు పెట్టి పేద పిల్లలు గైడ్లు, వర్కుబుక్స్ కొంటున్నారు. వీటిని ఎక్కువ మంది ఉపాధ్యాయులు వ్యతిరేకించడం లేదు. స్వాగతిస్తున్నారు.
- మూల్యాంకన విధానాలను బట్టి చదువు ఉంటుంది. అంటే ఉపాధ్యాయుల పనితీరు మరియు పిల్లల తయారీ కూడా పరీక్షలకు లోబడే ఉంటుంది.

## CCE మరియు పరీక్షల సంస్కరణలు

- CCE ద్వారా, పరీక్షా విధానాలలో ఈ కింది సంస్కరణలు ప్రతిపాదించడం జరిగింది.
- పిల్లల ప్రగతిని అంచనా వేయడం ఎప్పుడో ఒకసారి అని కాకుండా, నిర్మాణాత్మక మదింపు ద్వారా తరగతి గదిలో బోధనాభ్యసనం జరుగుతున్నప్పుడే అంచనా వేయడం జరుగుతుంది.
- నేర్చుకోవడం అనేది జ్ఞాపకం చేయడం నుండి వేరుపడి, విద్యార్థులు ఆలోచించి స్వంతంగా వ్యక్తీకరణం చేయడంపై దృష్టి పెట్టాలి. మరియు దీన్ని ప్రోత్సహించాలి. గైడ్లు, గైడ్ల తరహా వర్క్‌బుక్స్‌ను, పిల్లలు మరియు ఉపాధ్యాయులు ఉపయోగించకూడదు. పుస్తకంలో పాఠం కింద ఇచ్చిన ప్రశ్నలకు, అభ్యాసాలకు ప్రాజెక్టులకు గైడులనుంచి, వర్క్‌బుక్స్, స్టడీమెటీరియల్స్ నుండి చూసి రాయకూడదు. విద్యార్థులు ఈ అభ్యాసాలు, ప్రాజెక్టులు సొంతంగా రాయాలి. తప్పులు పోయినా పరవాలేదు. సొంతంగా రాయడానికి, భావ వ్యక్తీకరణకు అవకాశం ఇవ్వాలి. ఈ విధానంలో పిల్లలపై ఒత్తిడి ఉండదు. పుస్తకంలో, గైడులలో ఉన్నది ఉన్నట్లుగా రాస్తే దానిని Zero performance గా గుర్తించాలి.
- మూల్యాంకనం అనేది విద్యార్థులు విద్యా ప్రమాణాలను ఏ మేరకు పొందారో అని తెలుసుకొనే విధంగా ఉంటుంది. అంటే విద్యార్థులు ఏ మేరకు అభ్యసనా లక్ష్యాలు, విద్యా లక్ష్యాలు పొందారు? అని తెలుసుకోవడం మీద శ్రద్ధ పెట్టాలి.
- ఉపాధ్యాయులు స్వయంగా తయరుచేసుకొన్న ప్రశ్నపత్రాల ద్వారానే పరీక్షలు నిర్వహించాలి. ఎటువంటి పరిస్థితుల్లో కూడా పరీక్షల కోసం ప్రశ్న పత్రాలను కొనడం, మండల స్థాయిలో లేక పాఠశాల సముదాయం స్థాయిలో గాని తయారుచేసినవి ఉపయోగించకూడదు. ఉపాధ్యాయుడు తాను ఏమి బోధించాడు? ఎలా బోధించాడు? ఏ ఏ విద్యా ప్రమాణాలను సాధించడానికి

బోధించాడు? అనే అంశాలను దృష్టిలో పెట్టుకొని ప్రశ్నపత్రాన్ని తయారు చేసుకోవాలి. ప్రశ్నలు ఆలోచించి, విశ్లేషించి, పిల్లలు తమ సొంతంగా వివరించే విధానానికి అనుకూలంగా ఉండాలి. పిల్లలు తమ అభిప్రాయాలను వ్యక్తపరచడానికి ప్రశ్నలు దోహదపడాలి. పరీక్షలు పిల్లలు సొంతంగా తమ ప్రతిభా పాటవాలను వ్యక్తపరచేవిధంగా ఉండాలి. జవాబులు వారి ప్రతిభను వెలికితీసే విధంగా ఉండాలి.

- ప్రతి ఉపాధ్యాయుడు, విద్యార్థివారీగా, విషయవారీగా, పిల్లల ప్రగతి రిజిస్టర్ అనగా CCE Registerను నిర్వహించాలి.
- మదింపు అనేది కేవలం రాత పరీక్షల ద్వారానే కాకుండా, మౌఖికం, ప్రదర్శన, కృత్యాలు చేయడం, ప్రాజెక్టులు, పరిశీలనలు, తరగతి గది పని, వారు రాసిన రిపోర్ట్‌ల ద్వారా కూడా జరగాలి.
- కళలు, ఆటలు, ఆరోగ్యవిద్య, విలువలు, పని అనుభవం మొదలగు వాటిని మూల్యాంకనంలో భాగంగా చేయడం ద్వారా మూల్యాంకనాన్ని సమగ్రంగా చేయడం జరిగింది. (Comprehensive Assessment).
- మూల్యాంకనం సమగ్రమే కాకుండా విద్యార్థులు నేర్చుకొనేటప్పుడు వారు చదివేటప్పుడూ, రాసేటప్పుడూ, లెక్కలు చేసేటప్పుడు, జట్టు పనిలో పాల్గొనేటప్పుడు – చర్చలు జరిగేటప్పుడు వారు మాట్లాడే విధానాన్ని, వివిధ అంశాలపై వారు వ్యక్తపరిచే భావనలపై ఆధారపడి వారి ప్రగతిని ఉపాధ్యాయులు చూసి పరిశీలించి అంచన వేయాలి. ఈ విధంగా తరగతి గదిలో బోధనా అభ్యాసనం జరగేటప్పుడు విద్యార్థి ఎలా నేర్చుకుంటున్నాడు అనేది ఉపాధ్యాయుడు అవగాహన చేసుకొని మదింపు చేస్తే దానిని నిర్మాణాత్మక మదింపు (Formative Assessment) అంటాం. ఈ విధంగా మనం ఎప్పటికప్పుడు విద్యార్థుల అభ్యసనాన్ని అవగాహన చేసుకొని మదింపు చేయడాన్ని నిరంతర మూల్యాకనం అంటారు. FA ద్వారా నిరంతర మూల్యాంకనం జరగాలి.
- పిల్లల ప్రగతి పత్రం, అన్ని అంశాలపై అనగా కర్రికులం, కో కరికులం, విద్యార్థి ఆరోగ్యం, హాజరు మొదలగు అన్ని అంశాలపై ప్రగతిని సూచిస్తుంది.
- మాస వారీగా పాఠశాల యాజమాన్య కమిటీ మరియు తల్లిదండ్రుల సమావేశాల్లో పిల్లల ప్రగతిని చర్చించాలి. పిల్లలు చదవడం, రాయడం, లెక్కలు చేయడం, ఇచ్చిన అంశం పై ధారాళంగా మాట్లాడించడం మొదలగునవి తల్లిదండ్రుల ముందు ప్రదర్శించాలి.
- పాఠశాలలు జూన్‌లో మొదలవగానే ప్రతి సబ్జెక్టులో ఒక ప్రారంభ పరీక్ష నిర్వహించి ప్రతి విద్యార్థి స్థాయిని తెలుసుకొని దానిపై ఆయా విద్యార్థులను ఏ స్థాయికి తీసుకురావాలి అని ప్రతి ఉపాధ్యాయుడు ఒక టార్గెట్ పెట్టుకోవాలి. ఆ విధంగా పెట్టుకున్న టార్గెట్‌పై ప్రగతిని ఎప్పటికప్పుడు తెలుసుకొని ప్రణాళిక వేసుకొని నిరంతరం ప్రయత్నించాలి. అప్పుడే మనం మన వృత్తికి న్యాయం చేసినవారమవుతాం. ప్రధానోపాధ్యాయుడు, ఈ Targetలపై సమీక్ష నిర్వహించాలి. ప్రోత్సహించాలి.

## పిల్లల సమగ్ర అభివృద్ధి అంటే ఏమిటి?

విద్య ద్వారా పిల్లలలో సంపూర్ణ వికాసం సాధించాలన్నది విద్యా లక్ష్యం అయినపుడు సమగ్ర అభివృద్ధి అంటే ఏమిటో అర్థం చేసుకోవడం అవసరం. పాఠశాల విద్య పిల్లలు శారీరకంగా ఎదిగే వయసుతో ముడిపడి ఉన్న అంశం కాబట్టి విద్య శారీరక వికాసానికి అంటే పిల్లలు వయసుకు తగిన, ఆరోగ్యం, ఎత్తు, బరువు వుండేలా చూసేందుకు అవసరమైన ఆరోగ్యవ్యాయామ అంశాలు, కీలకం కావాలి. అలాగే స్నేహం, సహకారం, సహనశీలత, ఓర్పు వంటి వైఖరులు అలవడాలి. తార్కిక వివేచన, సృజనాత్మక ఆలోచనలు పెంపొందించడం, సమస్యలకు కుంగిపోకుండా ఎదురు నిలిచి సమస్యలను పరిష్కరించే నేర్పురావాలి. మంచి వైఖరులతో ఉత్తమ అభిరుచి కలిగిన వ్యక్తిగా సామాజిక బాధ్యత నిర్వర్తించగలగాలి. వీటన్నింటి ద్వారా విషయ పరిజ్ఞానం పొందగలగాలి. కాబట్టి సమగ్ర అభివృద్ధి అంటే పిల్లలు పాఠ్యపుస్తకాల ఆధారంగా జ్ఞానాన్ని నిర్మించుకోవడం మాత్రమే కాకుండా శారీరక, మానసిక, ఉద్వేగ, సాంఘిక, సాంస్కృతిక వికాసాలను పొందడం. ఇందుకోసం పిల్లల్లో జ్ఞానం, నైపుణ్యాలు, సామర్థ్యాలు, విలువలు పెంపొందించాలి. కాబట్టి పాఠశాల విద్యలో ఈ అంశాలన్నీ అభ్యసనాంశాలుగా కనిపించాలి. పిల్లల సమగ్ర వికాసానికి తోడ్పడే అంశాలన్నీ పాఠ్యాంశాలే. వీటిలో పాఠ్య, సహపాఠ్య అన్న విభేదనం అవసరం లేదు. పాఠశాలలో కల్పించే అభ్యసన అనుభవాలన్నీ పిల్లల సమగ్ర వికాసానికి తోడ్పడేవిగా వుండాలి. కాబట్టి ఈ విషయాలన్నింటిని మూల్యాంకనం చేయాలి.

## నిరంతర సమగ్ర మూల్యాంకనం ఎందుకు?

మూల్యాంకనమంటే కేవలం పరీక్షలు పెట్టడం మాత్రమే కాదు. యూనిట్, టెర్మినల్ పరీక్షల పేరుతో ఎప్పుడో ఒకసారి పిల్లల సామర్థ్యాలను పరిశీలించడం వల్ల వారి అభ్యసనకు అది ఏవిధంగానూ సహాయపడదు. పైగా ఈ విధమైన పరీక్షా పద్ధతి పిల్లలు ఏ సమాచారాన్ని ఎంత వరకు గుర్తుపెట్టుకోగలిగారో పరీక్షిస్తుందే తప్ప వారి విభిన్న సామర్థ్యాలను తెలుసుకోవడానికి ఉపయోగపడదు. మూల్యాంకనం పేరుతో అనేక రకాల పరీక్షలు నిర్వహించడం వలన పిల్లలు తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారు. బట్టీపట్టడానికి అవకాశం కల్పించే పరీక్షా పద్ధతులు, పిల్లల ఉద్వేగ, సాంఘిక వికాసాలను మదింపుచేయడానికి ఉపయోగపడవు. కాబట్టి పిల్లల ప్రగతిని నిరంతరం సమగ్రంగా మూల్యంకనం చేయవలసిన అవసరం ఉంది. పిల్లలు తాము పరిశీలింపబడుతున్నామని వారికి తెలియకుండా మూల్యాంకనం చేయడం వల్ల వచ్చే ఫలితాలు వారికి పునరభ్యాసం కలిగించడానికి ఎంతగానో తోడ్పడతాయి. భయరహిత వాతావరణంలో స్వేచ్ఛగా మూల్యాంకనం చేయడం వల్ల ఎప్పటికప్పుడు లోపాలు గుర్తించి సవరణాత్మక కృత్యాలు నిర్వహించడానికి వీలుకలుగుతుంది. పాఠ్య విషయాలతోపాటు పిల్లల సర్వతోముఖాభివృద్ధికి సంబంధించిన ఆసక్తులు, అభిరుచులు, శారీరక ఎదుగుదల, విలువలు, వైఖరులు, కళాభిరుచి ఇలా అన్ని అంశాలను మూల్యాంకనం చేయాల్సి ఉంటుంది. అప్పుడే మూల్యాంకనాన్ని సమగ్రమైనదిగా భావిస్తారు.

## నిరంతర సమగ్ర మూల్యాంకన లక్ష్యాలు

మూల్యాంకనం – పిల్లలు సమాచారాన్ని గుర్తుపెట్టుకుని బట్టీపట్టి పరీక్షలలో రాయడానికి మాత్రమే ఉద్దేశించినది కాదు. తరగతి గదిలో కల్పించే అభ్యసన అనుభవాలు పిల్లల జ్ఞానాత్మక, మానసిక చలనాత్మక, భావావేశ రంగాలలో తీసుకొచ్చే మార్పులను మదింపుచేసి మెరుగుపరచడానికి తోడ్పడాలి. పాఠశాలలో వివిధ విషయాల రూపంలో అందించే సమాచారం విషయ పరిజ్ఞానాన్ని కల్గించడానికి సరిపోదు. పిల్లల భావి జీవితానికి అవసరమైన విశ్లేషాత్మక, సృజనాత్మక తార్కిక ఆలోచనాశక్తి, స్వీయ క్రమశిక్షణ, సామాజికంగా సర్దుబాటు చేసుకోవడం సమస్యల పట్ల సున్నితంగా ప్రతిస్పందించడం, పరిష్కరించుకోవడం మొదలైన జీవన నైపుణ్యాలు, సామర్థ్యాలు పెంపొందించడం పాఠశాల బాధ్యత (ఎన్.సి.ఎఫ్ – 2005). ఇవి పాఠ్యపుస్తకాల ద్వారా సాధించడానికి పాఠశాలలో ఎన్నో రకాలైన కార్యక్రమాలు నిర్వహించవలసి వుంటుంది. వీటన్నింటిని మనం ఇంతవరకు పాఠ్యేతర అంశాలుగా, సహపాఠ్యాంశాలుగా భావిస్తున్నాం. వాటికి తగినంత ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్ల పిల్లల్లో సమగ్ర వికాసానికి భంగం కలుగుతుంది. అందుచేత రాష్ట్ర విద్యా ప్రణాళిక పరిధి పత్రం–2011 పాఠ్య, సహపాఠ్యాంశాలనే విభేదం లేకుండా అన్నింటిని పాఠ్యాంశాలుగానే భావించాలని (ఎస్.సి.ఎఫ్.– 2011) సూచించింది. కాబట్టి నిరంతర సమగ్ర మూల్యాంకనంలో పిల్లల శారీరక, మానసిక, ఉద్వేగ, సాంఘిక వికాసాలన్నీ సమాన ప్రాధాన్యతలో మూల్యాంకనం చేయాలని నిర్దేశించుకోవడం జరిగింది. ఈ కోణంలో నిరంతర సమగ్ర మూల్యాంకనం ఏమి ఆశిస్తుందో పరిశీలిద్దాం.

- పిల్లల జ్ఞానాత్మక, మానసిక చలనాత్మక, భావావేశ నైపుణ్యాలను పెంపొందించడం, మూల్యాంకనం చేయడం.
- బట్టీపట్టడాన్ని, సమాచారాన్ని గుర్తుపెట్టుకోవడమనే తరగతి గది ప్రక్రియల స్థానంలో విశ్లేషణాత్మక ఆలోచనలతో సొంతంగా అనుభవంద్వారా జ్ఞాన నిర్మాణం చేసుకోవడాన్ని ప్రోత్సహించడం, సొంతంగా తమ ఆలోచనలను, భావాలను వ్యక్తపరిచేటట్లు చేయడం.
- మూల్యాంకనాన్ని బోధనాభ్యసన ప్రక్రియలో భాగంగా పరిగణించడం.
- మూల్యాంకనం ద్వారా పిల్లల అభ్యసన సామర్థ్యాలను బోధనాభ్యసన విధానాలను మెరుగపరచుకోవడం మరియు నిరంతరం పరిశీలిస్తూ సవరణలు చేసుకోవడం.
- మూల్యాంకనం ద్వారా పిల్లలు ఎక్కడ నేర్చుకోలేకపోతున్నారో తెలుసుకొని తగువిధంగా బోధించడం.
- బోధనాభ్యసన ప్రక్రియ విద్యార్థి కేంద్రీకృతంగా సాగేందుకు తోడ్పడాలి.

నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని బోధనాభ్యసన ప్రక్రియలలో భాగంగా అమలుచేయాలి. దీనివల్ల పిల్లల సంపూర్ణ వికాసానికి తోడ్పడే విభిన్న తరగతి గది అంశాలు ఎంత వరకు సమర్థంగా ఉపయోగపడుతున్నాయి అనేది తెలుసుకోవడానికి వీలుకలుగుతుంది. నిరంతర సమగ్ర మూల్యాంకనంలో పాఠ్య, సహపాఠ్య అంశాలు అన్న విభేదం లేకుండా అన్నింటినీ సమాన ప్రాధాన్యత కలిగిన అంశాలుగా గుర్తించి అమలుచేయాలి.

# 2. విద్యాహక్కు చట్టం-2009, రాష్ట్ర విద్యా ప్రణాళిక పరిధి పత్రం-2011

పిల్లలకు పాఠశాలలో అందజేయవలసిన అభ్యసనానుభవాల నేపథ్యంలో వ్యక్తిపరంగానూ, సమాజ పరంగానూ విద్యాలక్ష్యాలను రాష్ట్ర విద్యాప్రణాళిక పరిధిపత్రం వివరిస్తుంది. ఇది పాఠశాల విద్యా కార్యక్రమాలకు, పాఠ్యప్రణాళిక, పాఠ్యపుస్తకాల అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తుంది. విద్యాలక్ష్యాలను సాధించడానికి ప్రణాళికాబద్ధమైన కృత్యాల రూపకల్పన, బోధనాంశాల, బోధనావిధానాల ఎంపిక, సామగ్రి, మూల్యాంకన విధానాలు మొదలైనవాటిపై ప్రణాళికలు రూపొందించుకోవడం అవసరమని రాష్ట్ర విద్యా ప్రణాళికా పరిధి పత్రం సూచించింది. తద్వారా పిల్లల్లో గుణాత్మకమైన విద్యను సాధించడానికి వీలు కలుగుతుందని పేర్కొంది.

తరగతి గదులలోను, పాఠశాలల్లోను అమలు చేయవలసిన అనేక అంశాల ఆధారంగా విద్యాప్రణాళిక, బోధనావ్యూహాలు, బోధన పద్ధతులు, సామగ్రి, మాపనం, ఉపాధ్యాయుల తయారీ, పాఠశాలల మానిటరింగ్ మొదలైన విద్యకు సంబంధించిన అన్ని అంశాలను రాష్ట్ర విద్యా ప్రణాళికా పరిధి పత్రం విపులంగా వివరిస్తుంది.

## రాష్ట్ర విద్యా ప్రణాళిక పరిధి పత్రం-2011 - మూల్యాంకనం

పిల్లలు అభ్యసనంలో ఏ స్థాయిలో ఉన్నారో, ఎలా నేర్చుకుంటున్నారో తెలుసుకునేందుకు మూల్యాంకనం ఉపాధ్యాయునికి ఉపకరిస్తుంది. జ్ఞానం, నైపుణ్యాలు, వైఖరులు, విశ్లేషణా సామర్థ్యాలు, విలువలు, నైతిక ప్రవర్తనావళి మొదలైన అంశాలన్నింటిని బోధనాభ్యసన ప్రక్రియలలో భాగంగా మూల్యాంకనం చేయాలి. ఇది పిల్లవానికి సంబంధించిన సమగ్ర సమాచారంతో కూడినదిగా ఉండాలి. అంటే శారీరక, మానసిక, సాంఘిక, ఉద్వేగ వికాసాలన్నింటిని ఎప్పటికప్పుడు సమగ్రంగా, నిరంతరంగా మాపనం చేయాలి. ఇలా చేయడంవల్ల పిల్లవాణ్ణి అన్ని కోణాలలో అర్థంచేసుకోవడానికి వీలు కలుగుతుంది.

మూల్యాంకనం కేవలం రాతపరీక్షలకు మాత్రమే పరిమితం కాదు. ఇది సామర్థ్య ఆధారితంగా, విద్యాప్రమాణాల సాధనను పరిశీలించేదిగా ఉండాలి. మూల్యాంకనంలో మౌఖిక పరీక్షకు కూడా స్థానం ఉండాలి. విద్యార్థి తన ఆలోచనలను, భావాలను వ్యక్తీకరించడానికి, సొంతంగా రాయడానికి అవకాశం కల్పించేదిగా ఉండాలి. పిల్లల నైపుణ్యాలను, విశ్లేషణాశక్తిని, సృజనాత్మకతను మాపనం చేసేందుకు అనువుగా ఉండాలి.

## నిర్బంధ ఉచిత విద్యా హక్కు చట్టం-2009 - మూల్యాంకనం

విద్యను పొందే హక్కుతోపాటు విద్యా నాణ్యతపై కూడా ఆర్.టి.ఇ. దృష్టిసారించింది. ఎలిమెంటరీ విద్యలో గుణాత్మకత సాధనకు అవసరమైన నియమావళిని ఆర్.టి.ఇ. చట్టంలోని 5వ భాగం పేర్కొంది.

పాఠ్యప్రణాళిక, మూల్యాంకనం రూపొందించడంలో కింది అంశాలు దృష్టిలో పెట్టుకోవాలని సూచించింది.

- రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలకు అనుగుణంగా పాఠ్యాంశాలు ఉండాలి..
- పిల్లల సమగ్ర అభివృద్ధి జరగాలి.
- పిల్లల్లో జ్ఞానాన్ని, శక్తులను, నైపుణ్యాలను పెంపొందించాలి.
- బాలల పూర్తిసామర్థ్యం మేరకు శారీరక, మానసిక సామర్థ్యాల అభివృద్ధి జరగాలి.
- పిల్లల మనసులు గాయపరచకుండా పిల్లలను నిర్భయంగా, ఆందోళన ఒత్తిళ్ళు లేకుండా చేసి వారు తమ అభిప్రాయాలు స్వేచ్ఛగా వ్యక్తంచేసేలా చూడాలి, దానికి సహాయపడాలి మరియు ప్రోత్సహించాలి. తరగతి గది వాతావరణం భయరహితంగా, స్వేచ్ఛగా ప్రేమపూర్వకంగా ఉండాలి.
- పిల్లలను కేంద్రంగా చేసుకొని వారు నేర్చుకునే పద్ధతుల్లో, అనువైన విధానాల్లో అనగా ఆవిష్కరణ, పరిశీలన, పరిశోధన, కనుగొనడం ద్వారా నేర్చుకొనేలా బోధనాభ్యసన ప్రక్రియలు ఉండాలి.
- పిల్లవాడి జ్ఞాన అవగాహనను, అర్థంచేసుకున్న విధానాన్ని, జ్ఞానాన్ని నిజజీవిత సన్నివేశాలలో వినియోగించే సామర్థ్యాన్ని సమగ్రంగా నిరంతరంగా మూల్యాంకనం చేయాలి.
- ఎలిమెంటరీ విద్య పూర్తయ్యేంత వరకు ఏ పిల్లవాడు ఎలాంటి బోర్డ్ పరీక్షకు హాజరు కావలసిన అవసరం లేదు.
- బాలుడు / బాలిక ఎలిమెంటరీ విద్య పూర్తి చేసిన తరువాత సూచించిన ప్రకారం వారికి ధృవీకరణ పత్రం ఇవ్వాలి.

## జాతీయ విద్యా ప్రణాళిక చట్రం – 2005

దేశ విద్యా వ్యవస్థ ఆధునీకరణకు ఒక సాధనం జాతీయ విద్యా ప్రణాళిక చట్రం – 2005.

- బడి బయట జీవనానికి జ్ఞానాన్ని అనుసంధానం చేయడం.
- బట్టీ పద్ధతుల నుండి అభ్యసనంను దూరంచేయడం.
- పాఠ్యపుస్తక కేంద్రంగా కాకుండా పిల్లల్లో సమగ్ర వికాసానికి పాఠ్యప్రణాళికను పరిపుష్టం చేయడం.
- పరీక్షలను మరింత సరళంచేసి తరగతి గది జీవనానికి అనుసంధానం చేయడం.
- దేశ ప్రజాస్వామిక నియమాలకు లోబడి పిల్లల ఆసక్తులు, అభిరుచులను అభివృద్ధిపరచడం.

## రాష్ట్ర దృక్పథం (Vision of the State)

రాష్ట్రంలోని పిల్లలందరూ ఉన్నతస్థాయి గుణాత్మక విద్య పొందాలనేది రాష్ట్ర ప్రభుత్వ దృక్పథం. ఇతరులపట్ల స్పందించే వైఖరులను కలిగిఉండే బాధ్యతాయుతమైన పౌరులుగా విద్యార్థులు రూపొందాలి. తమ పరిసరాలపట్ల పరిజ్ఞానం కలిగిఉండి, విమర్శనాత్మకంగా పరిసరాలపట్ల ఆలోచించగలగాలి. జాగ్రత్తగా విని నిర్భయంగా మాట్లాడ గలగాలి. విన్నదాన్ని, చదివినదాన్ని అవగాహన చేసుకోవాలి. ప్రశ్నించే మనస్తత్వం కలిగి ఉండాలి. ఈ నైపుణ్యాలను ఉపాధ్యాయుడు పెంపొందించాలి. పిల్లలు స్వేచ్ఛగా అభిప్రాయాలను వ్యక్తీకరించగలిగి సందేహ నివృత్తి చేసుకునేందుకు వీలుగా స్నేహపూరిత అభ్యసన వాతావరణంలో బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి. సమాజం నుండి నేర్చుకుని, నేర్చుకున్న దాన్ని తరగతి గదిలో ఉపాధ్యాయులు ఆచరణలో పెట్టాలి. పాఠశాలను సమాజం తనదిగా భావించి, పాఠశాల దైనందిన కార్యకలాపాల్లో పాల్గొనాలి. యాంత్రికత, భౌతికత, పోటీతత్వం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితులలో ప్రతిస్పందన, సహకార గుణాలకు పాఠశాల చోటు కల్పించాలి. మానవీయ, నైతిక విలువలను పెంపొందింపజేయాలి.

## విద్యాహక్కుచట్టం - నిరంతర సమగ్ర మూల్యాంకనం

భారత రాజ్యాంగం ప్రకారం విద్యను ప్రాథమిక హక్కుగా నిర్ణయించడం వల్ల ఆరు నుండి పద్నాలుగు సంవత్సరాల వయసు ఉన్న పిల్లలంతా తప్పనిసరిగా బడిలో చేరి నాణ్యమైన విద్యను పొందాలి. పిల్లలంతా పాఠశాలలో చేరడంతో సరిపోదు. వారు బడిలో ప్రాథమిక విద్య పూర్తిఅయ్యేదాకా కొనసాగాలి. నాణ్యమైన విద్యను పొందాలి. నేర్చుకుంటున్న విద్య నాణ్యమైనదా కాదా అనేది మూల్యాంకనం చేయవలసిన అవసరం ఉంది. ఇంతవరకు పిల్లలను పాఠశాలలకు తీసుకురావడం వారికి మంచి విద్య అందేలా కృషిచేయడం అన్నది ఉపాధ్యాయుల నైతిక అంశంగా ఉన్నది. కానీ నేడు అది చట్టబద్ధమయింది. విద్యాహక్కుచట్టం అధ్యాయం 5, సెక్షన్ 29 సబ్‌సెక్షన్ 2 ప్రకారం పిల్లల ప్రగతిని నిరంతరం సమగ్రంగా మూల్యాంకనం చేయాలని నిర్దేశించింది. సమగ్రంగా అంటే పిల్లల శారీరక, మానసిక, సాంఘిక, సాంస్కృతిక, ఉద్వేగ అంశాలన్నింటిని మూల్యాంకనం చేయాలి. విద్యాహక్కుచట్టం మూల్యాంకన విధానాన్ని నిర్ధారించేటపుడు ఏ ఏ అంశాలు పరిగణనలోకి తీసుకోవాలో స్పష్టంగా సూచించింది.

- రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలు ఎంత వరకు పిల్లల సాధించారో మూల్యాంకనం చేయాలి.
- పిల్లల శారీరక, మానసిక, ఉద్వేగ అంశాలన్నింటిని అనగా సర్వతోముఖ వికాసాన్ని మూల్యాంకనం చేయాలి.
- పిల్లలు సాధించిన జ్ఞానం, సామర్థ్యాలు, నైపుణ్యాలు మదింపు చేయాలి.

- బాలల పూర్తి సామర్థ్యం మేరకు శారీరక, మానసిక శక్తులు అభివృద్ధి చెందాయో లేదో మూల్యాంకనం చేయాలి.
- సాధ్యమైనంత వరకు మాతృభాషలో బోధన జరుగుతోందా లేదా మూల్యాంకనం చేయాలి.
- భయరహిత వాతావరణంలో భావాన్ని స్వేచ్ఛగా వ్యక్తం చేసేలా మూల్యాంకనం జరగాలి.
- పిల్లలు జ్ఞానాన్ని అర్థం చేసుకొనే విధానాన్ని దానిని వివిధ సందర్భాలలో అన్వయించుకొనగలిగే సామర్థ్యాన్ని మూల్యాంకనం చేయాలి.

విద్యాహక్కు చట్టం సూచించిన విధంగా మూల్యాంకనం చేయడమంటే పిల్లల సామర్థ్యాల సాధనతోపాటు, బోధనాభ్యసన ప్రక్రియను ఉపాధ్యాయుని పనితీరును కూడా పరిగణనలోకి తీసుకోవలసి వుంటుంది. అంటే మూల్యాంకనం ఉపాధ్యాయుని పనితీరుతో ముడిపడిన అంశంగా గుర్తించాలి. బోధనాభ్యసన ప్రక్రియ శిశుకేంద్రీకృతంగా ఉందా లేదా అనేది మూల్యాంకనం నిర్ధారించాలి. అంటే దీనిలో జ్ఞానాన్ని కాకుండా దాన్ని అన్వయించుకునే విధానాన్ని మూల్యాంకనం చేయాలి. అన్వయం అనేది నేర్చుకొన్న జ్ఞానాన్ని నిత్యజీవితంలో ఉపయోగించడం, తదుపరి అంశాలు నేర్చుకోవడానికి ఉపయోగించుకోవడం అనే అంశాలు మూల్యాంకనం చేయాలి. అంటే ప్రస్తుతం ఉన్న ప్రశ్నల స్వభావం మారాల్సి వుంటుంది. దానితోపాటు మూల్యాంకనం నిరంతరంగాను, సమగ్రంగాను నిర్వహించాలి కాబట్టి ప్రత్యేకంగా బోర్డు పరీక్షల అవసరం లేదని కూడా సూచించింది.

మూల్యాంకనం సమగ్రంగా, సమర్థవంతంగా నిర్వహించాలి అంటే నిర్ధారిత సమయంలోపు పాఠ్యాంశాలన్నీ పూర్తిచేయడం కూడా ఉపాధ్యాయుల బాధ్యతగా విద్యాహక్కుచట్టం ప్రతిపాదించింది. నిరంతర సమగ్ర మూల్యాంకనం ఆధారంగా ప్రతి విద్యార్థి నేర్చుకొనే సామర్థ్యాన్ని అంచనావేసి దాని ఆధారంగానే అదనపు బోధన అందించాలి. పిల్లల ప్రగతిని వారు నేర్చుకొనే విధానాన్ని మూల్యాంకనం చేసి తల్లిదండ్రులు, సంరక్షకుల సమావేశాలలో వారి ప్రగతిని ప్రదర్శించాలని కూడా సూచించింది. పిల్లలు ఆయా తరగతులకు చెందిన సామర్థ్యాలు సాధించేలా చెయ్యాల్సిన బాధ్యత ఆయా పాఠశాల, ఉపాధ్యాయులదే అని RTE సూచించింది. ఇందుకు అనుగుణంగా ప్రతి పాఠశాల ప్రణాళికతో ముందుకు వెళ్ళాలి.

# 3. అభ్యసనం - మూల్యాంకనం

మారుతున్న ఆధునిక సమాజానికి తగిన విధంగా పిల్లల్లో సృజనాత్మకత, తార్కిక ఆలోచన, అవగాహనతో కూడిన విద్యనందించడం లక్ష్యంగా పెట్టుకున్నాం. విద్యార్థుల యొక్క సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా నిర్మాణాత్మక తరగతి గదులను, బోధనాభ్యసన ప్రక్రియలను కల్పించడంపై దృష్టి పెట్టినప్పుడు వీటిని ఎలా మూల్యాంకనం చేయాలి అనే ప్రశ్న మొదలవుతుంది. ఈ నేపథ్యంలో ఎస్.సి.ఎఫ్-2005, ఆర్.టి.ఇ. 2009 పిల్లల ప్రగతిని అంచనా వేసేటపుడు అభ్యసన ఫలితానికి ప్రాధాన్యత నివ్వకుండా అభ్యసన ప్రక్రియకు ప్రాధాన్యతను ఇస్తూ నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని అమలుపరచాలని పేర్కొన్నాయి. అందుకై ప్రస్తుత పరిస్థితిని పూర్తిగా సంస్కరించాలని సూచించాయి.

ప్రస్తుతం మనం పాఠశాల స్థాయిలో నిర్వహించే పరీక్షలు పిల్లల సమగ్ర వికాసాన్ని మూల్యాంకనం చేయడానికి ఏ విధంగాను సరిపోవు. ఇవి పిల్లలు సమాచారాన్ని గుర్తుపెట్టుకుని పరీక్షలలో రాయడానికి మాత్రమే ఉపయోగపడతాయేతప్ప ఆశించిన అభ్యసన ఫలితాలను సాధించడానికి ఉపయోగపడవు. పిల్లల ప్రగతిని అప్పుడప్పుడు నిర్వహించే రాత పరీక్షల ద్వారా అంచనా వేయడం అశాస్త్రీయం, అసమగ్రమే కాకుండా వారిలో ఒత్తిడికి కూడా దారితీస్తున్నాయి. ఈ పరిస్థితి గట్టెక్కాలంటే పరీక్షలతోబాటు ప్రత్యామ్నాయ మూల్యాంకన విధానాలను అమల్లోకి తీసుకురావాలి. అందుకు తగిన విధంగా మూల్యాంకన సాధనాలను, వాటిని వినియోగించడంలో మెళకువలను ఉపాధ్యాయులు పెంపొందించుకోవలసిన అవసరం ఏర్పడింది. దానికి అనుగుణంగా అవసరమైన మూల్యాంకన సాధనాలను ఉపాధ్యాయుడే స్వయంగా రూపొందించుకొని నిర్వహించడం అవసరం.

భాష అభ్యసనాన్ని ఒక ఉదాహరణగా చూస్తే ఉపాధ్యాయుడు నిర్దేశించుకున్న భాషాలక్ష్యాలను పిల్లల్లో సాధింపజేయడానికి, పిల్లల్లో భాషాభివృద్ధి జరగడానికి ఎన్నో రకాల మూల్యాంకనసాధనాలు అవసరమవుతాయి. మూల్యాంకనం చేయడంలో పిల్లల భాష, అవగాహన, నైపుణ్యాలు, అభిరుచులతోపాటు విభిన్న అభ్యసన విధానాలను కూడా దృష్టిలో పెట్టుకోవాలి. భాషను పొందడం అంటే భాష నేర్చుకోవడం మాత్రమే కాదు భాషను సృజనాత్మకంగా, తార్కికంగా, సందర్భోచితంగా, ఆత్మస్థైర్యంతో వినియోగించడం. కాబట్టి వీటన్నింటిని మూల్యాంకనం చేస్తున్నామా లేదా అనేది మనం ఆలోచించాల్సిన విషయం. అందుకు తగిన మూల్యాంకన సాధనాలను, విధానాలను రూపొందించుకోవాలి. మూల్యాంకనం అభ్యసనంలో అంతర్భాగంగా నిరంతరం జరిగే ప్రక్రియగా నిర్వహించడానికి తగిన ప్రణాళికను తయారు చేసుకోవాలి. అందుకు ముందుగా మనం ఈ కింది అంశాలపై అవగాహన పొందాలి.

1. అభ్యసనం మెరుగుపరచడానికి మూల్యాంకనం (Assessment for learning)
2. అభ్యసనం జరిగేటప్పుడే మూల్యాంకనం (Assessment as learning)
3. అభ్యసనం యొక్క మూల్యాంకనం (Assessment of learning)

## 1. అభ్యసనం జరిగేటప్పుడే మూల్యాంకనం (Assessment as learning)

పాఠశాలలో కల్పించే అభ్యసన అనుభవాలు పిల్లల సమగ్ర వికాసానికి దోహదపడేవిగా ఉండాలి. పిల్లలు అభ్యసన సన్నివేశాలలో పాల్గొని నేర్చుకుంటున్నపుడు వారిని మూల్యాంకనం చేయడాన్ని అభ్యసనం జరిగేటపుడు మూల్యాంకనం చేయడం అంటాం. ఉదాహరణకు పిల్లలు ఒక అంశంపై తరగతి గదిలో జరిగే చర్చలలో పాల్గొన్నపుడు వారు విషయాన్ని అర్థంచేసుకోవడానికి ఏవిధంగా ప్రశ్నిస్తున్నారు, తమ అభిప్రాయాలను ఏవిధంగా వ్యక్తంచేస్తున్నారు అనే అంశాలను ఉపాధ్యాయుడు పరిశీలించడానికి అవకాశం వుంటుంది. ఈ సందర్భంలోనే పిల్లల సందేహాలను నివృత్తి చేయడానికి ప్రయత్నం కూడా జరుగుతుంది. అంటే పరిశీలన ద్వారా పిల్లలు ఏమి నేర్చుకున్నారు అనేది మూల్యాంకనం చేయడం జరుగుతోందన్నమాట. అభ్యసనం, మూల్యాంకనం వేరువేరుగా కాకుండా అభ్యసనం జరుగుతున్నపుడే మూల్యాంకనం కూడా ఉంటుంది. ఎప్పటికప్పుడు పిల్లలు తమనుతాము సరిచేసుకుంటూ నేర్చుకోవడానికి ఉపాధ్యాయుడు సహకరించగలుగుతాడు.

ఉదా: వర్గీకరణ అనే పాఠం చెప్పేటప్పుడు, పిల్లలను తమ చుట్టూ ఉన్న మొక్కల పేర్లు రాయమని, వాటిని గుల్మాలు, పాకే తీగలు, వృక్షాలుగా వర్గీకరించమని అన్నప్పుడు పిల్లలు తమ చుట్టూవున్న మొక్కలు, చెట్ల పేర్లు రాసి వాటిని మూడు రకాలుగా వర్గీకరించి, వారు తాము రూపొందించిన గ్రూపు రిపోర్టును ప్రదర్శిస్తే, ఈ రకమైన కృత్యం ద్వారా వారు పరిసరాలలో ఉండే మొక్కలను ప్రాకే తీగలు, వృక్షాలుగా వర్గీకరించినప్పుడు మరియు దానిపై గ్రూపు పనిని తరగతి గదిలో చర్చించినప్పుడు అంటే కృత్యాలు, Projectల ద్వారా నేర్చుకోవడం మరియు ఏం, ఎంతవరకు నేర్చుకున్నారు అని తెలుస్తుంది. కాబట్టి ఇది మూల్యాంకనం కూడా ఈ వర్గీకరణపై పూర్తి అవగాహన జరుగుతుంది. అంటే చేయడం ద్వారా పిల్లలు నేర్చుకున్నారు. జ్ఞాన నిర్మాణం జరిగింది. ఈ ప్రణాళిక ద్వారా నేర్చుకోవడమే కాకుండా, ఉపాధ్యాయుడు, వారి అభ్యసనంపై మూల్యాంకనం కూడా చేయవచ్చు. దానిని బట్టి వారు ఏమి నేర్చుకున్నారు అని తెలుస్తుంది. అదే మూల్యాంకనం కూడా అవుతుంది. ఏఏ సందర్భాలలో అభ్యసనంతోపాటు మూల్యాంకనం జరపవచ్చో పరిశీలిద్దాం. నిర్మాణాత్మక మూల్యాంకనంలో దీనిని ప్రధానమైన అంశంగా ఉపాధ్యాయుడు ఉపయోగించుకోవడం అవసరం.

- పాఠ్యాంశంపై జరిగే చర్చలలో
- కృత్యాలు, జట్టుపనులు ద్వారా భావనల అవగాహన
- ప్రాజెక్టు పనుల ద్వారా నేర్చుకోవడం
- నమూనాలు, మాదిరులు, పటాలు, గ్రాఫ్‌లు రూపొందిస్తున్నపుడు
- సృజనాత్మక కృత్యాలలో పాల్గొంటున్నపుడు

- మైండ్‌మాపింగ్‌పై జరిగే చర్చల్లో పాల్గొని ఆ విషయంపై తమ అభిప్రాయాలు చెప్పడం.
- పాఠం మధ్యలోని, పాఠం చివర ఉన్న ప్రశ్నలకు సమాధానాలను గురించి చర్చిస్తున్నపుడు.

ఇలా పాఠశాలలో అభ్యసనం జరుగుతున్న సందర్భాలన్నింటిలోనూ పిల్లలు పాల్గొని నేర్చుకుంటున్నప్పుడు, వారి ప్రతిస్పందనలను పరిశీలించి మూల్యాంకనం చేయడం వల్ల మూల్యాంకనం పిల్లల సాధనకు కేవలం పరీక్షించేదిగా మాత్రమే కాకుండా అభ్యసనాన్ని మెరుగుపరచుకోవడానికి సహాయపడేదిగా ఉంటుంది. అంటే పిల్లలను వారు నేర్చుకుంటున్నపుడే పరిశీలించి ఉపాధ్యాయుడు తన డైరీలో నమోదు చేసుకోవాలి.

## 2. అభ్యసనం మెరుగుపరచడానికి మూల్యాంకనం (Assessment for learning)

తరగతి గదిలో అభ్యసన సన్నివేశాలలో పిల్లలు పాల్గొని నేర్చుకుంటున్నపుడు వారిని పరిశీలిస్తూ విద్యార్థి నేర్చుకుంటున్నాడా లేదా! ఏఏ అంశాలలో ఇబ్బందిపడుతున్నాడు? ఏఏ అంశాలలో మరింత సహాయం అవసరం ఏ రకమైన సహకారం అందించినట్లయితే నేర్చుకోగలుగుతాడు? అనే విషయాలను దృష్టిలో ఉంచుకుని పరిశీలించడం, బోధనలో మార్పు చేసుకొనేందుకు చర్యలు చేపట్టడాన్ని అభ్యసనం మెరుగుపరచడానికి చేసే మూల్యాంకనం అంటాం.

సాధారణంగా మనం మూల్యాంకనం కోసం పరిశీలించడమో, పరీక్ష నిర్వహించడమో చేస్తుంటాం. కానీ ఫలితాలను ఆధారంగా చేసుకొని విద్యార్థికి ఏఏ అంశాలలో సహకారం అవసరమో గుర్తించి చర్యలు చేపట్టడంలో దృష్టిపెట్టడం జరగదు. అభ్యసనాన్ని మెరుగుపరచడానికి మూల్యాంకనం చేయడంలో పరిశీలించిన తర్వాత మెరుగుపరచడానికి సహకారం అందించడం ఎంతో అవసరం.

పాఠశాలలో నిర్వహించే నిర్మాణాత్మక మూల్యాంకనం దీనికి ఎంతగానో ఉపయోగపడుతుంది. పిల్లల భాగస్వామ్యం, ప్రతిస్పందనలు, నోటుపుస్తకాలు ఇతరత్ర చేసే రాతపనులు, పాల్గొన్న కృత్యాలు, ప్రాజెక్టు పనులు వీటన్నింటిని పరిశీలిస్తే పిల్లల ప్రగతి, వారు ఎలా నేర్చుకుంటున్నారు? ఎక్కడ ఇబ్బందిపడుతున్నారు? ఏమి చేయలేకపోతున్నారు అని ఉపాధ్యాయులకు తెలుస్తుంది. ప్రగతి తెలుసుకోవడానికి ప్రత్యేక పరీక్షలు పెట్టడం అవసరంలేదు. ఈ ఎరుక ద్వారా అవసరమైన వారికి అభ్యసన కృత్యాలు కల్పించడం ద్వారా పిల్లలు తమ అభ్యసనాన్ని మెరుగుపరచుకోవడానికి వీలుగా మూల్యాంకనం చేసినట్లవుతుంది.

ఉదాహరణకు పాఠం మధ్యలో లేదా పాఠం చివర ఉన్న ప్రశ్నలకు సమాధానాలు గురించి మొత్తం తరగతిలో చర్చించడంలో పిల్లలు ఎలా పాల్గొంటున్నారు, ఎలా సమాధానాలు చెబుతున్నారు పరిశీలించడమే నేర్చుకుంటున్నప్పుడే అభ్యసనాన్ని మూల్యాంకనం చేయడంగా భావించాలి.. పరిశీలనల ఆధారంగా పిల్లలకు అవసరమైన సహకారం అందించి సొంతంగా రాయడానికి తోడ్పడం అభ్యసనాన్ని మెరుగుపరుచుకోవడానికి చేసే మూల్యాంకనం అవుతుంది. అంటే ఇక్కడ, ఈ రకంగా నేర్చుకునేటప్పుడే చేసి మూల్యాంకనం పిల్లల

అభ్యసనాన్ని మెరుగుపరచడానికి ఉపాధ్యాయుడు అని అప్పటికప్పుడే ప్రయత్నించేది. పిల్లలకు support చేసేది. కాబట్టి ఉపాధ్యాయుడు తరగతిగదిలో, బయట కల్పించే అభ్యసన సన్నివేశాలన్నింటిలో విద్యార్థులు పాల్గొంటున్న విధానాన్ని, ఏమి నేర్చుకున్నారు? అనే తీరును పరిశీలించడం, దానిని మెరుగుపరచడానికి అవసరమైన కృత్యాలు కల్పించి సహకరించడమే మూల్యాంకనం. కాబట్టి నిర్మాణాత్మక మూల్యాంకనాన్ని సమర్థంగా నిర్వహించడం అవసరం. విద్యార్థి ఏమి నేర్చుకున్నాడు, ఎలా నేర్చుకుంటున్నాడు, ఎక్కడ తప్పులు చేస్తున్నారు, ఎక్కడ సమస్యలు ఎదుర్కొంటున్నాడు అనేది కేవలం పరీక్ష పెట్టడం ద్వారా కాకుండా నిత్యం తరగతిలో బోధనాభ్యసనం జరిగేటప్పుడు  వివిధ అంశాలపై చర్చలు జరిగేటప్పుడు గమనించడమే! పిల్లలు ఏమి మాట్లాడుతున్నారు అనీ పాఠం మధ్య, చివర ఉన్న అభ్యాసాలపై చర్చ జరిగేటప్పుడు ఎలా సమాధానాలు చెపుతున్నారు అనే దానిని బట్టి విద్యార్థి ప్రగతిని మనం అప్పటికప్పుడు అంచనా వేయవచ్చు. అప్పుడే మనం పిల్లలకు అవగాహన కలిగేటట్లు వివిధ పద్ధతుల ద్వారా కృషి చేయవచ్చు.

కింది ఉదాహరణను గమనిద్దాం.

అజయ్ 4వ తరగతి చదువుతున్నాడు. ఒకరోజు ఉపాధ్యాయుడు విద్యార్థులతో వారి స్నేహితుని గురించి రాయమన్నాడు. పిల్లలు వారి వారి స్నేహితులగురించి రాస్తుండగా ఉపాధ్యాయుడు అజయ్ రాయడంలో పడుతున్న ఇబ్బందిని గమనించాడు. ఉపాధ్యాయుడు అజయ్ దగ్గరకు వెళ్ళి కింది ప్రశ్నలు అడిగాడు. కొన్ని సూచనలు ఇచ్చాడు.

- నీ స్నేహితుడంటే నీకు ఎందుకు ఇష్టం?
- నీ స్నేహితునిలో నీకు నచ్చినవి ఏవి? నచ్చనివి ఏవి?
- నీకు, నీ స్నేహితునికి సంబంధించిన ఒక మంచి సంఘటన ఏది?
- నీ స్నేహితుని గురించి ఇంకా ఏమేమి చెప్పాలనుకుంటున్నావు?

**ఆలోచించండి:**

- ఉపాధ్యాయుడు ఇలా అజయ్ దగ్గరకు వెళ్ళి ప్రశ్నించడంలో ఉద్దేశం ఏమై ఉంటుందని అనుకుంటున్నారు?
- ఇలా ఉపాధ్యాయుడు ప్రశ్నించడం మరియు సూచించడం ద్వారా అభ్యసనం మెరుగవుతుందా?
- ఉపాధ్యాయుడు విద్యార్థిలో ఏమి ఆశించి సహకరించాడు.
- ఇలా మధ్యలో ఉపాధ్యాయుని జోక్యం వలన విద్యార్థి ఏమి గమనిస్తాడు? అది అతని అభ్యసనానికి ఉపకరించిందా?
- పిల్లలు నేర్చుకొనేటప్పుడు ఎక్కడ వెనుకబడ్డారో, ఎక్కడ ఇబ్బందులకు గురిఅవుతున్నారో, ఎక్కడ ఆగిపోతున్నారో ఉపాధ్యాయుడు మదింపు, పరిశీలన ద్వారా గుర్తించి తగుసహాయం అందించాలి.

**FA ముఖ్య అంశాలు :**

- ఇది ఉపాధ్యాయుడు, పిల్లలు కలిసి సమన్వయంగా నిర్వహించుకునే విధానం.
- దీనిద్వారా పిల్లల స్థాయి గుర్తించి ఎక్కడ వారికి సహకరించాలి, ఎలా సహకరించాలి అనే వాటి గురించి ఉపాధ్యాయులు తెలుసుకుంటారు.
- ఇది బోధనలో అంతర్భాగంగా నిరంతరంగా జరిగే అభ్యసన మూల్యాంకన ప్రక్రియ. (Continuous)
- ఇది తర్వాత అభ్యసనానికి సహకరించడానికి ఉపకరిస్తుంది.
- ఇది అన్ని రకాల అభ్యసన లక్ష్యాలను సాధించడానికి సంబంధించినది.
- ఇది గుణాత్మక స్వభావం కలిగి ఉంటుంది. (Quality in learning)
- ఇది పిల్లలు "నేర్చుకోవడాన్ని నేర్పడం" (Learning how to learn) పై దృష్టిపెడుతుంది.
- ఇది పిల్లలు సాధించే సామర్థ్యాలను గుర్తించడానికి ఉపకరిస్తుంది.

## 3. అభ్యసనం యొక్క మూల్యాంకనం (Assessment of learning)

పిల్లలు ఆయా విషయాలను ఎంతవరకు నేర్చుకున్నారో తెలిపేదే అభ్యసనం యొక్క మూల్యాంకనం. విద్యార్థులు వివిధ అభ్యసన కృత్యాలలో పాల్గొంటూ వివిధ భావనలను, వ్యవహార రూపాలను, ప్రకియా నైపుణ్యాలను పొందుతారు. ఇలా పిల్లలు పొందిన జ్ఞానాన్ని కొంతకాలం తర్వాత పరీక్షించడమే "అభ్యసనం యొక్క మూల్యాంకనం". ఇది పిల్లల మార్కులు, గ్రేడుల రూపంలో ప్రదర్శితమౌతుంది. ఇది ఉపాధ్యాయులు లేదా బాహ్యనికషల లేదా రెండింటిచేత మూల్యాంకనం చేయబడుతుంది. ఇది సంవత్సరానికి 3 సార్లు జరుగుతుంది. అనగా త్రైమాసిక, అర్ధవార్షిక మరియు వార్షిక పరీక్షల రూపంలో ఉంటుంది. ఈ విధానంలో చాలామంది విద్యార్థులు ఒకేసారి ఒకేవిధంగా మూల్యాంకనం చేయబడతారు. సాధారణంగా టర్మ్ పూర్తయిన తరువాత నిర్వహించే పరీక్షలు "అభ్యసనం యొక్క మూల్యాంకనం" ను తెలియజేస్తాయి. ఇది పిల్లల అభ్యసన సాధనపై తుది నిర్ణయాన్ని ప్రకటించే పద్ధతి.

**అభ్యసనం యొక్క మూల్యాంకనం లక్షణాలు:**

- ఇది కేవలం ఉపాధ్యాయులు లేదా బాహ్యనికషల ఆధారంగా పిల్లల ప్రగతిని అంచనా వేస్తుంది.
- పిల్లల ప్రగతి ఫలితాలు మార్కులు మరియు గ్రేడుల ద్వారా ప్రదర్శించబడుతాయి.
- దీని ద్వారా పిల్లలందరినీ ఒకే విధానంలో మూల్యాంకనం చేయడం జరుగుతుంది.

**అభ్యసనం యొక్క మూల్యాంకనం ఉపయోగాలు:**

- పిల్లలు సాధించిన ప్రగతిని నమోదు చేయడానికి మరియు ఇతరులకు తెలియజేయడానికి
- పిల్లలు అభ్యసన లక్ష్యాలను ఏ మేరకు సాధించారో తెలుసుకోడానికి
- పిల్లల ప్రగతిని వారి తల్లిదండ్రులకు తెలియజేయడానికి

- పాఠశాల స్థాయిలో మరియు తరగతి స్థాయిలో పిల్లల గుణాత్మక అభ్యనాన్ని పోల్చుకోవడానికి
- బోధనాభ్యసన ప్రక్రియలను మెరుగుపరచుకోవడానికి

**ఈ విధానంలో ఉపాధ్యాయులు గుర్తుంచుకోవలసినది:**

- మూల్యాంకనంలో అన్ని సామర్థ్యాలను పరిశీలించాలి. పరిశీలించవలసిన అంశాలు / సామర్థ్యాలపై స్పష్టత ఉండాలి. సామర్థ్యాధారిత పరీక్షా పత్రం ఉపాధ్యాయుడు స్వయంగా తయారుచేసుకోవాలి.
- పిల్లల జవాబుపత్రాలు పరిశీలించినపుడు గమనించిన విషయాలను ఆధారం చేసుకొని ఎక్కడ వెనుకబడ్డారో గుర్తించి వాటిని సరిచేయడానికి కల్పించవలసిన బోధనాభ్యసన ప్రక్రియలపై అవగాహన ఏర్పరచుకోవాలి.
- ఉపాధ్యాయుడు గ్రహించిన విషయాలను తమ అభ్యసన ప్రక్రియలను మెరుగుపరచుకోడానికి ఉపయోగించుకోగలగాలి.

**అభ్యసనాన్ని ఎలా మదింపు చేయాలి:**

- పిల్లల ప్రగతిని నమోదు చేయడానికి ప్రత్యేక మాపనులు రూపొందించుకోవాలి. అభ్యసన కృత్యాలు నిర్వహించేటపుడే పిల్లలను పరిశీలించడం ద్వారా మూల్యాంకనం చేయడం చేయాలి.
- పిల్లల నోటుపుస్తకాలు, డైరీలు, పోర్టుఫోలియోలు, అనక్డోటులు, జట్టు నివేదికలు, ఉపాధ్యాయుని పరిశీలనలు మొదలైన వాటన్నింటిని మదింపు సాధనాలుగా ఉపయోగించుకోవాలి.
- ప్రతిరోజు తరగతిగదిలో నిర్వహించే బోధనాభ్యసన సన్నివేశాలలో పిల్లల ప్రగతిని పరిశీలించాలి. పిల్లలు నేర్చుకోవడానికి సహకారం అందించాలి. ఈ పరిశీలన ఆధారంగానే నిర్మాణాత్మక మూల్యాంకనంలో ప్రతి అంశంపై మార్కులు మరియు గ్రేడింగును నమోదుచేసుకోవాలి.
- మూల్యాంకనం కోసం రూపొందించే ప్రశ్నలు కేవలం పాఠ్యపుస్తక విషయానికే పరిమితం కాకుండా ఆలోచింపచేసేవిగా, బహుళ సమాధానాలు వచ్చేవిగా, సవాలుతో కూడినవిగా ఉండాలి.
- పిల్లల జవాబు పత్రాలను వారి సమక్షంలోనే సరిదిద్దాలి. లేకుంటే పిల్లలచే సరిదిద్దిస్తే వారు ఎక్కడ సరిగ్గా చేసారు, ఎక్కడ తప్పుచేసారు ఎలా సరిచేసుకోవాలో తెలుసుకుంటారు. నిర్థిష్టమైన సూచనలు ఇచ్చి పిల్లలు తమ సమాధాన పత్రాలను తామే దిద్దుకునేవిధంగా కూడా అవకాశం కల్పించడం వల్ల పిల్లల తమను తాము స్వయంగా సరిదిద్దుకోడానికి సిద్దపడతారు. చాలా ఉత్సాహంగా పాల్గొంటారు.
- కేవలం అభ్యసన ఫలితాలను మాత్రమే కాకుండా అభ్యసన అనుభవాలను మూల్యాంకనం చేయాలి (కృత్యాలు / ప్రాజెక్టులు). అందుకు తగిన విధంగా వ్యక్తిగత, జట్టు కృత్యాలను రూపొందించాలి.
- స్వీయ మూల్యాంకనాన్ని ప్రోత్సహించాలి. తరగతిగదిలో పిల్లలు ఉపాధ్యాయునితో జరిపే పరస్పర ప్రతిచర్యలు, చర్చలు పిల్లల సామర్థ్యాలను మూల్యాంకనం చేయడానికి అభివృద్ధి చేయడానికి తోడ్పడతాయి.

## మరికొన్ని మదింపు పద్ధతులు

నిర్మాణాత్మక తరగతి గదులలో పిల్లలు జ్ఞాననిర్మాణం చేసుకునే అనేక సందర్భాలను వివిధ రకాలైన మదింపు సాధనాలు, పద్ధతులు ఉపయోగించి ఉపాధ్యాయుడు పరిశీలించడానికి వీలుకలుగుతుంది. పిల్లలతో మౌఖికంగా మాట్లాడించడం, గ్రూపులలో చర్చింపజేయడం, ప్రదర్శింపజేయడం మొదలైన సందర్భాలన్నీ పిల్లలు తాము పరిశీలించబడుతున్నామని వారికి తెలియకుండానే పరిశీలించడానికి, మదింపు చేయడానికి వీలుకలుగుతుంది. దీనికై వివిధ రకాలైన మదింపు విధానాలను ఉపాధ్యాయుడు అర్థంచేసుకోవడం అవసరం.

- జట్టు మదింపు
- తోటి పిల్లలతో మదింపు
- స్వీయ మదింపు

**జట్టు మదింపు**

పిల్లలు ఒకరితో ఒకరు కలిసి చర్చిస్తూ నేర్చుకోవడానికి గ్రూపు కృత్యాలు ఎంతగానో ఉపయోగపడతాయని మనకు తెలుసు. గ్రూపు మదింపు చేయాలంటే గ్రూపు కృత్యంలో పిల్లలు ఎలా భాగస్వాములవుతున్నారో విశ్లేషించడం అవసరం. అందులోని విధానాన్ని గమనిద్దాం.

- గ్రూపు కృత్యాన్ని నిర్వహించడానికి ఉపాధ్యాయుడు సూచనలు ఇస్తాడు.
- పిల్లలు తమ తమ వ్యక్తిగత / జట్టు రూపకల్పనలతో గ్రూపులో కూర్చుంటారు.
- పిల్లలు తాము రూపొందించిన అంశాలను గ్రూపులలో ప్రదర్శిస్తారు.
- ఇతర గ్రూపు పిల్లలు దీనిపై అభిప్రాయాలు వ్యక్తంచేస్తారు.
- పై సూచనల ఆధారంగా తిరిగి కొత్త అంశాలను రూపొందిస్తారు.
- మరల ప్రతి గ్రూపు తమ తమ అంశాలు ప్రదర్శిస్తారు.
- ఇతర గ్రూపులు దానిపై మరల తమ అభిప్రాయాలు వ్యక్తంచేస్తారు.
- ఉపాధ్యాయుడు తన అభిప్రాయాలనుకూడా వినిపిస్తాడు.

గ్రూపు కృత్యంలో పిల్లలు నాణ్యమైన గ్రూపు నివేదికను ఇవ్వడానికి ప్రయత్నిస్తారు. ఒక గ్రూపు వారు తమ అభిప్రాయాలను వివరిస్తున్నప్పుడు మిగతా గ్రూపులలో అదే సమాచారం ఉన్నట్లయితే దానిని వదిలివేసి మిగిలిన అంశాలతో కొత్త కోణంలో ప్రదర్శిస్తారు. ఇతరులు చెప్పేది వినడం, తమ అంశంలో మార్పులు చేసుకోవడం వల్ల విషయాన్ని పూర్తిగా అవగతం చేసుకోగలుగుతారు. ఇతర గ్రూపులవారు చెప్పిన విలువైన సమాచారాన్ని కూడా గ్రహిస్తారు. అందువల్ల తరువాత మరింత సమర్థవంతంగా గ్రూపు నివేదిక ఇవ్వగలుగుతారు. మొత్తం తరగతిలేక గ్రూపు పని ద్వారా, ప్రదర్శన ద్వారా, జ్ఞానాన్ని పంచుకోవడం, ఒకరి ద్వారా ఇతరులు నేర్చుకోవడం జరుగుతుంది. (Social Learning)

**తోటి పిల్లలతో మదింపు:**

విద్యార్థులు చేసిన పనిని ఒకరి పని ఇంకొకరికి ఇప్పించి మదింపు చేయించాలి. దీనికి ఉపాధ్యాయుడు పిల్లలకు సూచనలివ్వాలి. అభ్యసనాంశాన్ని సమర్థవంతంగా పిల్లలు అర్థం చేసుకోవడానికి తోటిపిల్లలతో మదింపు చేయడం చక్కగా ఉపయోగపడుతుంది. అంటే ఇది ఒక మదింపు కార్యక్రమంగానేకాక అభ్యసన ప్రక్రియగాకూడా ఉపయోగపడుతుంది. అయితే తరగతిగదిలో పరస్పరం సహకరించుకుంటూ నేర్చుకోవడానికి తగిన వాతావరణం వుండడంతోపాటు పిల్లలకు ఒకరిపై ఒకరికి నమ్మకం ఉండడం కూడా అవసరం. ఈ విధమైన మదింపులో మొత్తం అభ్యసనంలో అభ్యాసకునికే ప్రధాన పాత్రవుంటుంది. అందువల్ల పిల్లలకు అభ్యసన లక్ష్యాలపట్ల, అభ్యసన అవకాశాలపట్ల, మదింపు పట్ల స్పష్టత కలిగించాలి. తోటిపిల్లల మదింపు వలన నాణ్యమైన అభ్యసనం అంటే ఏమిటో పిల్లలు మరింత స్పష్టంగా తెలుసుకోగలుగుతారు. వారు నిర్వహించిన పనినికూడా పునరాలోచించుకొని మార్చుకోగలుగుతారు.

నిర్మాణాత్మక మూల్యాంకనంలో నిర్వహించే లఘుపరీక్ష సమాధాన పత్రాలను తోటి పిల్లలతో మదింపు చేయించాలి. ఉపాధ్యాయుడు ఒక విద్యార్థి సమాధాన పత్రంలో రాసిన సమాధానాన్ని బోర్డు మీద రాసి విశ్లేషించాలి. భావం ఎలా ఉంది, ఎలా రాసారు, పదజాలంలో ఏ ఏ తప్పులు చేసింది చర్చించాలి. తరవాత సమాధాన పత్రాలను తోటి పిల్లలతో మదింపు చేయించాలి. రెండు, మూడవ నిర్మాణాత్మక మూల్యాంకనాలలో లఘుపరీక్ష సమాధాన పత్రాలను ఈ రకంగా మూల్యాంకనం చేయించాలి.

మరొక ఉదాహరణను గమనించండి.

ఏడో తరగతిలో ఉపాధ్యాయుడు సారస్వత సంఘ సమావేశాన్ని నిర్వహించడానికి 'పచ్చని చెట్లు – ప్రగతికి మెట్లు' అనే అంశంపై పిల్లలను ఉపన్యసించమన్నాడు. వారు ఎలా మాట్లాడుతున్నారో తోటి పిల్లలతో మదింపు చేయించారు.

| సంభాషణ | మధు | | సుధ | |
|---|---|---|---|---|
| | అవును | కాదు | అవును | కాదు |
| నా మిత్రుడు సరిగా సంభాషణ ప్రారంభించాడు | | | | |
| సందర్భానికి తగినట్లుగా భావాలు వివరించాడు | ✓ | | ✓ | |
| సరైన క్రమంలో సంభాషించాడు | | ✓ | ✓ | |
| చక్కని పదజాలం ఉపయోగించాడు | ✓ | | | ✓ |
| తోటి వారుచెప్పేది విన్నాడు | | ✓ | | ✓ |

## స్వీయ మదింపు

విద్యార్థి తను చేసిన పనిని లేదా పరీక్ష పేపరును ఉపాధ్యాయుడు ఇచ్చిన సూచనల ఆధారంగా తనకై తానే మదింపు చేసుకోవాలి. పిల్లలు అభ్యసన సన్నివేశాల్లో పూర్తిగా నిమగ్నమైనప్పుడు వారు సొంతగా నేర్చుకోగల్గుతారు.  అభ్యాసకుని యొక్క బలాలు బలహీనతలపై ఆధారపడి అభ్యసన సన్నివేశాలను రూపొందించినపుడు సమర్థవంతంగా నేర్చుకోవడానికి వీలుకలుగుతుంది. స్వయంగా ఆలోచించడం తనను తాను మదింపు చేసుకోవడం అభ్యసన ప్రక్రియలో శక్తివంతమైన మాపనిగా ఉపయోగడుతుంది.  స్వీయ మదింపు ద్వారా తన అభ్యసన లోపాలను తానే గుర్తించి అర్థం చేసుకోవడం వలన ఆ లోపాలను సవరించుకోవడానికి వ్యక్తిగతంగా కృషిచేస్తాడు. అభ్యాసకుడు స్వీయమదింపు ద్వారా తనను తాను పరిశీలించుకోవడం ఉపాధ్యాయునికి ఒక బోధనా వ్యూహంగా కూడా ఉపయోగపడుతుంది.  అభ్యసన లక్ష్యాలు, వాటిని ఎలా చేరుకోవాలో తెలిపే విధానాలపట్ల సరైన అవగాహన లేకపోతే పిల్లలు నేర్చుకోవడం ఎంతో కష్టతరంగా మారుతుంది.  స్వీయ మదింపు ఈ సమస్యకు చక్కని పరిష్కారంగా ఉపయోగపడడమేగాక పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది.  చెక్‌లిస్ట్‌లు, స్వీయ మదింపులో ప్రధాన సాధనాలుగా ఉపయోగపడతాయి.

### మనకు పిల్లల శక్తి సామర్థ్యాలు తెలుసా?

*'పిల్లల శక్తి సామర్థ్యాలపైన, వారి తెలివితేటలపైన అసలు మనకు విశ్వాసం వుందా? చిన్న చిన్న పాత్రలను కూడా మనం వారిని తాకనివ్వడం లేదు. వారు చేతికి తీసుకుంటే ఎక్కడ పడవేస్తారోనని సంశయంతో వుంటాము. పిల్లల చేత మనం ఎప్పుడైనా భోజనం వడ్డింపజేసుకున్నామా? వారిని దీపాలు వెలిగించడానికి అనుమతించామా? పొయ్యిలు రాజేయటానికి దగ్గర రానిచ్చామా?*

*'పిల్లవాడిని తన చేతులతో తీసుకొని తిననివ్వడంలోనే వాడికి సంతృప్తి వుంటుంది. వాడు స్వయంగా ఆడుకోవడంలోనే వాడికి ఆనందం ఉంటుంది. సొంతంగా నడవనివ్వటంలోనే వాడికి సంతోషం వుంటుంది. పిల్లవాడిని స్వయంగా అన్ని పనులు చేసుకోనిస్తేనే వాడు ఆనందానుభూతి చెందుతాడు. ప్రకృతి సిద్ధమైన ఈ హక్కులనన్నిటినీ మనం పిల్లవాడి నుంచి హరించి వేస్తున్నాం. ఇది సరియైనది కాదు.'*

*కనుక, పిల్లల్లో అద్భుతమైన శక్తులు ఉన్నాయనే విషయాన్ని మనం మొదట అర్థం చేసుకోవాలి. వారు తమ పనులు తామే చేసుకోగలరు. అలా చేసుకోవటంలోనే వారికి ఆత్మ సంతృప్తి. ఈ విషయాలను మనం మనస్సులో వుంచుకొని పిల్లల వికాసానికి తోడ్పడితే మన ఇళ్ళు బాలల పాలిట స్వర్గతుల్యాలవుతాయి.'*

**– గిజుభాయి**

# 4. మూల్యాంకనం చేయవలసిన అంశాలు

పాఠశాల విద్య పిల్లలలో సంపూర్ణ వికాసానికి దోహదపడాలన్నదే విద్యాలక్ష్యం. కాబట్టి పాఠశాలలో అమలుజరుగుతున్న అభ్యసన అనుభవాలలో పిల్లలు ఎలా పాల్గొంటున్నారు? ఏమి నేర్చుకుంటున్నారు? ఎలా అన్వయించుకోగలుగుతున్నారు? మొదలైనవన్నీ నిరంతరం పరిశీలించడం అవసరం. విద్యాహక్కు చట్టం నిర్దేశించినట్లుగా పిల్లలు స్థాయికి తగిన సామర్థ్యాలను సాధించగలుగుతున్నారో లేదో పరిశీలించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి మూల్యాంకనం చేయడం అవసరం కాబట్టి పిల్లల సంపూర్ణ వికాసాన్ని మూల్యాంకనం చేయాలంటే ఏ ఏ అంశాలు మూల్యాంకనంచేయాలో మననం చేసుకోవడం అవసరం. నిరంతర సమగ్ర మూల్యాంకనంలో కేవలం విషయాంశాలే కాకుండా పిల్లలు ప్రగతిని అన్నిరంగాలలోనూ మూల్యాంకనం చేయడం అవసరం. ఏ ఏ స్థాయిలలో ఏ ఏ అంశాలు మూల్యాంకనం చేయాలో పరిశీలిద్దాం.

**నిరంతర సమగ్ర మూల్యాంకనం – పరిశీలించవలసిన అంశాలు**

విద్య ద్వారా పిల్లల సర్వతోముఖాభివృద్ధికి కృషిచేయాలి కాబట్టి పిల్లలు నేర్చుకునే అంశాలలో స్పష్టత ఉండడం అవసరం. మనం ఇంతకాలంగా విషయాలు – సమాచారం తెలుసుకోవడమే 'చదువు'గా భావించాం. ఏ ఏ అంశాలయితే పాఠ్యపుస్తకాల రూపంలో ముందుకొచ్చాయో వాటిలోని విషయాలు మాత్రమే పరీక్షించడం అవే కీలకమైనవని భావించడం జరుగుతున్నది. జాతీయ విద్యా ప్రణాళిక చట్రం – 2005, విద్యాహక్కుచట్టం – 2009, రాష్ట్ర విద్యా ప్రణాళిక చట్రం – 2011 మొదలయినవన్నీ పిల్లలను భావిజీవితానికి తగిన వ్యక్తులుగా రూపుదిద్దడమే చదువు అని నిర్వచించాయి. కాబట్టి పాఠశాలలో కొన్ని ప్రాధాన్యత కలిగినవిగా (కర్రికులమ్ ఏరియా) కొన్ని సహాయక, అంత ప్రాధాన్యత లేనివిగా (కో–కరికులమ్) విభజించరాదు. రెండింటిని విద్యా ప్రణాళికాంశాలుగానే పరిగణించాలని సూచించారు.

సాధారణ పాఠశాల విద్యలో భాషలు, గణితం, సామన్య, సాంఘిక శాస్త్రాలకు మాత్రమే అత్యధిక ప్రాధాన్యత వుంటుంది. శారీరక వికాసానికి దోహదపడే అంశాలైన వ్యాయామం, క్రీడలు, ఆరోగ్యాలకు, మానసిక వికాసానికి దోహదపడే కళలు, జీవననైపుణ్యాలకు, ఉద్వేగ వికాసానికి దోహదపడే అభిరుచులు, వైఖరులు, విలువలకుకూడా సమాన ప్రాధాన్యత ఉండాలి. వీటిని అమలుపరచడంలో రెండు విధానాలు ప్రముఖంగా కనిపిస్తాయి. వీటిని సహపాఠ్యాంశాల పేరిట విడిగా ప్రవేశపెట్టడం. ప్రాధాన్యత కలిగిన సబ్జెక్టులుగా ప్రవేశపెట్టకపోవడం. పాఠ్యేతర అంశాలుగా చూడడం వల్ల, పరీక్షా అంశాలు కాకపోవడంవల్ల పాఠశాలలు వీటిపై దృష్టిపెట్టడంలేదు. వీటిపట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మొత్తం సమాజం వీటిని అప్రాధాన్య అంశాలుగానే పరిగణిస్తోంది. అందువల్ల పాఠ్యాంశాల్లో పూర్తిగా కలగలిపి

నిర్వహించడం లేదా సమాన ప్రాధాన్యత కలిగిన ప్రత్యేక సబ్జెక్టులుగా చూడడం అవసరం. పిల్లల మానసిక వికాసం వారి శారీరక, సాంఘిక, ఉద్వేగ వికాసాలపై ఆధారపడి ఉంటుందన్నది. నిరూపిత సత్యం విద్యార్థిలో పూర్తి వికాసానికి దోహదపడే 75% అంశాలుగా ఉన్న శారీరక, సాంఘిక, ఉద్వేగ విషయాలకు తక్కువ ప్రాధాన్యత ఇచ్చి 25% అంశంగా ఉన్న మానసిక వికాసంకోసం పాఠశాల వ్యవస్థలు పనిచేస్తుండడం వల్ల

| ప్రాథమిక స్థాయి | ఉన్నత పాఠశాల స్థాయి |
|---|---|
| 1. ప్రథమ భాష – తెలుగు/ఉర్దూ | 1. ప్రథమ భాష |
| 2. గణితం | 2. ద్వితీయ భాష |
| 3. పరిసరాల విజ్ఞానం | 3. తృతీయ భాష |
| 4. ఇంగ్లీషు | 4. గణితం |
| 5. కళలు, సాంస్కృతిక విద్య | 5. సామాన్యశాస్త్రం |
| 6. ఆరోగ్య,వ్యాయామ విద్య యోగ,ధ్యానం | 6. సాంఘికశాస్త్రం |
| | 7. కళలు, సాంస్కృతిక విద్య |
| 7. పని, కంప్యూటర్ విద్య | 8. ఆరోగ్య, వ్యాయామ విద్య, యోగ,ధ్యానం |
| 8. విలువల విద్య, జీవన నైపుణ్యాలు | 9. పని, కంప్యూటర్ విద్య |
| | 10. విలువల విద్య, జీవన నైపుణ్యాలు |

మన పిల్లల సంపూర్ణ వికాసానికి తీవ్ర విఘాతం కలుగుతున్నది. ఇప్పటివరకు సహపాఠ్యాంశాలుగా చూడబడ్డ అంశాలే వ్యక్తి నిర్మాణంలో కీలకపాత్ర వహిస్తాయి. కాబట్టి వాటికి తప్పనిసరి ప్రాధాన్యత అవసరం. కింద ఇవ్వబడిన అంశాలను కరికులంలో భాగంగా బోధించడం మరియు మూల్యాంకనం చేయడం అవసరం.

మూల్యాంకనం చేయవలసిన అంశాలను పరిశీలించినట్లయితే పాఠ్య విషయాలతోపాటు పిల్లల మానసిక, సాంఘిక, ఉద్వేగ, శారీరక వికాసాలను కూడా మూల్యాంకనం చేయడం అవసరం అని అర్థమవుతుంది. పిల్లల ప్రగతినిమూల్యాంకనం చేయడంలో ప్రాథమిక పాఠశాల స్థాయిలో 8 అంశాలు

ఉన్నత పాఠశాల స్థాయిలో 10 అంశాలు ఉన్నాయి. ఆయా అంశాలకు నిర్దేశించిన విద్యాప్రమాణాల ఆధారంగా పిల్లలను మూల్యాంకనం చేయాలి. నిర్మాణాత్మక మూల్యాంకనం చేసేటప్పుడు పిల్లలు వివిధ సందర్భాలలో ఎలా ప్రతిస్పందిస్తున్నారు, ఎలా నేర్చుకొంటున్నారు? పరిశీలించి నమోదు చేసుకోవాలి. పిల్లలు నేర్చుకొనేటప్పుడు, ఇచ్చిన పనిని చేసేటప్పుడు, గ్రూపు పనులను నిర్వహించేటపుడు పిల్లలు ఎలా పాల్గొంటున్నారో పరిశీలించాలి. ఉదాహరణకు ప్రాజెక్టు పనిలో జట్టుతో కలిసి పనిచేసే తీరును, ఇతరుల భావాలను అంగీకరించే/ వ్యతిరేకించే పద్ధతిని, కలుపుగోలుతనాన్ని, నాయకత్వ లక్షణాలను, జట్టు సభ్యునిగా ప్రవర్తిస్తున్న పద్ధతిని, భాగస్వామ్యాన్ని పరిశీలించాలి. అంటే ప్రాజెక్టుకు చెందిన విషయాంశాలతోపాటు పై విషయాల్ని కూడా మూల్యాంకనం చేయడం వలన సాంఘిక, ఉద్వేగ అంశాలను కూడా పరిశీలించినట్లవుతుంది. బోధనాభ్యసన ప్రక్రియలో భాగంగా విద్యార్థి ఎలా చదువుతున్నాడు? ఎలా రాస్తున్నాడు? ఎలా చర్చలలో పాల్గొంటున్నాడు? పాఠం చివర ఇచ్చిన ప్రశ్నలపై చర్చిస్తున్నాడా? సొంతంగా సమాధానాలు రాస్తున్నాడా? అనే అంశాలన్నిటినీ పరిశీలిస్తూ విద్యార్థిపై ఒక అంచనాకు రావాలి. దీని ఆధారంగానే మార్కులు, గ్రేడులు ఇవ్వాలి.

సంగ్రహణాత్మక మూల్యాంకనం చేసేటపుడు ఉపయోగించే రాత పరీక్ష, మౌఖిక పరీక్షలవంటి మూల్యాంకన సాధనాలతో ప్రాథమిక స్థాయిలో 8 అంశాలు ఉన్నత పాఠశాల స్థాయిలో 10 అంశాలు మూల్యాంకనం చేయాలి. మూల్యాంకనం చేయడంలో ఆయా తరగతులకు నిర్దేశించిన అభ్యసన ఫలితాలు / విద్యా ప్రమాణాలు గురించి ఉపాధ్యాయులు స్పష్టమైన అవగాహన కలిగి వుండాలి. అంటే ఒక సబ్జక్టుకు సంబంధించిన సామర్థ్యాలు పిల్లల్లో పెంపొందాయో లేదో తెలుసుకోవడానికి ఏ ఏ రకాలైన ప్రశ్నలు, పద్ధతులు ఉపయోగపడతాయో ఉపాధ్యాయుడు స్పష్టత కలిగి వుండాలి మరియు ఏ ఏ సామర్థ్యాలు పరీక్షించాలి. ఎలాంటి ప్రశ్నలు అడగాలో ఏ ఏ మూల్యాంకన విధానాలు, సాధనాలు ఉపయోగించాలో క్షుణ్ణంగా అవగాహన కలిగివుండాలి. ఇలాంటి వృత్తిపరమైన సామర్థ్యాలను పెంపొందించుకోడానికి ఉపాధ్యాయుడు నిరంతరం కృషిచేయాలి. నూతన పాఠ్యపుస్తకాలలో పాఠం చివరన ఇచ్చిన అభ్యాసాలు, ప్రశ్నలు విద్యాప్రమాణాల ఆధారంగా ఇవ్వబడినాయి. వీటిని పరిశీలించి అర్థంచేసుకుంటే ఉపాధ్యాయులు సులభంగా సామర్థ్యాల సాధన దిశగా బోధిస్తారు మరియు మూల్యాంకనం చేస్తారు.

## విషయవారీగా విద్యాప్రమాణాలు

**తెలుగు**
1. వినడం, ఆలోచించి మాట్లాడడం
2. ధారాళంగా చదవడం, అర్థంచేసుకోవడం.
3. స్వీయరచన (సొంతంగా రాయడం)
4. సృజనాత్మక వ్యక్తీకరణ
5. ప్రశంస
6. పదజాలం, వ్యాకరణాంశాలు

**హిందీ**
1. సున్‌నా, బోల్‌నా
2. అర్థగ్రహణ్ కే సాత్ పఢ్‌నా
3. స్వీయరచన్
4. సృజనాత్మక్ అభివ్యక్తీకరణ
5. ప్రశంస
6. వ్యాకరణ్, శబ్ద్‌భండార్

**ఇంగ్లీషు**
1. Listening, Speaking
2. Reading comprehension
3. Conventions of writing
4. Vocabulary
5. Grammar
6. Creative expression

**గణితం**
1. భావనల అవగాహన, సమస్య సాధన
2. కారణాలు చెప్పడం-నిరూపణలు
3. వ్యక్తీకరణ
4. సంబంధాలు
5. ప్రాతినిధ్యం-దృశ్యీకరణ

**పరిసరాల విజ్ఞానం**
1. విషయావగాహన
2. ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం
3. ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు
4. సమాచార నైపుణ్యాలు
5. బొమ్మలు, మ్యాపులు గీయడం, నమూనాల ద్వారా భావప్రచారం
6. ప్రశంస, విలువలు, జీవవైవిధ్యం పట్ల స్పృహ

**విజ్ఞాన శాస్త్రం**
1. విషయావగాహన
2. ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం
3. ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు
4. సమాచార నైపుణ్యాలు
5. బొమ్మలు, గ్రాఫ్‌లు గీయడం, నమూనాలు తయారుచేయడం ద్వారా భావప్రసారం
6. సౌందర్యాత్మక స్పృహ - విలువలు, ప్రశంస జీవ వైవిధ్యం - నిత్యజీవిత వినియోగం

**సాంఘికశాస్త్రం**
1. విషయావగాహన
2. విషయాన్ని చదివి అర్థంచేసుకోవడం, వ్యాఖ్యానించడం
3. సమాచార నైపుణ్యాలు
4. సమకాలీన, సామాజిక అంశాలపై ప్రతిస్పందన
5. పటనైపుణ్యాలు
6. ప్రశంస, విలువలు

**కళలు - సాంస్కృతిక విద్య**
1. బొమ్మలు గీయడం, నమూనాలు చేయడం రంగులు వేయడం, అలంకరణలు చేయడం
2. ఒరిగామి, టాన్‌గ్రామ్ కుట్లు, అల్లికలు
3. నాటికలు, ఏకాంకికలలో అభినయించడం, కొరియోగ్రఫీ
4. పాటలు పాడడం, వాద్యపరికరాల వినియోగం
5. నృత్యం, స్థానిక కళారూపాలు ప్రదర్శించడం

**ఆరోగ్య-వ్యాయామవిద్య**
1. ఆటలలో పాల్గొనడం, క్రీడాస్ఫూర్తి
2. యోగ, ధ్యానం, స్కౌట్స్, గైడ్స్ NCC
3. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య అలవాట్లు
4. కుటుంబ సంబంధాలు, భద్రత, ప్రథమ చికిత్స
5. ఆరోగ్యం, పౌష్టికాహారం, మంచి ఆహార అలవాట్లు

**పని, కంప్యూటర్ విద్య**
1. పనిముట్ల వినియోగం, వస్తువుల తయారీ
2. పాఠశాల కార్యక్రమాలలో పాల్గొనడం, అంతర కరికులమ్ కార్యక్రమాల నిర్వహణ, బాధ్యతలు నిర్వర్తించడం
3. కంప్యూటర్ ఆధారంగా నేర్చుకోవడం
4. కంప్యూటర్‌ను వినియోగించడం
5. సామాజిక కార్యక్రమాలు, శ్రమదానం

**విలువల విద్య - జీవన నైపుణ్యాలు**
1. మంచి-చెడు, విచక్షణాజ్ఞానం, సత్ప్రవర్తన
2. రాజ్యాంగ విలువలు పాటించడం
3. సహనం, దయ, తదానుభూతి మొదలగు వ్యక్తిగత విలువలు
4. జీవననైపుణ్యాలు, ఆలోచనా నైపుణ్యాలు
5. ఉపాధ్యాయులు, సహాధ్యాయులు పాఠశాల, సమాజం ప్రభుత్వ ఆస్తుల పట్ల సరైన వైఖరులు కలిగి ఉండడం

# విద్యాప్రమాణాలవారీగా అభ్యసన సూచికలు

## తెలుగు

### మొదటిదశ 1, 2 తరగతులు

**I. వినడం, అర్థంచేసుకోవడం, ప్రతిస్పందించడం / మాట్లాడడం**

- ఇతరులు చెప్పేది వినడంపట్ల ఆసక్తిని కలిగి ఉంటారు.
- విన్నదానిని అర్థంచేసుకుని ప్రతిస్పందించడం అనగా అడిగిన ప్రశ్నలకు జవాబులు చెప్పడం, ఏకాగ్రతతో విని భావాన్ని చెప్పగలగడం, విన్నదాని గురించి చెప్తారు.
- పరిచిత, అపరిచిత గేయాలు, కథలు, సంఘటనలు శ్రద్ధగావిని అర్థంచేసుకొని సొంత మాటల్లో / మాతృభాష/ ఇంటిభాషలో మాట్లాడతారు.
- సూచనలు విని అర్థంచేసుకోవడం, పాటించడం, ఉదా: తరగతి గదిలో ఇచ్చే సూచనలు, కృత్యాల నిర్వహణ సందర్భాల్లో ఇచ్చే సూచనలు, ఆటలు ఆడే సందర్భాల్లో ఇచ్చే సూచనలు అర్థం చేసుకుంటారు.
- ఇతరులు మాట్లాడేటప్పుడు స్వరంలోని హెచ్చుతగ్గులు, స్వర భేదాలు గుర్తించి అందుకు అనుగుణంగా భావాన్ని గ్రహించడం (కోపం, ఆశ్చర్యం, సంతోషం, విచారం మొదలైనవి) ప్రతిస్పందిస్తారు.

**II. ఆలోచించి మాట్లాడడం:**

- పిల్లలు తమ అనుభవాలను, ఆలోచనలను ఆసక్తితో చెప్తారు.
- పిల్లలు తమకు తెలిసిన, చూసిన, విన్న వాటిని గురించి చెప్తారు. తాము విన్న కథలు, కవితలకు తమ అనుభవాలను జోడించి చెప్తారు.
- పిల్లలు స్వేచ్ఛగా ప్రశ్నిస్తారు.
- పాఠశాలలో, తరగతి గదుల్లో తమ అవసరాలకోసం స్వేచ్ఛగా మాట్లాడతారు.
- చిన్న చిన్న కథలు సొంతమాటల్లో చెప్తారు.
- గేయాలు, పాటలు, సంభాషణల సారాంశాన్ని సొంతమాటల్లో చెప్తారు.
- వర్ణమాలలోని హ్రస్వాలు, దీర్ఘాలు, అల్పప్రాణాలు, మహాప్రాణాక్షరాలను స్పష్టంగా పలకాలి. అట్లే గుణింతాక్షరాలను, ద్విత్వ, సంయుక్తాక్షరాలను కూడా స్పష్టంగా పలుకుతారు.
- మాట్లాడేటప్పుడు స్పష్టోచ్చారణతో, భాషకు చెందిన నియమాలకు లోబడి అనగా అర్థవంతంగా తగినంత ఊనికతో మాట్లాడతారు.

**III. ధారాళంగా చదవడం, అర్థంచేసుకోవడం:**

- ఒక్కొక్క అక్షరాన్ని విడివిడిగా గుణిస్తూ చదవకుండా అర్థంచేసుకొంటూ చదువుతారు.
- చిత్రాలు, ముద్రితాంశాలను ఊహిస్తూ చదువుతారు.
- చదువుతున్న అంశంలో వాక్యాలను, పదాలను, అక్షరాలను స్పష్టంగా గుర్తించాలి, చదువుతారు.
- బాలగేయాలు, చిన్న చిన్న కథలు, సంభాషణలు, కార్టూన్ / చిత్రకథలు, గేయ కథలు చదువుతారు. అర్థంచేసుకోవాలి. సొంత మాటల్లో చెప్పగలగాలి. గేయాలను లయబద్ధంగా పాడుతారు.
- కవితలు, గేయాలలోని ప్రాసపదాలను, జంటపదాలను, ధ్వన్యనుకరణ పదాలను, కీలక పదాలను గుర్తించాలి. వాటి భావాన్ని గ్రహిస్తారు.
- పాఠశాలలోని 1, 2 తరగతుల స్థాయికి చెందిన బాలసాహిత్యం ఉదా: వానచినుకులు, కథావాచకాలు వంటి పుస్తకాలను చదువుతారు. సొంతమాటల్లో చెప్తారు. (విద్యాసంవత్సరంలో పిల్లలు కనీసం 30 పుస్తకాలు చదవాలి.)

**IV. స్వీయరచన (సొంతమాటల్లో రాయడం):**

- పిల్లలు రెండోతరగతి పూర్తయ్యేసరికి సరళపదాలు, గుణింత పదాలు, ఒత్తుల పదాలను తప్పులేకుండా రాస్తారు. అట్లే తమకు తెలిసిన పదాలను సొంతంగా రాస్తారు.

  ఉదా: జంతువులు, పక్షులు, వస్తువులు, పూలు, పండ్లు, కూరగాయలు, కుటుంబసభ్యులు మొదలగు వాటిపేర్లను తప్పులేకుండా రాస్తారు.
- అట్లే తమకు తెలిసిన, విన్న, చదివిన, చూసిన వాటి గురించి సొంతమాటల్లో 2, 3 వాక్యాలు రాస్తారు.
- పిల్లలు తమకు తెలిసిన వాటిని వాక్యాలరూపంలోరాసేటప్పుడు అర్థవంతంగా పూర్తి వాక్యాల్లో రాస్తారు.
- అక్షరాలను, పదాలను అందంగా రాయాలి. పదాలమధ్య సరైన దూరంతో రాయాలి. దోషరహితంగా రాస్తారు.

**V. పదజాలం:**

- వర్ణమాల, గుణింతాలు, ఒత్తు అక్షరాలతో పదాలను నిర్మిస్తారు.
- గళ్ళ నుడికట్టు, అంత్యాక్షరి వంటి భాషాక్రీడల్లో పాల్గొని పదాలను నియమానుసారం చెప్తారు, రాస్తారు.
- ప్రాసపదాలు, జంటపదాలు, ధ్వన్యనుకరణ పదాలు, తెలిసిన పదాలతో వాక్యాలు చెప్తారు, రాస్తారు.

**VI. సృజనాత్మక వ్యక్తీకరణ:**

- పిల్లలు తమ భావాలను బొమ్మలు గీయడం ద్వారా వ్యక్తపరుస్తారు.
- మౌఖిక, లిఖిత, ప్రదర్శనా రూపాలలో వ్యక్తపరుస్తారు.

## రెండవదశ 3, 4, 5 తరగతులు

1, 2 తరగతులలో సాధించిన సామర్థ్యాలతోపాటు పిల్లలు కింది వాటిని కూడా సాధించాలి.

**I. వినడం - అర్థం చేసుకోవడం, ప్రతిస్పందించడం:**

- ఇతరుల ఆలోచనలను విని అర్థంచేసుకోవడం, తన అభిప్రాయాలు (ఇష్టాయిష్టాలు, అంగీకరించడం, అంగీకరించకపోవడం వంటివి) వ్యక్తీకరిస్తారు.
- ఇతరులు చెప్పేది విని అర్థం చేసుకొని పదాలు, వాక్యాలు రాస్తారు, సొంతమాటల్లో చెప్తారు.
- పత్రికలు, రేడియో, టి.వి., వంటి ప్రసార మాధ్యమాలలో వార్తలు, కార్యక్రమాలు చూసి, విని అర్థంచేసుకోగలగడం, తిరిగి చెప్తారు.
- చిన్న చిన్న ప్రసంగాలు, ఉపన్యాసాలు విని అర్థంచేసుకుంటారు.
- అపరిచిత కథలు, సంభాషణలు, గేయాలు, పద్యాలు విని అర్థంచేసుకోవడం, సొంతమాటల్లో చెప్తారు.
- వివిధ సన్నివేశాలు, సంఘటనలకు చెందిన సూచనలు విని అర్థంచేసుకొని అనుసరిస్తారు.
- ఇచ్చిన అంశాలపై ఆలోచించి మాట్లాడతారు.

**II. ఆలోచించి మాట్లాడడం:**

- తమ భావాలను, అనుభవాలను, అభిప్రాయాలను సొంత మాటల్లో స్పష్టంగా, క్రమపద్ధతిలో చెప్తారు.
- తమకు తెలియని అంశాలగురించి, సందేహాలగురించి ఉపాధ్యాయులతోపాటు ఇతరులను నిర్భయంగా ప్రశ్నిస్తారు.
- చర్చలో పాల్గొనడం, తమ అభిప్రాయాలను చెప్తారు.
- తెలిసిన, చూసిన, విన్న అంశాలను ఎదుటివారికి అర్థమయ్యేలా క్రమపద్ధతిలో చెప్తారు.
- తరగతి గదిలో, బడి బయట వివిధ సన్నివేశాలలో సందర్భోచితంగా సరైన భాషను ఉపయోగించి మాట్లాడతారు.
- మాట్లాడేటప్పుడు ఉద్వేగానికి లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో తన భావాలను చెప్తారు.

**III. ధారాళంగా చదవడం, అర్థంచేసుకోవడం:**

- పిల్లలకు పుస్తకాలపట్ల ఆసక్తి పెంచడం చదవడం ఒక అలవాటుగా మార్చుకుంటారు.
- పాఠ్యపుస్తకంలోని వివిధ రూపాల్లోని పాఠ్యాంశాలను (పద్యాలు, పాటలు, గేయాలు, కథానికలు, వ్యాసాలు, సంభాషణలు, గేయకథలు) చదివి అర్థంచేసుకోవడం. వీటిలోని ముఖ్యమైన భావాన్ని, సారాంశం, ఆలోచనలను అన్వేషించుటకు పాఠ్యాంశాలను లోతుగా పరిశీలిస్తారు.
- చదువుతున్న అంశంలోని కొత్తపదాల అర్థాలను సందర్భాన్ని బట్టి గ్రహిస్తారు.

- చదవడం ద్వారా ఇతరుల అభిప్రాయాలను అర్థంచేసుకోవాలి. జ్ఞాన నిర్మాణం జరగడం. ఆనందాన్ని, సంతృప్తిని పొందుతారు.
- పోస్టర్లు, ప్రకటనలు చదివి అర్థంచేసుకుంటారు.
- వివిధ రూపాలలోని బాలసాహిత్యం అనగా కథలు, నాటికలు, వార్తాపత్రికలు, లేఖలు, చేతిరాత మొదలగు వాటిని ధారాళంగా చదవాలి, అర్థంచేసుకుంటారు.
- పాఠ్యపుస్తకం చివరగల నిఘంటువురూపంలోని పద పట్టికలను ఉపయోగించి అర్థాలను గ్రహించడం.
- చిత్రాలను, పాఠ్యాంశంతో పోల్చగలగడం, విశ్లేషిస్తారు.
- చదువుతున్న అంశంలోని పాత్రలను అర్థంచేసుకుంటారు.
- వేమన, సుమతి, తెలుగుబాల వంటి సులభమైన పద్యాలను రాగయుక్తంగా చదవడం, భావాన్ని గ్రహిస్తారు.
- ఇచ్చిన అంశాల ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయడం, తప్పొప్పులను గుర్తించడం, అర్థాలు గ్రహించడం, శీర్షికలు నిర్ణయించడం, విషయాన్ని క్రమపద్ధతిలో అమర్చుతారు.

**IV స్వీయరచన (సొంతమాటల్లో రాయడం):**

- చదవిన, విన్న, చూసిన విషయాలను, కథలు, తన అనుభవాలు, ఇష్టాయిష్టాలు మొదలైన వాటిని గురించి సొంతమాటల్లో రాస్తారు.
- రాసేటప్పుడు విరామచిహ్నాల్ని పాటించగలగడం. విషయాన్ని సంఘటనా క్రమంలో రాయగలగడం. అందంగా, దోషరహితంగా, స్పష్టంగా రాస్తారు.
- రాసేప్పుడు సంపూర్ణ వాక్యాలను అర్థవంతంగా సరైన పదాలను ఉపయోగించి రాస్తారు.
- తనకు నచ్చిన విషయాన్ని సేకరించి దాని గురించి రాస్తారు.
- చదివిన అంశములోని సారాంశాన్ని / భావాన్ని రాస్తారు.
- ఊహించి లేదా తానే ఆ స్థానంలో ఉంటే ఏం చేస్తారో రాయగలగాలి, ఆయా సందర్భాలలో తమ అనుభవాల గురించి, చూసిన సంఘటనలు, పండుగలు, జాతరలు మొదలగు వాటి గురించి రాస్తారు.
- ఇష్టమైనవాటి గురించి, ఇష్టముకాని వాటిగురించి తన భావాలను సొంతమాటల్లో రాస్తారు.
- తెలిసిన కథలను, సంఘటనలను సొంతమాటల్లో రాస్తారు.
- పాఠ్యాంశాలలోని పాత్రల గురించి, స్థలాల గురించి, సంఘటనలు, సారాంశాలు మొదలైన వాటిని సొంతమాటల్లో రాస్తారు.
- ఇచ్చిన అంశాన్ని వివరిస్తూ, సమర్థిస్తూ లేదా విభేదిస్తూ, తమ అభిప్రాయాలను తెలుపుతూ ఒకటి రెండు పేరాలు రాస్తారు.

**V. పదజాలం:**

- పదజాలాన్ని సందర్భోచితంగా ఉపయోగించగలగాలి. సొంత వాక్యాలలో రాస్తారు.
- చదువుతున్న అంశంలోని పదాలకు సమానార్థక పదాలను, వ్యతిరేక పదాలను, అర్థాలను గ్రహించడం వాటిని సందర్భాన్ని బట్టి గ్రహించడం, సందర్భోచితంగా వినియోగిస్తారు.
- వివిధ సందర్భాలకు చెందిన పదజాలాన్ని అర్థవంతంగా వినియోగిస్తారు.
- సందర్భాన్ని బట్టి అర్థాలను, నానార్థాలను, పర్యాయపదాలను గ్రహిస్తారు.
- కవితలు, గేయాలు, పాటలు, కథలలోని కీలక పదాలను గుర్తించడం. శబ్దసౌందర్యానికి చెందిన ప్రాస పదాలు, ధ్వన్యనుకరణ పదాలు, జంట పదాలు మొదలగు వాటిని సందర్భోచితంగా వినియోగిస్తారు.
- ఇతర విషయాలకు చెందిన సాంకేతిక (పారిభాషిక) పదజాలాన్ని అర్థంచేసుకోగలగడం, అభ్యసనను మెరుగుపరచుకుంటారు.
- పద పట్టికలు, గళ్ళ నుడికట్టు వంటి భాషా క్రీడల ద్వారా సందర్భోచితంగా పదాలను రాస్తారు.

**VI. సృజనాత్మక వ్యక్తీకరణ:**

- గేయాలను పొడిగించగలగడం, గేయాలను రాగయుక్తంగా పాడగలగడం, అభినయిస్తారు.
- కథలను పొడిగించగలగడం, వేరే ముగింపులను ఇవ్వగలగడం. శీర్షికలను సూచిస్తారు.
- కథలలో పాత్రలను మార్చి తిరిగి కథను రాస్తారు.
- పాత్రల స్వభావాన్ని వివరించగలగడం. పాత్రల లక్షణాలను సకారణంగా వివరిస్తారు. ఉదా: ఎవరు మంచివారు? ఎందుకు?

  తప్పు ఎవరిది? ఎందుకు?

  చెడ్డవారు ఎవరు? ఎందుకు?
- సంభాషణలు, కథలు రాయడం, వర్ణించి రాయడం, ఊహించి రాయడం, ఆత్మకథ రాయడం వంటివి చేస్తారు.
- బయోడేటా రాస్తారు.
- దినచర్యతోపాటు ఇష్టాయిష్టాలగురించి, తన అనుభూతులగురించి డైరీ రాస్తారు.
- ఉపాధ్యాయులకు, మిత్రులకు, బంధువులకు లేఖలు రాస్తారు.
- పాఠశాలలోని సమస్యల గురించి లేఖారూపంలో ప్రధానోపాధ్యాయులకు తెలియజేస్తారు.
- ఇష్టమైన మిత్రుడు, బంధువు, పండు, ఆట, ప్రాంతం, జంతువు, పాట, కథ మొదలగు వాటిగురించి సకారణంగా రాస్తారు.

- సూచనలు, ఆధారాలకనుగుణంగా కథ రాయడం, చిత్రాలు గీయడం వాటి గురించి వర్ణిస్తారు.
- గేయకథలు, కథలలోని పాత్రలను గుర్తించి సంభాషణ రూపంలో రాస్తారు.
- కథలను నాటకీకరణ చేస్తారు.
- కళాచిత్రాలు గీయడం, నమూనాలు తయారుచేసి ప్రదర్శిస్తారు, వివరిస్తారు.
- పోస్టరు, అభినందన పత్రాలు, ఆహ్వాన పత్రాలు, గ్రీటింగ్ కార్డులు, మాస్కుల తయారీ, నమూనాలు తయారుచేస్తారు.

**VII. ప్రశంస:**

- స్థానికంగా వాడే వివిధ భాషా ప్రక్రియలను ప్రశంసిస్తారు.
  ఉదా: ఒగ్గు కథలు, బుర్రకథలు మొదలైనవి.
- తోటి పిల్లలు రాసిన అంశాలను, గీసిన చిత్రాలను పరిశీలించి, అర్థంచేసుకొని అభినందిస్తారు.
- ఇతర భాషలకు చెందిన పిల్లలు మాట్లాడే పదాలు, వాక్యాలు అర్థంచేసుకోవడం. వారు తెలుగును వినియోగించడంలో సహకరిస్తారు.
- తరగతిలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అభ్యసనంలో సహకరిస్తారు.
- వివిధ మతాల, భాషలకు చెందిన పిల్లలు పాడే పాటలను వారితో కలిసి పాడుతారు.
- తోటి వారు, మహిళలు, ఇతర వర్గాలు, ఇతర సంస్కృతులు, సేవలు చేసిన వారిని, భాషా శైలిని ప్రశంసిస్తారు.

**VIII. భాషను గురించి తెలుసుకుందాం:**

- పదాలలోని హ్రస్వ, దీర్ఘాక్షరాల, అల్పప్రాణ, మహాప్రాణ అక్షరాలను స్పష్టంగా పలకడంలో తేడాను గుర్తిస్తారు.
- వాక్య నిర్మాణక్రమాన్ని అర్థంచేసుకుంటారు. (Syntax).
- భాషాభాగాలను అర్థంచేసుకొని వాక్యంలో గుర్తిస్తారు.
- వాక్యాలలోని నామవాచక, క్రియావిశేషణాలను గుర్తించడం, ఉపయోగించడం. ఉదాహరణలు చెప్తారు.
- వాక్యంలోని పదాల మధ్య సంబంధాన్ని గుర్తిస్తారు.
- పదాల స్వభావాన్ని గుర్తించి వర్గీకరిస్తారు.
- ఏకవచనం, బహువచనం రూపాలను అర్థంచేసుకుంటారు.
- భూత, వర్తమాన, భవిష్యత్ క్రియా రూపాలను గుర్తిస్తారు.

- ఇతర భాషల్లోని వాక్య నిర్మాణక్రమాన్ని మాతృభాష వాక్యనిర్మాణక్రమంతో పోలుస్తారు.
- కాలాలకు అనుగుణంగా క్రియలను ఉపయోగిస్తారు.
- వాక్యాల రకాలను (సామాన్య, సంయుక్త, సంక్లిష్ట) గుర్తిస్తారు.
- క్రియారహిత వాక్యాలు, కర్త, కర్మ, క్రియలను, విభక్తులను గురిస్తారు, ఉపయోగిస్తారు.

## మూడవ దశ 6, 7, 8 తరగతులు

ప్రాథమిక స్థాయిలో సాధించాల్సిన సామర్థ్యాలతోపాటు కింది సామర్థ్యాలను 8వ తరగతి పూర్తయ్యేసరికి సాధించాలి.

**I. వినడం – అర్థం చేసుకోవడం, ఆలోచించి మాట్లాడడం:**

- ప్రసంగాలలోని భేదాలను గుర్తించి అవగాహనతో అభిప్రాయాలు వ్యక్తీకరిస్తారు.
- చిన్న సంఘటనలను వర్ణిస్తారు.
- పద్య గేయ భావాలను వివరిస్తారు.
- కొత్త పద్యాల భావాలను ఊహించడం, సరైన దిశలో ఆలోచలను వ్యక్తీకరిస్తారు.

**II. ధారాళంగా చదవడం, అర్థంచేసుకోవడం:**

- ప్రాచీన సాహిత్యానికి చెందిన పద్యాలను, కథలను, గ్రాంథిక భాషలోని రచనలను (కథలను) చదివి అవగాహన చేసుకుంటారు.
- వ్యాసరూపంలోని అంశాలను, లేఖలను చదివి అర్థంచేసుకుంటారు.
- విభిన్న రూపాల్లోని సాహిత్య ప్రక్రియలను చదివి అర్థంచేసుకుంటారు.
- చదువుతున్న అంశాల్లోని కీలక అంశాలను గ్రహించడం, తగిన శీర్షికలు సూచిస్తారు.
- చదువుతున్న అంశాలను విశ్లేషించి ప్రతిస్పందిస్తారు.
- పత్రికల్లోని స్థానిక వార్తలతో పాటు ప్రాచుర్యం పొందిన సంఘటనలకు చెందిన వార్తలను చదివి అర్థం చేసుకుంటారు.

**III. స్వీయరచన:**

- దృశ్య, శ్రవణ, ప్రసార మధ్యమాలకు చెందిన కార్యక్రమాలపై అభిప్రాయాలను లిఖిత రూపంలో వ్యక్తపరుస్తారు.
- పాఠాల గురించి సూచిత అంశాలకు తాత్పర్యాలు, సారాంశాలు రాయడం. స్థలాలు, పాత్రలు, వ్యక్తులు, సంఘటనలు, కవులు, రచయితల గురించి సొంతమాటల్లో రాస్తారు.

- చదివిన, చూసిన, విన్న, తెలిసిన, అంశాలు గురించి సంక్షిప్తంగా/ వివరంగా రాస్తారు.
- ప్రశ్నలను అర్థం చేసుకొని, వాటి స్వభావానికి అనుగుణంగా ఉపయుక్తమైన భాషను ఉపయోగించి తగినరీతిలో సమాధానాలు రాస్తారు.
- రాసేటప్పుడు విరామచిహ్నాలను ఉపయోగించడం, సామాన్య, సంయుక్త, సంశ్లిష్ట వాక్యాలను రాస్తారు.

**IV. పదజాలం:**

- చదువుతున్న అంశాల్లోని ప్రకృతి, వికృతి పదాలను గుర్తిస్తారు.
- చదువుతున్న అంశాల్లోని జాతీయాలు, సామెతలను గుర్తించడం. వాటిని అర్థం చేసుకోవడం, తిరిగి సందర్భోచితంగా ప్రయోగిస్తారు.
- చదువుతున్న అంశాలలోని అవాంఛిత పదాల అర్థాలు తెలుసుకోవడానికి నిఘంటువులను సంప్రదిస్తారు.
- స్వయం అధ్యయనం ద్వారా అర్థాలను గ్రహిస్తారు.
- వార్తా పత్రికల్లోని పదజాలానికి చెందిన పజిల్స్, భాషా క్రీడలను సాధించడం అలవరచుకుంటారు.
- సంధి, సమాస పదాలను గుర్తిస్తారు, సందర్భోచితంగా ఉపయోగిస్తారు.
- మాండలిక భాషా రూపాలను గురిస్తారు, వినియోగిస్తారు.

**V. సృజనాత్మక వ్యక్తీకరణ:**

- తెలిసిన, చదివిన, విన్న, చూసిన అంశాన్ని వర్ణించి చెప్తారు, రాస్తారు.
- ఏకపాత్రాభినయం, పాత్రపోషణ చేస్తారు.
- సూచిత ఇతివృత్తం ఆధారంగా కథలు అల్లుతారు.
- ప్రాసపదాలు, తెలిసిన పదాలు ఉపయోగించి చిన్నచిన్న కవితలు రాస్తారు.
- స్వీయ అనుభవాలను, సృజనాత్మకంగా వ్యక్తపరుస్తారు.
- చిన్న ప్రకటనలు, నోటీసులు, ఆహ్వాన పత్రికలు రాయడం, శుభాకాంక్షలు తెలిపే కార్డులు, కరపత్రాలు తయారుచేస్తారు.
- మిత్రుల లేఖలకు ప్రతిలేఖలు రాస్తారు.
- దరఖాస్తులు రాస్తారు.
- చదివిన అంశానికి అనుగుణంగా భావాత్మక చిత్రాలు గీస్తారు.

- తనను గురించి రాస్తారు (ఆత్మకథలు రాస్తారు).
- నాటకీకరణానికై సంభాషణలు రాస్తారు, నాటకీకరణ చేస్తారు.
- ఇతివృత్తం/ అంశానికనుగుణంగా సమాజ ఉపయుక్త నినాదాలు రాస్తారు.
- నీతి వాక్యాలు రాస్తారు.
- గేయాలను పూరించడం, కొత్తవి రాస్తారు, అభినయిస్తారు.
- వార్తలను రాస్తారు.
- కార్టూన్లు గీస్తారు.
- సంకేత భాషను ప్రయోగిస్తారు.
- పాఠం సందేశాన్ని వ్యక్తీకరిస్తారు.
- ఊహలను వర్ణనాత్మకంగా వ్యక్తీకరిస్తారు.
- పాఠాన్ని ఇతర వ్యవహార రూపాల్లోకి మార్చుతారు.
- పోస్టర్లు తయారుచేస్తారు.
- జాతీయాలను ఉపయోగిస్తూ రచనలు చస్తారు.
- జానపద కళల్ని (బుర్రకథ వంటివి) ప్రదర్శిస్తారు.
- మాస్కులు తయారుచేస్తారు.

**VI. ప్రశంస:**

- ఇతర భాషలకు చెందిన కృత్యాలు, గేయాలు, పాటలు విని అర్థంచేసుకోవడం, ప్రశంసిస్తారు.
- ఇతర మతాలకు చెందిన పండుగలు (కార్యక్రమాలు) ఉత్సవాలలో పాల్గొనడం, వాటిని అర్థం చేసుకోవడం ప్రశంసిస్తారు.
- ఆయా భాషల్లోని విభిన్న సాహితీప్రక్రియలను చదవడం, ఆనందానుభూతి, (రసానుభూతి) పొందడం, ప్రశంసిస్తారు.
- ఇతర భాషల్లోని అంశాలను అర్థంచేసుకొని మాతృభాషలోకి అనువదిస్తారు.
- బాలికలు, ప్రత్యేక అవసరాలుకల పిల్లలలోని గొప్పతనాన్ని, నైపుణ్యాన్ని గుర్తించి ప్రశ్నిస్తారు. ఉదా: చక్కగా పాటలు పాడడం, మాట్లాడడం, బొమ్మలు గీయడం మొదలగునవి.
- ప్రత్యేక అవసరాలుకల పిల్లలను అర్థంచేసుకొని వారికి సహాయ సహకారాలందిస్తారు.
- కవిత్వాన్ని అర్థంచేసుకొని ప్రశంసిస్తారు.
- సాటిపిల్లల్లోని కళాభిరుచిని గుర్తించి ప్రశంసిస్తారు.

- మాండలికాలను అర్థంచేసుకోవడం, వాటి ప్రత్యేకతను ప్రశంసిస్తారు.
- వృద్ధులపట్ల గౌరవాన్ని, ఆదరాన్ని ప్రదర్శిస్తారు.
- ప్రత్యేక / విశిష్ట వార్తలను సేకరించి ప్రదర్శిస్తారు.
- ఆటల్లో ఓడిపోయిన జట్టులోనూ గొప్ప ఆటగాళ్ళుంటే, వాళ్ళను ప్రశంసిస్తారు.
- ఇతర భాషా సంప్రదాయాల్లోని గొప్పదనాన్ని అభినందిస్తారు.
- మన ఇతిహాసాలను ఆసక్తితో తెలుసుకుంటారు.
- అన్ని వృత్తులలోని గొప్పదనాన్ని గ్రహిస్తారు.
- సున్నితత్వానికి సంబంధించి ఆత్మపరిశీలన చేసుకుంటారు.
- జీవ వైవిధ్యం గొప్పదనాన్ని గ్రహించి అభినందిస్తారు.
- పిల్లలతో సన్నిహితంగా ఉండే పెద్దల గొప్పతనాన్ని గుర్తిస్తారు.
- శాంతి సభల్లో పాల్గొనడం, ప్రపంచశాంతి అవగాహన పొందుతారు.
- వస్తువుల / పదార్థాల అంతర్గత గుణాలను గమనించడం (పర్వతం, సముద్రం)
- సమాజసేవలో పాల్గొంటున్నవారి సేవాభావాన్ని, గొప్పదనాన్ని గ్రహిస్తారు.
- మన భాషలోని సామెతలు, జాతీయాలకు ఇతర భాషల్లోగల సమానార్థకాలను తెలుసుకుంటారు.

**VII. భాషాంశాలు:**

- వాక్య రకాలు, భేదాలు గుర్తిస్తారు.
- వాక్యాలలో విభక్తులు, ఉపవిభక్తులను గుర్తిస్తారు.
- బహువచన రూపాలు ఏర్పడే విధానాలను గుర్తించి సూత్రీకరిస్తారు.
- పదాలను కలపడం, విడదీయడం, పదాలు కలిసే సందర్భంలో జరిగే మార్పులను గుర్తించి సూత్రీకరిస్తారు.
- అలంకారాలు, ఛందస్సుకు సంబంధించిన ప్రాథమికావగాహన పొందుతారు.
- వ్యతిరేకార్థబోధక పదాలు ఏర్పడే విధానాలను సందర్భోచితంగా గుర్తిస్తారు. (అక్షరం, పదం, వాక్యాల స్థాయిలలో).
- ఇతర భాషల్లో వచ్చే వ్యతిరేకార్థక వాక్యాలు క్రియారూపాలలోని మార్పును గుర్తిస్తారు.

## నాల్గవ దశ 9, 10 తరగతులు

**I. అవగాహన – ప్రతిస్పందన:**

- స్థానిక కళారూపాలను విని, చూసి ప్రతిస్పందిస్తారు.
- ప్రసంగాలు, ఉపన్యాసాలు విని ప్రతిస్పందిస్తారు.
- ప్రచార ప్రసార సాధనాల భాషా రూపాలను, కొత్త పోకడలను అర్థం చేసుకుంటారు, ప్రతిస్పందిస్తారు, శాస్త్రీయంగా విశ్లేషిస్తారు.
- తల్లిదండ్రుల భాష, తాత, నానమ్మ, అమ్మమ్మల భాష, ప్రసార మాధ్యమాల భాష, ఉపాధ్యాయుల భాష, తన భాషల మధ్య తేడాను గుర్తిస్తారు.
- విన్న, చూసిన అంశాలపై మాట్లాడడం, సద్విమర్శ చేస్తారు.
- పాఠశాల ఉత్సవాలు, వివిధ దినోత్సవాల సందర్భంగా స్వేచ్ఛగా పాల్గొని ఆత్మవిశాస్వంతో మాట్లాడతారు.
- చదివిన లేదా విన్న అంశాల గురించి తార్కికంగా చర్చించటం, ప్రశ్నిస్తారు.
- చదువుతున్న అంశానికి చెందిన భావాన్ని గ్రహించడం, కీలక పదాలను గుర్తిస్తారు.
- వార్తాపత్రికలు లేదా ఇతర పత్రికల్లోని సామాజికాంశాలను చదివి వాటిపై ప్రతిస్పందిస్తారు.
- నేపథ్యాంశాల కోసం మూల గ్రంథాలను చదువుతారు.
- సగటున నెలకు మూడు కథల పుస్తకాలు, మాస పత్రికలను చదువుతారు.
- రచనల్లోని శైలీ భేదాలను అనుసరించి చదవడం, కొత్త పోకడలను గురిస్తారు.
- భాషా వాచకాలు, భాషేతర పాఠ్యపుస్తకాల్లోని భాషా తారతమ్యాన్ని గుర్తిస్తారు.
- ఇచ్చిన అంశంపై అప్పటికప్పుడే మాట్లాడతారు (సద్యోభాషణం).
- పిల్లలు తమ సమస్యలకు ప్రాతినిధ్యం వహిస్తూ మాట్లాడతారు.
- భిన్నాభిప్రాయాలు, విరుద్ధ భావాలు, ఘర్షణాత్మక వాతావరణంలో కూడా సంయమనంతో వ్యవహరిస్తారు.

**II. వ్యక్తీకరణ – సృజనాత్మకత**

- కథలను, విజ్ఞాన శాస్త్రాంశాలను, కాల్పనికాంశాలను, వివిధ ప్రక్రియలను చదివి, అర్థం చేసుకొని సొంతమాటల్లో రాస్తారు.
- ప్రసంగాలు, ఉపన్యాసాలు, చర్చలు వింటూ ముఖ్యాంశాలు రాస్తారు.
- చదివిన అంశాల గురించి ఎప్పటికప్పుడు ముఖ్యాంశాలు రాస్తారు.

- ఇచ్చిన ప్రశ్నలకనుగుణంగా విశ్లేషణాత్మకంగా జవాబులు రాస్తారు.
- అపరిచిత అంశాలను చదివి, ప్రశ్నలకు జవాబులు రాస్తారు.
- బయోడేటా పత్రాలు, దరఖాస్తులు, కళాశాల / పాఠశాల ప్రవేశ పత్రాలు మొదలగునవి సక్రమంగా పూరిస్తారు.
- చర్చలు, సంవాదాలను విని, వాటిలోని ముఖ్యాంశాల ఆధారంగా తన అభిప్రాయాలు రాస్తారు.
- సమస్యాధారిత వ్యాసాలను రాస్తారు.
- ప్రక్రియలను ఒకదాని నుండి మరొక రూపంలోకి మారుస్తారు. ఉదా: కథను గేయంగా; కథను సంభాషణగా; పద్యం కథగా.
- కరపత్రాలు, నివేదికలు, ఆహ్వాన పత్రికలు రాయడం. వివిధ రకాల లేఖలు రాస్తారు (వ్యక్తిగత/ అధికారిక/ పత్రికలకు)
- భాషా సంఘంలో సభ్యులుగా చేరి, పాఠశాల పత్రికల (మ్యాగజైన్) రూపకల్పనలో భాగస్వాములౌతారు.
- తనకు తెలిసిన వివిధ ప్రక్రియలలో రచనలు చేస్తారు.
- భాషా, సాంస్కృతిక వైవిధ్యాల పట్ల సానుకూలంగా స్పందిస్తారు.
- మాతృభాషలోని అంశాలను తనకు తెలిసిన ఇతర భాషల్లోకి అనువదించడం. ఇతర భాషల నుండి మాతృభాషలోకి అనువదిస్తారు.
- తాను చూసిన, చదివిన అంశాల పట్ల ప్రశంసాపూర్వకంగా రాస్తారు.
- సమాజం/ తరగతిలోని బహు భాషాతత్వాన్ని గుర్తించి, అభినందిస్తారు.
- ప్రత్యేకావసరాలు గల పిల్లల పట్ల, ఆడపిల్లల పట్ల సహానుభూతితో వ్యవహరిస్తారు.
- పిల్లలు ఏదైనా అంశాన్ని ఎంపిక చేసుకొని, సంబంధిత సమాచారాన్ని సేకరించుకొని, క్రమబద్ధీకరించి విశ్లేషణాత్మకంగా, లక్ష్యాత్మకంగా రాస్తారు.
- తనకు తెలిసిన ఇతర భాషా ప్రక్రియలను పోల్చడం, ప్రశంసిస్తారు.

**III. భాషాంశాలు (పదజాలం, వ్యాకరణాంశాలు)**

- వివిధ రంగాలకు చెందిన (క్రీడలు, సంగీతం, విజ్ఞానం, నిర్మాణం, వ్యవసాయం, వైద్యం, సాంకేతిక శాస్త్రం మొ॥వి) పదజాలంపై పట్టుసాధించడం. ఈ పద విజ్ఞానాన్ని వ్యవహారంలో ఉపయోగిస్తారు.
- ప్రాచీన సాహిత్యానికి చెందిన పదాలకు నిఘంటువు, కల్పతరువు, విజ్ఞాన సర్వస్వం లాంటి పుస్తకాలను వినియోగించి అర్థాలను గ్రహిస్తారు.
- వివిధ పదజాలాలకు చెందిన అర్థపరిణామం గురిస్తారు. (అర్థవ్యాకోచం, అర్థసంకోచం) ఉదా: ముష్టి – బిచ్చం.

- నుడికారాలు, జాతీయాలు, సామెతలు మొదలగు వాటి విశేషార్థాలు గ్రహిస్తారు, ప్రయోగ విధానం తెలుసుకుంటారు.
- వ్యుత్పత్తులు, నానార్థాలు, పర్యాయపదాలు, ప్రకృతి వికృతులు, వచనాలు మొదలగు వాటిని గుర్తించి సందర్భోచితంగా ప్రయోగిస్తారు.
- పద్య, గేయ, వచన రచనల్లోని నియమాలను గుర్తించడం. నిత్య వ్యవహారంలోని వాక్యాల్లో ఛందో, అలంకారాలను గుర్తిస్తారు.
- ప్రత్యక్ష/ పరోక్ష కథనాలు ఒక రూపం నుండి మరో రూపంలోకి మారుస్తారు.
- కర్తరి కర్మణి వాక్య భేదాలు గ్రహించి, ప్రయోగిస్తారు.
- కావ్యభాష/ ప్రాచీన భాష వాక్యాలను ఆధునిక వ్యావహారిక రూపంలోకి మారుస్తారు.
- పారిభాషిక పదాలు (నిత్యము, బహుళము, శత్రర్థకం.... మొ॥వి) అర్థం చేసుకొని, సమర్థంగా వినియోగిస్తారు.
- వివిధ రచనల శైలీ భేదాన్ని గుర్తిస్తారు.

**IV. భాషాకార్యకలాపాలు**

- ప్రాజెక్టు పని నిర్వహిస్తారు.
- మ్యాగజైన్లు, సంచికల రూపకల్పన చేస్తారు.
- బాలకవి సమ్మేళనాల్లో పాల్గొనడం, నిర్వహిస్తారు.
- పాఠశాలల్లో నిర్వహించే సాంస్కృతిక కార్యకలాపాల్లో పాల్గొనడం – నిర్వహిస్తారు.
- సాహిత్య రూపకాలు (భువన విజయం.... మొ॥వి) నిర్వహిస్తారు, పాల్గొంటారు.

# छठी कक्षा – द्वितीय भाषा

## अपेक्षित दक्षताएँ

**1. सुनना - बोलना**

- चित्र के बारे में बातचीत कर सकेंगे।
- गीत के बारे में बातचीत कर सकेंगे। धाराप्रवाह से गा सकेंगे।
- अपनी पसंद-नापसंद के बारे में बातचीत कर सकेंगे।
- किसी स्थान, कहानी आदि के बारे में बातचीत कर सकेंगे।
- फलों, फूलों के नाम बता सकेंगे।
- यातायात के साधनों के नाम बता सकेंगे।
- बाज़ार के संबंध में बातचीत कर सकेंगे।
- खाने की वस्तुओं के नाम कह सकेंगे।
- जानवरों के नाम कह सकेंगे।
- विद्यालय में हुए किसी कार्यक्रम के बारे में बातचीत कर सकेंगे।
- त्यौहार के विषय में बातचीत कर सकेंगे।
- दैनिक जीवन में प्रयोग में आने वाली वस्तुओं के नाम कह सकेंगे।
- चोट लगने पर प्राथमिक चिकित्सा किस प्रकार कर सकते हैं इसका वर्णन कर सकेंगे।
- दिये गये विषय से संबंधित अच्छाइयाँ बता सकेंगे।
- चित्र देखकर कहानी सुना सकेंगे।
- छोटे-छोटे प्रश्नों के उत्तर दे सकेंगे।
- अधूरी कहानी को आगे बड़ा सकेंगे।

**2. अर्थग्रहण के साथ पढ़ना**

- गीत में आए अक्षरों और शब्दों को पहचान कर पढ़ सकेंगे।
- शब्दों के अंतर पहचान कर उन पर या लगा सकेंगे।

- चित्र देख कर शब्द तथा वाक्य पढ़ सकेंगे।
- वर्ण पढ़कर उसकी पहचान वर्णमाला चार्ट में कर सकेंगे।
- वर्णों को जोड़कर पढ़ सकेंगे।
- शब्द पढ़कर जोड़ी बना सकेंगे।
- शब्द पढ़कर उनके उच्चारण का अंतर समझ सकेंगे।
- वर्ण और मात्रा को जोड़कर शब्द पढ़ सकेंगे।
- संयुक्ताक्षर और द्वित्वाक्षर पढ़ सकेंगे।
- प्रश्न पढ़कर उत्तर दे सकेंगे।
- कठिन व नये शब्दों के अर्थ शब्दकोश में ढूँढ कर पढ़ सकेंगे।
- पाठ में आए शब्दों को पढ़ कर संबंधित तालिका में लिख सकेंगे।
- चित्र और संबंधित वाक्य पढ़कर जोड़ी बना सकेंगे।
- वर्णों को पढ़कर संयुक्ताक्षरों के निर्माण की प्रक्रिया समझ सकेंगे।
- चित्र तथा वाक्यों को मिलाकर कहानी पढ़ सकेंगे।
- शब्द पढ़ कर बेमेल शब्द पर लगा सकेंगे।
- पाठ के विषय को पढ़ कर किसने कहा? किससे कहा? आदि प्रश्नों के उत्तर दे सकेंगे।

**3. स्वीयरचन**

- वर्णमाला लिख सकेंगे।
- संयुक्ताक्षर लिख सकेंगे।
- द्वित्वाक्षर लिख सकेंगे।
- मात्राएँ लिख सकेंगे।
- चित्र के नाम लिख सकेंगे।
- अक्षरों से नये शब्द बनाकर लिख सकेंगे।
- अक्षरों में मात्रा लगाकर लिख सकेंगे।

- वर्णों और मात्राओं से नये शब्द बनाकर लिख सकेंगे।
- दिये गये अक्षरों को मिलाकर शब्द लिख सकेंगे।
- विभिन्न मात्रा वाले शब्द तालिका में सही स्थान पर लिख सकेंगे।
- पशु-पक्षियों, रंगों के नाम लिख सकेंगे।
- वाक्य देखकर लिख सकेंगे।
- खेल के नाम लिख सकेंगे।
- खेल या अन्य विषय से संबंधित सामग्री के नाम लिख सकेंगे।
- चित्र के बारे में तीन-चार वाक्य लिख सकेंगे।
- अंकों को अक्षरों में लिख सकेंगे।
- वर्तनी सुधारकर सहीं शब्द लिख सकते हैं।
- मित्रों व परिवार जनों के नाम लिख सकेंगे।
- संयुक्ताक्षर से बनने वाले शब्द लिख सकेंगे।
- चित्र देखकर वस्तुओं के नाम लिख सकेंगे।
- दिये गये शब्दों से वाक्य बना सकेंगे।
- शब्दों के अर्थ मातृभाषा में लिख सकेंगे।
- संकेतों के आधार पर वाक्य बना सकेंगे।
- दिये गये संवाद को आगे बढ़ा सकेंगे।
- शब्दकोश में से अर्थ ढूँढ कर लिख सकेंगे।
- स्वपरिचय लिख सकेंगे।

# सातवीं कक्षा – द्वितीय भाषा

## अपेक्षित दक्षताएँ

**1. सुनना - बोलना**

- चित्र देखकर बातचीत कर सकेंगे।
- पसंद-नासंद के बारे में कह सकेंगे।
- पाठ सुनकर क्या? क्यों? कैसे? आदि प्रश्नों के उत्तर दे सकेंगे।
- पाठ में आये पात्र के विषय में अपने विचार कह सकेंगे।
- दिये गये विषय का वर्णन क्रमानुसार कर सकेंगे।
- त्यौहारों के बारे में बता सकेंगे।
- दिये गये विषय की उपयोगिता के बारे में बता सकते हैं।
- किसी इमारत का वर्णन कर सकेंगे।
- लोक-नृत्य के बारे में बता सकेंगे।
- गीत, दोहे धाराप्रवाह के साथ गा सकेंगे।
- कहानी सुना सकेंगे।
- कवि, लेखक या महापुरुष के बारे में बता सकेंगे।
- देश की प्रशंसा कर सकेंगे।

**2. अर्थग्रहण के साथ पढ़ना**

- पाठ संबंधित विषय को पढ़कर जोड़ी बना सकेंगे।
- पाठ पढ़कर विषय संबंधित प्रश्नों के उत्तर दे सकेंगे।
- पाठ पढ़कर वाक्यों को क्रम में लिख सकेंगे।
- पाठ में किसने क्या कहा जैसे अंशों को रेखांकित कर सकेंगे।

- पाठ में आये उद्धरण चिह्न [" "] संबंधित वाक्यों को पहचान कर पढ़ सकेंगे।
- पाठ में किसने क्या कहा? क्यों कहा? कब कहा? किस लिए कहा? आदि प्रश्नों के उत्तर दे सकेंगे।
- वाक्य पढ़कर (√) सही या गलत (x) का चिह्न लगा सकेंगे।
- वाक्य पढ़कर गलत वर्तनी सुधार सकेंगे।
- पाठ का विषय पढ़ कर उससे जुड़ी पंक्तियाँ सुना सकेंगे।
- पाठ पढ़ कर भाव संबोधित पंक्तियाँ रेखांकित कर सकेंगे और लिख सकेंगे।
- वाक्य पढ़ कर पाठ के आधार पर बाद में आने वाले वाक्य लिख सकेंगे।
- महापुरुषों के चित्र पढ़ कर उनके नाम लिख सकेंगे।
- वाक्य पढ़ कर सही विकल्प से रिक्त स्थान की पूर्ति कर सकेंगे।
- वाक्य पढ़ कर अनेक शब्दों के लिए एक शब्द लिख सकेंगे।
- पाठ में आये नये शब्द या कठिन शब्द के अर्थ शब्दकोश में पढ़ कर समझ सकेंगे।

**3. स्वीयरचन**

- पाठ के विषय से संबंधित क्यों? कब? कैसे? आदि प्रश्नों के उत्तर लिख सकते हैं।
- छुट्टी-पत्र लिख सकेंगे।
- तालिका बनाकर विवरण लिख सकेंगे।
- अच्छी आदतों के बारे में लिख सकेंगे।
- त्यौहारों के बारे में लिख सकेंगे।
- किसी ऐतिहासिक स्थल के बारे में लिख सकेंगे।
- दोहे लिख सकते हैं।
- दोहे या कविता का भाव लिख सकते हैं।
- कवि परिचय लिख सकते हैं।

- संकेतों के आधार पर अनुच्छेद, पाठ का सारांश लिख सकते हैं।
- दिये गये विषय के बारे में पाँच-छः वाक्य लिख सकते हैं।

**4. शब्द भंडार**

- विषय से संबंधित शब्द लिख सकेंगे।
- शब्द के सही अर्थ लिख सकेंगे।
- शब्दों से वाक्य बना सकेंगे।
- शब्दों को अलग कर सही शीर्षक, उपयोग, वर्ग आदि से लिख सकेंगे।
- शब्दों के अर्थ समझकर संदर्भानुसार उनका प्रयोग कर सकेंगे।
- शब्दों के अर्थ समझकर उनके विलोम तथा वचन लिख सकेंगे।
- तुक संबंधी शब्द, जोड़ी वाले शब्द लिख सकेंगे।
- वर्ग पहेली से भाषाओं, जंतुओं, पक्षियों त्यौहार इत्यादि के नाम चुनकर लिख सकेंगे।
- जोड़ी वाले शब्दों को मिलाकर वाक्य बना सकेंगे।
- शब्दों के अंतर पर ध्यान देते हुए पढ़ सकेंगे।

**5. भाषा की बात**

- भाषा-भाग को समझकर पाठ में उसे रेखांकित करना।
- वाक्य निर्माण के क्रम को समझना।
- वाक्यों में शब्दों के बीच संबंध को समझना।
- शब्दों को समझकर उसका वर्गीकरण करना।
- एकवचन, बहुवचन शब्द पहचानना।
- सम्बोधन वाले शब्द लिखने का तरीका समझना।
- उदाहरण के आधार पर संज्ञा शब्द समझकर वाक्यों में रेखांकित करना।
- मैं, तुम, आप शब्दों का प्रयोग कर सही वाक्य का निर्माण करना।

- सर्वनाम शब्द रेखांकित करना। सर्वनाम के रूप समझना।
- विशेषण शब्द पहचानना।
- पर्याय शब्द समझना।
- शब्द पढ़कर लिंग पहचानना।
- क्रिया शब्द पहचानना
- क्रिया विशेषण शब्द पहचानना।
- शब्दों का अर्थ समझकर उनका प्रयोग नये वाक्यों में करना।
- दिये गये वाक्य को विपरीतार्थक वाक्य में परिवर्तित करना।

**6. सृजनात्मक अभिव्यक्ति**

- दिये गये विषय पर अपने विचार प्रकट करना।
- संकेतों के आधार पर दिये गये विषय के बारे में अनुच्छेद लिखना।
- कविता, कहानी, भाषण आदि को आगे बढ़ाना।
- छुट्टी पत्र, किसी स्थान का वर्णन करते हुए पत्र लिखना।
- दिनचर्या / डायरी लिखना।
- गीत या कहानी की विधा बदलकर लिखना।
- संभाषण आगे बढ़ाना / लिखना।
- सूचना के आधार पर चित्र बनाना।
- आत्मकथा लिखना।
- नाटकीकरण करना।
- चित्र का वर्णन करना।

# आठवीं कक्षा - द्वितीय भाषा

## अपेक्षित दक्षताएँ

**1. सुनना - बोलना**

- गीत, कविताएँ गा सकेंगे।
- लयात्मक रूप से गा सकेंगे।
- अभिनय कर सकेंगे।
- अलग-अलग विधाओं (कविता, कहानी, संवाद आदि) के पाठ समझ सकेंगे।
- ज्ञात, सुने गये, देखे गये विषयों के बारे में अपने शब्दों में क्रमिक रूप से कह सकेंगे।
- व्यक्तियों तथा पाठ में आए पात्रों के बारे में अपने विचार कह सकेंगे।
- अलग-अलग संदर्भों के अनुसार उचित भाषा का प्रयोग कर सकेंगे।
- पाठ का सारंश अपने शब्दों में कह सकेंगे।
- पाठ व पाठ से संबंधित चित्रों के बारे में चर्चा कर सकेंगे।
- कविता/पाठ के शीर्षक पर अपने विचार अभिव्यक्त कर सकेंगे।
- पाठ में आए विवरण के आधार पर अन्य उदाहरण दे सकेंगे।
- देखे व सुने गये संदर्भों के आधार पर अंतर स्पष्ट कर सकेंगे।

**2. अर्थग्रहण के साथ पढ़ना**

- पाठों की विधाओं के अनुकूल धाराप्रवाह के साथ पढ़ सकेंगे।
- पढ़े हुए अंशों के बारे में कौन? क्या? कहाँ?........ जैसे प्रश्नों के उत्तर दे सकेंगे।
- पढ़े हुए अंशों में युग्म शब्द, विलोम शब्द आदि पहचान सकेंगे।
- पढ़े हुए अंशों के शब्दार्थ संदर्भ के अनुसार ग्रहण कर सकेंगे।
- पढ़े हुए अंश समझ सकेंगे। अपने शब्दों में बता सकेंगे।
- शब्दकोश की सहायता से पाठ में नये शब्दों के अर्थ-ग्रहण कर सकेंगे।
- दिये गए भाव से संबंधित पंक्तियाँ पाठ में पहचान सकेंगे।
- पाठ के आधार पर वाक्यों को सही क्रम में लिख सकेंगे।

- पाठ के आधार पर अधूरे वाक्य पूरे कर सकेंगे।
- कविता की पंक्तियों के अर्थ ग्रहण कर सकेंगे।
- गद्यांश/पद्यांश पढ़कर उनके उत्तर दे सकेंगे।
- चित्र देखकर दिये गये प्रश्नों के उत्तर दे सकेंगे।
- वाक्य में दिये गये गये शब्दों के क्रम को सही कर सकेंगे।
- पाठ के आधार पर वाक्य में आयी गलती को पहचान सकेंगे।
- पाठ में आये अंग्रेज़ी शब्दों के अर्थ शब्दकोश में ढूँढ सकेंगे।
- पाठ के अनुच्छेद को पढ़कर प्रश्न व उत्तर बना सकेंगे।
- पोस्टर के आधार पर प्रश्नों के उत्तर दे सकेंगे।
- दिये गये चित्रों से संबंधित वाक्य पाठ में ढूँढ कर रेखांकित कर सकेंगे।
- दी गयी सूचना पढ़कर अनुच्छेद बना सकेंगे।

**3. स्वीयरचन**

- ज्ञात, सुने-देखे विषयों कहानियों, अपने विचारों पसंद-नापसंद आदि के बारे में अपने शब्दों में लिख सकेंगे।
- बिना त्रुटियों के विराम चिह्नों का उपयोग करते हुए क्रम से लिख सकेंगे।
- संदर्भानुसार सही शब्दों का प्रयोग कर सकेंगे।
- उत्तर वाक्यों में लिख सकेंगे।
- शब्दों के विलोम शब्द, वचन बदल कर वाक्य फिर से लिख सकेंगे।
- दिये गए शब्दों के अर्थ लिख कर, वाक्य प्रयोग कर सकेंगे।
- लिंग, वचन के अनुरूप वाक्य लिख सकेंगे।
- वाक्यों में संज्ञा, सर्वनाम, विशेषण, क्रिया, क्रिया-विशेषण की पहचान कर सकेंगे और उनका व्यावहारिक प्रयोग कर सकेंगे।
- अभ्यासों की सूचना के अनुरूप कार्य कर सकेंगे।
- पाठ पढ़कर कौन? कैसे? क्यों, कहाँ? जैसे प्रश्नों के उत्तर लिख सकेंगे।
- पंक्तियों का भाव, सारांश लिख सकेंगे।
- पाठ के बारे में अपने विचार लिख सकेंगे।

## 4. शब्द-भंडार

- दिये गये शब्दों के अर्थ तेलुगु या अंग्रेज़ी में लिख सकेंगे।
- शब्द सीढ़ी बना सकेंगे।
- शब्दों के विलोम लिख सकेंगे।
- व्यवसाय से संबंधित शब्दावली लिख सकेंगे।
- वर्ग पहेली में शब्द पहचान सकेंगे।
- संदर्भानुसार शब्दों के अर्थ ग्रहण कर सकेंगे।
- शब्द समूह में से भिन्न शब्द पहचान कर लिख सकेंगे।
- शब्दों को तालिका में सही स्थान पर लिख सकेंगे।
- विषय से संबंधित शब्द लिख सकेंगे।
- उचित शब्द से रिक्त स्थान की पूर्ति कर सकेंगे।
- चित्र देख कर उनके नाम लिख सकेंगे।
- दिये गये शब्दों के आधार पर वाक्य बना सकेंगे।
- अंकों को शब्दों में लिख सकेंगे।
- दिये गये विकल्पों में सही उत्तर पहचान सकेंगे।
- शब्दों के विभिन्न रूप जान सकेंगे।
- शब्दों के समानार्थी शब्द लिख सकेंगे।

## 5. सृजनात्मक अभिव्यक्ति

- हाव-भाव के साथ कविता गा सकेंगे।
- पाठ की विधा बदल कर लिख सकेंगे।
- विषय के बारे में कल्पना कर लिख सकेंगे।
- कविता या कहानी आदि की पंक्तियों को पूर्ण कर सकेंगे।
- किसी घटना, स्थान या त्यौहार आदि का अपने शब्दों में वर्णन कर सकेंगे।
- जानकारी के आधार पर पोस्टर या विज्ञापन तैयार कर सकेंगे।
- दिये गये विषय पर पत्र या आत्मकथा लिख सकेंगे।

**6. प्रशंसा**

- पाठ संबंधित नैतिक मूल्यों को जानकर उसकी प्रशंसा कर सकेंगे।
- अच्छे और बुरे में अंतर पहचान कर अच्छाई की प्रशंसा कर सकेंगे।
- पाठ संबंधित किसी व्यवसाय, पात्र, वस्तु या किसी कार्य की प्रशंसा कर सकेंगे।
- किसी पर्याटक स्थल की प्रशंसा कर सकेंगे।
- डायरी लेखन की प्रशंसा कर सकेंगे।

**7. परियोजना कार्य**

- दिये गये विषय से संबंधित जानकारी एकत्रित कर सकेंगे।
- पढ़े गए पाठ से संबंधित अन्य कविता या कहानी एकत्रित कर सकेंगे या लिख सकेंगे।
- दीवार पत्रिका पर कहानी, गीत कविताएँ आदि चिपका सकेंगे।
- व्यवसायों से संबंधित चित्र इकट्ठा कर कक्षा में प्रदर्शित कर सकेंगे।
- दिये गये विषय से संबंधित जानकारी एकत्रित कर तालिका के रूप में व्यक्त कर सकेंगे।
- दूरदर्शन के किसी कार्यक्रम के बारे में लिख सकेंगे।
- किसी व्यक्ति, स्थान, वस्तु के बारे में जानकारी प्राप्त कर सकेंगे।

**8. भाषा की बात**

- संज्ञा/संज्ञा के भेद समझ सकेंगे।
- सर्वनाम/सर्वनाम के भेद समझ सकेंगे।
- विशेषण/विशेषण के भेद समझ सकेंगे।
- काल/क्रिया/क्रिया के भेद समझ सकेंगे।
- तुक वाले शब्द पहचान सकेंगे।
- विराम चिह्नों का प्रयोग व महत्व जान सकेंगे।
- वाक्य निर्माण समझ सकेंगे।
- सामान्य वाक्य को मिश्रित वाक्य में परिवर्तित कर सकेंगे।

# नौवीं कक्षा - द्वितीय भाषा

## अपेक्षित दक्षताएँ

**1. अर्थग्राह्यता - प्रतिक्रिया**

- पद्य, गीत, कविता, वार्तालाप आदि सुनकर समझ सकेंगे। अपने शब्दों में कह सकेंगे।
- सुने गये अंशों के प्रति अपने विचार प्रकट कर सकेंगे।
- पद्य, गीत धाराप्रवाह के साथ गा सकेंगे।
- अपठित अंश पढ़कर अर्थग्राह्यता के साथ उत्तर दे सकेंगे।
- सूचित पाठ्यांश का शीर्षक दे सकेंगे।
- पढ़े गये अंशों को क्रमिक रूप से बता सकेंगे।
- पाठ का सारांश या भाव अपने शब्दों में कह सकेंगे।
- भाव से संबंधित पंक्तियाँ पाठ में रेखांकित कर सकेंगे।
- पाठ पढ़कर कब, कौन, क्यों, किससे इत्यादि प्रश्नों के उत्तर दे सकेंगे।
- किसी विषय के बारे में अपने विचार प्रकट कर सकेंगे।
- दिये गये वाक्यों से संबंधित वाक्यों को जोड़कर अर्थपूर्ण वाक्य बना सकेंगे।
- प्रश्न संबंधित सही विकल्प का चयन कर सकेंगे।

**2. अभिव्यक्ति - सृजनात्मकता**

- पाठ्यांश की घटनाओं अंशों, पात्रों स्थानों विषयों के बारे में समझ कर अपने शब्दों में लिख सकेंगे।
- अधूरे विषय कहानी, कविता आदि आगे बढ़ा सकेंगे।
- पाठ में आये पात्र के स्थान पर स्वयं को रखकर पाठ फिर से लिख सकेंगे।
- शब्दों का संदर्भानुसार सही प्रयोग कर सकेंगे।
- शब्दों के अर्थग्रहण कर उसका उपयोग अपने दैनिक जीवन में कर सकेंगे।
- भाषा खेल, वर्गपहेली की सहायता से शब्द लिख सकेंगे।
- पाठ की विधा बदल कर लिख सकेंगे।
- निमंत्रण, बधाई पत्र, दिवार पत्रिका आदि तैयार कर सकेंगे।
| 3. సమాచార నైపుణ్యాలు (సమాచార సేకరణ – పరిశీలనలు, ప్రశ్నించడం, ఇంటర్వ్యూ, ప్రయోగాలు మొ॥నవి, సమాచార విశ్లేషణ–పట్టికలు, గ్రాఫులు రూపంలో నమోదు, విశ్లేషణ, నివేదిక రాయడం) | • సమాచారాన్ని సేకరించడం.<br>• సేకరించిన సమాచారాన్ని పట్టికలో నింపడం.<br>• పట్టిక ఆధారంగా విశ్లేషించడం.<br>• విశ్లేషణ ఆధారంగా ఒక నిర్ణయానికి రావడం. | • పుస్తక సమీక్షలు, వార్తాంశాలను, సంపాదకీయాలను సమీక్ష చేయడం<br>• సమాచార పట్టికలు తయారు చేయగల్గడం.<br>• వివిధ వనరుల ఆధారంగా సమాచారాన్ని సేకరించగల్గడం.<br>• సేకరించిన సమాచారాన్ని పట్టికలో నింపగలగడం.<br>• సమాచారాన్ని గ్రాఫుల రూపంలో ప్రదర్శించడం.<br>• ప్రశ్నల ఆధారంగా విశ్లేషణ చేయడం.<br>• ఒక నిర్ణయానికి రావడం. |

| సామర్థ్యాలు | దశ - 2<br>6, 7, 8 తరగతులు | దశ - 3<br>9, 10 తరగతులు |
|---|---|---|
| 4. సమకాలీన, సామాజిక అంశాలపై ప్రతిస్పందన (ప్రస్తుత సమాజంలో ఉన్న సమస్యలు వార్తాపత్రికలు, మీడియాలలో చర్చిస్తున్న అంశాలు, సమస్యలు, సంస్థల పనితీరు మానవహక్కులు పర్యావరణం మొ॥వి) | • సమస్యకు కారణాలు చెప్పగల్గడం.<br>• సమస్య సంఘటన గురించి ప్రశ్నించ గల్గడం.<br>• సమస్యలను విశ్లేషించడం.<br>• సమస్యకు కారణాలు ఊహించగల్గడం.<br>• సమస్యకు తన దృష్టిలో పరిష్కారాలు సూచించగలగడం. | • సమస్యకు కారణాలను వివిధ కోణాలలో ఆలోచించగల్గడం.<br>• ఆలోచనలు రేకెత్తించే ప్రశ్నలు వేయగల్గడం.<br>• ఊహించిన కారణాలు సమస్యకు దగ్గరగా ఉండడం.<br>• సమస్యలపై బహుకోణాలలో చర్చించడం.<br>• పరిష్కారాలను సూచించడం. |
| 5. పట నైపుణ్యాలు<br>• పటాలు గీయడం (గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర, దేశ, ప్రపంచ పటాలు మొ॥వి.<br>• పటాలను చదవడం, వ్యాఖ్యానించడం, పటాలలో ప్రదేశాలను, ఇతర అంశాలను గుర్తించడం.<br>• పటాలలో ప్రదేశాలను ఇతర అంశాలను గుర్తించడం. | • పాఠశాల, గ్రామం, మండలం, జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఇండియా పటాలు గీయగల్గడం.<br>• పటంలో ఇచ్చిన అంశాలను గుర్తించ గల్గడం.<br>• పటం ఆధారంగా ఒక చోటు నుండి మరొక చోటుకు చేరుకోగల్గడం (చిరునామా తెలుసుకొనడానికి)<br>• పటం ఆధారంగా సమాచారాన్ని రాయగల్గడం.<br>• పటం గురించి మాట్లాడగల్గడం, రాయడం.<br>• సూచనలు, సంకేతాలను అర్థం చేసుకోగల్గడం. | • పాఠశాల, గ్రామం, మండలం, జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఇండియా, ప్రపంచ పటాలు గీయగల్గడం.<br>• పటంలో ఇచ్చిన అంశాలను గుర్తించ గల్గడం.<br>• పటం ఆధారంగా ఒక చోటు నుండి మరొక చోటుకు చేరుకోగల్గడం (చిరునామా తెలుసుకొనడానికి)<br>• పటంలో ఇచ్చిన గుర్తుల ఆధారంగా విశ్లేషించగల్గడం.<br>• పటాన్ని వివిధ సందర్భాలలో ఉపయోగించగల్గడం.<br>• ఇంధనం, సమయం వినియోగంపై ఒక అవగాహన కలిగివుండడం.<br>• పటాలను చదవడం, వ్యాఖ్యానించడం, పటాలలో ప్రదేశాలను, ఇతర అంశాలను గుర్తించడం, పటాల ఆధారంగా ప్రాంతాల వివరాలను, భౌగోళిక పరిస్థితులను వివరించడం. |

| సామర్థ్యాలు | దశ - 2<br>6, 7, 8 తరగతులు | దశ - 3<br>9, 10 తరగతులు |
|---|---|---|
| 6. ప్రశంస, విలువలు | • ప్రకృతి వనరులు సంరక్షించాలన్న స్పృహ కలిగిఉండడం.<br>• పురుషులు, స్త్రీలు సమానంగా పనులలో పాలుపంచుకోవాలనే స్పృహ ఉండడం. సమాన గౌరవం ఇవ్వడం.<br>• వన్యప్రాణులను సంరక్షించడం.<br>• చారిత్రక, వారసత్వ సంపదల గొప్పతనాన్ని గుర్తించడగల్గడం, ప్రశంసించడం.<br>• నాణాలు, స్టాంపులు, ప్రత్యేక చిత్రాలు మొదలైన వాటిని సేకరించడం.<br>• స్థానిక ప్రాధాన్యతవున్న అంశాలను చూడడం వాటి గురించిన సమాచారాన్ని సేకరించడం.<br>• పాఠశాలపై, సమాజంపై, తోటివారిపై, ప్రభుత్వ ఆస్తులపై మంచి, సానుకూల వైఖరులు కలిగి ఉండడం. మంచి పనులుచేయడం, ఇతరులు చేస్తున్న పనులను గుర్తించడం, ప్రశంసించడం ఇతరులకు సహాయపడడం, ప్రకృతి వనరులను కాపాడడం మరియు పెంపొందించడం. | • ప్రకృతి వనరులు సంరక్షించాలన్న స్పృహ కలిగిఉండడం.<br>• సంస్కృతి సాంప్రదాయాలను ప్రశంసించడం.<br>• వారసత్వంగా వచ్చిన ఆచార సంప్రదాయాలను సంరక్షించుకోగల్గడం.<br>• కొత్త కొత్త విషయాలు తెలుసుకోవాలనే ఉత్సుకత చూపడం, ప్రశింసించడం.<br>• నూతన ప్రదేశాలను సందర్శించాలనే కుతూహలం కలిగి వుంటారు. అక్కడి విశేషాలను గుర్తించగలుగుతారు.<br>• పాఠశాలపై, సమాజంపై, తోటివారిపై, ప్రభుత్వ ఆస్తులపై మంచి, సానుకూల వైఖరులు కలిగి ఉండడం. మంచి పనులుచేయడం, ఇతరులు చేస్తున్న పనులను గుర్తించడం, ప్రశంసించడం ఇతరులకు సహాయపడడం, ప్రకృతి వనరులను కాపాడడం మరియు పెంపొందించడం. |

### పిల్లల తప్పులు...

*'మనం పిల్లలకు మాటిమాటికి అడ్డుపడకుండా వుంటే, వారిని నిరాశా నిస్పృహలకు లోనుచేయకుండా వుంటే వారు ఎన్నిసార్లయినా తమ ప్రయత్నాలు పట్టువిడువక చేస్తూ తమ పనిలో సంపూర్ణత్వాన్ని సాధించే తీరుతారు. ఎందుకంటే ప్రతి వ్యక్తీ తాను చేసే పనిని సమగ్రంగా, బాగా చేయాలని తపించిపోతుంటాడు. దీనినే పెద్దవారు అర్థం చేసుకోగలిగితే పిల్లలను వారి స్వేచ్ఛకు వదలి వేయగలుగుతారు.'*

'అయితే దీని అర్థం సంపూర్ణమంటే ఏమిటి? అసంపూర్ణమంటే ఏమిటి? లోపాలంటే ఏవి? లోపరహితాలు అంటే ఏవి? అనే విషయాలు పిల్లలకు అసలు చెప్పరాదని కాదు. వారి ఎదుట మనం మంచి ఆదర్శాన్ని వుంచాలి గాని, వారి తప్పులనే లెక్కగడుతూ వుండరాదు. అలా చేస్తూవుంటే వారిని మనం అజ్ఞానులుగా, అవివేకులుగానే వుంచిన వారమవుతాము.'

**– గిజుభాయి**

## సహపాఠ్యవిషయాల మూల్యాంకనం

పిల్లలు సమగ్ర అభివృద్ధి సాధించడమే పాఠశాల విద్యాశాఖ ప్రధాన లక్ష్యం. ఇందుకోసం పాఠ్యవిషయాలు అనగా భాషలు, భాషేతర సబ్జక్టులతో పాటు పిల్లల ఆసక్తులు / అభిరుచులు, వైఖరులు, విలువలు, పనిపట్ల శ్రద్ధ, గౌరవభావం, కళలు, ఆటలు వంటి వాటిల్లో పాల్గొనడం చొరవ ప్రదర్శించడం వంటివి పెంపొందించడానికి వ్యాయామ, ఆరోగ్య విద్య, కళలు – సాంస్కృతిక విద్య, పని మరియు కంప్యూటర్ విద్య, విలువలు విద్య మరియు జీవన నైపుణ్యాల వంటి సహపాఠ్య విషయాల గురించి చర్చిస్తారు. ఈ నేపథ్యంలో బోధనతోపాటు వీటిలో పిల్లల ప్రగతిని అంచనావేసి వారు అభివృద్ధి చెందేలా చూడాలి.

**ఆవశ్యకత :** సహపాఠ్య విషయాలను కూడా ఇప్పుడు పాఠ్య విషయాలుగానే గుర్తిస్తున్నారు. పిల్లల అభివృద్ధికి తోడ్పడే విషయాల పట్ల పిల్లలకు అవగాహన కల్పించడం, అభ్యాసం కల్పించడం, వాటిపట్ల ధనాత్మకవైఖరి కల్గిఉండి, సొంత దృక్పథాన్ని ఏర్పరచుకోవడం, తద్వారా ఆనందంగా జీవించడం అనేది ముఖ్యమైనది. 'విద్య' అనే పదానికి విస్తృతమైన అర్థం ఉంది. కానీ ప్రతిదాన్ని పాఠ్యపుస్తకాలు, పరీక్షలు, మార్కులకు పరిమితంచేసి నేర్చుకోవడంలోని ఆనందాన్నుండి పిల్లలను దూరంచేస్తున్నామని విద్యావేత్తలు ఆవేదన చెందుతున్నారు. విద్య ద్వారా పిల్లల్లో జ్ఞానాభివృద్ధి భావోద్వేగాల నియంత్రణ, సాంఘికాభివృద్ధి, నైతికాభివృద్ధి, శారీరకాభివృద్ధి వంటివి జరగాలి. విచక్షణతో నిర్ణయాలు గైకొనాలి. సమస్యా పరిష్కారశక్తిని పెంపొందించుకోవాలి. ఉల్లాసంగా, ఉత్సాహంగా, ఆనందంగా జీవితాన్ని గడపాలి. ఇందుకు అవసరమైన జ్ఞానాన్ని, నైపుణ్యాలను, సామర్థ్యాలను, వైఖరులను విద్య ద్వారా పిల్లలు పొందాలి.

ఆటలు, పాటలు, నృత్యం, సంగీతం వస్తువులు / నమూనాలు తయారుచేయడం, బొమ్మలు గీయడం వంటివి సృజనాత్మకమైనవి. వీటి వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుంది. వీటిలో పాల్గొన్నా, సాధన చేసినా కాలం అర్థవంతంగా గడపడంతోపాటు ఉద్రేకం తగ్గి భావోద్వేగాలు నియంత్రణలో ఉంటాయి. ఆలోచించడం, వ్యక్తీకరించడం, వైవిధ్యం ప్రదర్శించడం అనేవి సాధారణ సబ్జక్టులలో ఉన్నా, సహపాఠ్య విషయాల ద్వారా వీటిలో మరింత అవగాహన పిల్లలకు కల్గుతుంది. పాఠ్యవిషయాలు కూడా సహపాఠ్య విషయాలవల్ల అర్థవంతంగా మారుతాయి. కాబట్టి నిరంతర సమగ్ర మూల్యాంకనంలో భాగంగా పాఠ్య విషయాలతో పాటు సహపాఠ్య విషయాలను సాధించవచ్చు.

**ఉద్దేశం :**

ప్రధానంగా సహపాఠ్య అంశాలను నిర్వహించడం ద్వారా ప్రతి ఒక్కరు ఉన్నత నైపుణ్యాలు సాధించి కళాకారుడుగానో, క్రీడాకారుడుగానో తయారుచేయడం కాదు. వాటిపట్ల అభిరుచి పెంచుకోవడం, వాటివల్ల కల్గే ప్రయోజనాలు గుర్తించడం, వాటిలో పాల్గొనడం, వాటిని ప్రశంసించడం వంటివి చేయగలగాలి. తద్వారా పిల్లలు భవిష్యత్తులో సంతృప్తితో, ఆనందంగా, స్వీయక్రమశిక్షణతో, హేతుబద్ధంగా జీవితాన్ని కొనసాగిస్తారు. సహకారధోరణి అలవడుతుంది. వీటిని దృష్టిలో పెట్టుకొని వాటి ఉద్దేశాలను గమనిద్దాం.

- పిల్లలు సమగ్ర అభివృద్ధి (All round Development) ని సాధించడం.
- వివిధ సహపాఠ్య అంశాలు, కార్యక్రమాలపట్ల ఆసక్తి పెంచుకోవడం.

- వివిధ కార్యక్రమాలలో (క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆరోగ్యకార్యక్రమాలు మొదలగునవి) పాల్గొనడం.
- కళలు, సంస్కృతి, సంప్రదాయాలు, కళాకారులు, క్రీడాకారులు, ప్రకృతి... మొదలగువాటిని ప్రశంసించడం.
- క్రమశిక్షణ పూరిత జీవితం, ఉద్వేగాలను అదుపులో పెట్టుకోవడం, విచక్షణతో వ్యవహరించడం, జీవననైపుణ్యాలు కల్గిఉండడం, ఆనందంగా జీవించడం... వంటివి అలవడడం.
- మంచి లక్షణాలు అలవాటుగా మారడం.

**పాఠశాలలో సహపాఠ్య అంశాల నిర్వహణ, బాధ్యతలు:**

- పాఠశాలకు ప్రభుత్వం ద్వారా అందచేసిన అకడమిక్ క్యాలండర్‌లో ఒక్కొక్కదానికి ఎన్ని పీరియళు ్ళ ఉన్నాయో గమనించాలి.
- పాఠశాల కాలనిర్ణయపట్టికలో అకడమిక్ క్యాలండర్‌లో సూచించిన విధంగా తరగతులవారీగా పీరియళ్ళు కేటాయించాలి.
- వీటిని అమలుపరచడానికి పాఠశాలలోని ఉపాధ్యాయులకు బోధనలను అప్పగించాలి.
- ఇందుకోసం ఉపాధ్యాయులు సమావేశం నిర్వహించాలి. ఎవరెవరిని సహపాఠ్య విషయాలైన శారీరక, ఆరోగ్యవిద్య, కళలు – సాంస్కృతిక విద్య, విలువల విద్య, జీవన నైపుణ్యాలు, పని, కంప్యూటర్ విద్య పట్ల ఆసక్తి ఉందో అడగాలి.
- ఉపాధ్యాయులు ఆసక్తినిబట్టి బాధ్యతలు అప్పగించాలి.
- ఉన్నత పాఠశాల స్థాయిలో ఒకవేళ ఎవరూ ముందుకురానట్లయితే ఉపాధ్యాయులకు కింది విధంగా బాధ్యతలను కేటాయించవచ్చు.
  - వ్యాయామ ఉపాధ్యాయుడు – శారీరక, ఆరోగ్య విద్య కార్యక్రమనిర్వహణ
  - సైన్సు ఉపాధ్యాయుడు – పనివిద్య, కంప్యూటర్
  - సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు – కళలు, సాంస్కృతిక విద్య
  - భాషోపాధ్యాయులు (తెలుగు) – విలువల విద్య, జీవన నైపుణ్యాలు
- ప్రాథమిక పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయుల అభిరుచిని బట్టి ప్రధానోపాధ్యాయుడు బాధ్యతలు కేటాయించాలి.
- సహపాఠ్యాంశాలలో కూడా పిల్లల ప్రగతిని అంచనావేయాలి.
- సంగ్రహణాత్మక మూల్యాంకనంలో భాగంగా వాటికి కూడా గ్రేడింగ్ ఇవ్వాలి.
- CCE రిజిష్టరు, పిల్లల క్యుములేటివ్ రికార్డులో నమోదుచేయాలి.
- పాఠశాలలో మాసవారీగా నిర్వహించే పాఠశాల యాజమాన్యకమిటీ సమావేశం / తల్లిదండ్రుల సమావేశంలో సహపాఠ్యాంశాలలో పిల్లలు సాధించిన / సాధిస్తున్న ప్రగతి గురించి తెలియజేయాలి.

## విద్యాప్రమాణాలవారీగా అభ్యసన సూచికలు

## కళలు, సాంస్కృతిక విద్య

| సామర్థ్యాలు | 1, 2 తరగతులు | 3, 4, 5 తరగతులు | 6, 7, 8 తరగతులు | 9, 10 తరగతులు |
|---|---|---|---|---|
| 1. రంగులు వేయడం చిత్రాలు గీయడం / అలంకరణ | • చుక్కలు కలుపుతూ, స్టెన్సిల్ ఆధారంగా చిత్రాలు గీయడం.<br>• అవుట్‌లైన్ చిత్రాలను క్రేయాన్స్‌తో రంగులు దిద్దడం.<br>• తనకు నచ్చిన బొమ్మల గురించి, రంగుల గురించి (చెప్పగలగడం) మాట్లాడడం.<br>• చేతులతో వేళ్ళతో రంగులు అద్దుతూ బొమ్మలు గీయడం | • తనకిష్టమైన చిత్రాలు, లైన్ గీయడం, గ్రేడ్ ఆధారంగా రంగు పెన్సిల్స్, స్కెచ్‌లతో రంగులు వేయడం.<br>• చిత్రాలు గీయడంలో సరిచేయడంలో, తన వస్తువులను ఇతరులతో పంచుకోవడంలో సహకరించడం.<br>• చిత్రాలను, ముగ్గులను పూలతో, ఆకులతో రంగులతో అలంకరించడం.<br>• రకరకాల అచ్చులతో, వేలిముద్రలతో బొమ్మలు వేయడం. | • ప్రకృతి దృశ్యాలు, ఇష్టమైన చిత్రాలు, షేడింగ్స్‌తో చిత్రాలు గీయడం<br>• వాటర్ కలర్స్, పోస్టర్ కలర్స్ తో రంగులు వేయడం.<br>• ఇతరుల చిత్రాలను చూసి తన చిత్రాలను మెరుగుపరచు కోవడం.<br>• మంచి చిత్రాలను అభినందించడం. చిత్ర కళాకారులను ప్రశంసించడం.<br>• సరైన రంగులను ఎంపిక చేసుకోవడం, కలర్, బ్రైట్‌నెస్‌ల ప్రాధాన్యతను గుర్తించడం, వినియోగించడం | • ఊహా చిత్రాలు, త్రిమితీయ చిత్రాలు, కార్టూన్‌లు, డిజైన్‌లు గీయగలడం. సరియైన రంగులు వేయగలగడం.<br>• పాఠశాలను, తన పరిసరాలను రంగు రంగుల ముగ్గులతో, చిత్రాలతో అలంకరించడం.<br>• మంచి చిత్రాలను సేకరించడం చిత్ర కళాకారుల అనుభవాలను తెలుసుకొని వారిని ప్రశంసించడం.<br>• చిత్రకళా ప్రదర్శనలను ఏర్పాటు చేయడం. |

| సామర్థ్యాలు | 1, 2 తరగతులు | 3, 4, 5 తరగతులు | 6, 7, 8 తరగతులు | 9, 10 తరగతులు |
|---|---|---|---|---|
| నమూనాల తయారీ, బొమ్మల తయారీ | • మట్టితో చిన్న చిన్న ఆకారాలు తయారు చేయడం.<br>• బొమ్మలను అలంకరించడం<br>• బొమ్మలతో రోల్‌ప్లే చేయాలి.<br>• తాను చేసిన బొమ్మల గురించి మాట్లాడడం. | • మట్టి, పుల్లలు వంటి సాధనాలతో బొమ్మలు చేసి రంగులు వేయడం.<br>• గుడ్డముక్కలతో, తాటాకులతో చాక్లెట్ పేపర్ వంటి వస్తువులతో బొమ్మలు చేయడం. తయారీలో ఇతరులతో సహకరించడం.<br>• చేతివేళ్ళతో బొమ్మలు, మాస్కులు చేయడం, మాటలు చెప్పడం.<br>• ఆకులతో బొమ్మలు చేయడం, ప్రదర్శించడం.<br>• స్క్రాప్ పుస్తకాలను తయారు చేయడం | • వివిధ రకాల సామగ్రితో పాఠ్యాంశాలకు అనుగుణమైన నమూనాలు బొమ్మలు చేసి రంగులు వేయడం.<br>• మూసలతో బొమ్మలు చేయడం.<br>• పరిసరాలలో కనిపించే నమూనాలను, విగ్రహాలను పరిశీలించడం, కళాకారులను ప్రశంసించడం.<br>• కెమెరా ఉపయోగించి ఫోటోలు తీయడం<br>• ఫోటోగ్రఫీ ప్రదర్శనలలో పాల్గొనడం | • కదలికలు కల్గిన భాగాలతో బొమ్మలు చేయడం. వైవిధ్యాన్ని ప్రదర్శించడం.<br>• మూసలు తయారుచేయడం. తయారీలో సహకరించడం.<br>• పప్పెట్స్ తయారు చేయడం, సామాజిక అంశాలపై ప్రదర్శనలు ఇవ్వడం.<br>• బొమ్మలు, నమూనాల తయారీదారులను కలిసి ఇంటర్వ్యూ చేయడం<br>• ఫొటోలు తీయడం, ప్రదర్శనలలో పాల్గొనడం<br>• సొంతంగా రూపొందించుకున్న లేదా సేకరించిన స్క్రిప్ట్ ఆధారంగా లఘు చిత్రం (షార్ట్ ఫిల్మ్) రూపొందించడం. |

| సామర్థ్యాలు | 1, 2 తరగతులు | 3, 4, 5 తరగతులు | 6, 7, 8 తరగతులు | 9, 10 తరగతులు |
|---|---|---|---|---|
| 2. ఒరిగామి టాన్‌గ్రామ్ | • పేపర్‌ను సమంగా మడిచి చించడం. రంగు కాగితపు ముక్కలను చిత్రాలపై అతికించడం.<br>• కాగితపు మడతలతో చిన్న బొమ్మలు చేయడం.<br>ఉదా: పడవ, రాకెట్‌లు, పర్సు మొదలైనవి.<br>• బొమ్మలు గురించి మాట్లాడడం. | • కాగితపు మడతలతో సులభమైన బొమ్మలు చేయడం.<br>ఉదా: టోపీలు, పక్షులు, పూలు, అబ్బాయి, కెమెరా మొదలైనవి<br>• 7 రకాల ముక్కలతో వివిధ రూపాలను చేయడం, వాటి గురించి చెప్పడం.<br>• కాగితపు మడతలతో బొమ్మలు ఎలా చేయాలో పుస్తకాల నుండి అవగాహన చేసుకోవడం ఇతరులకు నేర్పించడంలో సహకరించడం. | • ఎక్కువ మడతలతో కాగితపు బొమ్మలు చేయడం<br>ఉదా: జంతువులు, పక్షులు మొదలైనవి.<br>• 7 ముక్కలను కత్తిరించగలగడం వాటితో గణిత రూపాలు, వివిధ చిత్రాలను చేసి అతికించడం, ప్రదర్శించడం.<br>• కాగితపు మడతలతో బొమ్మలుగల పుస్తకాలను సేకరించి స్వయంగా తయారుచేయడం.<br>• అభినందించడం<br>• ఒరిగామి కథల పుస్తకాలు చదవడం. | • కాగితపు మడతలతో వస్తువులను విచిత్ర బొమ్మలను తయారు చేయడం.<br>ఉదా: కుర్చీ, సోఫా మొదలైనవి.<br>• వివిధ రకాల పూలను, వివిధ ప్యాట్రన్స్‌లో కాగితాలు కత్తిరించడం, అలంకరించడం.<br>• పేపర్ కవర్స్ తయారుచేయడం.<br>• వ్యర్థకాగితాలను పాఠశాల అలంకరణలో వినియోగించగల్గడం.<br>• ఒరిగామి ప్రదర్శనను ఏర్పాటు చేయడం, పాల్గొనడం. |

| సామర్థ్యాలు | 1, 2 తరగతులు | 3, 4, 5 తరగతులు | 6, 7, 8 తరగతులు | 9, 10 తరగతులు |
|---|---|---|---|---|
| కుట్లు, అల్లికలు | • చొప్ప, వెదురు, గుడ్డలతో తయారు చేసిన బొమ్మలను చూసి ఆనందించడం, ప్రశంసించడం.<br>• తాళ్ళతో జడలు అల్లడం. | • పరిసరాలలో లభించే చొప్ప, వెదురు, తాటాకుల బొమ్మలు చేయడం.<br>• సూది, దారంతో చేయదగిన చేతితో కుట్లు వేయడం, గుండీలు కుట్టడం.<br>• సొంతంగా పప్పెట్లను తయారు చేయడం.<br>• పప్పెట్లను ఉపయోగించి ప్రదర్శనలివ్వడం. | • వైరుతో చేయబడిన వస్తువులను చేయడం (బుట్టలు అల్లడం).<br>• గుడ్డపై వేసిన డిజైన్‌పై రంగు దారాలతో కుట్లు వేయడం.<br>• కుట్లు, అల్లికలు ఉత్పత్తుల ప్రదర్శనను సందర్శించడం. వారిని ప్రశంసించడం, నేర్చుకోవడానికి కృషిచేయడం.<br>• పప్పెట్లను ఉపయోగించి ప్రదర్శనలివ్వడం, దానికి అవసరమైన కథలు, గేయాలను సొంతంగా రాయడం, సేకరించడం. | • నవారు నేయడం.<br>• ఊలుతో అల్లికలు చేయడం.<br>• స్థానిక నిపుణులను ఆహ్వానించడం, శిబిరాలు ఏర్పాటు చేయడం.<br>• కుట్లు, అల్లికల ప్రదర్శనను ఏర్పాటు చేయడం. వాటి తయారీలో నైపుణ్యాన్ని సాధించడం.<br>• కుట్లు వేయడంలో ఇతర విద్యార్థులకు సూచనలు చేయడం.<br>• కంప్యూటర్ ఆధారంగా డిజైన్లు, యానిమేషన్ బొమ్మలు రూపొందించడం, ప్రదర్శించడం. |

| సామర్థ్యాలు | 1, 2 తరగతులు | 3, 4, 5 తరగతులు | 6, 7, 8 తరగతులు | 9, 10 తరగతులు |
|---|---|---|---|---|
| 3. పాటలు పాడడం | • పాటలు విని ఆనందించడం<br>• అభినయంతో గేయాలు పాడడం<br>• గ్రూపులలో గేయాలను పాడడానికి ఆసక్తి చూపడం. | • దేశభక్తి గీతాలు, జానపదగీతాలు పాడగల్గడం.<br>• పాడినవారిని మెచ్చుకోవడం<br>• బృందగానాలు చేయడం.<br>• ఉత్సవాలు – కార్యక్రమాలలో ప్రదర్శించడం. | • స్థానిక పాటలు పాడడం. పద్యాలు రాగయుక్తంగా పాడగల్గడం.<br>• వివిధ సంగీత రూపాలలో పాటలు పాడడం.<br>• వాద్య పరికరాలతో కలిసి పాడగల్గడం. | • స్థానికంగా ఉండే కళా రూపాలను సేకరించి పాడడం, ప్రదర్శించడం.<br>• పేరడీ పాటలు పాడడం, గేయాలకు బాణీలు కట్టడం.<br>• పాఠశాలలో పాటల పోటీలు నిర్వహించడం, పాల్గొనడం<br>• వివిధ సామాజిక అంశాలపై పాటలను సేకరించడం, పాడడం. |
| వాయిద్య పరికరాల వినియోగం | • లయబద్ధంగా వివిధ రకాల చప్పట్లను కొట్టడం.<br>• లయను గుర్తించగలిగి ఆనందించడం.<br>• సూచనలకు అనుగుణంగా తాళంవేయడం.<br>• తాళం, కోలలు, గజ్జెలు, డంబెల్స్ లయకు అనుకూలంగా వాయించడం. | •పాటకనుగుణంగా లయబద్ధంగా తాళాలు కొట్టడం.<br>• పరిసరాలలోని కంజర డప్పు మొదలైన వాయిద్య పరికరాలను ఉయోగించ గలగడం. | • కంజరా, డప్పు, డ్రమ్స్, గజ్జెలు సన్నివేశాలలో ఉపయోగించ గలగడం.<br>• పాఠశాలలో జరిగే కార్యక్రమాలలో వాయిద్యాలను ఉపయోగించడం.<br>• విభిన్న వాయిద్య పరికరాల వినియోగంలో తోటివారికి సూచనలు సహకారం అందించడం.<br>• ప్రశంసించడం. | • స్థానికంగా ఉండే వాయిద్యాలతో పాఠశాల కార్యక్రమాలలో పాల్గొనడం.<br>• ఏదైనా వాయిద్యాలను ప్రత్యేకించి నేర్చుకోవడం.<br>• పాఠశాల కార్యక్రమాలలో వాయిద్య పరికరాల వినియోగంలో పిల్లలకు సూచనలు, సహకారం అందించగలగడం. |

| సామర్థ్యాలు | 1, 2 తరగతులు | 3, 4, 5 తరగతులు | 6, 7, 8 తరగతులు | 9, 10 తరగతులు |
|---|---|---|---|---|
| 4. నాటకీకరణ / పాత్రపోషణ, మైమ్, నాటికలు, ఏకాంకికల అభినయం, కొరియోగ్రఫీ | • నాటకాలను చూసి ఆనందించడం<br>• పక్షులు, జంతువులను అనుకరించడం.<br>• చూసిన వాటిని బాగుంది లేదని చెప్పగలగడం. | • చిన్న చిన్న పాత్రలను అనుకరించడం. ఉదా: పోలీస్, టీచర్<br>• తోటి విద్యార్థులతో పాఠ్యపుస్తకాలలో అంశాలను నాటకీకరణ, పాత్రపోషణ చేయడం.<br>• దినచర్యలు, వృత్తులు మొదలగు అంశాలకు మైమ్ చేయడం.<br>• గేయాలకు సొంతంగా నృత్యం రూపొందించడం. | • పాఠ్యాంశాలను సంభాషణల రూపంలోకి మార్చి నాటకీకరణ చేయడం.<br>• ఏకపాత్రాభినయం చేయడం.<br>• సామాజిక అంశాలపై మైమ్ చేయడం.<br>• నాటికల పుస్తకాలను సేకరించి వాటిని ప్రదర్శించడం<br>• గేయాలకు సొంతంగా నృత్యం రూపొందించడం. | • సేకరించిన, రాసిన నాటకాలనుప్రదర్శించడం, దర్శకత్వం వహించడం.<br>• సామాజిక అంశాలపై రచనలుచేసి నాటకాలు / వీధి నాటకాలను ప్రదర్శించడం.<br>• ప్రత్యేక సందర్భాలలో మైమ్ ప్రదర్శించడం.<br>• కళాకారులను కలవడం, మెళకువలుతెలుసుకోవడం మెరుగైన ప్రదర్శనలు చేయడం.<br>• సేకరించిన, స్వయంగా రాసిన రూపకాలకు నృత్యకల్పన చేయడం<br>• గేయాలకు సొంతంగా నృత్యం రూపొందించడం. |
| 5. నృత్యము, స్థానిక కళారూపాలు ప్రదర్శించడం | • పాటలకు అనుగుణంగా అభినయం చేయడం.<br>• గ్రూపులలో నృత్యాలు చేయడం | • పాటకు అనుగుణంగా లయబద్ధంగా నృత్యం చేయడం.<br>• నృత్యంలోని కొన్ని స్థాయిలను అనుకరించి చేయగలగడం.<br>• నృత్యంచేసే వారిని ప్రశంసించడం. | • స్థానిక నృత్యాలు ప్రదర్శించడం.<br>• స్థానిక కళారూపాలను గురించి తెలుసుకోవడం, ప్రశంసించడం నేర్చుకోవడానికి కృషిచేయడం.<br>• కళారూపాలను నిత్య జీవితానికి అన్వయించుకొని మాట్లాడడం. | • సామాజిక అంశాలపై నృత్యరూపాలను ప్రదర్శించడం.<br>• పాఠశాల దినోత్సవాలు నిర్వహించడం, స్థానిక కళారూపాలను ప్రదర్శించడం.<br>• చూసిన వివిధ కళారూపాలను ప్రశంసించడం, వాటిలో సృజనాత్మకంగా ప్రయోగాలు చేయడం.<br>• ఏదైనా ఒక కళారూపంలో నైపుణ్యమును సాధించడం. |

# విద్యాప్రమాణాలవారీగా అభ్యసన సూచికలు - ఆరోగ్య, వ్యాయామ విద్య

| సామర్థ్యాలు | 1, 2 తరగతులు | 3, 4, 5 తరగతులు | 6, 7, 8 తరగతులు | 9, 10 తరగతులు |
|---|---|---|---|---|
| 1. ఆసక్తిగా పాల్గొనడం నియమ నిబంధనలు పాటించడం, క్రీడాస్ఫూర్తి, ప్రత్యేక నైపుణ్యాలు | • అందరు విద్యార్థులు ఆటలపై ఆసక్తి కనబరచడం.<br>• కొన్ని ఆటలు ఆడగలగడం. | • కొన్ని ప్రత్యేక ఆటలపట్ల ఆసక్తి కనబరచడం,<br>• ఇతరులతో కలిసి ఆడటం.<br>• స్థానిక, సాంప్రదాయక ఆటలు ఆడడం. | • తప్పనిసరిగా ప్రతిరోజు ఆటలు, క్రీడలు ఆడడం పాల్గొనడం<br>• ఆట బాగా ఆడడానికి నిరంతర సాధన చేయడం.<br>• స్థానిక, సాంప్రదాయక ఆటలకు కావలసిన సామగ్రి తయారు చేయగలగడం, ఆడడం. | • తప్పనిసరిగా ప్రతిరోజు ఆటలు, క్రీడలు ఆడడం పాల్గొనడం<br>• గేమ్స్, టోర్నమెంట్‌లో పాల్గొనడం.<br>• ఆటలకు సంబంధించినవి వార్తలు పేపర్‌లు చదవడం.<br>• ఆటలను టి.వి. లో చూడడం.<br>• పాఠశాలలో ఏ ఏ సందర్భాలలో ఏ ఏ ఆటలను ఆడాలో ప్రణాళిక చేయగల్గడం. ఆటలు ఆడించడం.<br>• ఎంచుకున్న ఆటలో ప్రావీణ్యం సంపాదించడం. |
| | • ఆటలకు ఉన్న నియమాలను గుర్తించడం.<br>• నియమాల ప్రకారం ఆటలు ఆడడం. | • సంప్రదాయ ఆటల నియమ నిబంధనలు తెలుసుకొని ఆడడం.<br>• నియమాలను పాటించకపోతే ప్రశ్నించడం. | • ఆటలను ప్రమాణిక మైన నియమాల ప్రకారం ఆడడం ఉదా: క్యారమ్స్, చెస్, టెన్నికాయిట్, ఖో-ఖో, కబడ్డీ.<br>• ఆటలు ఆడేటపుడు తప్పు ఒప్పులను నిర్ణయించడం.<br>• తనకు నచ్చిన క్రీడాంశానికి సంబంధించిన నియమాల గురించి క్షుణ్ణంగా తెలుసుకోవడం. | • ఆటలకు సొంతంగా నియమాలు రూపొందించ గలగడం.<br>• ప్రణాళికలు రాయడం.<br>• ఆటలు ఆడేటపుడు తప్పు ఒప్పులను నిర్ణయించ గలగడం.<br>• వివిధ రకాల ఆటలకు, ఆటల పోటీలకు చెందిన నియమాల వివరాలను సేకరించడం, వాటిలో పాల్గొనడం. |

| సామర్థ్యాలు | 1, 2 తరగతులు | 3, 4, 5 తరగతులు | 6, 7, 8 తరగతులు | 9, 10 తరగతులు |
|---|---|---|---|---|
| క్రీడాస్ఫూర్తి ప్రశంస | • గెలుపు ఓటములతో నిమిత్తం లేకుండా అందరూ ఆడడం. | • గెలుపొందిన వారిని ప్రశంసించడం<br>• ఓటమిని అంగీకరించడం. | • గెలిచిన వారు ఓడిన వారిని ప్రోత్సహిస్తూ సహాయ సహకారాలు అందించడం.<br>• తనకంటే బాగా ఆడుతున్న వారిని ప్రశంసించడం, వారి దగ్గర నుండి నేర్చుకోవడం.<br>• కలిసికట్టుగా ఆటలు ఆడడం. | • గెలుపు, ఓటములను సమానంగా అంగీకరించడం.<br>• గెలుపుకు, ఓటమికి కారణాలు గుర్తించి సహకరించుకోవడం. మెరుగుపరుచుకోవడం. |
| ప్రత్యేక నైపుణ్యాలు | • ఆడే ఆటలో నిపుణత ప్రదర్శించడం. | • ఆసక్తి కలిగిన ఆటలో ప్రత్యేక శ్రద్ధవహించి నైపుణ్యం కొరకు కృషి చేయడం | • ఆసక్తి కలిగిన ఆటలో మెళకువలు తెలుసుకోవడం. | • ప్రత్యేక నైపుణ్యం కొరకు కోచింగ్‌కు వెళ్ళడం.<br>• నిరంతర సాధన చేయడం.<br>• ఇష్టమైన ఆటగాళ్ళను ప్రశంసించడం.<br>• వివిధ స్థాయిలలో జరిగే ఆటలపోటీలలో పాల్గొనడం. |
| 2. యోగ, ధ్యానం, స్కౌట్స్, గైడ్స్, ఎన్.సి.సి. | • వామప్ కృత్యాలు చేయడం<br>• సుఖాసనం, పద్మాసనం వేయడం | • వామప్ కృత్యాలు చేయడం<br>• ఆసనాలు వేయడం<br>• ప్రాణాయామం చేయడం<br>• బాలల స్కౌట్స్, గైడ్స్ సంఘ కార్యక్రమాలలో పాల్గొనడం. | • వామప్ కృత్యాలు చేయడం<br>• ఆసనాలు వేయడం, పోటీలలో పాల్గొనడం<br>• ప్రాణాయామం చేయడం<br>• ధ్యానం చేయడం<br>• బాలల స్కౌట్స్, గైడ్స్ సంఘకార్యక్రమాలను రూపొందించడం, పాల్గొనడం. | • వామప్ కృత్యాలు చేయడం<br>• ఆసనాలు వేయడం, పోటీలలో పాల్గొనడం<br>• ప్రాణాయామం చేయడం<br>• ధ్యానం చేయడం<br>• ఎన్.సి.సి, స్కౌట్స్ & గైడ్స్ కార్యక్రమాలలో పాల్గొనడం,<br>• సామాజిక సేవా కార్యక్రమాలను రూపొందించడం, నిర్వహించడం. |

| సామర్థ్యాలు | 1, 2 తరగతులు | 3, 4, 5 తరగతులు | 6, 7, 8 తరగతులు | 9, 10 తరగతులు |
|---|---|---|---|---|
| 3. కుటుంబ సంబంధాలు, ఆరోగ్యం, పౌష్టికాహారం, మంచి అలవాట్లు. | • ఎత్తుకు తగ్గిన బరువు కలిగి ఉండడం.<br>• శారీరక వికాసానికి ఉపయోగపడే ఆటలు ఆడడం.<br>• మాస్ డ్రిల్‌లో పాల్గొనడం.<br>• కుటుంబ సభ్యులను గౌరవించడం.<br>• ప్రతిరోజూ స్నానం చేయడం.<br>• భోజనం ముందు, తర్వాత కాళ్ళు చేతులు కడుక్కోవడం<br>• చెప్పులు వేసుకోవడం<br>• టాయిలెట్ వెళ్ళిన తర్వాత చేతులు సబ్బుతో కడుక్కోవాలి.<br>• తల దువ్వుకోవడం. | • తక్కువ, ఎక్కువ బరువుపై స్పృహ కలిగి ఉండడం.<br>• వయస్సుకు తగ్గ బరువు, ఎత్తు కలిగి ఉండాలనే స్పృహ కలిగి ఉండడం.<br>• చిన్న చిన్న వ్యాయామాలు చేయడం.<br>• యోగ పరిచయం చేయడం.<br>• ప్రథమ చికిత్స చేయడం<br>• ప్రతిరోజూ స్నానం చేయడం.<br>• ఏ ఏ ఆహార పదార్థాలలో ఏ ఏ పోషక పదార్థాలున్నాయి వాటిపై అవగాహనకు సాంప్రదాయ ఆహారాలపై అవగాహన వాటిలో ఉన్న పోషక విలువలు. | • ఎత్తుకు తగ్గ బరువు కొరకు ప్రయత్నించడం<br>• శారీరక వికాసానికి, ఆహారం అవసరాన్ని గుర్తించడం. దానిని తీసుకోవడానికి సంసిద్ధత చూపడం.<br>• ఏ ఏ ఆహార పదార్థాలలో ఏ ఏ పోషక పదార్థాలున్నాయి వాటిపై అవగాహనకు సాంప్రదాయ ఆహారాలపై అవగాహన వాటిలో ఉన్న పోషక విలువలు.<br>• మనం తినే ఆహార పదార్థాలలో ప్రోటీన్స్, పిండిపదార్థాలు (Carbohidrates) కొవ్వులు (Fat), విటమిన్లు, ఖనిజలవణాలు ఏ మేరకు ఉన్నాయో విశ్లేణ చేసి సరియైన పోషకాహారం తీసుకోవడం. | • ఎత్తుకు తగ్గ బరువును సాధించడం. బలంగా, దృఢంగా ఉండేందుకు కృషి చేయడం.<br>• ఏ ఏ ఆహార పదార్థాలలో ఏ ఏ పోషక పదార్థాలున్నాయి వాటిపై అవగాహనకు సాంప్రదాయ ఆహారాలపై అవగాహన వాటిలో ఉన్న పోషక విలువలు.<br>• మనం తినే ఆహార పదార్థాలలో ప్రోటీన్స్, పిండిపదార్థాలు (Carbohidrates) కొవ్వులు (Fat), విటమిన్లు, ఖనిజలవణాలు ఏ మేరకు ఉన్నాయో విశ్లేణ చేసి సరియైన పోషకాహారం తీసుకోవడం.<br>• బలమైన, దృఢమైన శరీరం కోసం ముఖ్య ఆహారం ఆటలు, యోగా, మంచి అలవాట్ల ద్వారా ప్రయత్నించడం. |

| సామర్థ్యాలు | 1, 2 తరగతులు | 3, 4, 5 తరగతులు | 6, 7, 8 తరగతులు | 9, 10 తరగతులు |
|---|---|---|---|---|
| | | • భోజనం ముందు, తర్వాత కాళ్ళు చేతులు కడుక్కోవడం<br>• చెప్పులు వేసుకోవడం<br>• గోళ్ళు కత్తిరించుకోవడం<br>• దగ్గినపుడుడు, తుమ్మినపుడు చేతిరుమాలు అడ్డుపెట్టుకోవడం<br>• కుటుంబంలోని వ్యక్తులకు సహాయం చేయడం పనులు చేయడం గౌరవించడం. కలిసి భోజనం చేయడం, కలిసి పనిచేయడం. | • బలమైన, దృఢమైన శరీరం కోసం ముఖ్య ఆహారం ఆటలు, యోగా, మంచి అలవాట్ల ద్వారా ప్రయత్నించడం.<br>• ఏరోబిక్ వ్యాయామాలు చేయడం (యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం)<br>• ప్రతిరోజూ స్నానం చేయడం.<br>• భోజనం ముందు, తర్వాత కాళ్ళు చేతులు కడుక్కోవడం<br>• చెప్పులు వేసుకోవడం<br>• గోళ్ళు కత్తిరించుకోవడం<br>• దగ్గినపుడు, తుమ్మినపుడు చేతిరుమాలు అడ్డుపెట్టుకోవడం. | • ప్రతిరోజూ వ్యాయామం, యోగా చేయడం.<br>• క్రీడాభిరుచి కలిగి ఉండడం.<br>• శారీరక వికాసానికి, ఆహారానికి సంబంధం తెలుసుకుని వుండడం మరియు పాటించడం.<br>• సొంతంగా బట్టలు ఉతుక్కోవడం, ధరించడం.<br>• లోపలి దుస్తులు వేడి నీళ్ళతో శుభ్రంగా ఉతుక్కోవడం.<br>• వ్యక్తిగత పరిశుభ్రతకు సంబంధించిన పుస్తకాలు చదవడం.<br>• డాక్టర్లను సంప్రదించడం.<br>• చిన్న తరగతుల పిల్లలకు అవగాహన కలిగించడం.<br>• కుటుంబంలోని వ్యక్తులకు సహాయం చేయడం పనులు చేయడం గౌరవించడం. కలిసి భోజనం చేయడం, కలిసి పనిచేయడం. |

| సామర్థ్యాలు | 1, 2 తరగతులు | 3, 4, 5 తరగతులు | 6, 7, 8 తరగతులు | 9, 10 తరగతులు |
|---|---|---|---|---|
| | | | • కుటుంబంలోని వ్యక్తులకు సహాయం చేయడం పనులు చేయడం గౌరవించడం. కలిసి భోజనం చేయడం, కలిసి పనిచేయడం.<br>• సొంతంగా బట్టలు ఉతుక్కోవడం, ధరించడం.<br>• లోపలి దుస్తులు వేడి నీళ్ళతో శుభ్రంగా ఉతుక్కోవడం.<br>• బాలికలు – నాప్‌కిన్ వాడకంపై అవగాహన కలిగి ఉండడం. | |
| 4. ఆరోగ్యం, ఆహారపు అలవాట్లు | • భోజనం చేసే పళ్ళెం, త్రాగే గ్లాసు శుభ్రం చేసుకోవడం.<br>• పరిశుభ్రమైన ఆహారాన్ని భుజించడం.<br>• ఆహారాన్ని శుభ్రంగా తినడం.<br>• ఆహార పదార్థాలను వృథా చేయకుండడం | • అన్ని రకాల ఆహార పదార్థాలను తీసుకోవడం అనే స్పృహను కలిగించడం.<br>• ఆహారపదార్థాలను వృథాచేయకుండడం.<br>• అందరూ కలిసి భోజనం చేయడం.<br>• ఆహారాన్ని ఒకరి కొకరు పంచుకొని భుజించడం. | • ఆరోగ్యం కలిగించే ఆహార పదర్థాలను తీసుకోవడం ఒక అలవాటుగా మార్చుకోవడం.<br>• ఆహారాన్ని తీసుకోవడం, సహకారం అందించడం.<br>• ఆహారం తినే ప్రదేశం, వంటచేసే ప్రదేశం పరిశుభ్రంగా ఉంచుకోవడం. | • ఆరోగ్యం కలిగించే ఆహార పదర్థాలను తీసుకోవడం ఒక అలవాటుగా మార్చుకోవడం.<br>• మంచి ఆహార అలవాట్లను ప్రోత్సహించడం, ప్రశంసించడం.<br>• ఉత్సవాలలో, కార్యక్రమాలలో ఆహారాన్ని వడ్డించడం. |

| సామర్థ్యాలు | 1, 2 తరగతులు | 3, 4, 5 తరగతులు | 6, 7, 8 తరగతులు | 9, 10 తరగతులు |
|---|---|---|---|---|
| 5. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, భద్రత, ప్రథమ | • తరగతి గదిలోని చెత్తబుట్టలో కాగితాలవంటివి వేయడం.<br>• పాఠశాలలో, ఇంటిలో చెత్త బుట్టలను | • ప్రతి తరగతిలో చెత్త బుట్టలు ఉంచడం.<br>• చెత్తను ఏరి చెత్త బుట్టలో వేయడం.<br>• పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచడం.<br>• పరిసరాల పరిశుభ్రత అవసరాన్ని గుర్తించడం.<br>• బడితోట ఏర్పాటు చేయడం, నిర్వహించడం.<br>• చిన్న చిన్న గాయాలకు మందు పూయడం, కట్టు కట్టడం.<br>• ఇంటిలో చెట్లు పెంచడం. | • బడి చుట్టు, ఇంటి చుట్టు పరిసరాలలో పరిశుభ్రతను పాటించడం.<br>• ఇంటిని, ఇంటి పరిసరాల పరిశుభ్రతపట్ల స్పృహ కలిగి ఉండడం.<br>• పాఠశాల పరిసరాలలో చెట్లను పెంచడం.<br>• పరిసరాల పరిశుభ్రత గురించి మాట్లాడగలగడం.<br>• బడితోట ఏర్పాటు చేయడం, నిర్వహించడం.<br>• చిన్న చిన్న గాయాలకు మందు పూయడం, కట్టు కట్టడం, ప్రథమ చికిత్స చేయడం.<br>• ఇంటిలో చెట్లు పెంచడం. | • బడి చుట్టు, ఇంటి చుట్టు పరిసరాలలో పరిశుభ్రతను పాటించడం.<br>• పర్యావరణ పరిరక్షణ కొరకు పుస్తకాలు చదవడం.<br>• పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలలో పాల్గొనడం.<br>• పాఠశాలలో బడితోట నిర్వహణకు కంపోస్ట్ గుంతను ఏర్పాటు చేయడం.<br>• పరిశుభ్రత కార్యక్రామాలను రూపొందించడం. ప్రణాళికలు చేయడం మరియు నిర్వహించడం.<br>• స్టెతస్కోప్ ఉపయోగించడం, ప్రథమ చికిత్స చేయడం, సాధారణ మందుల పేర్లు తెలుసుకొని ఉండడం<br>• ఇంటి ఆవరణలో చెట్లు పెంచడం. |

***Learning to Learn and the willingness to unlearn and relearn are important as means of responding new situations in flexible and creative manner. The curriculum needs to emphasis the processes of constructing knowledge.***

***NCF - 2005***

## విద్యాప్రమాణాలవారీగా అభ్యసన సూచికలు – పని – కంప్యూటర్ విద్య

| సామర్థ్యాలు | 1, 2 తరగతులు | 3, 4, 5 తరగతులు | 6, 7, 8 తరగతులు | 9, 10 తరగతులు |
|---|---|---|---|---|
| 1. వివిధ నమూనాలు / వస్తువుల తయారీ | • మట్టితో, మైనంతో బొమ్మలు తయారుచేయడం<br>• తయారుచేసిన బొమ్మల గురించి మాట్లాడడం. | • ఆకులు, కాగితాలు గుడ్డ ముక్కలతో బొమ్మలు తయారు చేయడం.<br>• రంగులు వేయడం.<br>• వివిధ రకాల పప్పెట్లు (చేతివేళ్ళు, మాస్కులు తయారుచేయడం.<br>• ప్రదర్శనలివ్వడం.<br>• బడితోట పెంపకం.<br>• అలంకరణలు చేయడం. | • కదిలే భాగాలున్న బొమ్మలు తయారుచేయడం (అట్ట పెట్టెలతో కార్లు, సిరంజి, రబ్బర్ల చక్రాలుగా ఉపయోగించి)<br>• విస్తరాకులు కుట్టడం.<br>• కలిసిపనిచేయడం. బొమ్మల తయారీలో తన వస్తువులను ఇతరులతో పంచుకోవడం.<br>• సామాజిక అంశాలపై కథనాలు చెప్పడం.<br>• కొవ్వొత్తులు, చాక్‌పీస్‌లు ఫినాల్ మొదలైనవి తయారుచేసే వారిని సంప్రదించడం. ఎలా చేస్తున్నారో ఆసక్తి కనబరచడం, ప్రాథమిక నైపుణ్యాలు పొందడం.<br>• కూరగాయల పెంపకం. మార్కెటింగ్. | • నూతన పరికరాలు తయారుచేయడం.<br>• సబ్బులు, అగరొత్తులు, సాన్ మొదలైనవి తయారీ.<br>• ఎలక్ట్రానిక్ వస్తువులను రిపేరుచేయడం. కావలసిన ప్రాథమిక అంశాలు తెలుసుకోవడం.<br>• కుండలు, చెక్కపెట్టెలు మొదలైనవి తయారు చేయడం. వాటిద్వారా నేర్చుకోవడం. |
| వివిధ రకాల పనిముట్లు సామగ్రి వినియోగించే నైపుణ్యం | • పాఠశాల పని అనుభవంలో ఉపయోగించే వివిధ పరిసరాలను గుర్తించ గలుగుతాడు. | • పనికి తగిన పరికరాన్ని ఎంపికచేసుకో గలుగుతాడు.<br>• పరిసరాలను జాగ్రత్తగా వినియోగించ గలడు. | • సాంకేతిక పరికరాలను వినియోగించగలడు.<br>• పనిముట్ల వినియోగం, భద్రపరచడంలో జాగ్రత్త వహించడం.<br>• పనిముట్లలో ఏర్పడు చిన్న లోపాలను సరిచేసుకోగలడు. | • విద్యుత్ పరికరాల వినియోగంతో వచ్చు ఇబ్బందులను గుర్తించి, సరిదిద్ద గలగడం.<br>• కొయ్యపనితో అవసరమగు మరమ్మత్తులు చేయగలగడం. |

| సామర్థ్యాలు | 1, 2 తరగతులు | 3, 4, 5 తరగతులు | 6, 7, 8 తరగతులు | 9, 10 తరగతులు |
|---|---|---|---|---|
| | | • పనిముట్ల వినియోగంలో సహకారం అందించగలగడం.<br>• స్కూల్ పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ వినియోగించ గలగడం. | • పనిముట్లను వినియో గించడంలో మెళకువలు చూపడం.<br>• టూల్‌కిట్‌ను తయారు చేసుకోవడం, దానిలో పరికరాలు ఎప్పటికప్పుడు సరిచూసుకుంటూ ఉండడం. | • వ్యక్తిగతంగా టూల్‌కిట్ ఏర్పాటుచేసుకోవడం. ఉపయోగించుకోవడం<br>• రోజువారీ పనులలో ఎదురయ్యే చిన్న చిన్న మరమ్మత్తులు చేయడం.<br>• వివిధ సందర్భాలలో వ్యక్తులు ఉపయోగించే పనిముట్లను, వారు వాడుతున్న పద్ధతులను పరిశీలించడం – నైపుణ్యం పెంచుకోవడం. |
| 2. వృత్తులు, కళలు, ఉత్పత్తులలో భాగస్వామ్యం. వాటికి చెందిన వ్యక్తుల సేవలను వినియో గించడం | • సమాజంలో వివిధ వృత్తులను, వృత్తులను చేయువారిని గుర్తించగలగడం.<br>• వివిధ వృత్తులవారు చేయు ఉత్పత్తుల గురించి తెలుసుకొని అభినందించడం.<br>• వివిధ కళలను ఆస్వాదించి అభినందించ గలగడం. | • వివిధ వృత్తుల వారి పనితీరును తెలుసుకొని వారిని అభినందించడం.<br>• వివిధ వృత్తులకు సంబంధించిన వివరాలను, చిత్రాలను సేకరించగలగడం, ప్రదర్శించగలగడం.<br>• ఉత్పత్తులను అభినందించ గలగడం.<br>• కళాకారుల గురించి తెలుసుకొని వారిని అభినందించడం.<br>• కళాకారులను గౌరవించడం. | • వివిధ వృత్తుల పని విధానములను పరిశీలించి నమోదు చేయగలగడం.<br>• వివిధ కళలు (జానపద, సాంప్రదాయ) వివరాలు కళాకారుల వివరాలు, చిత్రాలు సేకరించడం, ఆల్బమ్‌గా మార్చి ప్రదర్శించడం.<br>• పాఠశాలలో, సమాజంలో జరిగే వివిధ ఉత్సవాలలో ఉత్సాహంగా పాల్గొనడం.<br>• కార్యక్రమాలకు ప్రణాళిక చేయ గలగడం. | • వివిధ వృత్తుల వారి నుండి వారి వృత్తులను గురించి ప్రత్యక్షంగా చూచి నేర్చుకోవడం వారిసేవలను వినియో గించుకొని ఉత్పత్తు లను తయారుచేయ గలగడం.<br>• చాపలు నేయడం, సాంబ్రాణి కడ్డీలు, సబ్బులు తయారుచేయడం.<br>• వివిధ కళలను గురించి తెలుసు కోవడం, ప్రత్యేకమైన కళపట్ల నైపుణ్యాన్ని ప్రదర్శించడం. |

| సామర్థ్యాలు | 1, 2 తరగతులు | 3, 4, 5 తరగతులు | 6, 7, 8 తరగతులు | 9, 10 తరగతులు |
|---|---|---|---|---|
| ఉత్సవాలు, బడితోట నిర్వహణ వంటి (అంతర కర్రికులమ్ కార్యక్రమాలు), కార్యక్రమాలలో పాల్గొనడం బాధ్యతలు నిర్వహించడం. | • పాఠశాలలో, సమాజంలో జరిగే వివిధ ఉత్సవాలలో పండగలలో ఉత్సాహంగా పాల్గొనడం. | • పాఠశాలలో, సమాజంలో జరిగే వివిధ ఉత్సవాలలో ఉత్సాహంగా పాల్గొనడం.<br>• కార్యక్రమాలలో పాల్గొనడం.<br>• చిన్న చిన్న పనులు చేయడం.<br>• నిర్వహణ విధానాన్ని అవగాహన చేసుకోవడం, నమోదు చేసుకోవడం.<br>• ఉత్సవాలు, కార్యక్రమాల గురించి ప్రచారం (ర్యాలీలు) చేయగలగడం.<br>• బాలల సంఘాలలో బాధ్యతలు నిర్వర్తించడం<br>• పాఠశాల, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం, కార్యక్రమాన్ని జరపడం, బాధ్యతవహించడం.<br>• వార్షికోత్సవాలలో పాల్గొనడం.<br>• బాలభట సంఘాలలో పాల్గొనడం (సభ్యులుగా) | • పాఠశాల, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం,కార్యక్రమాన్ని జరపడం, బాధ్యతవహించడం.<br>• అంతర కర్రికులమ్ కార్యక్రమాలను చేపట్టడం, అనగా బడిలో కంపోస్ట్ గుంతను నిర్వహించి కంపోస్ట్ ఎరువును తయారుచేయడం. బడి తోటను / చెట్టుపెంచి పోషించడం.<br>• పాఠశాలలో ప్రత్యేక Lunch / Dinner ఏర్పాటుచేయడం.<br>• సామాజిక సేవాకార్యక్రమాలు, పాఠశాల దినోత్సవం చేయడం. సాంస్కృతిక, క్విజ్, వక్తృత్వం, భాష, గణిత, మేళాల నిర్వహణ. బాధ్యత హించడం.<br>• పరిసరాల పరిశుభ్రత వనమహోత్సవం మొదలైన కార్యక్రమాల్లో కార్యకర్తగా పనిచేయడం.<br>• 108 సేవలను వినియోగించగలగడం.<br>• సమాజసేవా కార్యక్రమాలలో స్వచ్ఛందగా పాల్గొనడం.<br>• ఎన్.సి.సి. (8వ తరగతి నుండే) కార్యమ్రాలలో పాల్గొనడం. | • పాఠశాలలో, సమాజంలో జరిగే వివిధ ఉత్సవాలలో ఉత్సాహంగా పాల్గొనడం.<br>• విపత్తు నివారణ కార్యక్రమాలలో పాల్గొనడం.<br>• ఉత్సవాలలో బాధ్యతలను నిర్వర్తించడం.<br>• పాఠశాల, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం, కార్యక్రమాన్ని జరపడం, బాధ్యతవహించడం.<br>• అంతర కర్రికులమ్ కార్యక్రమాలను చేపట్టడం, అనగా బడిలో కంపోస్ట్ గుంతను నిర్వహించి కంపోస్ట్ ఎరువును తయారుచేయడం. బడి తోటను / చెట్టు పెంచి పోషించడం.<br>• పాఠశాలలో ప్రత్యేక Lunch / Dinner ఏర్పాటుచేయడం.<br>• సామాజిక సేవాకార్యక్రమాలు, పాఠశాల దినోత్సవం చేయడం. సాంస్కృతిక, క్విజ్, వక్తృత్వం, భాష, గణిత, మేళాల నిర్వహణ. బాధ్యత వహించడం. |

| సామర్థ్యాలు | 1, 2 తరగతులు | 3, 4, 5 తరగతులు | 6, 7, 8 తరగతులు | 9, 10 తరగతులు |
|---|---|---|---|---|
| 3. కంప్యూటర్ ఆధారంగా నేర్చుకోవడం | • వర్చువల్ రియాలిటీ ద్వారా వివిధ విషయాలపై ప్రత్యక్ష అనుభవం పొందడం.<br>ఉదా: ఆవు, చెట్టు, ఊయల మొదలైన వాటిపై ప్రత్యక్ష అనుభవం పొందడం.<br>• అభినయ గేయాలు, పాటలు వినడం, చూడడం ఆనందించడం.<br>• పాడడం, అభినయం చేయగలగడం.<br>• కథలను వినడం. వివిధ పాత్రలను పరిశీలించడం.<br>• తను పొందిన అనుభవాలను ఇతరులతో పంచుకోవడం.<br>• భాష నేర్చుకోవడంలో కంప్యూటర్‌ను ఉపయోగించడం | • వర్చువల్ రియాలిటీ ద్వారా వివిధ విషయాలపై ప్రత్యక్ష అనుభవం పొందడం.<br>ఉదా: ఆవు, చెట్టు, ఊయల మొదలైన వాటిపై ప్రత్యక్ష అనుభవం పొందడం.<br>• అభినయ గేయాలు, పాటలు వినడం, చూడడం ఆనందించడం.<br>• వివిధ పాత్రలను అనుకరించడం.<br>• స్థాయికి తగిన సైన్స్ ప్రయోగాలు వివిధ విషయాలను చూడడం అర్థంచేసుకో గలగడం.<br>• వివిధ విషయాలకు సంబంధించిన అంశాలపై ఉండే ఆటలను ఆడగల్గడం.<br>• స్వీయ మూల్యాంకనం చేసుకోగల్గడం.<br>• అదనపు సమాచారాన్ని తెలుసుకోగల్గడం.<br>• జట్లలో సహకారాన్ని అందించడం. | • 1 నుండి 5 తరగతులకు సూచించిన అంశాలతో పాటు పాఠ్యవిషయాలకు చెందిన అదనపు సమాచారాన్ని సేకరించ గలగడం.<br>• ఇంటర్‌నెట్ లో అనుసంధానం కావడం ద్వారా స్వీయఅభ్యసనను చేయగలగడం.<br>• మ్యాప్ పాయింటింగ్ చేయగలగడం. | • 1 నుండి 8 తరగతులకు సూచించిన అంశాలతోపాటు ఇ-మెయిల్ ఉపయోగించి సమాచారం చదవడం. |

| సామర్థ్యాలు | 1, 2 తరగతులు | 3, 4, 5 తరగతులు | 6, 7, 8 తరగతులు | 9, 10 తరగతులు |
|---|---|---|---|---|
| 4. కంప్యూటర్‌ను వినియో గించడం | • కంప్యూటర్‌ను సొంతంగా బూట్ చేయగలగడం.<br>• బొమ్మలు గీయ గలగడం. రంగులు వేయగల్గడం.<br>• వీడియోగేమ్‌లు ఆడగలగడం.<br>• పరికరాలను జాగ్రత్తగా వాడగలగడం. | • పట్టికలు తయారుచేయడం, సమాచారాన్ని నిక్షిప్తం చేయడం.<br>• పాఠ్యాంశాలకు చెందిన చిత్రాలు గీయగలగడం. రంగులు వేయగలగడం.<br>• ఇంటర్‌నెట్ బ్రౌస్ చేయగలగడం. | • వివిధ విషయాలపై MS-Word నోట్స్ తయారు చేయగలగడం<br>• Excel పట్టికలను నింపగలగడం.<br>• Powerpoint Presentation చేయగలగడం.<br>• Internet ద్వారా సమాచారాన్ని download చేయగలగడం.<br>• Data transfering చేయగల్గడం<br>• కొత్త files, folders open, save, filling చేయగలగడం. | • Powerpoint Presenta-tion తోపాటు Animation చేయగలగాలి.<br>• కొత్త Soft-ware లను Instal చేయగలగడం.<br>• వైరస్ ప్రొటక్షన్ చేయగల్గడం.<br>• Mail ID రూపొందించు కోవడం.<br>• ఉత్తర ప్రత్యుత్తరాలు జరపగలగడం |
| 5. సామాజిక కార్యక్రమాలు, శ్రమదానం | • పాఠశాల ఆవరణను పరిశుభ్రం చేయడం. | • పాఠశాల, ఇంటిని శుభ్రం, చేయడం, అలంకరించడం.<br>• మొక్కలకు కంచె నాటడం, పందిరి వేయడం, నీళ్ళు పెట్టడం. | • బడితోట నిర్వహించడం.<br>• గ్రామంలో జరిగే వైద్య శిబిరాలలో సహాయం చేయడం.<br>• గ్రామంలో చెట్లు నాటడం, పరిసరాల,వ్యక్తిగత పరిశుభ్రతలపై ప్లకార్డులతో గ్రామాల్లో వార్డులలో ప్రచారం చేయడం | • వైద్య శిబిరాలలో సహాయచేయడం.<br>• మంచినీటి ట్యాంకును శుభ్రం చేయడం.<br>• పరిశుభ్రత కార్యక్రమాలలో పాల్గొనడం, ప్రచారంచేయడం.<br>• గ్రామంలో చెట్లు నాటడం,పరిసరాల వ్యక్తిగత పరిశుభ్రతలపై ప్లకార్డులతో గ్రామాల్లో, వార్డులలో ప్రచారం చేయడం |

## విద్యాప్రమాణాలవారీగా అభ్యసన సూచికలు – విలువల విద్య, జీవన నైపుణ్యాలు

| సామర్థ్యాలు | 1, 2 తరగతులు | 3, 4, 5 తరగతులు | 6, 7, 8 తరగతులు | 9, 10 తరగతులు |
|---|---|---|---|---|
| 1. మంచీ, చెడు విచక్షణా పరిజ్ఞానం, సత్ప్రవర్తన | • కథ, పాటలు, టి.వి. కార్యక్రమాలు నిత్య జీవిత సంఘటనలలో నీకు ఇష్టమైనవి, ఇష్టంలేనివి తెలియజేయటం. | • కథ, పాటలు, టి.వి. కార్యక్రమాలు నిత్య జీవిత సంఘటనలలో మంచి, చెడులపై అభిప్రాయాలు చెప్పడం. కారణాలతో సహా వివరించడం వాస్తవాలను ధైర్యంగా తెలియజేయటం.<br>• సంఘటనలు, వ్యక్తుల కార్యకలాపాలపై మంచి, చెడును వ్యక్తపరచడం, సామాజిక అంశాలు, సంఘటనలు, సమస్యలపై చర్చాకార్యక్రమాలు నిర్వహించడం, పాల్గొనడం. | • కథ, పాటలు, టి.వి. కార్యక్రమాలు నిత్యజీవిత సంఘటనలలో నీకు ఇష్టమైనవి, ఇష్టం లేనివి లేదా మంచి, చెడులపై కారణ సహితంగా వివరించగలగటం. బహుకోణాలలో విశ్లేషించటం ప్రశ్నించడం, ప్రత్యామ్నాయాలను సూచించటం.<br>• సంఘటనలు, వ్యక్తుల కార్యకలాపాలపై మంచి, చెడును వ్యక్తపరచడం, సామాజిక అంశాలు, సంఘటనలు, సమస్యలపై చర్చాకార్యక్రమాలు నిర్వహించడం, పాల్గొనడం. | • కథ, పాటలు, టి.వి. కార్యక్రమాలు నిత్య జీవిత సంఘటనలలో మంచి, చెడులపై కారణసహితంగా అభిప్రాయం చెప్పటం, కారణాలను చెప్పటం. విశ్లేషించటం<br>• చర్చా కార్యక్రమాలు నిర్వహించడం, పాల్గొనడం.<br>• సంఘటనలు, వ్యక్తుల కార్యకలాపాలపై మంచి, చెడును వ్యక్తపరచడం, సామాజిక అంశాలు, సంఘటనలు, సమస్యలపై చర్చాకార్యక్రమాలు నిర్వహించడం, పాల్గొనడం. |
| 2. రాజ్యాంగ విలువలు, సమభావన, సోదర భావం కలిగి ఉండడం, ప్రదర్శించడం. | • తరగతి గదిలో పాఠశాలల్లో పిల్లలందరూ కలిసిమెలిసి ఆడటం, చదవటం, పాడటం, భోజనం చేయడం. | | • అన్ని మతాల పండుగలు, ఉత్సవాలలో పిల్లలంతా పాల్గొనడం.<br>• పై కార్యక్రమాలలో సహకారం అందించడం. | • పిల్లల మధ్య సమస్యలను ఓర్పుతో పరిష్కరించగల్గడం.<br>• అన్ని అంశాలలో అందరికి అవకాశం కల్పించడం. |

| సామర్థ్యాలు | 1, 2 తరగతులు | 3, 4, 5 తరగతులు | 6, 7, 8 తరగతులు | 9, 10 తరగతులు |
|---|---|---|---|---|
| | | | • ఇతరుల ఆచార సాంప్రదాయాలను గొప్పదనాన్ని గుర్తించడం మరియు ప్రశంసించడం.<br>• సంఘటనలు, వ్యక్తుల కార్యకలాపాలపై మంచి, చెడును వ్యక్తపరచడం, సామాజిక అంశాలు, సంఘటనలు, సమస్యలపై చర్చాకార్యక్రమాలు నిర్వహించడం, పాల్గొనడం.<br>• ఇతరులను గౌరవించడం, సమానంగా చూడడం వ్యక్తుల స్వేచ్ఛకు భంగం కలిగించకపోవడం | • వివిధ విద్యార్థుల సమస్యలపట్ల స్పందించగల్గడం సహాయం చేయడం.<br>• అందరూ కలిసి పాల్గొనడానికి వీలుగా వనభోజనాలు / పిక్‌నిక్స్/టూర్లు మొదలైన కార్యక్రమాలకు ఏర్పాట్లుచేయడం మరియు పాల్గొనడం.<br>• సంఘటనలు, వ్యక్తుల కార్యకలాపాలపై మంచి, చెడును వ్యక్తపరచడం, సామాజిక అంశాలు, సంఘటనలు, సమస్యలపై చర్చాకార్యక్రమాలు నిర్వహించడం, పాల్గొనడం.<br>• ఇతరులను గౌరవించడం, సమానంగా చూడడం వ్యక్తుల స్వేచ్ఛకు భంగం కలిగించకపోవడం మానవ హక్కులను గౌరవించడం.<br>• సమభావనను పెంపొందించే గీతాలు, పాటలు రాయడం, బృందగానాలుగా పాడడం. |

| సామర్థ్యాలు | 1, 2 తరగతులు | 3, 4, 5 తరగతులు | 6, 7, 8 తరగతులు | 9, 10 తరగతులు |
|---|---|---|---|---|
| | | | | • సమభావనకు తోడ్పడిన సన్నివేశాలను, వార్తలను సేకరించడం – ప్రదర్శించడం – ప్రశంసించడం.<br>• సోదరభావానికి విఘాతం కలిగించే అంశాలను గుర్తించ గలగడం నిరోధించ గలగడం. |
| 3. సహనం, దయ తదానుభూతి, నీతి–నిజాయితి, మంచితనం, మొదలగు వ్యక్తిగత విలువలు | • ఇతరులు చెప్పేది సహనంతో వినటం, ఆటలు, పాటలు ఇతర కార్యక్రమాలలో తమ వంతు వచ్చేవరకు సహనంతో వేచి ఉండడం.<br>• క్యూలో నిలబడడం. | • ఇతరులు చెప్పేది సహనంతో వినటం ఆట, పాటల్లో ఇతర కార్యక్రమాలలో తమ వంతు వచ్చే వరకు వేచిఉండే సహనాన్ని ప్రదర్శించటం.<br>• తోటివారికి భోజనం లేకపోయినపుడు వారి సమస్యలను తనవిగా భావించి వారికి సహకరించడం, జంతువులు, పర్యావరణంపై ప్రేమ చూపెట్టడం, పక్షులకు ఆహారం పెట్టడం, సంరక్షించడం. | • ఇతరుల అభిప్రాయాలను శ్రద్ధగా వినడం. తమ వంతు వచ్చేవరకు సహనం ప్రదర్శించడం. ఇతర మతాలపట్ల అభిప్రాయాలపట్ల సహనం ప్రదర్శించడం.<br>• వివిధ సందర్భాలలో సంఘర్షణలు తలెత్తినపుడు జంతువులు, పర్యావరణంపై ప్రేమ చూపెట్టడం, పక్షులకు ఆహారం పెట్టడం, సంరక్షించడం. | • 6, 7, 8 లోని అంశాలతోపాటు నిత్యజీవితంలో ఎదురయ్యే సంఘటనలకు స్పందించి పరిష్కార మార్గాలు సూచించడం.<br>• పర్యావరణానికి వ్యక్తుల సమస్యలకు పరిష్కారాలు సూచిస్తారు. పర్యావరణాన్ని, జీవులను, జంతువులు, పర్యావరణంపై ప్రేమ చూపెట్టడం, పక్షులకు ఆహారం పెట్టడం, సంరక్షించడం. |

| సామర్థ్యాలు | 1, 2 తరగతులు | 3, 4, 5 తరగతులు | 6, 7, 8 తరగతులు | 9, 10 తరగతులు |
|---|---|---|---|---|
| | | • ఇతరులను నిందించడం, చాడీలు చెప్పడం వంటివి చేయక పోవడం.<br>• కష్టంలో ఉన్నవారికి సహాయం చేయడానికి ఇష్టపడడం.<br>• కుక్కలు, తూనీగలు, తొండలు మొక్కలు జంతువులను ఉద్దేశపూర్వకంగా హింసించకుండా ఉండడం.<br>• ఇంటిలో వుండే వృద్ధులను, వికలాంగులకు సహాయం చేయడం. (ఉదా: మంచినీళ్ళు ఇవ్వడం) తన బాధ్యతగా భావించడం. | • సహనంతో స్పందించడం – సమస్యను వివిధ కోణాల్లో విశ్లేషించటం. చుట్టూవున్న జీవుల పట్ల, పర్యావరణం పట్ల ప్రేమ, దయ కలిగిఉండి, వాటికి విఘాతం కలిగినపుడు స్పందించటం సమస్యను వివిధ కోణాల్లో విశ్లేషించటం.<br>• ఆపదలో వున్నవారిని ఆదుకోవటానికి ముందుకు రావటం.<br>• సహనాన్ని ప్రదర్శించిన సందర్భాలను వ్యక్తులను గుర్తించడం, వారిని అభినందించడం. | కాపాడడానికి వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నప్పుడు ప్రకృతి వైపరీత్యాలు, లేదా ఏవైనా ఇబ్బందులు కల్గిన సందర్భంలో పరిష్కారాలు సూచిస్తాడు. తన వంతు కృషిచేస్తాడు. |
| 4. జీవన నైపుణ్యాలు, ఆలోచనా నైపుణ్యాలు, భావప్రసారణ నైపుణ్యాలు (మంచిగా మాట్లాడడం, భావాన్ని ఇతరులకు చక్కగా చెప్పడం (Communication Skills). ఆరోగ్యంగా ఉండడం, బాధ్యత తీసుకోవడం, నాయకత్వలక్షణాలు సమస్యపై ఆలోచించి, విశ్లేషించే, సృజనశీల నైపుణ్యాలు కలిగి ఉండడం.) | • దైనందిన కార్యకలాపాల్లో పాల్గొనే సందర్భంలో ఇతరులకు ఇబ్బంది కలగకుండా ప్రవర్తించడం.<br>• ఎవరి వస్తువులు వారే వినియోగించుట, ఇతరులవి పాడు చేయకుండా ఉండటం. | • తన పనివలన ఇతరుల వస్తువులకు భంగం కలగకుండా చూడడం.<br>• క్రమశిక్షణ లేకపోతే ప్రవర్తన సరిగా లేకపోతే వచ్చే సమస్యలు, వాటికి కారణాలు గ్రహించటం. వాటికి స్పందించడం.<br>• గౌరవంగా సంబోధించడం. | • ఇతర విద్యార్థులతో కలిసి ఆడిపాడేటపుడు కలిసి చదివేటపుడు భోజనసమయంలో ప్రవర్తన క్రమశిక్షణ సరిగా లేకపోతే ఎదురయ్యే సమస్యలకు కారణం వివిధ కోణాల్లో విశ్లేషించడం. ప్రత్యామ్నాయాలు సూచించుట. మంచి చెడులపై స్పందించుట. | • ప్రార్థనా సమావేశం ఇతర సమావేశాల్లో పిల్లలను క్రమశిక్షణగా ఉండేలా చూడడం.<br>• పాఠశాల వనరులు సంపదను జాగ్రత్తగా కాపాడుకోవడం.<br>• స్వీయ క్రమశిక్షణ పాటించకపోతే వచ్చే సమస్యలు గుర్తించగలగడం. |

| సామర్థ్యాలు | 1, 2 తరగతులు | 3, 4, 5 తరగతులు | 6, 7, 8 తరగతులు | 9, 10 తరగతులు |
|---|---|---|---|---|
| 5. ఉపాధ్యాయులు, సహాధ్యాయులు పాఠశాల, సమాజం, ప్రభుత్వ ఆస్తుల పట్ల సరైన వైఖరులు కలిగి వుండడం | • అనుమతి లేకుండా ఇతరుల వస్తువులు తీసుకోక పోవడం.<br>• తనకు కేటాయించిన స్థలంలో కోర్చోవడం.<br>• సమయపాలన పాటించడం.<br>• పెద్దలను గౌరవించడం.<br>• తన వస్తువులు వస్తువులు సక్రమంగా ఉంచుకోవడం | • పాఠశాల, పరిసరాలను శుభ్రంగా ఉంచడం.<br>• ఆట వస్తువులు కాపాడుకోవడం.<br>• తోటి విద్యార్థులతో స్నేహంగా ఉండడం. బడిలో ఉన్న సామాగ్రిని భద్రంగా చూసుకోవడం. | • ఇతరులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించడం.<br>• ప్రభుత్వ ఆస్తులను కాపాడడం.<br>• ఇతరుల గురించి మంచిగా ఆలోచించడం, మంచి పనులను ప్రశంసించడం. | • ఎన్.సి.సి., స్కౌట్స్, గైడ్స్ వంటి కార్య క్రమాలలో పాల్గొనడం ద్వారా స్వీయ క్రమశిక్షణ పెంపొందించుకోవడం.<br>• వ్యక్తి హక్కులకు భంగం కలిగితే ప్రశ్నించగలగడం.<br>• పాఠశాలలో ఇతర సందర్భాలలో నిర్దేశించిన నియమాలను పాటించడం.<br>• ప్రభుత్వ ఆస్తులను కాపాడడం. |

(2) సబ్ సెక్షన్ (1) ప్రకారం పాఠ్యప్రణాళికను, మూల్యాంకన విధానాన్ని నిర్ధారించేటప్పుడు, అధీకృత అకడెమిక్ సంస్థ (SCERT) ఈ కింది అంశాలను పరిగణనలోకి తీసుకుంటుంది.

హెచ్) జ్ఞానాన్ని బాలలు అర్థంచేసుకున్న విధానం దానిని అన్వయించే సామర్థ్యాలపై నిరంతర సమగ్ర మూల్యాంకనం జరగాలి.

30. (1) ప్రాథమిక విద్య పూర్తయ్యేవరకు బాలలు ఎటువంటి బోర్డు పరీక్షలకు హాజరు కానవసరం లేదు.

(2) ప్రాథమిక విద్య పూర్తిచేసిన తరువాత ధృవీకరణపత్రం జారీచేయాలి.

***ఆర్.టి.ఇ. విద్యాహక్కు చట్టం – 2009***

## 5. మూల్యాంకన విధానాలు - (Assessment Procedures)

నిరంతర సమగ్ర మూల్యాంకనంలో భాగంగా పాఠశాలలో నిర్వహించే మూల్యాంకన విధానాలు పిల్లలను సంపూర్ణంగా పరిశీలించి నమోదుచేసేవిగా ఉండాలి. ఉపాధ్యాయులు తరగతిగది లోపల బయట పిల్లలను పరిశీలిస్తూ చేసే అంశాలతోపాటు క్రమానుగతంగా నిర్ణీత కాలవ్యవధులలో నిర్వహించే మూల్యాంకనం కూడా అవసరమే. ఇవి వారాంత, పక్ష, మాస, టర్మినల్ రూపాలలో కూడా ఉండడం అవసరం. అయితే ఏ మూల్యాంకన విధానం అయినప్పటికి వచ్చే ఫలితాలను బట్టి ఏ ఇద్దరినీ ఒకరితో ఒకరిని పోల్చకూడదు. అంటే మూల్యాంకనం పిల్లలు ఎలా నేర్చుకున్నారు? ఏమి నేర్చుకున్నారు? అనే అంశాలు పరిశీలించడంతోపాటు నేర్చుకున్న అంశం స్థిరంగా ఉండేందుకు కూడా మూల్యాంకనం తోడ్పడాలి. జ్ఞానము, అవగాహన వినియోగం, విశ్లేషణ, నూతన సందర్భాలలో సర్దుబాటుచేసుకోవడమనే అంశాలతోబాటు అభిరుచులు, వైఖరులు, ఉద్వేగాలు, ప్రత్యేక ఆసక్తులు, శారీరక ఎదుగుదల ఆరోగ్యకరమైన విషయాలుకూడా నిశితంగా మూల్యాంకనం చేయాలి. ఈ విధమైన మూల్యాంకనం రెండు రకాలు.

1. నిర్మాణాత్మక మూల్యాంకనం (Formative Assessment)
2. సంగ్రహణాత్మక మూల్యాంకనం (Summative Evaluation)

**నిర్మాణాత్మక మూల్యాంకనం (Formative Evaluation):**

తరగతి గదిలో కల్పించిన అభ్యసన కృత్యాలలో పిల్లలు పాల్గొంటున్నప్పుడు, బోధన జరుగుతున్నప్పుడు విద్యార్థి ఏ విధంగా నేర్చుకుంటున్నాడో పరిశీలించి నమోదు చేయడం ద్వారా పిల్లల అభ్యసనాన్ని మెరుగుపరచడానికి కృషిచేయడాన్ని **నిర్మాణాత్మక మూల్యాంకనం** అంటారు. నిర్మాణాత్మక మూల్యాంకనం అనేది భయరహిత వాతావరణంలో, పిల్లలకు ఆసరాగా నిలిచి అభ్యసనను వేగవంతం చేసుకోడానికి ఉపకరించేది. ఉపాధ్యాయుడు పిల్లల ప్రగతిని నిరంతరం పరిశీలిస్తూ అవసరమైన సందర్భాలలో ఉపాధ్యాయుడు పిల్లలకు సహాయకారిగా నిలిచి సరిదిద్ది ముందుకు నడిపించాలి. కేవలం మార్కులు, గ్రేడుల రూపంలో కాకుండా పిల్లలకు వారి సామర్థ్యాల సాధనా స్థితిగతులను వివరణాత్మకంగా తెలిపి వారికి సరైన సూచనలు సలహాలు ఇచ్చి ప్రోత్సహించి అభ్యసనాన్ని మెరుగుపరచడానికి నిర్మాణాత్మక మూల్యాంకనం సహాయపడుతుంది.

తరగతి గదిలో జరిగే చర్చలు, పిల్లల సమాధానాలు, పాఠం మధ్యలో మరియు చివర ఉన్న ప్రశ్నలు, అభ్యాసాల గురించి చర్చిస్తున్నప్పుడు పిల్లలు చర్చల్లో పాల్గొని ఇచ్చే సమాధానాలు, పిల్లలు రాసిన నోటుపుస్తకాలు, తరగతి పని, ఇంటిపని, ప్రాజెక్టుపనులు, జట్టు పనులు మొదలైన వాటి ఆధారంగా పిల్లలు ఏమి నేర్చుకున్నారో, ఎలా నేర్చుకుంటున్నారనేది ఉపాధ్యాయుడు అంచనా వేయవచ్చు. దీన్నే **నిర్మాణాత్మక మూల్యాంకనం** అంటాం.

బోధనాభ్యసన జరుగుతున్న సమయంలో నిరంతరం ఫీడ్‌బ్యాక్ ఇస్తూ ఉపాధ్యాయునికి, విద్యార్థికి తమను తాము సరిచేసుకునే వీలుకల్పిస్తుంది. అవసరమైన మార్పులు చేసుకోవడానికి తోడ్పడుతుంది. స్వీయ మూల్యాంకనంగా పనికొచ్చే ఫార్మాటివ్ ఎవాల్యుయేషన్ లక్షణాలు పరిశీలిద్దాం.

- బోధనాభ్యసనం జరిగేటప్పుడు విద్యార్థి ఎలా నేర్చుకుంటున్నాడు, ప్రగతి ఎలా ఉంది అని పరిశీలించే ప్రక్రియ.
- ఇది బోధనలో లోపనిర్ధారణకు – సవరణకు ఉద్దేశించినది.
- పిల్లలు ఎలా నేర్చుకుంటున్నారు? అనే దానిపై సమర్థవంతమైన ఫీడ్‌బ్యాక్‌ను అందిస్తుంది, తెలియజేస్తుంది.
- పిల్లలు తమకై తామే భాగస్వాములై నేర్చుకోవడంలో ప్రధాన భూమిక వహిస్తుంది.
- ఒక పాఠ్యాంశం/ యూనిట్‌లో పిల్లలు వెనుకబడడానికి గల కారణాలు గ్రహించి ప్రత్యామ్నాయ బోధనను చేయడానికి సహకరిస్తుంది.
- మూల్యాంకనం ఫలితాల ఆధారంగా ఉపాధ్యాయుడు తన బోధనా వ్యూహం మార్చుకోడానికి వీలు కలిగిస్తుంది.
- పిల్లలు తమకు తామే మూల్యాంకనం చేసుకోవడానికి అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం ఎలాగో అర్థం చేసుకోవడానికి ఉపకరిస్తుంది.
- ఈ విధమైన మూల్యాంకనం విధానం పిల్లల గత అనుభవాల మీద ఆధారపడి ఉండడంతోపాటు ఏ ఏ అంశాలు నేర్పాలో ప్రణాళిక చేసుకోవడానికి సహకరిస్తుంది.
- విభిన్న రకాల అభ్యసన శైలులను పాటించడానికి వీలుకలిగిస్తుంది.
- తాము చేసిన పనిని అంచనా వేసుకోవడానికి, నిర్ధారించడానికి పిల్లలను ప్రోత్సహిస్తుంది.
- ఫీడ్‌బ్యాక్ ఆధారంగా పిల్లలు తమ అభ్యసన పద్ధతులను సరిచూసుకోవడానికి, దేనికి ప్రాధాన్యతనివ్వాలో నిర్ధారించుకోవడానికి పిల్లలకు స్వేచ్ఛనిస్తుంది.
- జట్లలో పరిశీలించుకోవడానికి, సహకరించుకోవడానికి పనికివస్తుంది.
- ఇది ఒక పరీక్ష రాస్తున్నామనే భావన లేకుండా సహజమైన వాతావరణంలో నిర్వహించడం జరుగుతుంది.
- బోధనాభ్యసనం జరుగుతున్నప్పుడే ఉపాధ్యాయుడు పిల్లల ప్రగతిని గమనించి ఒక అవగాహనకు రావడం జరుగుతుంది.

**సంగ్రహణాత్మక మూల్యాంకనం (Summative Evaluation):**

విద్యార్థి బోధనాభ్యసన ప్రక్రియల ద్వారా నేర్చుకొన్న అంశాలను మొత్తంగా మూల్యాంకనం చేయడాన్ని సంగ్రహణాత్మక మూల్యాంకనం అంటారు. ఇవి కోర్సు మొత్తం పూర్తిఅయిన తర్వాత లేదా

నిర్ధారిత పాఠ్యాప్రణాళిక పూర్తయిన తరువాత పిల్లల సాధనను పరీక్షించే పద్ధతి. ఈ పద్ధతిలో విద్యార్థి తాను చదివిన కోర్సుద్వారా ఏమి నేర్చుకున్నాడు?, ఎంత వరకు నేర్చుకున్నాడు? అనే అంశాలను పరిశీలించడం జరుగుతుంది. సాధారణంగా రాత (పేపర్ – పెన్సిల్) పరీక్షల రూపంలో మాత్రమే నిర్వహించే సంగ్రహణాత్మక మూల్యాంకనంలో పాఠ్యవిషయాలను మాత్రమే పరీక్షించడం జరుగుతుంది. పిల్లలు ఎంత నేర్చుకున్నారు అని పరీక్షించడం. టర్మినల్, వార్షిక పేరిట నిర్వహించే సంగ్రహణాత్మక మూల్యాంకనం విద్యార్థులకు వారి సాధనను, మార్కులు, ర్యాంకుల రూపంలో అందజేస్తుంది. ఉత్తీర్ణత సాధించారో లేదో మాత్రమే తెలియజేస్తుంది. విద్యార్థులు చదివిన అంశాలన్నీ అవగాహన చేసుకొని స్వంతంగా పరీక్షలలో రాయవలసి రావడం వల్ల పిల్లల్లో పరీక్షలపట్ల భయం, వ్యాకులత ఉండదు. ఈ తరహా అంతర్గత మూల్యాంకన విధానం పరీక్షల పేరిట పిల్లల మధ్య కలిగే అవాంఛనీయ పోటీని తగ్గించడానికి ఉపయోగపడుతుంది. దీని స్వభావాన్ని మరింతగా నిశితంగా అర్థంచేసుకుందాం.

- ఇది అభ్యసనను మూల్యాంకనం చేసే పద్ధతి.
- సాధారణంగా టర్మ్, వార్షిక పరీక్షల రూపంలో నేర్చుకున్న మొత్తాన్ని పరీక్షిస్తుంది. అనగా త్రైమాసిక (Quarterly), అర్ధ వార్షిక (Half Yearly) మరియు వార్షిక (Annual) పరీక్షలు జరపడం.
- విద్యాప్రమాణాల ఆధారంగా పిల్లల ప్రగతిని ఉపాధ్యాయుడు స్వయంగా తయారుచేసిన పరీక్షా పేపర్‌తో పరిశీలించే పరీక్ష పద్ధతి.

**ప్రస్తుత పరిస్థితి:**

ప్రస్తుతం మన విద్యావిధానంలో ఉన్న యూనిట్ మరియు టర్మినల్ పరీక్షల మాదిరిగా రాతపరీక్ష రూపంలో సంగ్రహణాత్మక మూల్యాంకనం ద్వారా పిల్లల ప్రగతిని మూల్యాంకనం చేయడం జరుగుతుంది. ఒక తరగతికి నిర్ధారించిన పాఠ్యప్రణాళిక అంతా నేర్చుకున్న తర్వాత పిల్లల సామర్థ్యాల పరిశీలనను ఒక విస్తృతస్థాయి యంత్రాంగం ద్వారా నిర్వహిస్తుంది. ఫలితాలే ప్రధానాంశంగా పరీక్షలను నిర్వహించడం కోసం కృషి చేయడం కనిపిస్తుంది. అందువల్ల విద్యాసంస్థలు పిల్లలను పరీక్షలకు సిద్ధం చేయడమే తమ ప్రథమ కర్తవ్యంగా భావించి బట్టీపద్ధతులకు విపరీత ప్రాధాన్యతనిస్తున్నాయి. పిల్లలు ఎంత ఎక్కువ సమాచారం గుర్తుపెట్టుకోగలిగితే అంత ఎక్కువగా మార్కులు సాధించగలగడం వలన విషయాలను గుర్తుపెట్టుకొనే పద్ధతులకు, విధానాలకు ప్రాధాన్యత పెరిగిపోయింది. అందువల్ల అనారోగ్యకరమైన పోటీ పెరుగుతుంది. పరీక్షల కోసం నేర్చుకోవడం తప్ప సొంతగా జ్ఞానం పొందేందుకు దానిని నిజ జీవిత సమస్యల పరిష్కారానికి ఉపయోగించేందుకు ఏమాత్రం అవకాశం లేకుండా పోతున్నది. పైగా పిల్లల ప్రగతిని నిరంతరం పరిశీలించడం దానిని నమోదు చేయడం కష్టమైన ప్రక్రియగా భావించడం వల్ల ప్రాధాన్యత లేనిదైనప్పటికి సాంప్రదాయ పరీక్షల వైపుకే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, అధికారులు మొగ్గుచూపడం కనిపిస్తోంది. పిల్లలను వారి సామర్థ్యాలను ప్రగతిని శాస్త్రీయంగా మూల్యాంకనం చేయలేని పద్ధతులు పట్టుకుని వేలాడడం ప్రమాదకరం.

రెండింటి మధ్య గల వ్యత్యాసాన్ని గమనిద్దాం.

| Formative | Summative |
|---|---|
| • బోధనాభ్యసన జరుగుతున్నప్పుడే పిల్లలు ఎలా నేర్చుకుంటున్నారో పరిశీలించడం.<br>• పిల్లలు ఎలా నేర్చుకుంటున్నారు అని ఉపాధ్యాయుడు పరిశీలించినప్పుడు, పిల్లలు ఎక్కడ ఇబ్బంది పడుతున్నారో గ్రహించి అభ్యసనను మెరుగుపరచుకోవడానికి నిరంతరం జరిగేది (on going assessment)<br>• అభ్యసనాన్ని మెరుగుపరుస్తుంది.<br>• అభ్యసనం ఎలా జరుగుతుంది అనే విధానంపై దృష్టిపెడుతుంది.<br>• అంతర్గతంగా నిర్ణయించుకున్న పద్ధతులు, లక్ష్యాలపై ప్రభావం చూపుతుంది.<br>• అభివృద్ధి పరచవలసిన అంశాలను గుర్తించడానికి పనికివస్తుంది.<br>• బోధనా పద్ధతులు, విధానాలు మొదలైనవన్నీ నిరంతరం మార్చుకోవడానికి వీలైన సరళీకృతం కలిగివుంటుంది.<br>• ప్రగతి కోసం ప్రయత్నిస్తుంది.<br>• పరస్పరం నేర్చుకోవడానికి వీలుకల్పిస్తుంది.<br>• సూక్ష్మస్థాయి పరిశీలన.<br>• తరగతి గది పరిశీలన, పిల్లల డైరీలు, నోటుపుస్తకాలు మొదలైన సాధనాల ద్వారా మూల్యాంకనం జరుగుతుంది. | • బోధనాభ్యసనం అయిన తరవాత విడిగా పిల్లలు నేర్చుకున్న దానిని పరిశీలించడం.<br>• అభ్యసనంలో మధ్యలో, చిట్టచివరిగా నిర్వహించేది.<br>• అభ్యసనానికి తీర్పునిస్తుంది.<br>• అభ్యసన ఫలితంగా ఏమి నేర్చుకున్నారనే దానిపై ఆధారపడుతుంది.<br>• బయటి వ్యక్తులు/ వ్యవస్థలతో నిర్ధారించబడిన ప్రమాణాలపై ఆధారపడి ఉంటుంది. మొత్తం మీద ఫలితాన్ని నిర్ధారిస్తుంది.<br>• ఫలితాల ఆధారంగా అభినందించడానికి, improve చేయడానికి సిద్ధంగా ఉంటుంది.<br>• ఉత్తీర్ణులయ్యారు, కాలేదు అని వేరుచేయడం జరగుతుంది.<br>• మొత్తంగా పరిశీలించడం<br>• రాత పరీక్షల రూపంలో అమలు జరుగుతుంది. |

## 6. మూల్యాంకన విధానాలు - సాధనాలు - వివరణ

నిరంతర సమగ్ర మూల్యాంకనం ద్వారా పిల్లల ప్రగతిని ఎప్పటికప్పుడు ఉపాధ్యాయుడు పరిశీలించాలి. తరగతిగదిలో, బయట జరిగే బోధనాభ్యసన ప్రక్రియలన్నింటిని పరిగణనలోకి తీసుకొని పిల్లల ప్రగతిని మూల్యాంకనం చేయాలి. ఇందుకోసం ఉపాధ్యాయునికి వివిధ రకాలైన మూల్యాంకన సాధనాలు అవసరమవుతాయి. ప్రధానంగా నిర్మాణాత్మక మూల్యాంకనంలో ఉపాధ్యాయుడు చెక్‌లిస్ట్‌లు, పిల్లల నోట్ పుస్తకాలు, పిల్లల డైరీలు, రేటింగ్ స్కేలు, పోర్టుఫోలియోలు, అనెక్డోట్‌లు, వ్యక్తిగత పరిశీలనలు, ఉపాధ్యాయుని డైరీలు మొదలైన సాధనాల ద్వారా మూల్యాంకనం చేయాలి. సంగ్రహణాత్మక మూల్యాంకనంలో కూడా మౌఖిక పరీక్షలు, రాతపరీక్షలు వంటి సాధనాలు అవసరమవుతాయి. వాటిని గురించి వివరంగా తెలుసుకుందాం.

**నిర్మాణాత్మక మూల్యాంకన విధానాలు -**

నిర్మాణాత్మక మూల్యాంకనంలో ప్రధానంగా నాలుగు రకాల సాధనాలను ఉపయోగించాలి.

1. పిల్లల భాగస్వామ్యం–ప్రతిస్పందనలు (10 మార్కులు)
2. రాత అంశాలు (నోటుపుస్తకాలు, ఇంటిపని మొ॥వి) (10 మార్కులు)
3. ప్రాజెక్టు పనులు (10 మార్కులు)
4. లఘు పరీక్ష (స్లిప్ టెస్ట్) (20 మార్కులు)

**FA మొత్తం మార్కులు (50 మార్కులు)**

### 1. పిల్లల భాగస్వామ్యం–ప్రతిస్పందనలు

పాఠశాలలో కల్పించే బోధనాభ్యసన సన్నివేశాలలో పిల్లలు పాల్గొనే విధానం, వారు నేర్చుకునే క్రమాన్ని, ప్రగతిని తెలియజేస్తుంది. ఉపాధ్యాయుడు పాఠం చెప్పేటప్పుడు జరిగే చర్యలలో విద్యార్థులు అడిగే ప్రశ్నలు ప్రశ్నలకు జవాబులు ఇచ్చే తీరును గమనిస్తే వారి ప్రగతి ఉపాధ్యాయునికి అవగాహన అవుతుంది. ప్రగతిపై అవగాహనా మూల్యాంకనం కావున పాఠం చెప్పేటప్పుడు ఉపాధ్యాయుని పరిశీలన ద్వారా పిల్లల ప్రగతి అంచనావేయవచ్చు. దీనికి నేరుగా పరీక్ష అవసరంలేదు. కాబట్టి ఉపాధ్యాయుడు వివిధ బోధనాభ్యసన ప్రక్రియల్లో పిల్లలు ఎలా పాల్గొంటున్నారో? ఎలా ప్రతిస్పందిస్తున్నారో? పరిశీలించడం ద్వారా పిల్లల ప్రగతిని మూల్యాంకనం చేయడానికి వీలు కలుగుతుంది. అభ్యసన ప్రక్రియలలో పిల్లల భాగస్వామ్యాన్ని ప్రతిస్పందనలను వివిధ అభ్యసన సన్నివేశాల ద్వారా పరిశీలించవచ్చు.

- పాఠ్యాంశంపై జరిగే చర్చలలో
- కృత్యాలు, జట్టుపనులు చేస్తున్నపుడు
- ప్రాజెక్టు పనులలో పాల్గొన్నపుడు

- నమూనాలు, మాదిరులు, పటాలు, గ్రాఫ్‌లు రూపొందిస్తున్నపుడు
- సృజనాత్మక కృత్యాలలో పాల్గొంటున్నపుడు
- మైండ్‌మ్యాపింగ్‌పై జరిగే చర్చల్లో పాల్గొన్నపుడు
- పాఠం మధ్యలోని, పాఠం చివర ఉన్న ప్రశ్నలకు సమాధానాలను గురించి చర్చిస్తున్నపుడు.

ఉపాధ్యాయుడు తరగతి గదిలో, తరగతిగది బయట పిల్లలను పరిశీలించాలి. తరగతిగదిలో ఉపాధ్యాయుడు చెప్పే పాఠం వింటున్నది, లేనిది, పిల్లలు పరస్పర చర్చల (participation, discussion) లో పాల్గొంటున్నదీ, లేనిదీ తెలుసుకోవడానికి పరిశీలన అనేది ఒక సాధనంగా ఉపయోగపడుతుంది.

Lesson / Unit పూర్తి అయిన తరువాత పాఠం చివర ఉన్న ప్రశ్నలు, అభ్యాసాలను పూర్తి తరగతి గదిలో ఒక్కొక్క ప్రశ్న / Exercise Board మీద రాసి మొత్తం తరగతి గదిలో చర్చించాలి. ఇలా చర్చించినప్పుడు పిల్లలు పాల్గొన్న తీరు, చెప్పే సమాధానాలపై ఆధారపడి పిల్లల ప్రగతిని అంచనావెయ్యవచ్చు. తరగతిగది బయట పిల్లల క్రమశిక్షణ, ప్రవర్తన, వివిధ అంశాలకు ప్రతిస్పందన, చిత్రాలు గీయటం, పాటలు పాడటం, ఆటలు ఆడటం, ఆహారపుటలవాట్లు, ఆరోగ్యపు అలవాట్లు, వ్యక్తిగత పరిసరముల పరిశుభ్రత, విచక్షణా పరిజ్ఞానం మొదలైన విషయాలలో పిల్లలను పరిశీలించడం ద్వారా మదింపు చేయవచ్చు. మరియు పరిశీలనల ఆధారంగా వివిధ సామర్థ్యాలలో ఎలా ఉన్నాడో అంచనా వేయవచ్చు. వీరికి సలహాలు ఇచ్చి ఇంకా మెరుగుపరుకునేటట్లు తప్పులు సరిదిద్దుకునేటట్లు చేయవచ్చు.దీనికోసం తరగతిగది లోపల, తరగతిగది బయట ఎల్లప్పుడూ ఉపాధ్యాయుడు, విద్యార్థిని పరిశీలిస్తూ ఉండాలి.

**FA – సాధనాలు:**

### మౌఖిక పరీక్ష (Oral Test)

తరగతిగదిలో పిల్లలు అభ్యసన సన్నివేశాల ద్వారా నేర్చుకుంటున్న అంశాలను గురించి పరిశీలించడానికి మౌఖిక పరీక్షను ఉపాధ్యాయుడు ఒక సాధనంగా ఉపయోగించవచ్చు. ప్రతిరోజూ తరగతిగదిలో పాఠం చెబుత్ను సందర్భంలో విద్యార్థికి ఎంతవరకు అర్థమయిందో తెలుసుకోవడానికిఉ పాధ్యాయుడు రకరకాల ప్రశ్నలు వేస్తూ తెలుసుకుంటూ ఉంటాడు. దీనిని కూడా మౌఖిక పరీక్షగా గ్రహించవచ్చు. వినడం/ మాట్లాడడం అనే సామర్థ్యాన్ని పరీక్షించడానికి వివిధ సందర్భాలలో రకరకాల కృత్యాలు నిర్వహిస్తుంటాం. అలాగే 'గణితంలో' మనోగణితానికి (నోటిలెక్కలు) చెందిన అంశాన్ని ఉపాధ్యాయుడు రకరకాలుగా ప్రశ్నించి తెలుసుకొంటూ ఉంటారు. ఇలా రాతపూర్వకంగా కాకుండా 'అడిగే' రూపంలో ప్రశ్నించే విధానాన్ని మౌఖిక పరీక్షగా చెప్పుకోవచ్చు. ఇది ఒక నిర్దుష్టమైన సమయానికి చెందినది కాక నిరంతరంగా, సమగ్రంగానూ కొనసాగే పరీక్షగా గుర్తించాలి.

### టీచర్ డైరీ

పాఠశాలలో కల్పించే అభ్యసన అనుభవాలలో పిల్లల ప్రగతిని, పాల్గొంటున్న విధానాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించి నమోదు చేసుకోవడానికి టీచర్‌డైరీ ఉపాధ్యాయునికి ఎంతగానో ఉపయోగపడుతుంది. బోధన జరుగుతున్నప్పుడు, బోధనానంతరం విద్యార్థుల ప్రతిస్పందనలను, కొందరి

విశేష ప్రతిభను, లేదా అవగాహనా లోపాలను నమోదు చేయడానికి, ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించడానికి ఉపాధ్యాయునికి ఉపయోగపడుతుంది. కనుక టీచర్‌డైరీ పిల్లల సామర్థ్యాలను మదింపు చేసి నమోదుచేసుకోడానికి ఉపాధ్యాయునికి రోజువారీ ఉపయోగపడే సాధనంగా భావించాలి.

## 2. పిల్లలు రాసిన అంశాలు

పిల్లలు తాము నేర్చుకున్న అంశాలపై తమ అభిప్రాయాలను జోడిస్తూ సొంతంగా రాస్తారు. ఇవి పిల్లలు సాధించిన సామర్థ్యాల గురించి అర్థం చేసుకోవడానికి సాధనాలుగా ఉపయోగపడతాయి. తరగతిగదిలోనూ, ఇంటి దగ్గర పిల్లలు అనేక అంశాలను రాస్తారు. వీటన్నింటిని నిర్మాణాత్మక మూల్యాంకనంలో పరిగణనలోకి తీసుకోవాలి. పిల్లలు తరగతి గదిలో వివిధ పాఠ్యాంశాలకు సంబంధించిన అనేక విషయాలను నోటుపుస్తకాలలో, ఇంటిపని పుస్తకాలలో, పాఠ్యపుస్తకాలలో రాస్తూ ఉంటారు. వీటన్నింటినీ పరిశీలించినప్పుడు పిల్లలు ఎలా నేర్చుకొంటున్నారు? ఎక్కడెక్కడ తప్పులు చేస్తున్నారు? పరిశీలించి సొంతంగా రాయడానికి తగిన సహకారం అందించడానికి వీలుకలుగుతుంది.

### (అ) నోటు పుస్తకాలు:

పాఠ్యపుస్తకాలలో పాఠం చివర ఉన్న Exercise మరియు ప్రశ్నలు, తరగతి గదిలో చర్చించిన తరువాత విద్యార్థులు తమ Note Book లో బడి Time లో గాని, ఇంటిదగ్గరగాని స్వంతంగా రాసుకొనిరావాలి. గైడ్లు ఉపయోగించకూడదు. వీటిని చూసి పిల్లల అభ్యసనా ప్రగతిపై ఉపాధ్యాయుడు ఒక అంచనాకు రావచ్చును. మార్కులు / గ్రేడు ఇవ్వవచ్చు. పిల్లలు పాఠశాలలోనూ, ఇంటివద్ద తమ నోటు పుస్తకాలో రాసిన జవాబులు, చేసిన లెక్కలు మొదలైన వాటిని పరిశీలించి విద్యార్థి ప్రగతిని తెలుసుకోవాలి. ఏ విషయంలో ఎంత వెనుకబడి ఉన్నాడనేది తెలుసుకోవడం ద్వారా విద్యార్థికి అనువైన బోధనాభ్యసనను అందించడానికి వీలుకలగుతుంది. పిల్లలందరినీ నోట్‌పుస్తకములు తెచ్చుకోవడానికి ప్రోత్సహించాలి. పిల్లల నోట్ పుస్తకంలో పాఠ్యాంశాలకు సంబంధించిన అంశములు, ప్రశ్నలు, జవాబులు, వివిధ అంశములలో వారికి నచ్చిన అంశములు, ప్రయోగ విధానములు, బొమ్మలు గీయటం, వివిధ సమస్యలు, ప్రాజెక్టు పనులు, పరికల్పనలు మొదలైన అంశములను రాయడానికి ప్రోత్సహించాలి. ఈ నోటు పుస్తకాలను ఎప్పటికప్పుడు దిద్ది, సూచనలను Note Book లో రాయాలి.

### (ఆ) సంఘటన రచన (అనెక్డోటల్ రికార్డ్)

తనకెదురైన ఒక సంఘటనను లేదా సన్నివేశాన్ని గురించి రాయడానికి ఉద్దేశించిన రికార్డును సంఘటన రచన లేదా అనెక్డోటల్ రికార్డ్ అంటారు. Anecdote అనగా ఒక ప్రత్యేక సంఘటనను గురించి సంక్షిప్తంగా రాయడం.

కొన్ని సందర్భాలలో పిల్లలు పెద్దవారిని ఆశ్చర్యపర్చే తీరులో ప్రవర్తిస్తారు. ఒక అంశం పట్ల పిల్లలు ధనాత్మకంగా లేదా ఋణాత్మకంగా ప్రతిస్పందించే తీరును పరిశీలించడానికి ఇది ఉపయోగపడుతుంది.

- పిల్లల విశేష ప్రతిభను కనబర్చే సంభాషణ లేదా సందర్భం గురించి రాయడం.

**పిల్లల అసాధారణ ప్రవర్తనను, విశేష ప్రతిభను, సందర్భోచితంగా ప్రతిస్పందించే తీరును, పిల్లలు భాగస్వాములయ్యే తీరును, ఇతరులకు సహాయపడడం మొ॥ అంశాలు వారి సమగ్ర వికాసాన్ని తెలియజేస్తాయి. వీటిని పరీక్షలద్వారానో లేదా ఉద్దేశపూర్వకమైన పరిశీలనల ద్వారానో సమగ్రంగా పరీక్షించలేము. ఆయా సందర్భాలలో వారి ప్రవర్తనలను గమనించినప్పుడు రికార్డుచేయడం, తద్వారా పిల్లల మూర్తిమత్వాన్ని తెలుసుకోవడానికి అనెక్డోటల్ రికార్డ్ ఉపయోగపడుతుంది.**

**(ఇ) పోర్ట్‌ఫోలియో (Portfolio):**

- విద్యార్థులు చేసిన కృత్యాలను, సేకరించిన వాటిని, ప్రదర్శనలను, పనితీరు వివరాలను సంకలనం చేసి భద్రపరచడమే portfolio. వివిధ స్థాయిలలో వారు రాసిన వాటిని ప్రదర్శించవచ్చు. వీటిని వ్యక్తిగత portfolio అంటారు.
- ప్రత్యేక సంఘటనలను, విశేష ప్రతిభ కనబరిచినప్పుడు ఆ ఆధార పత్రాలను భద్రపరచవచ్చు.
- పిల్లలు రాసిన గేయాలు, కథలు, పాడించిన గేయాలు, గీసిన చిత్రాలు, ఉత్తరాలు మొదలైనవి తీసుకొని ఒక file లో ఉంచితే దానినీ portfolio అంటారు.

**(ఈ) పాఠ్యపుస్తకాలలోని ప్రశ్నలు, అభ్యాసాలు:**

నిర్మాణాత్మక అభ్యసన సన్నివేశాలలో పాల్గొంటూ సామర్థ్యాలను సాధించడానికి అనుకూలంగా పాఠ్యపుస్తకాలు రూపొందాయి. కాబట్టి పిల్లలు పాఠ్యపుస్తకాలలో కూడా చాలా అంశాలను చర్చించడం మరియు రాయవలసి ఉంటుంది. పాఠం మధ్యలో, పాఠం చివర ఉండే ప్రశ్నలకు సమాధానాలు, కృత్యాలలోని పట్టికలు నింపడం, సమాచార సేకరణ పట్టికలు నింపడం, అవసరమైన నివేదిక రాయడం మొదలైనవన్నీ పాఠ్యపుస్తకాలలో రాయవలసి ఉంటుంది. పాఠ్య బోధన, చర్చల సందర్భంలోను మరియు పాఠ్యపుస్తకాలలో పిల్లలు రాసిన విషయాలను కూడా పరిగణనలోకి తీసుకొని వారి ప్రగతిని అంచనా వేయాలి.

**(ఉ) పిల్లల డైరీ**

పిల్లల దినచర్య వారి స్పందనలు, చూసిన విన్న ఘటనల అనుభూతులు, అనుభవాలు మొదలైన వాటిని పిల్లలు రాసినదే పిల్లల డైరీ.

పిల్లల డైరీ ద్వారా భాషా సామర్థ్యాలు, వారి నిజాయితీ, అభిరుచులు, ఆసక్తులు, భాషను ఉపయోగించు తీరు తెలుసుకోవచ్చు.

## 3. ప్రాజెక్టు పనులు

తరగతి గదిలో కేవలం వినడం ద్వారా లేదా చదవడం ద్వారా నేర్చుకోవడం అని కాకుండా చేయడం ద్వారా, అనుభవం ద్వారా నేర్చుకోవడానికి అవకాశం కల్పించే కార్యక్రమమే ప్రాజెక్టుపనులు. దీనిద్వారా పిల్లల్లో పరిశీలన, ప్రయోగ నైపుణ్యాలు అభివృద్ధిచెందుతాయి. ఉత్సాహంగా బోధనాభ్యసన ప్రక్రియలలో పాల్గొనగలుగుతారు. భాషలు, భాషేతర అంశాలలో పిల్లలు సొంతంగా జ్ఞానాన్ని పొందడానికి

ప్రాజెక్టు పనులు ఎంతగానో ఉపయోగపడతాయి. పిల్లలు ప్రాజెక్టులో పాల్గొన్న విధానాన్ని, రూపొందించిన నివేదికలను ఆధారంగా చేసుకొని మూల్యాంకనం చేయాలి. కొత్త పాఠ్యపుస్తకాలలో ప్రతి పాఠం చివర ప్రాజెక్టులు ఇవ్వబడ్డాయి. వీటిపై తరగతులలో చర్చించి, పిల్లను చేయమనాలి.

"ఇచ్చిన ఒక అంశం మీద విద్యార్థి/ విద్యార్థులు కూలంకషంగా చర్చించి ఆ సమస్యను వివిధ కోణాలలో విశ్లేషించి, పరిశీలించి ఒక నివేదికను సమర్పించడం".

ఇది కొంతమంది విద్యార్థులకు జట్టు కృత్యంగా కూడా నిర్వహించవచ్చును. ఈ విధానం వలన విద్యార్థిలో స్వయం అభ్యసనం, తాను తెలుసుకున్న అంశాల మీద నిజనిర్ధారణ, కొత్త విషయాలను సేకరించడం, నమూనాలను తయారుచేయడం, సమస్యను విశ్లేషించడం, ఇతరులతో మాట్లాడడం మొదలైన గుణాలు అలవడతాయి.

ఉదా: 5వ తరగతి విద్యార్థులను మార్కెట్‌లో లభించే వివిధ రకాల కూరగాయల ధరల గురించి ఒక నివేదిక తయారుచేయమనుట.

కూరగాయల ధరలు రోజురోజుకి మారుతున్నాయా? లేదా అనే అంశంమీద పరిశీలన చేయమనుట. ఈ విషయంలో సమాచారం సేకరించడం కోసం విద్యార్థులు కింది పనులను చేయడం ద్వారా ప్రాజెక్టును పూర్తిచేస్తారు.

1. కూరగాయల ధరలు సేకరించుట
2. ఒక వారం రోజులపాటు వీటిని సేకరించడం
3. ప్రతిరోజు మార్కెట్‌ను సందర్శిస్తారు.
4. వివిధ రకాల కూరగాయల ధరలను తెలుసుకొనుట, పట్టికలో నమోదుచేసుకొనుట చేస్తారు.
5. ఈ ధరలు తదుపరి రోజు ధరలకు తేడాలను గుర్తించి పోల్చుకుంటాడు.
6. ఏ ధరలు నిలకడగా వున్నాయి? ఏ ధరలు నిలకడగా లేవు అనే విషయాలు చర్చించుకుంటారు.
7. నివేదికను సమర్పించడం, వాటిపై చర్చలు నిర్వహించడం.

8. గణితం, సామాన్యశాస్త్రం, భాషలో నేర్చుకొన్న అంశాలు అన్నీ విద్యార్థి ఉపయోగించుకోగలుగుతాడు. **నివేదిక రూపకల్పన (Documentation):**

పిల్లలు తాము సేకరించిన సమాచారాన్ని ఆధారంగా చేసుకొని నివేదికను తయారుచేస్తారు. పిల్లలు నిర్వహించే కార్యక్రమాలను క్రమపద్ధతిలో రాసి ఇవ్వగలిగితే అది నివేదిక అవుతుంది. ప్రాజెక్టు పనులు, సమాచార సేకరణ మొదలగు వాటిని ఒక రిపోర్ట్ రూపంలో రాయడాన్ని డాక్యుమెంటేషన్ లేదా నివేదిక రూపకల్పన అంటారు. ఈ పనులలో వారు నిర్వహించిన తీరు, సేకరించిన సమాచారం రాయాలి.

జాతీయపండుగలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించినపుడు దానిని పేపరుపై క్రమపద్ధతిలో రాయగలుగుతాడు. ఆరోజు ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించారో పొందుపరుస్తారు. వివిధ సందర్భాలలో జరిగే కార్యక్రమాలను విషయాల వారీగా ఉంచుతారు. ప్రతి విషయాన్ని రాతపూర్వకంగా చూపించడానికి ప్రయత్నిస్తారు. సన్నివేశాలను వివరిస్తారు. మంచి మాటలను గుర్తించి రాయగలుగుతారు. ఉత్తమమైన

దానిని గుర్తించి రాయగలుగుతారు. క్షేత్రప్రదర్శనల వివరాలను రాయగల్గుతారు. విజ్ఞాన, విహారయాత్రలకు వెళ్ళినప్పుడు చూసిన ప్రదేశాలు, జరిగిన సంఘటనలు మొదలగునవి రాసి ఇవ్వగల్గుతారు. ఈ నివేదికలో సమాచారం, అభిప్రాయాలు, ప్రత్యేకాంశాలతోబాటు ఫోటోలను జతచేయాలి. ప్రత్యేకాంశాలను బాక్సుల రూపంలో పొందుపర్చాలి.

### 4. లఘు పరీక్ష (Slip Test):

నిర్మాణాత్మక మూల్యాంకనంలో పిల్లల సామర్థ్యాల సాధనను ఒక చిన్న పరీక్ష రూపంలో కూడా పరిశీలించవలసి ఉంటుంది. అయితే, ఇది సాధారణ యూనిట్ పరీక్ష కాదు. దీని గురించి ముందుగానే ప్రశ్నాపత్రం రూపొందించుకోవడం, పరీక్షల టైమ్ టేబుల్ ప్రకటించడం, నిర్ణీత సమయంలోనే పరీక్షను నిర్వహించడం వంటివి ఉండవు. ఉపాధ్యాయుడు తాను చెప్పిన పాఠ్యాంశాలలో ఎంపిక చేసుకున్న విద్యా ప్రమాణాలను పరిశీలించడానికి అప్పటికప్పుడే నిర్వహించే ఒక రాత పరీక్ష. దీని ద్వారా పిల్లల సామర్థ్యాల సాధనను ఉపాధ్యాయుడు నిర్ధారించడానికి వీలు కలుగుతుంది. దీనిపై ఎలాంటి ముందస్తు సమాచారం విద్యార్థులకు ఇవ్వనవసరం లేదు. ప్రశ్నలను నల్లబల్లపై గాని, చార్టుపై గాని రాయాలి. పుస్తకంలో ఉన్న ప్రశ్నలను, అభ్యాసాలను అలాగే ఇవ్వకూడదు. పిల్లలు ఆలోచించి సొంతంగా సమాధానాలు రాసేందుకు వీలుగా ప్రశ్నలు తయారుచేసి ఇవ్వాలి. పిల్లలు లఘు పరీక్ష సమాధానాలు రాయడానికి ఒక నోటుబుక్ పెట్టుకోవాలి. దాంట్లోనే నాలుగు లఘు పరీక్షల సమాధానాలు రాయాలి.

### 5. నిర్మాణాత్మక మూల్యాంకనం - గ్రేడింగు :

| క్ర.సం. | విద్యార్థి పేరు | భాగస్వామ్యం ప్రతిస్పందన (10 మా.) | రాతపని Note Book (10మా.) | ప్రాజెక్టు పనులు (10 మా.) | లఘు పరీక్ష (20 మా.) | మొత్తం (20 మా.) |
|---|---|---|---|---|---|---|
| 1 | రఘు | 8 | 7 | 7 | 12 | 34 |
| | | A | B+ | B+ | B | B+ |

### సంగ్రహణాత్మక మూల్యాంకనం-సాధనాలు:

సంగ్రహణాత్మక మూల్యాంకనం ద్వారా ఉపాధ్యాయుడు విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాన్ని తెలుసుకోవడానికి ప్రయత్నిస్తాడు. నిర్మాణాత్మక మూల్యాంకనంలో మాదిరిగా సంగ్రహణాత్మక మూల్యాంకనంలో అనేక రకాల సాధనాలను ఉపయోగించి పిల్లల ప్రగతిని మూల్యాంకనం చేయడానికి వీలు కాదు. అందువల్ల పిల్లల ప్రగతిని రాత పరీక్ష ద్వారా మూల్యాంకనం చేయడం జరుగుతుంది. అయితే, ప్రాథమిక స్థాయిలో భాషలను మూల్యాంకనం చేసేటప్పుడు రాత పరీక్షతోపాటు మౌఖిక పరీక్షలను కూడా ఉపాధ్యాయుడు సాధనాలుగా ఉపయోగించాలి. సంగ్రహణాత్మక మూల్యాంకనంలో ప్రశ్నలు విద్యా ప్రమాణాల వారీగా ఇవ్వాలి. కొన్ని విద్యా ప్రమాణాలకు మౌఖిక పరీక్ష కూడా అవసరం ఉంటుంది. (ఉదాహరణకు

1, 2 తరగతులలో భాషా, గణితంలోని కొన్ని సామర్థ్యాలు) ఇందుకు ఉపాధ్యాయుడు అంతకుముందు తాను తరగతి గదిలో విద్యార్థి చెప్పిన సమాధానాలు, వ్యక్తీకరణలను దృష్టిలో పెట్టుకొని మార్కులు వేయాలి. అంటే వీటిని రాతపరీక్షతో కలిపి నిర్వహించాల్సిన పని లేదు.

**రాత పరీక్ష (Summative):**

విద్యా సంవత్సరంలో నిర్ధారిత సమయంలో పాఠ్యప్రణాళికను, విద్యా ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయుడు సొంతంగా రూపొందించుకున్న ప్రశ్నాపత్రం ద్వారా రాతపరీక్షను నిర్వహించాలి. పిల్లల జవాబు పత్రాలను పరిశీలించి, వాటి ఆధారంగా పిల్లల ప్రగతిని మూల్యాంకనం చేయాలి.

రాత పరీక్ష విద్యార్థుల్లోని రచనా కౌశలాన్ని తెలియజేస్తుంది. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని మూల్యాంకనం చేసే ప్రక్రియల్లో రాత పరీక్ష అత్యంత ప్రధానమైంది. రాత పరీక్ష విద్యార్థుల ఆలోచనలు, భావాలను ఏ మేరకు వ్యక్తం చేశారో తెలియజేయడానికి అవకాశం కల్పించే సాధనం. విద్యార్థి తన ఆలోచనలు ఎలా వ్యక్తం చేశాడు? ఎలా అమర్చుకుంటున్నాడు. ఆ పరీక్షల ద్వారా అంచనావేసి నిర్ణయించవచ్చు. అంతేకాక విద్యార్థుల చేతిరాత నైపుణ్యాన్ని, రాతలోని మెళకువలను, పదజాలం మొదలగు అంశాలలో విద్యార్థి సామర్థ్యాన్ని ఈ రాతపరీక్షలు నిర్ధారిస్తాయి. ఈ పరీక్షలు విద్యార్థి ఆలోచించి సొంతంగా తన అభిప్రాయాలను జోడించి రాసేందుకు అవకాశం కలిగించేదిగా ఉండాలి. ఎలాంటి పరిస్థితులలో కూడా గైడులు, కొశ్చిన్ బాంకులు, పాఠ్యపుస్తకాలలో ఉన్నదానిని బట్టీపట్టి ఉన్నది ఉన్నట్లుగా రాయరాదు. సొంతంగా రాసినప్పుడు తొలిదశలో సమాధానాలు పూర్తిగా ఉండకపోవచ్చు. తప్పులుగా కూడా ఉండవచ్చు. నేర్చుకొనే సమయంలో ఈ తప్పులు చాలా సహజం. కాలక్రమేణా పిల్లలు తమకైతాము తప్పులను సవరించుకుంటూ స్పష్టంగా వ్యక్తీకరించగలుగుతారు. రాయగలుగుతారు. కాబట్టి, ఉపాధ్యాయుడు పిల్లలు సొంతంగా రాయడానికి అవకాశం ఇచ్చి ప్రోత్సహించినప్పుడు వారిలో సహజ ప్రతిభాపాటవాలు వెలికివస్తాయి. విద్యా ప్రమాణాల వారి ప్రశ్నలు, ప్రశ్న పత్రాలు ఉపాధ్యాయుడు స్వయంగా తయారుచేసుకొని పరీక్ష నిర్వహించి, వెంటనే దిద్ది ఫలితాలను రికార్డుచేసి చెప్పాలి.

**మౌఖిక పరీక్ష (Summative):**

భాషలలో మాట్లాడడం, చదవడం, చదివిన దానిని అవగాహన చేసుకొని సొంత మాటలలో వ్యక్తీకరించడం ఉంటాయి. ఇది మౌఖిక పరీక్ష ద్వారానే మాపనం చెయ్యాలి. కానీ దీనిని రాత పరీక్ష జరిగే $2\frac{1}{2}$ గంటలలో చేయలేం. కావున ప్రతి టీచరూ పిల్లలు ఎలా చదువుతారు, మాట్లాడుతారు, అవగాహన వ్యక్తీకరణపై ప్రతి విద్యార్థిపై **FA** ద్వారా ఒక అవగాహన ఉంటుంది. ఆ అవగాహన ఆధారంగా మార్కులు / గ్రేడు ఇవ్వాలి.

# 7. బోధనాభ్యసన ప్రక్రియలు - సామర్థ్యాల సాధన

**తెలుగు**

| వ.సం. | సామర్థ్యాలు | బోధనాభ్యసన విధానం | మదింపుసాధనాలు | ఆధారాలు |
|---|---|---|---|---|
| 1 | వినడం ఆలోచించి మాట్లాడడం | • తరగతిలో ప్రశ్నించడం,<br>• మాట్లాడింపజేయడం<br>• కథలు/ గేయాలు/ సన్నివేశాలు వినిపించడం - దానిపై ఆలోచింప జేసే ప్రశ్నలు అడగడం.<br>• పూర్తి తరగతి కృత్యం | • పరిశీలన<br>• మౌఖిక పరీక్ష | • టీచర్ డైరీ<br>• సి.సి.ఇ. రిజిష్టర్ |
| 2 | ధారాళంగా చదవడం, ప్రతిస్పందించడం, అవగాహనతో మాట్లాడడం | • పిల్లలతో బాహ్య పఠనం చేయించడం<br>• ఉపాధ్యాయుడు ఆదర్శ పఠనం చేయడం<br>• పిల్లలు మౌన పఠనం చేయడం<br>• తెలియనిపదజాలాన్ని గుర్తింపజేయడం<br>• అర్థాల పట్టిక చూసి అర్థాలు తెలుసుకోవడం<br>• జట్లలో చర్చింపజేస్తూ చదవించడం<br>• చదివిన దానిపై వ్యక్తిగతంగా స్పందించడం. అభిప్రాయలు చెప్పడం<br>• అవగాహనను పెంపొందించి అభ్యాసాలు వ్యక్తిగత/జట్టుకృత్యాలుగా చేయించడం | • పరిశీలన<br>• పాఠ్యపుస్తకాలు<br>• నోటుపుస్తకాలు<br>• మౌఖిక పరీక్ష<br>• రాత పరీక్ష<br>• ప్రాజెక్టు పని<br>• లఘు పరీక్ష (slip test) | • టీచర్ డైరీ<br>• పాఠాల్లో గీతలు గీసి ఉండడం<br>• నోటు పుస్తకాల్లో సరిచేసి ఉండడం<br>• ప్రాజెక్టు నివేదికలు<br>• సి.సి.ఇ. రిజిష్టర్ |
| 3 | రాయడం/ స్వీయరచన | • పాఠ్యాంశంలోని/ పాఠ్యేతర విషయం గురించి మాట్లాడింపజేయడం.<br>• వరుసక్రమాన్ని గుర్తింపజేయడం<br>• భావనలతో కూడిన చిత్రాన్ని తయారు చేయించడం (మైండ్ మ్యాపింగ్).<br>• మౌఖికంగా సమాధానాలు రాబట్టడం<br>• వ్యక్తిగతంగా జట్లలో రాయించడం<br>• ఎడిటింగ్ చేయించడం, ప్రదర్శింప జేయడం. | • పరిశీలన<br>• నోటుపుస్తకాలు<br>• పోర్టుఫోలియోలు<br>• పేపర్ పెన్సిల్ పరీక్షలు<br>• పిల్లల డైరీ<br>• లఘు పరీక్ష | • నోటుపుస్తకాలు సరిచేసి ఉండడం<br>• పోర్ట్ ఫోలియోలు<br>• పిల్లల జవాబు పత్రాలు<br>• పిల్లల డైరీ<br>• ప్రాజెక్టు పని నివేదికలు<br>• సి.సి.ఇ. రిజిష్టర్ |

| వ.సం. | సామర్థ్యాలు | బోధనాభ్యసన విధానం | మదింపుసాధనాలు | ఆధారాలు |
|---|---|---|---|---|
| 4 | సృజనాత్మక వ్యక్తీకరణ | • అవగాహన కల్పించడం<br>• మాట్లాడింపజేయడం<br>• జట్టుపని/ వ్యక్తిగత కృత్యం<br>• ప్రదర్శింపజేయడం.<br>• ఎడిటింగ్ చేయడం<br>• మళ్లీ రాయించడం<br>• పుస్తక సంకలనాలు<br>• కథలను పొడిగించడం, కవితలూ, కథలూ రాయడం | • పరిశీలన<br>• పోర్ట్‌ఫోలియోలు<br>• నోటుపుస్తకాలు<br>• మౌఖిక పరీక్ష<br>• రాత పరీక్ష<br>• లఘు పరీక్ష<br>• ప్రదర్శనలు | • టీచర్ డైరీ<br>• పోర్ట్‌ఫోలియోలు<br>• సరిచేసిన నోటుపుస్తకాలు<br>• దిద్దివున్న సమాధాన పత్రాలు<br>• పుస్తక సంకలనాలు<br>• సి.సి.ఇ. రిజిష్టర్ |
| 5 | పదజాలాభివృద్ధి | • పాఠ్యపుస్తకాలు చదివించి నూతన పదజాలం గుర్తింపజేయడం<br>• తోటివారితో చర్చించడం<br>• అర్థాల పట్టిక, నిఘంటువు చూడడం<br>• సందర్భోచితంగా వివరించడం<br>• వాటి ఆధారంగా నూతన వాక్యాలను రూపొందింపజేయడం. | • పరిశీలనలు<br>• నోటుపుస్తకాలు పాఠ్యపుస్తకాలు<br>• పేపర్ పెన్సిల్ పరీక్ష<br>• మౌఖిక పరీక్ష<br>• లఘు పరీక్ష | • దిద్దిన నోటుబుక్స్<br>• దిద్దివున్న సమాధాన పత్రాలు<br>• పాఠ్యపుస్తకాలలో అభ్యాసాలు రాసి ఉండడం<br>• సి.సి.ఇ. రిజిష్టర్ |
| 6. | భాషాంశాలు (వ్యాకర ణాంశాలు) | • వ్యాకరణాంశాలకు సంబంధించిన ఉదాహరణల ద్వారా అవగాహన కల్పించడం<br>• పాఠ్యపుస్తకంలోని అభ్యాసాలను వ్యక్తిగతంగా లేదా జట్లలో చేయించడం<br>• సరిదిద్దడం, అభ్యాసం కల్పించడం<br>• వ్యక్తిగత/ పూర్తి తరగతి కృత్యం | • నోటుపుస్తకాలు<br>• రాత పరీక్ష<br>• మౌఖిక పరీక్ష<br>• లఘు పరీక్ష<br>• పరిశీలనలు | • దిద్దిన నోటుబుక్స్<br>• పాఠ్యపుస్తకాలలో అభ్యాసాలు చేసి ఉండడం<br>• దిద్దివున్న సమాధాన పత్రాలు<br>• సి.సి.ఇ. రిజిష్టర్ |
| 7 | ప్రశంసాపూర్వక సున్నితత్వం | • అభ్యాసాన్ని చదివించడం<br>• పూర్తి తరగతిలో సూచనలివ్వడం<br>• వ్యక్తిగతం/ జట్లలో పనిచేయడం<br>• ప్రదర్శన<br>• చర్చ, అవగాహన<br>• ఎడిటింగ్, సరిచేయడం | • పరిశీలనలు<br>• ప్రాజెక్టుపనులు<br>• పిల్లల నోటుపుస్తకాలు<br>• రాత పరీక్ష<br>• మౌఖిక పరీక్ష | • సమర్పించిన నివేదికలు<br>• దిద్దిన నోటుపుస్తకాలు<br>• దిద్దివున్న సమాధానపత్రాలు<br>• పాఠశాల మ్యాగజైన్<br>• టీచర్ డైరీ<br>• సి.సి.ఇ. రిజిష్టర్ |

## పరిసరాల విజ్ఞానం

| వ.సం. | సామర్థ్యాలు | బోధనాభ్యసన విధానం | మదింపుసాధనాలు | ఆధారాలు |
|---|---|---|---|---|
| 1. | విషయావగాహన | • విద్యార్థుల పూర్వజ్ఞాన పరిశీలన ప్రశ్నలు అడగడం ద్వారా ఆలోచనలు రేకెత్తించడం. వారి అనుభవాలను తెలుసుకోవడం.<br>• పిల్లల అనుభవాల ఆధారంగా భావనల చిత్రం రూపొందించడం (మైండ్ మ్యాపింగ్)<br>• పిల్లల సమాధానాలను ప్రస్తుత పాఠ్యాంశానికి అనుసంధానం చేయడం<br>• పిల్లలచే వ్యక్తిగతంగా పాఠ్యాంశాన్ని చదివింపజేయడం.<br>• విషయావగాహన కృత్యాలు, చర్చలు నిర్వహించడం.<br>• పాఠ్యాంశంలోని ప్రయోగాలను నిర్వహించడం.<br>• పాఠం మధ్యలో, చివర ఉన్న ప్రశ్నలపై చర్చ, అవగాహన<br>• సేకరణలు, అన్వేషణలు వంటి కృత్యాల నిర్వహణ<br>• వ్యక్తిగత, జట్టు, పూర్తి తరగతి కృత్యాల నిర్వహణ<br>• ఏమిటి, ఎందుకు, ఎలా అని వివిధ అంశాలపై తార్కిక చర్చలు చేయడం | • పరిశీలన<br>• నోటుబుక్కులు<br>• పోర్ట్‌ఫోలియోలు<br>• రాత పరీక్ష<br>• మౌఖిక పరీక్ష<br>• లఘు పరీక్ష<br>• నోట్ బుక్స్<br>• పోర్ట్‌ఫోలియోలు<br>• మౌఖిక పరీక్ష | • నోటుపుస్తకాలు<br>• పోర్ట్‌ఫోలియోలు<br>• విద్యార్థుల డైరీ<br>• అనెక్డోట్స్<br>• పిల్లలు రాసిన జవాబు పత్రాలు<br>• ఉపాధ్యాయుల డైరీ<br>• ప్రాజెక్టు నివేదికలు<br>• సి.సి.ఇ. రిజిష్టర్ |

| వ.సం | సామర్థ్యాలు | బోధనాభ్యసన విధానం | మదింపుసాధనాలు | ఆధారాలు |
|---|---|---|---|---|
| 2 | ప్రశ్నలు అడగడం పరికల్పనలు చేయడం | • భావనలపై ఆలోచింపజేయడం<br>• పిల్లలచే ప్రశ్నలు తయారు చేయించడం<br>• విషయానికి సంబంధించిన పరికల్పనలు ఊహింపజేయడం<br>• పాఠం చివరి అభ్యాసాలు చేయించడం<br>• పూర్తి తరగతిలో ప్రదర్శింపజేయడం<br>• ప్రదర్శించిన అంశాలపై చర్చించడం, అవగాహన కలిగించడం | • పరిశీలనలు<br>• రాత పరీక్ష<br>• మౌఖిక పరీక్ష<br>• పిల్లల నోటుబుక్స్<br>• లఘు పరీక్ష | • సమాధాన పత్రాలు<br>• ఉపాధ్యాయుడి డైరీ<br>• నోట్‌బుక్స్<br>• పిల్లల డైరీ<br>• సి.సి.ఇ. రిజిష్టర్ |
| 3 | ప్రయోగాలు మరియు క్షేత్ర పరిశీలనలు | • సమస్యలను గుర్తించడం<br>• పరికల్పనలు ఊహింపజేయడం<br>• సామాగ్రి ఎంపిక<br>• ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు నిర్వహణ<br>• నివేదిక రాయడం<br>• ప్రదర్శన, చర్చ, అవగాహన | • టీచర్ డైరీ,<br>• నోటుబుక్స్<br>• పరిశీలనలు<br>• నివేదికలు<br>• మౌఖిక పరీక్ష | • నోట్‌బుక్స్<br>• జవాబు పత్రాలు<br>• డైరీలు<br>• నోట్‌బుక్స్<br>• సి.సి.ఇ. రిజిష్టర్ |
| 4 | సమాచార నైపుణ్యాలు మరియు ప్రాజెక్టులు | • సమస్యపై సూచనలిచ్చి అవగాహన కలిగించడం<br>• జట్లలో పనిచేయడం<br>• నివేదిక రాయడం<br>• ప్రదర్శన<br>• చర్చ, అవగాహన | • నోటుబుక్స్<br>• పరిశీలనలు<br>• పిల్లల డైరీ<br>• ప్రాజెక్టు పని నివేదికలు | • నోట్‌బుక్స్<br>• పిల్లల డైరీ<br>• కృత్యపత్రాలు<br>• ప్రాజెక్టు పని నివేదికలు<br>• సి.సి.ఇ. రిజిష్టర్ |
| 5 | బొమ్మలు, పటాలు గీయడం, నమూనాలు తయారు చేయడం ద్వారా సమాచారం వివరించడం | • ప్రయోగాన్ని నిర్వహించడానికి అవసరమయ్యే పరికరాల బొమ్మలు గీయడం. వ్యక్తిగతంగా.<br>• పిల్లలు పూర్తిప్రయోగాన్ని బొమ్మలుగా గీయడం వ్యక్తిగతంగా భాగాలు గుర్తించడం.<br>• ఇచ్చిన సమాచారం మేరకు పిల్లలు జట్లలో బొమ్మలు గీయడం.<br>• జట్లలో పిల్లలచె మట్టితో, పేపరుతో నమూనాలు తయారుచేయడం. | • నోట్‌బుక్స్<br>• పోర్టుఫోలియో<br>• నమూనాలు<br>• పరిశీలన<br>• మౌఖిక పరీక్ష<br>• రాత పరీక్ష<br>• లఘు పరీక్ష<br>• ప్రాజెక్టు పనులు | • జవాబు పత్రాలు<br>• నోట్‌బుక్స్<br>• పోర్టుఫోలియో<br>• పిల్లలు తయారు చేసిన నమూనాలు<br>• అనెక్డోట్స్<br>• గోడపత్రిక<br>• ఉపాధ్యాయ డైరీ<br>• సి.సి.ఇ. రిజిష్టర్ |

| వ. స. | సామర్థ్యాలు | బోధనాభ్యసన విధానం | మదింపు సాధనాలు | ఆధారాలు |
|---|---|---|---|---|
| 6 | నిత్యజీవిత వినియోగం, ప్రశంస, వైఖరులు | • సూచనలివ్వడం<br>• వ్యక్తిగత లేదా జట్టుకృత్యం<br>• ప్రదర్శన<br>• చర్చ, అవగాహన<br>• నివేదికలు రాయించడం<br>• పర్యావరణ పరిరక్షణ, జీవకారుణ్యానికి చెందిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేలా చేయడం<br>• వివిధ భావనలను నిత్య జీవిత సన్నివేశాలలో అన్వయించడం<br>• పర్యావరణ సమస్యలపై చర్చించడం, మంచి పనులను ప్రశంసించడం. | • పరిశీలనలు<br>• మౌఖిక పరీక్ష<br>• రాత పరీక్ష<br>• రాసిన అంశాలు<br>• లఘు పరీక్ష | • టీచర్ డైరీ<br>• పోర్ట్‌ఫోలియో<br>• అనెక్టోడ్స్<br>• ప్రాజెక్టు నివేదికలు<br>• జవాబు పత్రాలు<br>• నోట్‌బుక్స్<br>• సి.సి.ఇ. రిజిష్టర్ |

సెక్షన్ 23 సబ్ సెక్షన్ (1) ప్రకారం నియమితులైన టీచర్లు ఈ కింద పేర్కొన్న విధులను నిర్వర్తించాలి.

ఎ) బడికి హాజరు కావటంతో సమయాన్ని, క్రమబద్ధతనీ పాటించాలి.

బి) సెక్షన్ 29 సబ్ సెక్షన్ (2) లోని అంశాల ప్రకారం పాఠ్యాంశాలను చేపట్టి పూర్తి చెయ్యాలి.

సి) నిర్ధారిత సమయంలోపు పాఠ్యాంశాలన్నింటినీ పూర్తి చెయ్యాలి.

***ఆర్.టి.ఇ. విద్యాహక్కు చట్టం - 2009***

# Tools for Assessment (Mathematics)

| విద్యాప్రమాణాలు | బోధనాభ్యసన విధానం | మూల్యాంకన విధానం | మూల్యాంకన సాధనాలు | ఆధారాలు |
|---|---|---|---|---|
| • గణిత భావనల అవగాహన మరియు సమస్యా సాధన | – భావనలను ఉదాహరణలతో వివరణ ఇవ్వడం, వాటిపై చర్చించడం.<br>– రాత సమస్యలను, సందర్భములతో కూడిన సమస్యలను చదివి అవగాహన చేసుకోవడం.<br>– సరైన ప్రక్రియను/ భావనలను ఉపయోగించి సాధించడం. | మౌఖిక పరీక్ష | – ప్రశ్నించడం<br>– చర్చించడం<br>– పరిశీలించడం | – టీచర్ డైరీ<br>– పిల్లల నోట్‌బుక్‌లు<br>– పిల్లల డైరీ |
| | – ఇచ్చినటువంటి సమస్యలను పద్ధతి ప్రకారం చేయగలగడం.<br>– వివిధ పద్ధతులలో సమస్యను సాధించడం. | రాత పరీక్ష | – పేపర్, పెన్సిల్ / పెన్ పరీక్ష.<br>– నల్లబల్లపై లెక్కలు చేయించడం. | – సమాధాన పత్రాలు |
| | – ప్రాజెక్టు పనులలో సమస్యా సాధన వ్యూహాల అమలు.<br>– సూత్రాలను, క్రమాలను గుర్తించగలగడం. | మౌఖిక పరీక్ష | – వ ం నో గ ణి తా ని కి సంబంధించిన సమస్యలు అడగడం. | – టీచర్ డైరీ<br>– పిల్లల నోట్‌బుక్‌లు |
| • పద్ధతి ప్రకారం లెక్కలు చేయడం | – ఇచ్చినటువంటి సమస్యలను పద్ధతి ప్రకారం చేయగలగడం.<br>– వివిధ పద్ధతులలో సమస్యను సాధించడం. | రాత పరీక్ష | – పరిశీలించడం<br>– పేపర్, పెన్సిల్ / పెన్ పరీక్ష.<br>– నల్లబల్లపై లెక్కలు చేయించడం. | – సమాధాన పత్రాలు |

| విద్యాప్రమాణాలు | బోధనాభ్యసన విధానం | మూల్యాంకన విధానం | మూల్యాంకన సాధనాలు | ఆధారాలు |
|---|---|---|---|---|
| **కార్యకారణ విచారణ**<br>♦ తార్కిక ఆలోచన | – ఇచ్చిన సమస్యకు సరియైన ఫలితాన్ని అంచనా వేసి చెప్పగలగడం.<br>– ఇచ్చిన సమస్యా సాధనలోని సోపానాలను సరిగా వివరించడం.<br>– క్రమాల (Patterns) ఆధారంగా సాధారణీకరించడం. | మౌఖిక పరీక్ష | – ప్రశ్నించడం<br>– చర్చించడం<br>– పరిశీలించడం | – టీచర్ డైరీ<br>– పిల్లల నోట్‌బుక్‌లు<br>– పోర్ట్‌ఫోలియోలు |
| | | రాత పరీక్ష | – పేపర్, పెన్సిల్ / పెన్ పరీక్ష.<br>– నల్లబల్లపై లెక్కలు చేయించడం. | – సమాధాన పత్రాలు |
| ♦ కారణాలు చెప్పడం | – ఇచ్చినటువంటి సమస్యలలో తప్పులను గుర్తించి, కారణాలు చెప్పి సరిచేయడం.<br>– ఒక సమస్యా సాధనకు కావలసిన పూర్తి సమాచారం వుందో లేదో గుర్తించి చెప్పగలగడం.<br>– ఎంచుకున్న పద్ధతికి కారణాలు వివరించడం. | మౌఖిక పరీక్ష | – మనోగణితానికి సంబంధించిన సమస్యలు అడగడం.<br>– పరిశీలించడం<br>– చర్చించడం | – టీచర్ డైరీ<br>– పిల్లల నోట్‌బుక్‌లు<br>– పోర్ట్‌ఫోలియోలు<br>– పిల్లల డైరీ |
| | | రాత పరీక్ష | – పేపర్, పెన్సిల్ / పెన్ పరీక్ష.<br>– నల్లబల్లపై లెక్కలు చేయించడం. | – సమాధాన పత్రాలు |

| విద్యాప్రమాణాలు | బోధనాభ్యసన విధానం | మూల్యాంకన విధానం | మూల్యాంకన సాధనాలు | ఆధారాలు |
|---|---|---|---|---|
| ***వ్యక్తీకరణ*** | – గణిత పదజాలం, గుర్తులు, సంజ్ఞలు ఉపయోగించడం.<br>– రాత లెక్కలను గణిత వాక్యంలో రాయడం.<br>– ఇచ్చిన గణిత వాక్యాలకు రాత లెక్కలను రాయడం.<br>– సందర్భానికి అనుగుణంగా నూతన సమస్యలను తయారు చేయడం. | మౌఖిక పరీక్ష<br><br>రాత పరీక్ష | – ప్రశ్నించడం<br>– చర్చించడం<br>– పరిశీలించడం<br><br>– పేపర్, పెన్సిల్ / పెన్ పరీక్ష.<br>– నల్లబల్లపై లెక్కలు చేయించడం. | – టీచర్ డైరీ<br>– పిల్లల నోట్‌బుక్‌లు<br>– పోర్ట్‌ఫోలియోలు<br><br>– సమాధాన పత్రాలు |
| ***సంధానం*** | – తెలిసిన భావనలను నూతన భావనలకు అనుసంధానం చేయడం.<br>– పూర్వ భావనలను నేర్చుకోబోయే భావనలతో అనుసంధాన చేస్తూ గణిత భావనలను అవగాహన చేసుకోవడం.<br>– పొందిన జ్ఞానాన్ని పై తరగతులకు గల భావనలు, ఆ తరవాత యూనిట్లలో వచ్చే భావనలకు అనుసంధానం చేయడం.<br>– గణితంలో పొందిన జ్ఞానాన్ని ఇతర విషయాలలో (సబ్జెక్టు) సందర్భానుసారంగా వినియోగించడం. | మౌఖిక పరీక్ష<br><br>రాత పరీక్ష | – ప్రశ్నించడం<br>– సమస్యలు అడగడం.<br>– పరిశీలించడం<br>– చర్చించడం<br>– ప్రాజెక్టు పని<br><br>– పేపర్, పెన్సిల్ / పెన్ పరీక్ష.<br>– నల్లబల్లపై లెక్కలు చేయించడం. | – టీచర్ డైరీ<br>– పిల్లల నోట్‌బుక్‌లు<br>– పోర్ట్‌ఫోలియోలు<br>– పిల్లల డైరీ<br>– విద్యార్థి ప్రాజెక్టు పని నివేదికలు<br><br>– సమాధాన పత్రాలు |

| విద్యాప్రమాణాలు | బోధనాభ్యసన విధానం | మూల్యాంకన విధానం | మూల్యాంకన సాధనాలు | ఆధారాలు |
|---|---|---|---|---|
| ప్రాతినిధ్యం | – ముడి (అవర్గీకృత) దత్తాంశాన్ని పట్టికలో పొందుపరచడం.<br>– ప్రాతినిధ్యం చేస్తున్న పట / రేఖా చిత్రాలను చూసి సమస్యను విశ్లేషించడం.<br>– ఇచ్చిన సమస్యను పట చిత్రాలు / రేఖా చిత్రాలలో చూపించడం. | మౌఖిక పరీక్ష | – ప్రశ్నించడం<br>– చర్చించడం<br>– పరిశీలించడం | – టీచర్ డైరీ<br>– పిల్లల నోట్‌బుక్‌లు<br>– పోర్ట్‌ఫోలియోలు<br>– అనెక్‌డోట్స్<br>– సమాచార నివేదిక |
| | | రాత పరీక్ష | – పేపర్, పెన్సిల్ / పెన్ పరీక్ష.<br>– నల్లబల్లపై లెక్కలు చేయించడం. | – సమాధాన పత్రాలు |

ఈ గణిత బోధనా లక్ష్యాలను ఆధారం చేసుకొని గణిత ఆధారపత్రం పిల్లల్లో ప్రధానంగా ఐదు (5) సామర్థ్యాలు (విద్యా ప్రమాణాలు) పిల్లలందరూ సాధించాలని సూచించింది. కావున గణిత బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ ద్వారా 1) సమస్యా సాధన (Problem Solving) 2) కార్యాకరణ విచారణ (Reasoning proof) 3) భావ వ్యక్తీకరణ (Communications) 4) అనుసంధానం (Connection) 5) ప్రాతినిధ్యం (Representation) ల సాధన ఏ మేరకు జరిగిందో పైన తెలిపిన విధంగా మూల్యాంకనం చేయాలి.

## విజ్ఞాన శాస్త్రం

| వ. స. | సామర్థ్యాలు | బోధనాభ్యసన విధానం | సాధనాలు | ఆధారాలు |
|---|---|---|---|---|
| 1 | విషయావగాహన | • కీలక ప్రశ్నలు అడగడం<br>• మాట్లాడించడం (brain storming) ద్వారా కాన్సెప్ట్ మ్యాపింగ్ చేయడం.<br>• పాఠ్యపుస్తకాన్ని చదివి జట్లలో చర్చించడం<br>• ప్రయోగాలు, కృత్యాలు నిర్వహించడం<br>• ఫలితాలపై చర్చించడం<br>• పాఠం మధ్యలోని, చివర ఉన్న ప్రశ్నలపై చర్చ, అవగాహన<br>• సేకరణలు, అన్వేషణలు వంటి కృత్యాల నిర్వహణ<br>• వ్యక్తిగత, జట్టు, పూర్తి తరగతి కృత్యాల నిర్వహణ, ప్రదర్శన | • మౌఖిక ప్రశ్నలు<br>• పరిశీలనలు<br>• నోటుపుస్తకాలు<br>• పోర్ట్‌ఫోలియోలు<br>• ప్రయోగపత్రాలు<br>• జట్టు రిపోర్ట్<br>• పేపర్ పెన్సిల్ టెస్ట్<br>• నోట్‌బుక్స్<br>• లఘు పరీక్ష | • ఉపాధ్యాయ డైరీ<br>• నోటుపుస్తకాలు<br>• పోర్టుఫోలియో<br>• చెక్‌లిస్ట్‌లు<br>• ప్రయోగ నివేదికలు<br>• సమాధాన పత్రాలు<br>• నోటుపుస్తకాలు<br>• సి.సి.ఇ. రిజిష్టర్ |
| 2 | ప్రశ్నించడం, పరికల్పనలు చేయడం | • భావనలపై ఆలోచింపజేయడం<br>• పిల్లలచే ప్రశ్నలు తయారు చేయించడం<br>• విషయానికి సమస్యలకు సంబంధించిన పరికల్పనలు ఊహింపజేయడం<br>• పాఠం చివరి అభ్యాసాలపై చర్చలు చేయించడం మరియు పూర్తి తరగతిలో ప్రదర్శింపజేయడం<br>• ప్రదర్శించిన అంశాలపై చర్చించడం, అవగాహన కలిగించడం | • పరిశీలనలు<br>• రాత పరీక్ష<br>• మౌఖిక పరీక్ష<br>• పిల్లల నోటుబుక్స్<br>• లఘు పరీక్ష | • చెక్‌లిస్ట్<br>• టీచర్స్ డైరీ<br>• సమాధాన పత్రాలు<br>• నోటుపుస్తకాలు, నివేదికలు<br>• సి.సి.ఇ. రిజిష్టర్<br>• నోటుపుస్తకాలు |
| 3 | ప్రయోగాలు మరియు క్షేత్ర పరిశీలనలు | • సూచనలివ్వడం, సమస్యను గుర్తించడం<br>• పరికల్పనలు ఊహింపజేయడం<br>• పరికరాలను అమర్చుకోవడం<br>• ప్రయోగాల నిర్వహణ<br>• నివేదిక రాయడం<br>• ప్రదర్శన, చర్చ, అవగాహన | • నోటుపుస్తకాలు<br>• పోర్టుఫోలియోలు<br>• పరిశీలనలు<br>• నివేదికలు<br>• రాత పరీక్ష<br>• మౌఖిక పరీక్ష<br>• లఘు పరీక్ష | • పోర్టుఫోలియోలు<br>• టీచర్స్ డైరీ<br>• సమాధాన పత్రాలు<br>• అనెక్డోట్స్<br>• సి.సి.ఇ. రిజిష్టర్ |

| వ.సం. | సామర్థ్యాలు | బోధనాభ్యసన విధానం | సాధనాలు | ఆధారాలు |
|---|---|---|---|---|
| 4 | సమాచార నైపుణ్యాలు మరియు ప్రాజెక్టు పనులు | • పాఠ్యాంశం ఆధారంగా సమస్యలను గుర్తించడం, సమాచారం సేకరించడం<br>• సూచనలు, కృత్యపత్రాలివ్వడం<br>• వ్యక్తిగతంగా, జట్టు కృత్యాలు చేయడం<br>• నివేదికలు తయారు చేయడం<br>• ప్రదర్శన, చర్చ, అవగాహన | • నోటుపుస్తకాలు<br>• పోర్ట్‌ఫోలియోలు<br>• పరిశీలన నివేదికలు<br>• మౌఖిక పరీక్ష<br>• ప్రాజెక్టుపని నివేదికలు | • కృత్యప్రతాలు<br>• ప్రాజెక్ట్ రిపోర్ట్స్<br>• సమాచార విశ్లేషణ పత్రాలు<br>• గ్రాఫ్<br>• సి.సి.ఇ. రిజిష్టర్ |
| 5 | బొమ్మలు, గ్రాఫ్‌లు గీయడం,నమూనాలు తయారు చేయడం ద్వారా భావప్రసారం | • భావనల ఆధారంగా బొమ్మలు, గ్రాఫులు గీయడం, వివరణలు రాయడం<br>• పాఠంలోని అంశాలు, నిర్వహించిన ప్రయోగాలలోని పరికరాల అమరికకు బొమ్మ గీయడం, భాగాలు గుర్తించడం.<br>• ఇచ్చిన సమాచారాన్ని బొమ్మగా గీయించడం<br>• మైక్రోస్కోపులో పరిశీలించిన వాటికి బొమ్మలు గీయడం<br>• పరికల్పనల ఆధారంగా బొమ్మలు గీయడం.<br>• ఫ్లోచార్టులు, గ్రాఫ్‌లు, వర్కింగ్ మోడల్స్ తయారుచేయడం<br>• ప్రదర్శన, చర్చ, అవగాహన | • రాత పరీక్ష<br>• మౌఖిక పరీక్ష<br>• లఘు పరీక్ష<br>• పరిశీలనలు<br>• పోర్ట్‌ఫోలియోలు<br>• నోటుపుస్తకాలు<br>• ప్రయోగదీపికలు<br>• చక్‌లిస్ట్<br>• ప్రదర్శనలు | • జవాబు పత్రాలు<br>• పోర్ట్‌ఫోలియోలు<br>• నోటుపుస్తకాలు<br>• ప్రయోగదీపికలు<br>• చెక్‌లిస్ట్<br>• టీచర్‌డైరీ,<br>• సెమినార్ నివేదికలు<br>• స్క్రాప్ పుస్తకాలు<br>• హెర్బేరియం<br>• సి.సి.ఇ. రిజిష్టర్ |
| 6 | సౌందర్యాత్మక స్పృహ, ప్రశంస, విలువలు | • పాఠ్యాంశాన్ని బట్టి సూచనలివ్వడం<br>• వ్యక్తిగత, జట్టు కృత్యాలు చేయడం<br>• క్షేత్ర పర్యటనలు చేయడం<br>• కథలు, గేయాలుగా రాయించడం<br>• ప్రకృతిని పరిసరాలను పరిశీలింప చేయడం.<br>• నూతన సంబంధాలను గుర్తింపజేయడం.<br>• నివేదికలు తయారు చేయడం<br>• ప్రదర్శన, చర్చ, అవగాహన<br>• కార్యక్రమాలు, ఉత్సవాలు నిర్వహించడం.<br>• మంచి పనులు, వ్యక్తులను ప్రశంసించడం. | • చెక్‌లిస్ట్<br>• సెమినార్<br>• పోర్ట్‌ఫోలియో<br>• గోడపత్రిక<br>• అనక్డోట్స్<br>• కేస్ స్టడీ<br>• పోస్ట్‌బాక్స్<br>• నివేదికలు<br>• పరిశీలనలు<br>• మౌఖిక పరీక్ష<br>• రాత పరీక్ష<br>• లఘు పరీక్ష | • చెక్‌లిస్ట్<br>• సెమినార్<br>• పోర్ట్‌ఫోలియో<br>• సేకరణలు<br>• తరగతిగది ప్రదర్శనలు<br>• అలంకరణలు<br>• వ్యాసాలు<br>• నోట్‌బుక్స్<br>• సి.సి.ఇ. రిజిష్టర్ |

| వ.సం. | సామర్థ్యాలు | బోధనాభ్యసన విధానం | సాధనాలు | ఆధారాలు |
|---|---|---|---|---|
| 7 | నిజ జీవితంలో వినియోగించడం మరియు జీవ వైవిధ్యంపట్ల స్పృహ కలిగివుండడం | • పాఠ్యాంశాల విషయాలకు నిజ జీవితానికి సంబంధం గుర్తింపజేయడం.<br>• జట్టు, మొత్తం తరగతి చర్చలు చేయడం.<br>• సెమినార్‌లో మాట్లాడింపజేయడం.<br>• ప్రాజెక్టులు నిర్వహించడం<br>• క్షేత్రపర్యటనలు<br>• వెబ్‌సైట్‌లలో పరిశీలించి నివేదికలు రాయడం.<br>• పాఠశాలల మధ్య - పిల్లల మధ్య అనుసంధానం ఏర్పాటు చేయించడం.<br>• ప్రదర్శన, చర్చ, అవగాహన<br>• జీవవైవిధ్యం, ప్రకృతి వనరులు కాపాడడంలో మన బాధ్యతపై చర్చ, అభిప్రాయాలు వ్యక్తంచేయడం. | • నోటుపుస్తకాలు<br>• పరిశీలనలు<br>• పిల్లల డైరీ<br>• నివేదికలు<br>• పరిశీలనలు<br>• మౌఖిక పరీక్ష<br>• రాత పరీక్ష<br>• లఘు పరీక్ష | • చెక్‌లిస్ట్<br>• సెమినార్<br>• సేకరణలు<br>• తరగతిగది ప్రదర్శనలు<br>• అలంకరణలు<br>• నోట్‌బుక్స్<br>• సి.సి.ఇ. రిజిష్టర్ |

**పిల్లలు మనం కోరుకున్నట్లే ఉండాలా?**

*పిల్లవాడు మన ఆజ్ఞను శిరసావహించాల్సిందే. ఎందుకంటే వాడి శరీరం మన శరీరం కన్నా చిన్నది. ఇంతటితోనే మనం సంతృప్తి చెందడం లేదు. మన అలవాట్లను, మన సరదాలను మన పిల్లవాడు కూడా తనవిగా చేసుకోవాలని ఉబలాటపడుతుంటాము.*

*మనం ఎలా నిలబడతామో, ఎలా కూర్చొంటామో, అలాగే మన పిల్లలు కూడా నడుచుకోవాలనుకుంటాం. మనం మాట్లాడే విధంగానే వారు కూడా మాట్లాడాలనుకుంటాం. మనం తినని వాటిని వాడు కూడా తినకూడదనుకుంటాం.*

*మనం ఎలాగున్నామో అలాగే వాడు కూడా ఉండాలనుకుంటాం. వాడికి మనమే ఆదర్శం అని స్థిరాభిప్రాయానికి వచ్చేశాం. మన పిల్లలు మనకన్నా ఆదర్శవంతులుగా, మనకన్నా ఉత్తమాభిరుచులతో, మనకన్నా శక్తి సామర్థ్యాలతో పెరగాలని ఎందుకనుకోము?*

**- గిజుభాయి**

# సాంఘిక శాస్త్రం

| వ.సం. | సామర్థ్యాలు | బోధనాభ్యసన విధానం | సాధనాలు | ఆధారాలు |
|---|---|---|---|---|
| 1 | విషయావగాహన | • కీలక ప్రశ్నలు అడగడం<br>• మేథోమధనం ద్వారా పిల్లలచే మాట్లాడించడం, భావనల చిత్రం రూపొందించడం (మైండ్ మ్యాపింగ్)<br>• పాఠ్యపుస్తకాన్ని చదివి జట్లలో చర్చించడం.<br>• పాఠం ఆధారంగా వ్యక్తిగత, జట్టు కృత్యాలు నిర్వహించడం.<br>• ప్రదర్శన, చర్చ, అవగాహన | • పరిశీలనలు<br>• మౌఖిక పరీక్ష<br>• రాత పరీక్ష<br>• లఘు పరీక్ష<br>• నోటుపుస్తకాలు<br>• జట్టు నివేదికలు | • ఉపాధ్యాయ డైరీ<br>• నోటుపుస్తకాలు<br>• జట్టు రిపోర్ట్<br>• సమాధాన పత్రాలు<br>• సి.సి.ఇ. రిజిష్టర్ |
| 2 | ఇచ్చిన అంశాన్ని చదివి అర్థంచేసుకొని వాఖ్యానించడం | • ఆలోచన రేకెత్తించే ప్రశ్నలు వేయడం.<br>• జట్లలో చర్చించింప జేయడం.<br>• పాఠ్యపుస్తకంలోని విషయాన్ని వ్యక్తిగతంగా, జట్లలో చదివించడం.<br>• చదివిన అంశం ఆధారంగా అభిప్రాయాలు వ్యక్తం చేయడం.<br>• వ్యక్తిగతంగా రాయించడం. | • పరిశీలనలు<br>• మౌఖిక పరీక్ష<br>• రాత పరీక్ష<br>• లఘు పరీక్ష<br>• నోటుపుస్తకాలు<br>• నివేదికలు | • జవాబు పత్రాలు<br>• ఉపాధ్యాయుని డైరీ<br>• నోటుపుస్తకాలు<br>• నివేదికలు<br>• పిల్లల డైరీ<br>• సి.సి.ఇ. రిజిష్టర్ |
| 3 | ప్రాజెక్టు పనులు సమాచార సేకరణ నైపుణ్యాలు | • సమస్యను గుర్తింపజేయడం.<br>• సమస్యను చర్చించడం<br>• సమాచారాన్ని సేకరించడం<br>• పట్టికలు తయారుచేయడం<br>• నిర్ణయానికి రావడం<br>• ప్రదర్శన, చర్చ, విశ్లేషణ<br>• నివేదిక రాయించడం | • ఉపాధ్యాయుని డైరీ<br>• నివేదికలు<br>• నోటుపుస్తకాలు<br>• పరిశీలనలు<br>• మౌఖిక పరీక్ష<br>• రాత పరీక్ష<br>• లఘు పరీక్ష | • ఉపాధ్యాయుని డైరీ<br>• సమాచార పట్టికలు.<br>• నోటుపుస్తకాలు<br>• ప్రాజెక్టు నివేదికలు<br>• సి.సి.ఇ. రిజిష్టర్ |

| వ.సం. | సామర్థ్యాలు | బోధనాభ్యసన విధానం | సాధనాలు | ఆధారాలు |
|---|---|---|---|---|
| 4 | సమకాలీన అంశాల పట్ల ప్రతిస్పందన | • సమకాలీన అంశాలను గుర్తింపజేయడం<br>• ఆలోచన రేకెత్తించే ప్రశ్నలు వేయడం<br>• సమస్యను గుర్తించడం<br>• సమస్యపై చర్చించడం<br>• సమస్యకు కారణాలు కనుగొనుట<br>• సమస్యకు పరిష్కారాలను సూచించుట.<br>• సమకాలీన అంశాలపై తన అభిప్రాయాలను వ్యక్తంచేయడం<br>• సొంతంగా రాయించడం | • సెమినార్‌లు<br>• గ్రూపుచర్చ<br>• మౌఖిక పరీక్ష<br>• పరిశీలనలు<br>• మౌఖిక పరీక్ష<br>• రాత పరీక్ష<br>• లఘు పరీక్ష | • పిల్లల డైరీ<br>• సమాధాన పత్రాలు<br>• నివేదికలు<br>• ఉపాధ్యాయ డైరీ<br>• సి.సి.ఇ. రిజిష్టర్ |
| 5 | పట నైపుణ్యాలు | • పాఠ్యాంశాన్ని చదవడం.<br>• మండల, జిల్లా, రాష్ట్ర, దేశ, ప్రపంచ పటాలను పరిశీలించడం.<br>• పటాన్ని చదవడం.<br>• పటంలో ప్రదేశాలను గుర్తించడం<br>• పటాన్ని గీయడం, సరిచేయడం<br>• నూతన పటాలను నిర్మించడం.<br>• పటాలపై వ్యాఖ్యానించడం | • పరిశీలనలు<br>• మౌఖిక పరీక్ష<br>• రాత పరీక్ష<br>• లఘు పరీక్ష<br>• వ్యాఖ్యానించడం | • టీచర్స్ డైరీ<br>• పిల్లల డైరీ<br>• నోటుపుస్తకాలు<br>• సమాధాన పత్రాలు<br>• పటాలు<br>• సి.సి.ఇ. రిజిష్టర్ |
| 6 | సునిశితత్వం, ప్రశంస | • పాఠ్యపుస్తక విషయాన్ని స్థానిక అంశాలలో అనుసంధానించడం (పూర్తి తరగతి చర్చ)<br>• అంశాల ప్రాధాన్యతలను జట్లలో చర్చించింపజేయడం.<br>• స్థానిక అంశాలతో అన్వయం చేసుకుంటూ నివేదికలు తయారుచేయించడం.<br>• సంస్కృతి, సంప్రదాయాలను వారసత్వాన్ని కొనసాగింపజేయడానికి అనుకూలంగా ఆలోచనలు రూపొందించడం, ప్రశంసించడం. | • ప్రదర్శనలు<br>• పోర్ట్‌ఫోలియోలు<br>• అనెక్‌డోట్స్<br>• చెక్‌లిస్ట్<br>• నివేదికలు<br>• పరిశీలనలు<br>• మౌఖిక పరీక్ష<br>• రాత పరీక్ష<br>• లఘు పరీక్ష | • స్క్రాప్‌బుక్, ఆల్బమ్‌లు<br>• పోర్ట్‌ఫోలియోలు<br>• అనెక్‌డోట్స్<br>• సమాధాన పత్రాలు<br>• నివేదికలు<br>• చెక్‌లిస్ట్<br>• టీచర్స్ డైరీ<br>• సి.సి.ఇ. రిజిష్టర్ |

## కళలు, సాంస్కృతిక విద్య

| వ.సం. | సామర్థ్యాలు | సాధనాలు | ఆధారాలు |
|---|---|---|---|
| 1 | రంగులు వేయడం, చిత్రాలు గీయడం, అలంకరించడం, నమూనాలు బొమ్మలు తయారు చేయడం | • పరిశీలన<br>• పోర్టుఫోలియో<br>• అనెక్‌డోట్స్<br>• ప్రదర్శనలు<br>• ఉపన్యాసాలు<br>• చెక్‌లిస్ట్‌లు<br>• ప్రదర్శనలు | • పిల్లల డైరీ<br>• ఉపాధ్యాయ డైరీ<br>• గోడపత్రిక<br>• పోర్టుఫోలియో<br>• అనెక్‌డోట్స్<br>• నివేదికలు<br>• ఆల్బమ్‌లు<br>• సి.సి.ఇ. రిజిష్టర్<br>• పిల్లల ప్రదర్శన |
| 2 | ట్యాన్‌గ్రామ్ ఓరిగామి, కుట్లు, అల్లికలు | | |
| 3 | నాటికలు, ఏకాంకికలలో నటించడం, కొరియోగ్రఫీ, | | |
| 4 | పాటలు పాడడం, వాద్యపరికరాల వినియోగం | | |
| 5 | నృత్యం – స్థానిక కళారూపాలు ప్రదర్శించడం, మైమ్ | | |

## ఆరోగ్య, వ్యాయామ విద్య

| వ.సం. | సామర్థ్యాలు | సాధనాలు | ఆధారాలు |
|---|---|---|---|
| 1 | ఆసక్తిగా పాల్గొనడం నియమ నిబంధనలు పాటించడం, క్రీడాస్ఫూర్తి, ప్రత్యేక నైపుణ్యాలు | • అనెక్‌డోట్స్<br>• పోర్టుఫోలియో<br>• నివేదికలు<br>• చెక్‌లిస్ట్<br>• పిల్లల డైరీ<br>• పరిశీలనలు<br>• మౌఖిక పరీక్ష<br>• లఘు పరీక్ష | • ఉపాధ్యాయడైరీ<br>• అనెక్‌డోట్స్<br>• పోర్టుఫోలియో<br>• ఆల్బమ్<br>• చెక్‌లిస్ట్‌లు<br>• పిల్లల డైరీ<br>• పోటీలో పాల్గొన్న సర్టిఫికెట్లు, ఛాయా చిత్రాలు<br>• సి.సి.ఇ. రిజిష్టర్<br>• ఆరోగ్య రికార్డులు |
| 2 | యోగ, ధ్యానం, స్కౌట్స్, గైడ్స్, NCC | | |
| 3 | కుటుంబ సంబంధాలు, భద్రత, ప్రథమ చికిత్స | | |
| 4 | ఆరోగ్యం, పౌష్టికాహారం, మంచి ఆహార అలవాట్లు. | | |
| 5 | వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, మంచి అలవాట్లు (Good habits) | | |

## పని, కంప్యూటర్ విద్య

| వ.సం. | సామర్థ్యాలు | సాధనాలు | ఆధారాలు |
|---|---|---|---|
| 1<br><br><br><br>2<br><br><br><br>3<br><br>4<br>5 | వివిధ రకాల వస్తువులు నమూనాల తయారీ, పనిముట్లు (సామగ్రి) నిర్వహణ/ వినియోగించే నైపుణ్యం<br>పాఠశాల కార్యక్రమాలలో పాల్గొనడం, అంతర కరికులమ్ కార్యక్రమాల బాధ్యతలు నిర్వర్తించడం<br>కంప్యూటర్ ఆధారంగా నేర్చుకోవడం<br>కంప్యూటర్‌ను వినియోగించడం<br>సామాజిక కార్యక్రమాలు – శ్రమదానం | • ప్రదర్శనలు<br>• పరిశీలనలు<br>• చెక్‌లిస్ట్స్<br>• పోర్టుఫోలియో<br>• అనెక్‌డోట్స్<br>• మౌఖిక పరీక్షలు<br>• పిల్లలు చేసే ఉత్పత్తులు | • నివేదికలు<br>• రిపోర్టులు<br>• ఉపాధ్యాయుని డైరీ<br>• చెక్‌లిస్ట్స్<br>• పోర్టుఫోలియో<br>• అనెక్‌డోట్స్<br>• NCC/NSS Record<br>NGC Record<br>• సి.సి.ఇ. రిజిష్టర్ |

## విలువల విద్య, జీవన నైపుణ్యాలు

| వ.సం. | సామర్థ్యాలు | సాధనాలు | ఆధారాలు |
|---|---|---|---|
| 1<br><br>2<br><br>3<br><br>4<br><br>5 | మంచి, చెడు విచక్షణాజ్ఞానం, సత్ప్రవర్తన<br>రాజ్యాంగ విలువలు – సమభావం, సోదరభావం<br>సహనం, దయ, తధానుభూతి, వ్యక్తిగత విలువలు<br>జీవననైపుణ్యాలు, ఆలోచనా నైపుణ్యాలు (Thinking Skills)<br>ఉపాధ్యాయులు, సహాధ్యాయులు, పాఠశాల ప్రభుత్వ ఆస్తుల పట్ల సరైన వైఖరులు కలిగి ఉండడం. | • పరిశీలన<br>• పిల్లల డైరీ<br>• పోర్టుఫోలియో<br>• అనెక్‌డోట్స్<br>• సెమినార్<br>• కార్యక్రమాల్లో పాల్గొనడం<br>• చెక్‌లిస్ట్‌లు<br>• రేటింగ్ స్కేలు | • ఉపాధ్యాయుని డైరీ<br>• పిల్లల డైరీ<br>• పోర్టుఫోలియో<br>• అనెక్‌డోట్స్<br>• నివేదిక<br>• సి.సి.ఇ. రిజిష్టర్ |

## 8. నిరంతర సమగ్ర మూల్యాంకనం - నిర్వహణ వివరాలు

పాఠశాలలో జరిగే బోధనాభ్యసన ప్రక్రియలు పిల్లలు ఆనందంగా, ఆసక్తికరంగా నేర్చుకోవడానికి అనుకూలమైనవిగా ఉన్నప్పుడే తరగతి/ స్థాయికి నిర్ధారించిన విద్యా ప్రమాణాలను సాధించే వీలుకలుగుతుంది. పిల్లల ప్రగతిని నిర్ధారించడానికి మనం పరీక్షలను ఒక కీలక సాధనంగా ఉపయోగిస్తున్నాం. ప్రస్తుతం పరీక్షలు పిల్లలు సమాచారాన్ని ఎంతవరకు గుర్తుపెట్టుకోగలిగారు అనే అంశానికే ప్రాధాన్యతనివ్వడం వల్ల పరీక్షలు బట్టీపట్టడాన్ని ప్రోత్సహించాయి. అందువల్ల పరీక్షల ఒత్తిడికి, ఆందోళనకు గురై అభ్యసనం పట్ల పిల్లల్లో విముఖత ఏర్పడుతుంది. భయరహిత వాతావరణంలో అభ్యసన సన్నివేశాలలో పాల్గొంటూ నేర్చుకోవాలని భావించేటప్పుడు మూల్యాంకనం కూడా ఆనందదాయకమైన కార్యక్రమంగా ఉండాలి. ఇందుకోసం ఉద్దేశించినదే నిరంతర సమగ్ర మూల్యాంకనం. కాబట్టి నిర్మాణాత్మక (ఫార్మాటివ్ ),సంగ్రహణాత్మక ( సమ్మేటివ్ )పద్ధతులలో మూల్యాంకనం చేయడం ద్వారా పిల్లల్లో నేర్చుకునే సామర్థ్యాన్ని పరిశీలించడంతోపాటు తదనంతర కృత్యాలను కల్పించడం ద్వారా వారి అభ్యసనాన్ని మెరుగుపరచడానికి వీలుగలుతుంది. దీనికోసం విద్యా సంవత్సరంలో ఎప్పుడెప్పుడూ ఎలా మూల్యాంకనం చేయాలో పరిశీలిద్దాం.

| క్ర. సం. | మూల్యాంకనం | నిర్వహించవలసిన నెల |
|---|---|---|
| 1 | ప్రారంభ పరీక్ష (Baseline Test) | జూన్ |
| 2 | నిర్మాణాత్మక మూల్యాంకనం - 1 | జులై |
| 3 | నిర్మాణాత్మక మూల్యాంకనం - 2 | ఆగస్టు |
| 4 | సంగ్రహణాత్మక మూల్యాంకనం - 1 | సెప్టెంబర్ |
| 5 | నిర్మాణాత్మక మూల్యాంకనం - 3 | నవంబర్ |
| 6 | సంగ్రహణాత్మక మూల్యాంకనం - 2 | డిసెంబర్/ జనవరి |
| 7 | నిర్మాణాత్మక మూల్యాంకనం - 4 | ఫిబ్రవరి |
| 8 | సంగ్రహణాత్మక మూల్యాంకనం - 3 | ఏప్రిల్ |

**ప్రారంభ పరీక్ష ఎందుకు? నిర్వహించడం ఎలా?**

విద్యాసంవత్సరం ప్రారంభంలోనే ఆ తరగతి చదవడానికి ఉండవలిసిన సామర్థ్యాలు పిల్లల్లో ఎంతవరకు ఉన్నాయో గుర్తించడం కోసం ప్రారంభ పరీక్ష నిర్వహించాలి. బేస్‌లైన్ టెస్ట్ పేరుతో జరిపే ప్రారంభపరీక్ష వల్ల విద్యార్థుల స్థాయి నిర్ధారణకు వీలుకలుగుతుంది. దీని ఫలితాలను ఆధారం చేసుకొని ఏ ఏ విద్యార్థులకు ఆ తరగతి చదవడానికి కావలసిన కనీస సామర్థ్యాలు కల్పించడం అవసరమో గుర్తించి బోధనాభ్యసన కృత్యాలు రూపొందించుకునే వీలు కలుగుతుంది. ప్రారంభ పరీక్ష ఆధారంగా ప్రతి విద్యార్థి సాధించవలసిన సామర్థ్యాలను తెలుసుకోవచ్చు. సిలబస్ పూర్తిచేయడం మన లక్ష్యం కాదు. పిల్లలకు ఏమి రావాలి? ఎంతవరకు ఈ విద్యాసంవత్సరంలో సాధించాలి అనేది ప్రతి ఉపాధ్యాయుడు నిర్దేశించుకోవాలి. దాని కోసం కృషిచేయాలి. పిల్లలకు, చదవడం, రాయడం, గణితం అనే కనీస సామార్థ్యాలు లేకుంటే వాళ్ళకు Syllabus లో చెప్పడం అర్థరహితం. అలాంటి పిల్లలను పాఠశాల ప్రారంభంలోనే 2/3 నెలలలో

ఉపాధ్యాయులు అంతా కలిసి కనీస సామర్థ్యాలు పెంపొందించాలి. ప్రారంభ పరీక్ష కూడా సమ్మేటివ్ పరీక్షల మాదిరిగానే రాత, మౌఖిక పరీక్షల రూపాలలో నిర్వహించాలి.

- నిరంతర సమగ్ర మూల్యాంకనంలో ప్రారంభ పరీక్ష నిర్వహించడం ఎంతో అవసరం.
- తరగతికి నిర్ధారించిన విద్యా ప్రమాణాలను సాధించడానికి కావలసిన ప్రాథమిక సామర్థ్యాలను పిల్లలు కలిగివున్నారో లేదో గుర్తించే పరీక్ష.
- ప్రాథమిక సామర్థ్యాలపై ప్రశ్నపత్రం రూపొందించుకొని జూన్ మాసంలో ప్రారంభ పరీక్ష నిర్వహించాలి.
- ప్రారంభ పరీక్ష అన్ని విద్యా ప్రమాణాలలో నిర్వహించాల్సిన అవసరం లేదు.
- ఉదా: తెలుగులో చదవడం- అర్థం చేసుకోవడం, సొంతంగా రాయడం; గణితంలో చతుర్విధ ప్రక్రియలు, రాత లెక్కలు చేయడం; పరిసరాల విజ్ఞానంలో విషయాన్ని చదివి అర్థం చేసుకోవడం, విశ్లేషించడం, కారణాలు తెలపడం, బొమ్మలు గీయడం మొదలైన వాటిపై పరీక్ష నిర్వహించాలి.
- ఈ పరీక్ష కింది తరగతుల సిలబస్‌పై నిర్వహించాలి. ఐతే సమాచారాన్ని కాకుండా సామర్థ్యాలను పరీక్షించేదిగా ఉండాలి.
- ప్రారంభ పరీక్ష ఫలితాన్ని క్యుములేటివ్ రికార్డులో నమోదు చేయనవసరం లేదు. కాని CCE లో registerలో నమోదు చేయాలి.

**గ్రేడింగ్ విధానం:** పిల్లలలో మార్కులు, ర్యాంకులకోసం జరిగే అనారోగ్యకర పోటిని నిరోధించడానికి ప్రభుత్వం నిరంతర సమగ్ర మూల్యాంకనంలో భాగంగా గ్రేడింగ్ పద్ధతిని అమలుచేస్తోంది. ఫార్మాటివ్, సమ్మేటివ్ మూల్యాంకనంలో పిల్లలు సాధించిన మార్కుల ఆధారంగా వారి ప్రగతిని 5 పాయింట్ల స్కేలులో మాపనం చేస్తాయి. $A^+$,A,$B^+$,B,C గ్రేడులుగా పిల్లల ప్రగతిని నిర్ధారిస్తారు. పిల్లల ప్రగతిని సామర్థ్యాల వారీగా పరిశీలించడం, నమోదుచేయడం, పిల్లల అభ్యసనాన్ని మెరుగు పరుచుకునేందుకు ఎంతగానో దోహదపడుతుంది.

**నిర్మాణాత్మక మూల్యాంకనం**

నిరంతర సమగ్ర మూల్యాంకనంలో నిర్మాణాత్మక మూల్యాంకనం అత్యంత కీలకమైనది. నిర్మాణాత్మక మూల్యాంకనం సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించే పరీక్షకాదు. ఇది పిల్లలకు తెలియకుండానే బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించే క్రమంలోనే పిల్లల ప్రగతిని ఎప్పటికప్పుడు పరిశీలించే పద్ధతి. అభ్యసనం జరిగేటప్పుడు విద్యార్థి ఎలా నేర్చుకొంటున్నాడు? ఎక్కడెక్కడ తప్పులు చేస్తున్నాడు? తెలుసుకుని తన బోధనను మార్చుకుని విద్యార్థికి తగిన విధంగా సహాయ సహకారాలు అందించి మెరుగుపరచాలి. పరిశీలించిన ప్రగతిని గ్రేడు రూపంలో నమోదు చేసి విద్యార్థి సామర్థ్యాలను అభివృద్ధిపరుచుటకు ఉపయోగపడుతుంది.

నిర్మాణాత్మక మూల్యాంకనంలో నాలుగు సాధనాలు ఉంటాయి. వాటికి కేటాయించిన మార్కులను పరిశీలిద్దాం.

1. పిల్లల భాగస్వామ్యం, ప్రతిస్పందనలు - 10 మార్కులు
2. రాసిన అంశాలు - 10 మార్కులు
3. ప్రాజెక్టు పనులు - 10 మార్కులు
4. లఘు పరీక్ష (slip test) - 20 మార్కులు

## 1. పిల్లల భాగస్వామ్యం, ప్రతిస్పందనలు:

ఉపాధ్యాయుడు తరగతి గదిలో పాఠ్యబోధనా సమయంలో గాని వివిధ సందర్భాలలో గాని పిల్లలను పరిశీలించాలి. పరిశీలన ద్వారా వారికి వివిధ అంశాలలో గ్రేడు ఇవ్వాలి. సబ్జక్టు వారీగా పిల్లల భాగస్వామ్యం, ప్రతిస్పందనలు పరిశీలించాల్సిన అంశాలను పరిశీలిద్దాం!

***(అ) తెలుగు***

- పాఠ్యబోధనా సమయంలో పిల్లలు మాట్లాడడం పరిశీలించాలి.
- వారికి సందేహం వచ్చినపుడు ప్రశ్నిస్తున్నారా? లేదా ప్రశ్నించే విధానం పరిశీలించాలి.
- చర్చలో పాల్గొంటూ వారి భావాలను వ్యక్తీకరించే తీరును పరిశీలించాలి.
- అభినయ గేయాలు పాడడం, ఏదైనా ఒక అంశం గురించి మాట్లాడడం (ఉపన్యసించడం).
- జట్టు పనుల్లో పాల్గొనే విధానం పరిశీలించాలి.
- ఉపాధ్యాయుడు అడిగే ప్రశ్నలకు పిల్లలు జవాబులు ఇచ్చే తీరు.
- చర్చల్లో పిల్లలు పాల్గొనేతీరు.
- పాఠం మధ్యలో, పాఠం చివర ఉండే అభ్యాసాలకు సమాధానాలు తెలుసుకోవడం గురించి చర్చల్లో పాల్గొనేతీరు.
- పాఠం మధ్యలో, చివర ఉన్న అభ్యాసాలు, ప్రశ్నలు మొత్తం తరగతి గదిలో పిల్లల అవగాహనకు చర్చ పెట్టినప్పుడు వారు ప్రొజక్టుతీరు, జవాబులు చెప్పేతీరు.
- భాషా కార్యకలాపాల్లో పాల్గొనడం
- నాటకీకరణ, ఏకపాత్రాభినయం, మూకాభినయం, పద్యాలపోటీలు, వక్తృత్వ పోటీలు, వ్యాస రచన పోటీలు, మేళాలు మొదలగు కార్యకలాపాల్లో పాల్గొనడం
- పుస్తక పఠనం చేయడం, దానిని గురించి మాట్లాడడం, సమీక్షల్లో చురుకుగా పాల్గొనడం అనగా చదివిన పుస్తకం గురించి తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడంలో చురుకుగా పాల్గొనాలి.

***(ఆ) గణితం:***

- గణిత భావనలను వ్యక్తపరిచే విధానం ప్రతిచర్యలో పాల్గొనే విధం పరిశీలించాలి.
- సమస్యా సాధనలో తగిన కారణాలను ఆలోచించి వివరించగలగడం పరిశీలించాలి.
- ప్రశ్నించడం, అడిగిన ప్రశ్నలకు ప్రతిస్పందించడం, సమాధానాలివ్వడం పరిశీలించాలి.
- నల్లబల్ల పై సమస్యా సాధన చేసి వివరించడం పరిశీలించాలి.
- జట్టు మరియు వ్యక్తిగత కృత్యాల్లో పాల్గొనే విధం
- ఉపాధ్యాయుడు అడిగే ప్రశ్నలకు పిల్లలు జవాబులు ఇచ్చే తీరు.
- చర్చలలో పిల్లలు పాల్గొనేతీరు.

- పాఠం మధ్యలో, పాఠం చివర ఉండే అభ్యాసాలకు సమాధానాలు తెలుసుకోవడం గురించి చర్చల్లో పాల్గొనేతీరు.
- పాఠం మధ్యలో, చివర ఉన్న అభ్యాసాలు, ప్రశ్నలు మొత్తం తరగతి గదిలో పిల్లల అవగాహనకు చర్చ పెట్టినప్పుడు వారు ప్రాజక్టుతీరు, జవాబులు చెప్పేతీరు.
- మనోగణిత సమస్యలగురించి ప్రతిస్పందించడం, గణిత ప్రాజక్టుపనుల్లో పాల్గొనడం మొదలగునవి.

*(ఇ) పరిసరాల విజ్ఞానం:*

- తరగతి గదిలో బోధనాభ్యసన ప్రక్రియల సమయంలో పిల్లలు మాట్లాడడం ప్రశ్నించడం పరిశీలించాలి.
- పాఠంలోని పట్టికలు నింపడం, ప్రతిచర్యలు గమనించడం.
- విషయాలకు స్థానిక అంశాలు జోడించడం, అనుభవాలు పంచుకోవడం పరిశీలించాలి.
- పటాన్ని పరిశీలించడం, వివరించడం పరిశీలించాలి. బొమ్మలు గీయడం, నమూనాలు తయారు చేయడంలో పాల్గొనే విధానం పరిశీలించాలి.
- జట్టు పనుల్లో పాల్గొనే విధం పరిశీలించాలి.
- ఉపాధ్యాయుడు అడిగే ప్రశ్నలకు పిల్లలు జవాబులు ఇచ్చే తీరు.
- చర్చాంశాలపై పిల్లలు పాల్గొనేతీరు.
- పాఠం మధ్యలో, పాఠం చివర ఉండే అభ్యాసాలకు సమాధానాలు తెలుసుకోవడం గురించి చర్చల్లో పాల్గొనే తీరు.
- పాఠం మధ్యలో, చివర ఉన్న అభ్యాసాలు, ప్రశ్నలు మొత్తం తరగతి గదిలో పిల్లల అవగాహనకు చర్చ పెట్టినప్పుడు వారు ప్రాజక్టుతీరు, జవాబులు చెప్పేతీరు.
- సమాచారాన్ని సేకరించడం, సేకరించిన సమాచారాన్ని వివరించడం, తమ అభిప్రాయాలు చెప్పడం.

*(ఈ) సామాన్యశాస్త్రం:*

- పిల్లలు ప్రయోగాలు నిర్వహించేటప్పుడు పాల్గొనే తీరును పరిశీలించాలి.
- తరగతి గదిలో సందేహం వచ్చినపుడు ప్రశ్నించడం (పాఠశాలలో మొక్కలు, జంతువుల పట్ల దయను కలిగి ఉండడం).
- వివిధ వస్తువుల సేకరణలో, దత్తాంశ సేకరణలో పాల్గొనే విధానాన్ని పరిశీలించడం.
- బొమ్మలు గీయడం, నమూనాలు తయారు చేయడంలో పాల్గొనే విధానాన్ని పరిశీలించాలి.
- ప్రాజెక్టు పనుల నిర్వహణలో జట్టులో పాల్గొనే విధానాన్ని పరిశీలించాలి.
- ఉపాధ్యాయుడు అడిగే ప్రశ్నలకు పిల్లలు జవాబులు ఇచ్చే తీరు.

- చర్చాంశాలపై పిల్లలు పాల్గొనేతీరు.
- పాఠం మధ్యలో, పాఠం చివర ఉండే అభ్యాసాలకు సమాధానాలు తెలుసుకోవడం గురించి చర్చల్లో పాల్గొనేతీరు.
- పాఠం మధ్యలో, చివర ఉన్న అభ్యాసాలు, ప్రశ్నలు మొత్తం తరగతి గదిలో పిల్లల అవగాహనకు చర్చ పెట్టినప్పుడు వారు ప్రాజక్టుతీరు, జవాబులు చెప్పేతీరు.
- పరికల్పనలు చేయడం, ప్రశ్నించడం, ప్రయోగాల గురించి వివరించడం, నమూనాలు, చిత్రాల ఆధారంగా మాట్లాడేతీరు.

***(ఉ) సాంఘిక శాస్త్రం:***

- తరగతిలో బోధనాభ్యాసన ప్రక్రియ జరుగుతున్నపుడు పిల్లలు ప్రశ్నించడం, మాట్లాడడం, వ్యాఖ్యానించడం పరిశీలించాలి.
- పటాన్ని పరిశీలించడం, వివరించడం పరిశీలించాలి.
- విషయాలకు స్థానిక అంశాలు జోడించడం, అనుభవాలు పంచుకోవడం లాంటివి పరిశీలించాలి.
- సమస్యల పట్ల ప్రతిస్పందించడం, ప్రశంసించడం లాంటివి చేస్తున్నారా అనేది ప్రశ్నించాలి.
- పిల్లలు జట్లలో పాల్గొనే విధం పరిశీలించాలి.
- ఉపాధ్యాయుడు అడిగే ప్రశ్నలకు పిల్లలు జవాబులు ఇచ్చే తీరు.
- చర్చాంశాలపై పిల్లలు పాల్గొనేతీరు.
- పాఠం మధ్యలో, పాఠం చివర ఉండే అభ్యాసాలకు సమాధానాలు తెలుసుకోవడం గురించి చర్చల్లో పాల్గొనేతీరు.

***(ఊ) ఆంగ్లం***

- Listening & Responding in various contexts of classroom interaction; nature of responses; as per the context.
- Reading comprehension - to the given pictures; graphs; known text and new text.
- Oral discourses - to assess the children performance on the basis of the presenation of the targetted discourses by following the indicators. In lower classes children performance can be assessed on the basis of construction of action rhymes, roleplay/ conversation and responding to simple classroom instructions.
- Written discourses - to assess the children performance on the basis of the presenation of the targetted discourses by following the indicators.
- Vocabulary - The ability to use appropriate vocabulary in the given context.

## 2. సబ్జెక్టు వారీగా రాసిన అంశాలు:

పిల్లల నోటు పుస్తకాలు, ఇంటిపని పుస్తకాలు, పాఠ్యపుస్తకాలలో రాసిన అంశాలను దిద్దడం, సూచనలివ్వడం.

***(అ) తెలుగు***

- పాఠ్యపుస్తకంలోని ఇవి చేయండి అభ్యాసాలు సాధించి / పూర్తి చేసి ఉండాలి.
- పాఠ్యపుస్తకంలోనే రాయాల్సిన అభ్యాసాలను పిల్లలు సొంతంగా రాయడం.
- పాఠం పూర్తి కాగానే పిల్లలు 'ఇవి చేయండి' లోని అభ్యాసాలను సొంతంగా నోటుపుస్తకంలో రాయాలి. గైడ్లు, స్టడీ మెటీరియల్ వంటి వాటిలో చూసి రాయకూడదు.
- గోడ పత్రికకై, పోర్ట్ ఫోలియోకై సేకరించే అంశాలు లేదా స్వయంంగా రాసి/ తయారు చేసి ప్రదర్శించే అంశాలు.
- సృజనాత్మకత, ప్రశంసకు సంబంధించిన అభ్యాసాలను రాయడం, చిత్రాలు సేకరించడం, గీయడం చేసి వాటి గురించి రాయడం.
- విద్యార్థి డైరీ/ (సూక్తులు/ నీతివాక్యాలు)/ వివిధ పాఠ్యాంశాలకు సంబంధించిన నినాదాలు రాయడం.
- పాఠం మధ్యలో, చివర ఇచ్చిన ప్రశ్నలకు, అభ్యాసాలకు సొంతంగా సమాధానాలు రాయడం.
- పిల్లలు తాము చదివిన కథలు, పాటలు, గేయాలు, వార్తలు మొదలగు వాటి గురించి డైరీలో రాయడం.
- ప్రాజక్టు పని నివేదికలు రాయడం మొదలగునవి.

***(ఆ) గణితం:***

- పాఠ్యపుస్తకంలో అభ్యసన కృత్యాలు, అభ్యాసాలలో (ఇవి చేయండి, ప్రయత్నించండి మొదలగునవి) పాఠ్యపుస్తకంలోనే రాయవలసి ఉన్న చోట పిల్లలు తామే సొంతంగా చేయడం.
- పిల్లల ఇంటి పని నోటుపుస్తకాలలో లెక్కలు చేసిన విధం.
- తరగతి గదిలో బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహిస్తున్న సమయంలో పిల్లల ప్రతిస్పందనలు, సొంతంగా చేసే అంశాలు. జట్టు పనుల్లో పాల్గొన్న తీరు మొదలగునవి.
- పిల్లల పోర్ట్‌ఫోలియోలు, గోడ పత్రికకై స్వయంగా రూపొందించి ప్రదర్శించే గణితపరమైన అంశాలు.
- పాఠం మధ్యలో, చివర ఇచ్చిన సమస్యలు, అభ్యాసాలకు సొంతంగా సమాధానాలు రాయడం.

***(ఇ) పరిసరాల విజ్ఞానం:***

- పాఠ్యపుస్తకంలోని అభ్యాస కృత్యాలు, పట్టికలు పూర్తి చేసి ఉండడం.
- పాఠం మధ్యలో ఇచ్చిన ప్రశ్నలకు సొంతంగా సమాధానాలు రాయడం.
- సేకరించిన వివిధ సమాచార పట్టికలు వాటి గురించిన వివరాలు రాయబడి ఉండడం.

- బొమ్మలు గీయడం, భాగాలు గుర్తించడం, పటంలో ప్రాంతాలు గుర్తించడం, పటాలు గీయడం.
- మనం ఏం నేర్చుకున్నాం అనే అభ్యాసాలు నోటు పుస్తకాలలో సొంతంగా రాసి ఉండడం.
- పిల్లల  పోర్టుఫోలియోలు, గోడపత్రికలో పరిసరాల విజ్ఞానంకు సంబంధించిన అంశాలు ఉండడం.
- పాఠం మధ్యలో, చివర ఇచ్చిన ప్రశ్నలకు, అభ్యాసాలకు సొంతంగా సమాధానాలు రాయడం.

***(ఈ) సామాన్యశాస్త్రం:***

- పాఠ్యపుస్తకంలోని అభ్యాసన కృత్యాలు, పట్టికలు నింపబడి ఉండడం.
- పాఠంలోని భావనల ఆధారంగా బొమ్మలను గీయడం, గోడపత్రికలో ప్రదర్శింపబడడం.
- మనం ఏం నేర్చుకున్నాం అనే అభ్యాస కృత్యానికి సమాధానాలు సొంతంగా రాసి ఉండడం.
- వివిధ పాఠ్యాంశాలకు సంబంధించిన నినాదాలు రాయడం ప్రదర్శించడం.
- సేకరించిన వివిధ సమాచార పట్టికలు వాటి గురించి వివరణలు నోటు పుస్తకంలో రాసి ఉండడం.
- పాఠం మధ్యలో, చివర ఇచ్చిన ప్రశ్నలకు, అభ్యాసాలకు సొంతంగా సమాధానాలు రాయడం.

***(ఉ) సాంఘిక శాస్త్రం:***

- నోటు పుస్తకాలలో విషయాల వారిగా పూర్తి చేసి ఉండడం.
- సమాచార పట్టికలు పూర్తి చేయడం.
- పాఠ్యపుస్తకాలలోని అభ్యాసాలను పూర్తి చేయడం.
- పటాలను, ప్రదేశాలను గుర్తించడం, ఔట్‌లైన్ మ్యాపులు గీయడం.
- పిల్లల పోర్ట్‌ఫోలియోలు, గోడపత్రికలలో సాంఘికశాస్త్ర అంశాలు ఉండడం.
- పాఠం మధ్యలో, చివర ఇచ్చిన ప్రశ్నలకు, అభ్యాసాలకు సొంతంగా సమాధానాలు రాయడం. గైడులు , స్టడీ మెటీరియల్స్ చూసి జవాబు రాయకూడదు.

***(ఊ) ఆంగ్లం:***

- Textual exercises.
- Written discourses.
- Home work note books.
- Students diaries
- Collections/ written disccourses preserved in portfolios/ children products to the wall magazine.

## 3. ప్రాజెక్టు పనులు:

పాఠ్య పుస్తకంలో ప్రతి పాటంలో ప్రాజక్టు పనులున్నాయి. వీటిని పిల్లలతో చేయించాలి. నివేదికలు రాయించాలి.ప్రదర్శన చేయించి చర్చ ద్వారా అవగాహన కల్పించాలి.ప్రాజెక్టు జట్టుపనిగా మాత్రమే ఇవ్వాలి.

***(అ) తెలుగు***

- ప్రాజెక్టు కొరకు ప్రణాళికను రూపొందించుకోవడం
- ఇవ్వబడిన ప్రాజెక్టుకు సమాచార సేకరణ
- సేకరించిన సమాచారాన్ని క్రమపద్ధతిలో అమర్చడం.
- ఇచ్చిన ప్రాజెక్టును తరగతిలో ప్రదర్శించి దాని గురించి మాట్లాడడం.
- నివేదిక తయారు చేసి సమర్పించడం, చర్చ, Improvement.

***(ఆ) గణితం:***

- ప్రణాళిక రూపకల్పన
- ఇవ్వబడిన ప్రాజెక్టు పని సంబంధించిన సమాచారాన్ని సేకరించిన విధము / పద్ధతి
- సేకరించిన సమాచారాన్ని నమోదు చేసిన విధము
- నమోదు చేసిన సమాచారాన్ని విశ్లేషించి వివరించడం, ప్రదర్శించడం
- నివేదిక రూపొందించడం, చర్చ, Improvement.

***(ఇ) పరిసరాల విజ్ఞానం:***

- ముందుగా ప్రణాళిక తయారుచేయడం
- ప్రాజెక్టుకు సంబంధించిన సమాచారాన్ని సేకరించడం
- సేకరించిన సమాచారాన్ని క్రమపద్ధతిలో నమోదు చేయడం
- నమోదు చేసిన సమాచారాన్ని ప్రదర్శించడం, విశ్లేషించడం, వివరించడం
- నివేదిక తయారు చేసి సమర్పించడం, చర్చ, Improvement.

***(ఈ) సామాన్య శాస్త్రం:***

- ప్రణాళిక రూపకప్పన
- సేకరించిన సమాచారాన్ని క్రమపద్ధతిలో నమోదు చేయడం
- నమోదు చేసిన సమాచారాన్ని ప్రదర్శించడం, విశ్లేషించడం, వివరించడం
- నివేదిక తయారు చేసి సమర్పించడం, చర్చ, Improvement.

***(ఉ) సాంఘిక శాస్త్రం:***

- ప్రణాళిక రూపకప్పన
- ప్రాజెక్టుకు సంబంధించిన సమాచారాన్ని సేకరించడం
- సేకరించిన సమాచారాన్ని క్రమపద్ధతిలో నమోదు చేయడం

- నమోదు చేసిన సమాచారాన్ని ప్రదర్శించడం, విశ్లేషించడం, వివరించడం
- నివేదిక తయారు చేసి సమర్పించడం, చర్చ, Improvement.

***(ఊ) ఆంగ్లం:***

- Planning for the project
- Execuation
- Analysis of the information
- Report writing
- Presentation, Improvement

## 4. లఘు పరీక్ష:

- ఇది సాధారణంగా పెట్టే యూనిట్ పరీక్ష కాదు. ఈ పరీక్ష యూనిట్ టెస్టులా కాకుండా/ ముందస్తు సమాచారం ఇవ్వకుండా అప్పటికప్పుడు తమ పీరియడ్‌లోనే నిర్వహించాలి.
- రాత పరీక్ష 20 మార్కులకు నిర్వహించాలి.
- దీనికి నిర్దిష్ట సమయం అవసరం లేదు. ఎప్పుడైనా నిర్వహించుకోవచ్చు.
- ఈ పరీక్షకు ప్రత్యేకంగా ఒక నోటు పుస్తకం కేటాయించి దానిలోనే సమాధానాలు రాయమనాలి.
- రాత పరీక్షకు 20 మార్కులు ఉన్నాయి కాబట్టి ప్రతి సబ్జెక్టులో ఏవైనా 2 లేదా 3 సామర్థ్యాల కనుగుణంగా ప్రశ్నా పత్రాన్ని ఉపాధ్యాయులే తయారు చేసుకొని మూల్యాంకనం చేయాలి. ప్రశ్నలను నల్లబల్లపై లేక చార్టు రాసి లఘు పరీక్షను నిర్వహించాలి.
- దీన్ని నిర్వహించడంలో ఉపాధ్యాయులకు పూర్తి స్వేచ్ఛ ఉంటుంది.

  నోటు పుస్తకాలలోని సమాధానాలను దిద్ది పొందిన మార్కుల ఆధారంగా గ్రేడును ఇవ్వాలి. ఒక్కసారే అన్ని రకాల సాధనాలు పరీక్షించాల్సిన అవసరం లేదు. ప్రతి రోజు చేసే పరిశీలనల ఆధారంగా ఒక అంచనాకు వచ్చి విద్యార్థి ప్రగతిని మూల్యాంకనం చేయాలి. దాని ఆధారంగా మార్కులు ఇవ్వాలి. నిర్మాణాత్మక మూల్యాంకనంలో ఉన్న నాలుగు మూల్యాంకన సాధనాలకు మార్కులు ఇవ్వాలి. మొత్తం మార్కుల ఆధారంగా గ్రేడును నిర్ధారించాలి.

| విషయం | నిర్మాణాత్మక మూల్యాంకనం - 2 | | | | పొందిన మార్కులు | గ్రేడు |
|---|---|---|---|---|---|---|
| | పిల్లల భాగస్వామ్యం, ప్రతిస్పందనలు (10 మా) | రాత అంశాలు (10 మా) | ప్రాజెక్టు పనులు (10 మా) | లఘు పరీక్ష (20 మా) | | |
| తెలుగు | 8 | 7 | 9 | 16 | 40 | ఎ |
| | A | B+ | A | A | A | |

**సంగ్రహణాత్మక మూల్యాంకనం :**

సంగ్రహణాత్మక మూల్యాంకనం అనగా కొంత కాలంలో (పీరియడ్‌లో) నిర్దేశించిన పాఠ్యాంశాలలో పిల్లలు ఏమేరకు విద్యాప్రమాణాలు సాధించారో తెలుసుకొనుటకు ఉద్దేశించబడినది. సంగ్రహణాత్మక మూల్యాంకనం నిర్వహించే సమయాన్ని, తేదిని పిల్లలకు ముందే తెలియజేస్తారు. ఇందుకోసం సంగ్రహణాత్మక మూల్యాంకనం నాటికి అయిన అన్ని పాఠ్యాంశాలలో రాతపరీక్షను నిర్దేశించిన సమయంలో రెండున్నర గంటలపాటు నిర్వహిస్తారు. దీనిలో పిల్లలు తమ అభిప్రాయాలను, సమాధానాలను రాసిన దాన్ని బట్టి ఉపాధ్యాయులు వాటిని నిశితంగా పరిశీలించి పిల్లల ప్రగతిని అంచనావేయాలి. ఇందుకోసం కింది విధానాన్ని పాటించాలి.

- పరీక్ష నిర్వహణ కోసం ఉపాధ్యాయులు సబ్జెక్టువారీగా నిర్ధారించిన విద్యా ప్రమాణాల ఆధారంగా ప్రశ్నపత్రం రూపొందించుకోవాలి (విషయవారీ భారత్వ పట్టికలను పరిశీలించండి.)
- మౌఖిక పరీక్షను ప్రత్యేకంగా నిర్వహించాల్సిన అవసరం లేదు. మౌఖిక పరీక్షకు సంబంధించిన విద్యా ప్రమాణాలకు కేటాయించిన మార్కులను ఉపాధ్యాయుడు తమ పరిశీలనల ఆధారంగా లేదా అంతకుముందు నమోదుచేసిన ఫార్మేటివ్ మూల్యాంకనం ఆధారంగా కేటాయించి పిల్లల ప్రగతిని నమోదుచేయాలి.
- రాత పరీక్ష కోసం  ఆయా సబ్జక్టులవారీగా నిర్ధారించిన భారత్వాల ప్రకారం విద్యాప్రమాణాల ఆధారంగా ప్రశ్నాపత్రం రూపొందించుకోవాలి.
- సంగ్రహణాత్మక మూల్యాంకనం ఒక విద్యా సంవత్సర కాలంలో మూడుసార్లు నిర్వహించాలి. కాబట్టి మొదటి సంగ్రహణాత్మక మూల్యాంకనం. సెప్టెంబర్ / అక్టోబర్ మాసంలో, రెండవ సంగ్రహణాత్మక మూల్యాకనం డిసెంబర్ / జనవరి మాసంలో, మూడవది మార్చి లేదా ఏప్రిల్ మాసంలో నిర్వహించాలి. మొదటి సంగ్రహణాత్మక మూల్యాంకనం కోసం ప్రశ్నపత్రం రూపొందించుకొనేటప్పుడు అక్టోబర్ నెలవరకు పూర్తయిన సిలబస్‌ను పరిగణలోకి తీసుకోవాలి. అలాగే రెండవ సంగ్రహణాత్మక మూల్యాంకనం కోసం ప్రశ్నాపత్రం రూపొందించుకొనేటప్పుడు పూర్తి పాఠ్యపుస్తకాన్ని అనగా అన్ని అధ్యాయాలను పరిగణలోకి తీసుకోవాలి.
- సమ్మేటివ్ ప్రశ్నాపత్రాన్ని రూపొందించినపుడు అన్నిరకాల ప్రశ్నలకు ప్రాధాన్యత ఇవ్వాలి. అనగా వ్యాసరూప ప్రశ్నలు, లఘు సమాధాన ప్రశ్నలు, సంక్షిప్త సమాధాన ప్రశ్నలు, లక్ష్యాత్మక ప్రశ్నలు మొదలగునవి. (లక్ష్యాత్మక ప్రశ్నలు కేవలం బహుళైచ్ఛిక ప్రశ్నలు ఇవ్వాలి. ఖాళీలు, జతపరచడం, తప్పు/ఒప్పులు వంటివి ఇవ్వకూడదు). సంగ్రహణాత్మక పరీక్షలో పూర్తి అయిన పాఠాల ఆధారంగా ప్రశ్నపత్రాన్ని తయారుచేయాలి. 3వ సంగ్రహణాత్మక పరీక్షలో పాఠ్యపుస్తకం మొత్తాన్ని పరిగణనలోకి తీసుకొని ప్రశపత్రాన్ని రూపొందించాలి.
- ఒక సామర్థ్యానికి చెందిన ప్రశ్నలన్నీ ప్రశ్నపత్రంలో ఒకే విభాగంగా ఇవ్వాలి. ప్రాజక్టు పనులను ప్రశ్నపత్రంలో ఇవ్వరాదు.

- ఈ ప్రశ్నలు పిల్లలు నేర్చుకున్న భావనల ఆధారంగా విశ్లేషించడానికి తార్కికంగా ఆలోచించడానికి, సృజనాత్మకంగా వ్యక్తీకరించడానికి తన సొంత అభిప్రాయాలను జోడించి రాయడానికి అనుకూలంగా ఉండాలి.
- పై రెండు మూల్యాంకనాలలో నిర్మాణాత్మక మూల్యాంకనంలో పిల్లల ప్రగతి పరిశీలన మౌఖిక, రాతరూపాలలో అంచనావేస్తే, సంగ్రహణాత్మక మూల్యాంకనంలో రాతరూపంలో మాత్రమే అంచనా వేయాల్సి ఉంటుంది. అయితే ప్రాథమిక తరగతులలో అనగా 1, 2 తరగతులకు మౌఖిక పరీక్షను కూడా నిర్వహించాలి.
- నిర్ధారిత సిలబస్ ఆధారంగా ఉపాధ్యాయుడు స్వయంగా ప్రశ్నపత్రం రూపొందించుకొని మూల్యాంకనం చేయాలి.
- ఇతర సంస్థలు, వ్యక్తులు రూపొందించిన ప్రశ్నాపత్రాలు ఉపయోగించకూడదు. ఐతే ఉపాధ్యాయులు ప్రశ్నపత్రం రూపకల్పన గురించి స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో చర్చించి నమూనా ప్రశ్నపత్రం రూపొందించుకొని, దాని ఆధారంగా స్వయంగా ప్రశ్నపత్రం తయారుచేసుకోవాలి.
- ఉపాధ్యాయుడు ప్రశ్నపత్రం ఆధారంగా ప్రాథమిక 'కీ' తయారు చేసుకోవాల్సిన అవసరం లేదు. ఎందుకంటే సమ్మేటివ్ ప్రశ్నపత్రంలో ప్రశ్నలు స్వభావరీత్యా సొంతంగా రాయడానికి, విశ్లేషణాత్మకంగా రాయడానికి వీలుగా వుంటాయి. కాబట్టి తరగతిలో పిల్లలందరూ ఒకేరకమైన సమాధానం రాస్తారని భావించకూడదు.
- పిల్లలు సొంతంగా సమాధానాలు రాయడానికి ప్రశ్న పత్రం తోడ్పాడాలి. పాఠ్యపుస్తకంలో సూచించుకున్న దానికన్నా భిన్నమైన సమాధానం పిల్లలు తమ సొంత ఆలోచనలు , అనుభవాలతో రాసి వుండవచ్చు. అది సరైనది అయినపుడు దానిని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. పిల్లల సృజనాత్మకత, భావవ్యక్తీకరణ, విశ్లేషణ, రాసినతీరు గమనించి ప్రగతి నమోదుచెయ్యాలి.
- ఒక విద్యాప్రమాణంలో ప్రశ్నలన్నీ ఒక విభాగంలోనే ఉంటాయి. కాబట్టి ఆ విధ్యాప్రమాణానికి ఎన్ని మార్కులు ఇచ్చారు? పిల్లలు ఎన్ని మార్కులు సాధించారు అనేది సులభంగా తెలుసుకోవచ్చు.
- సాధారణంగా ఉపాధ్యాయులు ఇంతకుముందు సమాధానపత్రాలు దిద్దినట్లే ప్రస్తుతం కూడా సమాధాన పత్రాన్ని దిద్ది మార్కులు వేయవచ్చు. ఐతే సమాధానాలు విద్యార్థికి విద్యార్థికి మారుతూ ఉంటాయి కాబట్టి జాగ్రత్తగా చదివి మార్కులు కేటాయించాలి.
- సమాధాన పత్రం దిద్దిన తరువాత పైన కేటాయించిన గడులలో ఏ విద్యాప్రమాణానికి ఎన్ని మార్కులు వచ్చాయి? మొత్తం మార్కులు, గ్రేడు రాయాలి.
- గ్రేడు నిర్ణయించడంలో విద్యార్థి సాధించిన మార్కులను దృష్టిలో ఉంచుకోవాలి. కింది పట్టిక ఆధారంగా మార్కుల శాతాన్నిబట్టి గ్రేడునివ్వాలి.

| శాతం | గ్రేడు |
|---|---|
| 91-100 | $A^+$ |
| 71-90 | A |
| 51-70 | $B^+$ |
| 41-50 | B |
| 0-40 | C |

కింది ఉదాహరణను పరిశీలించండి. రజియా ఎనిమిదో తరగతి చదువుతోంది. జీవశాస్త్రంలో సమ్మేటివ్ ఒకటిలో తాను పొందిన మార్కులు, విద్యాప్రమాణాలు ఎలా ఉన్నాయో పరిశీలించండి.

| వివరాలు | విద్యాప్రమాణాలు | | | | | | మార్కులు | గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|
| సామర్థ్యాలు | భా.అ. | ప్రశ్న,పరి | ప్రయో,క్షేత్ర | స.సై.,ప్రాజె | బో,ప,న | ప్ర,వి,జీవ | | |
| పొందిన మార్కులు | 20 | 8 | 10 | 6 | 11 | 7 | 62 | $B^+$ |
| గ్రేడు | $B^+$ | A | $B^+$ | $B^+$ | $B^+$ | A | | |

అంటే ఉపాధ్యాయుడు ఆరు విభాగాలుగా (జీవశాస్త్రంలో 7 విద్యాప్రమాణాలు వుంటాయి. ఐతే ప్రశ్నపత్రంలో 6,7 విద్యాప్రమాణాలను ఒకే విభాగంగా ఇవ్వాలి) ప్రశ్నపత్రాన్ని 100 మార్కులకు రూపొందించాడు. విద్యాప్రమాణాలకు భారత్వ పట్టిక ప్రకారం మార్కులు కేటాయించాడు. సమాధాన పత్రాన్ని దిద్ది ఏ విద్యాప్రమాణానికి ఎన్ని మార్కులు వచ్చాయో నమోదు చేశాడు. రజియా 100 కు 62 మార్కులు సాధించింది. పట్టిక ప్రకారం 51–70 మార్కులు సాధించినట్లయితే $B^+$ గ్రేడు వస్తుంది. కాబట్టి రజియా $B^+$ గ్రేడులో ఉన్నదని ఉపాధ్యాయుడు గుర్తించాడు.

**నిర్మాణాత్మక మూల్యాంకనంలో గ్రేడును నిర్ధారించడం:**

ఒక విద్యా సంవత్సరంలో నాలుగుసార్లు నిర్వహించే నిర్మాణాత్మక మూల్యాంకనంలో కూడా సంగ్రహణాత్మక మూల్యాంకనంలో మాదిరిగానే మార్కుల ఆధారంగా గ్రేడును నిర్ధారించాలి. ఒక విద్యార్థి నిర్మాణాత్మక మూల్యాంకనంలోని నాలుగు సాధనాలలో పొందిన మార్కుల ఆధారంగా గ్రేడును ఇవ్వాలి. కింది ఉదాహరణను పరిశీలించండి.

రవి నాలుగో తరగతి చదువుతున్నాడు. సెప్టెంబర్ నెలలో నిర్వహించిన రెండవ నిర్మాణాత్మక మూల్యాంకనంలో నాలుగు సాధనాలలో పొందిన మార్కులు ఇలా ఉన్నాయి.

| విషయం | నిర్మాణాత్మక మూల్యాంకనం – 2 | | | | పొందిన మార్కులు | గ్రేడు |
|---|---|---|---|---|---|---|
| | పిల్లల భాగస్వామ్యం, ప్రతిస్పందనలు (10 మా) | రాత అంశాలు (10 మా) | ప్రాజెక్టు పనులు (10 మా) | లఘు పరీక్ష (20 మా) | | |
| తెలుగు | 8 | 7 | 9 | 16 | 40 | ఎ |
| | A | B+ | A | A | A | |

- రవి తెలుగులో రెండవ నిర్మాణాత్మక మూల్యాంకనంలో నాలుగు సాధనాలలో కలిపి మొత్తం 40 మార్కులు పొందాడు. గ్రేడు సూచిక ప్రకారం 70 నుండి 90% మార్కులు సాధించిన వారు 'ఎ' గ్రేడులో ఉంటారు. కాబట్టి, రవి 'ఎ' గ్రేడు పొందినట్లుగా ఉపాధ్యాయుడు నిర్ధారించాడు.

నిరంతర సమగ్ర మూల్యాంకనంలో పిల్లల ప్రగతిని నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక మూల్యాంకనాల ద్వారా నిర్ధారించి పిల్లల ప్రగతిని ప్రగతి నమోదు రిజిష్టర్ (సి.సి.ఇ. రిజిష్టర్)లో నమోదు చేయాలి. ఉపాధ్యాయుడు పాఠశాల రిజిష్టర్‌లో పిల్లలు సాధించిన (సి.సి.ఇ. రిజిష్టర్) మార్కులు, గ్రేడులను నమోదు చేసుకోవాలి. సంవత్సరాంతంలో సమగ్ర ప్రగతి నమోదు (కన్సాలిడేటెడ్ రిపోర్ట్)ను పై అధికారులకు అందజేసే సందర్భంలో తరగతివారీగా తరువాతి తరగతికి వెళ్ళిన, వెళ్ళని పిల్లల వివరాల నివేదికను ఇవ్వాలి.

**సహపాఠ్య అంశాల మూల్యాంకనం**

విద్యాహక్కు చట్టం సెక్షన్ (29), సబ్ సెక్షన్ 2 ప్రకారం పాఠ్యప్రణాళికను, మూల్యాంకన విధానాన్ని నిర్ధారించేటపుడు పిల్లల సర్వతోముఖాభివృద్ధి జరిగేలా చూడాలని సూచించింది. పిల్లలు తమ పూర్తి సామర్థ్యం మేరకు శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చెందాలని పేర్కొన్నది. కాబట్టి పాఠశాలలో కల్పించే అభ్యసన అనుభవాలు పిల్లలలో జ్ఞాన నిర్మాణాన్ని కలిగించడానికి దోహదపడేవిగా ఉండడంతోపాటు వారి శారీరక, మానసిక, సాంఘిక, నైతిక వికాసాలకు కూడా శిక్షణనివ్వడం అవసరం. ఇందుకోసం కళలు–సాంస్కృతిక విద్య, ఆరోగ్యం–వ్యాయామ విద్య, పని–కంప్యూటర్ విద్య, విలువల విద్య–జీవన నైపుణ్యాలు పేరుతో నాలుగు అంశాలను పాఠ్యప్రణాళికలో ప్రవేశపెట్టారు. వీటికి నిర్ధారించిన అభ్యసన సామర్థ్యాలను సాధించేలా పాఠశాలలో కల్పించే అభ్యసన కృత్యాలను కూడా మూల్యాంకనం చేయాలి.

సహపాఠ్య అంశాలను మూల్యాంకనం చేయడంలో ఇతర పాఠ్య విషయాల మాదిరిగా కాకుండా కేవలం సంగ్రహణాత్మకంగా మాత్రమే మూల్యాంకనం చేయాలి. నిర్దేశించిన సామర్థ్యాలను పిల్లలు ఎంత వరకు సాధించారో నిరంతరం పరిశీలించాలి. అయితే, వీటికి నిర్ధారిత రాత పరీక్ష ఉండదు. వివిధ కార్యక్రమాలలో పిల్లలు పాల్గొంటున్న తీరును, ప్రదర్శిస్తున్న నైపుణ్యాలను, ఆచరిస్తున్న విధానాలను పరిశీలించి మార్కులు, గ్రేడులు ఇవ్వాలి. వీటితోపాటు వివరణాత్మక సూచికలు కూడా రాయాలి.

$A^+$ – అత్యున్నత ప్రతిభను కనబరచారు. కొనసాగించండి.

A – చాలా బాగున్నది. అత్యున్నత ప్రతిభను కనబరచడానికి కృషిచేయండి.

$B^+$ – బాగుంది. అయినా చాలా బాగా స్థాయి చేరడానికి కృషిచేయండి.

B – ఫరవాలేదు. మీరు కృషిచేస్తే ఫలితాలు సాధించగలరు.

C – నామమాత్రంగా చేయగలుగుతున్నారు. ఉపాధ్యాయుడు ప్రత్యేక శ్రద్ధపెట్టాలి.

| క్ర.సం. | పేరు | సాధించాల్సిన సామర్థ్యాలు | | | | | గ్రేడు (50 మా.) |
|---|---|---|---|---|---|---|---|
| | | ఆటలలో పాల్గొనడం, క్రీడాస్ఫూర్తి (10 మా.) | యోగా, మెడిటేషన్, స్కౌట్స్, గైడ్స్, ఎన్.సి.సి. (10 మా.) | వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత – ఆరోగ్య అలవాట్లు (10 మా.) | భద్రత – ప్రథమ చికిత్స (10 మా.) | ఆరోగ్యం, పోషకాహారం, మంచి ఆహార అలవాట్లు (10 మా.) | |
| 1 | రాము | 7 | 8 | 8 | 7 | 8 | A |

**వార్షిక ఫలితం నమోదు**

విద్యాసంవత్సరం చివర పిల్లలు సాధించిన ప్రగతిని తుది ఫలితంగా నమోదు చేయాలి. ఇందుకోసం నాల్గవ నిర్మాణాత్మక మూల్యాంకనం, మూడవ సంగ్రహణాత్మక మూల్యాంకనంలో వచ్చిన మార్కులను మొత్తాన్ని కూడి వార్షిక ఫలితాన్ని నిర్ణయించాలి.

| సబ్జెక్టు | నాల్గవ నిర్మాణాత్మక మూల్యాంకనం మార్కులు | మూడవ సంగ్రహణాత్మక మూల్యాంకనం మార్కులు | మొత్తం మార్కులు | గ్రేడు |
|---|---|---|---|---|
| తెలుగు | | | | |
| హిందీ | | | | |
| ఆంగ్లము | | | | |
| గణితం | | | | |
| ప.వి. / విజ్ఞానశాస్త్రం | | | | |
| సాంఘికశాస్త్రం | | | | |
| శారీరక ఆరోగ్య విద్య | | | | |
| కళలు – సాంస్కృతిక విద్య | | | | |
| విలువల విద్య – జీవన నైపుణ్యాలు | | | | |
| పరివిద్య – కంప్యూటర్ | | | | |
| మొత్తం | | | | |

## భారత్వ పట్టికలు

### తెలుగు

| తరగతి | అంశం | ఫార్మేటివ్ | | | | | సమ్మేటివ్ | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | పిల్లల భాగస్వామ్యం, ప్రతిస్పందనలు | రాత అంశాలు | ప్రాజెక్టు పనులు | లఘు పరీక్ష | మొత్తం | వినడం, మాట్లాడడం ప్రశంస, మౌఖికం | చదవడం | | రాయడం | సృజనాత్మకత | | పదజాలం / వ్యాకరణాంశాలు | మొత్తం |
| | | | | | | | | మౌఖికం | రాత | | మౌఖికం | రాత | | |
| 1-2 | భారత్వం | 20% | 20% | 20% | 40% | 100% | 20% | 10% | 20% | 40% | 10% | – | – | 100% |
| | మార్కులు | 10 | 10 | 10 | 20 | 50M | 10 | 5 | 10 | 20 | 5 | – | – | 50M |
| 3-5 | భారత్వం | 20% | 20% | 20% | 40% | 100% | 10% | 10% | 20% | 30% | – | 10% | 20% | 100% |
| | మార్కులు | 10 | 10 | 10 | 20 | 50M | 5 | 5 | 10 | 15 | – | 5 | 10 | 50M |
| 6-9 | భారత్వం | 20% | 20% | 20% | 40% | 100% | 10% | – | 20% | 30% | – | 20% | 20% | 100% |
| | మార్కులు | 10 | 10 | 10 | 20 | 50M | 10 | – | 20 | 30 | – | 20 | 20 | 100M |

## హిందీ (6 నుండి 9 తరగతులు)

| తరగతి | అంశం | ఫార్మేటివ్ | | | | | సమ్మేటివ్ | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | పిల్లల భాగస్వామ్యం, ప్రతిస్పందనలు | రాత అంశాలు | ప్రాజెక్టు పనులు | లఘు పరీక్ష | మొత్తం | సున్‌నా, బోల్‌నా ప్రశంస, మౌఖికం | పడ్‌నా | | లేఖన్ | సృజనాత్మకత | | భాషా కి బాత్ | మొత్తం |
| | | | | | | | | మౌఖికం | రాత | | మౌఖికం | రాత | | |
| 6 | భారత్వం | 20% | 20% | 20% | 40% | 100% | 20% | 10% | 20% | 40% | 10% | – | – | 100% |
| | మార్కులు | 10 | 10 | 10 | 20 | 50M | 10 | 5 | 10 | 20 | 5 | – | – | 50M |
| 7 | భారత్వం | 20% | 20% | 20% | 40% | 100% | 10% | 10% | 20% | 30% | – | 10% | 20% | 100% |
| | మార్కులు | 10 | 10 | 10 | 20 | 50M | 5 | 5 | 10 | 15 | – | 5 | 10 | 50M |
| 8–9 | భారత్వం | 20% | 20% | 20% | 40% | 100% | 10% | – | 20% | 30% | – | 20% | 20% | 100% |
| | మార్కులు | 10 | 10 | 10 | 20 | 50M | 10 | – | 20 | 30 | – | 20 | 20 | 100M |

## English - Weightage Table

| Class | Item | Formative | | | | | Summative | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | Participation & Responses | Note Books | Project | Sliptest | Total | Listening and Speaking (Oral) | Reading comprehension | Conventions of writing | Vocabulary | Grammar | Creative Expression | | Total |
| | | | | | | | | | | | | Oral | Written | |
| 1–2 | Weightage | 60% | 20% | – | 20% | 100% | 10% | 30% | 10% | 30% | – | 10% | 10% | 100% |
| | Marks | 30 | 10 | – | 10 | 50M | 5 | 15 | 5 | 15 | – | 5 | 5 | 50M |
| 3–5 | Weightage | 20% | 20% | 20% | 40% | 100% | 10% | 10% | 10% | 10% | 10% | 10% | 40% | 100% |
| | Marks | 10 | 10 | 10 | 20 | 50M | 5 | 5 | 5 | 5 | 5 | 5 | 20 | 50M |
| 6–9 | Weightage | 20% | 20% | 20% | 40% | 100% | 10% | 15% | 5% | 10% | 10% | 10% | 40% | 100% |
| | Marks | 10 | 10 | 10 | 20 | 50M | 10 | 15 | 5 | 10 | 10 | 10 | 40 | 100M |

## పరిసరాల విజ్ఞానం – 3, 4, 5 తరగతులు

| అంశం | ఫార్మేటివ్ | | | | | సమ్మేటివ్ | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | పిల్లల భాగస్వామ్యం, ప్రతిస్పందనలు | రాత అంశాలు | ప్రాజెక్టు పనులు | లఘు పరీక్ష | మొత్తం | విషయావగాహన | ప్రశ్నించడం | ప్రయోగాలు | సమాచార నైపుణ్యాలు | బొమ్మలు/పటాలు | ప్రశంస విలువలు | మొత్తం |
| భారత్వం | 20% | 20% | 20% | 40% | 100% | 40% | 10% | 10% | 20% | 10% | 10% | 100% |
| మార్కులు | 10 | 10 | 10 | 20 | 50M | 20 | 5 | 5 | 10 | 5 | 5 | 50M |

## గణితం

| తరగతి | అంశం | ఫార్మేటివ్ | | | | | సమ్మేటివ్ | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | పిల్లల భాగస్వామ్యం, ప్రతిస్పందనలు | రాత అంశాలు | ప్రాజెక్టు పనులు | లఘు పరీక్ష | మొత్తం | సమస్యా సాధన | | కారణాలు నిరూపణలు | | వ్యక్తపరచడం | | సంబంధాలు | | ప్రతిపాదించడం | | మొత్తం |
| | | | | | | | మౌ | రా | మౌ | రా | మౌ | రా | మౌ | రా | మౌ | రా | |
| 1-2 | భారత్వం | 20% | 20% | 20% | 40% | 100% | 10% | 40% | 10% | - | - | 10% | 10% | - | 10% | 10% | 100% |
| | మార్కులు | 10 | 10 | 10 | 20 | 50M | 5 | 20 | 5 | - | - | 5 | 5 | - | 5 | 5 | 50M |
| 3-5 | భారత్వం | 20% | 20% | 20% | 40% | 100% | 50% | | 20% | | 10% | | 10% | | 10% | | 100% |
| | మార్కులు | 10 | 10 | 10 | 20 | 50M | 25 | | 10 | | 5 | | 5 | | 5 | | 50M |
| 6-9 | భారత్వం | 20% | 20% | 20% | 40% | 100% | 40% | | 20% | | 15% | | 10% | | 15% | | 100% |
| | మార్కులు | 10 | 10 | 10 | 20 | 50M | 40 | | 20 | | 15 | | 10 | | 15 | | 100M |

## సామాన్య శాస్త్రం - 6-9 తరగతులు

| అంశం | ఫార్మేటివ్ | | | | | సమ్మేటివ్ | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | పిల్లల భాగస్వామ్యం, ప్రతిస్పందనలు | రాత అంశాలు | ప్రాజెక్టు పనులు | లఘు పరీక్ష | మొత్తం | విషయావగాహన | ప్రశ్నించడం | ప్రయోగాలు | సమాచార నైపుణ్యాలు | బొమ్మలు/పటాలు | ప్రశంస, నిత్యజీవిత విలువలు, వినియోగం, జీవవైవిధ్యం | మొత్తం |
| భారత్వం | 20% | 20% | 20% | 40% | 100% | 40% | 10% | 10% | 15% | 10% | 15% | 100% |
| మార్కులు | 10 | 10 | 10 | 20 | 50M | 40 | 10 | 10 | 15 | 10 | 15 | 100M |

## సాంఘిక శాస్త్రం - 6-9 తరగతులు

| అంశం | ఫార్మేటివ్ | | | | | సమ్మేటివ్ | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | పిల్లల భాగస్వామ్యం, ప్రతిస్పందనలు | రాత అంశాలు | ప్రాజెక్టు పనులు | లఘు పరీక్ష | మొత్తం | విషయావగాహన | చదివి వ్యాఖ్యానించడం | సమాచార నైపుణ్యాలు | సమకాలిన అంశాలపై ప్రతిస్పందన | పట నైపుణ్యాలు | ప్రశంశ | మొత్తం |
| భారత్వం | 20% | 20% | 20% | 40% | 100% | 40% | 10% | 15% | 10% | 15% | 10% | 100% |
| మార్కులు | 10 | 10 | 10 | 20 | 50M | 40 | 10 | 15 | 10 | 15 | 10 | 100M |

# 9. సంగ్రహణాత్మక మూల్యాంకనం - నమూన ప్రశ్నపత్రాలు

## సంగ్రహణాత్మక మూల్యాంకనం – తెలుగు

### రాత పరీక్ష – ప్రశ్నపత్రం

| | | | |
|---|---|---|---|
| విద్యార్థి పేరు : | ______________________ | తరగతి : | 5వ తరగతి |
| క్రమసంఖ్య : | ______________________ | మార్కులు : | 40 |

**I. సామర్థ్యం : ధారాళంగా చదవడం – అర్థంచేసుకోవడం**

**1. కింది గేయాన్ని చదవండి. ప్రశ్నలకు ఒక్కో వాక్యంలో జవాబులు రాయండి.** (1 × 5 = 5 మా)

ఈ తోట మా తోట – ఇంపుల మూట
ప్రీతి రసముల ఊట – ప్రియముల బాట
చిన్ని మొక్కలు మాకు – చిన్ని తమ్ముళ్ళు
చిన్నితీవలు మాకు – చిన్ని చెల్లెళ్లు
నిజమైన ప్రేమతో – నీళ్ళు పోస్తాము
శ్రద్ధగా దినదినం – వృద్ధి చేస్తాం

1. ప్ర: పై పంక్తులు ఏ పాఠంలోనివి?
2. ప్ర: ఆట, మాట ….. ఇలాంటి ప్రాస పదాలు గేయంలో ఏమేమి ఉన్నాయి?
3. ప్ర: పిల్లలు తమ్ముళ్ళు, చెల్లెళ్ళు అని వేటిని అనుకుంటున్నారు?
4. ప్ర: మొక్కలకు నీళ్ళు ఎలా పోస్తామని చెపుతున్నారు?
5. ప్ర: "వృద్ధి చేస్తాం" అని పిల్లలు వేటి గురించి పాడుతున్నారు?

**2. కింది పేరా చదవండి. ఐదు ప్రశ్నలు తయారుచేయండి.** (1 × 5 = 5 మా.)

ప్రతి మనిషికి తెలివితేటలు ఉండాలి. కేవలం తెలివితేటలు గలవాడైతేనే ప్రయోజనం లేదు. తెలివితేటలకు తోడు 'సమయస్ఫూర్తి' కూడా ఉండాలి. 'సమయస్ఫూర్తి' అంటే సమయానికి తగ్గట్లుగా ఆలోచన చేయటం. ఇది నేర్చుకుంటే వచ్చేది కాదు. ఆయా పరిస్థితుల కనుగుణంగా, ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వ్యవహరించే విజ్ఞతనే 'సమయస్ఫూర్తి' అంటారు. ఒక్కొక్క సమయంలో అనుకోని, ఊహించని ప్రమాదాలు వచ్చి పడుతుంటాయి. అలాంటి సమయాలలో, సమయస్ఫూర్తిని ప్రదర్శించి ఆ ప్రమాదాల నుండి బయటపడడం నేర్చుకోవాలి. రానున్న ఆపదను ముందుగానే పసిగట్టి తరుణోపాయాన్ని ఆలోచించగలిగేది తెలివితేటలు అయితే, ఊహించని ప్రమాదాలు హఠాత్తుగా వచ్చి పైన పడినప్పుడు వాటి నుండి తప్పించుకోగల శక్తిని 'సమయస్ఫూర్తి' అంటారు. తెలివితేటలకు సమయస్ఫూర్తి తోడైనప్పుడే జీవితంలో రాణించగలుగుతారు. కనుక ప్రతి వ్యక్తికీ 'సమయస్ఫూర్తి' ఉండాలి.

1. ______________________________________
2. ______________________________________

3. __________
4. __________
5. __________

**II. ఆలోచించి సొంతమాటల్లో రాయడం (స్వీయరచన)**

**1. కింది ప్రశ్నలలో ఒకదానికి సమాధానాన్ని పది పంక్తుల్లో రాయండి.** 1 × 5 = 5 మా.

(అ) మీకు నచ్చిన ఒక పండుగ గురించి రాస్తూ, ఆ పండుగ జరుపుకోవడానికి వెనుక గల కారణాలను, కలిగే లాభాలను రాయండి.

(ఆ) ఆహారపదార్థాలను వృథాచేయడంవల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, అవి తగ్గాలంటే మీరిచ్చే సూచనలు రాయండి.

**2. కింది ప్రశ్నలలో ఐదింటికి రెండేసి పంక్తుల్లో సమాధానాలు రాయండి.** 2 × 5 = 10 మా.

(అ) 'మూడు పువ్వులు ఆరుకాయలుగా వర్ధిల్లడం' అంటే మీకేమి అర్థం అయిందో రాయండి.

(ఆ) సూర్యుణ్ణి మహత్తర శక్తిగా భావిస్తూ ఆరాధించడం ఆచారంగా వస్తోంది కదా! ఎందుకు?

(ఇ) 'పుస్తకం మన నేస్తం లాంటిది' దీన్ని మీరెలా సమర్థిస్తారో రాయండి.

(ఈ) ఎటువంటి వారికి మనం సహాయం చేయాలి? మీరు అలా చేస్తే ఎలాంటి అనుభూతి పొందుతారు?

(ఉ) మీరు చూసిన ప్రదేశాలలో / దర్శనీయ స్థలాలలో 'ఇది అందరూ చూడవలసిన ప్రదేశం' అనిపించిన దాని గురించి రాయండి.

(ఊ) మంచి నీటి కోసం వెళ్ళిన రామన్న అక్కడి పరిస్థితి చూసి బేజారయ్యాడు కదా! అటువంటి పరిస్థితి ఏర్పడడానికి కారణాలు ఏమై ఉంటాయో రాయండి.

## III. సృజనాత్మకత

**1. కింది వాటిలో ఏదైనా ఒక దాన్ని గురించి రాయండి.** 1 × 5 = 5 మా.

(అ) అన్నం యొక్క గొప్పదనాన్ని వివరిస్తూ రైతుశ్రమ తెలియజేసేలా మీరు ఒక చిన్న గేయం రాయండి.

(ఆ) విద్యుత్తు పొదుపుచేయుట గురించి మీరు పాఠశాలలోని బాలసభ సమావేశంలో మాట్లాడాలనుకున్నారు. అందుకోసం ఒక సందేశాన్ని తయారుచేసి రాయండి.

(ఇ) మీరు తోటలోకి వెళ్ళగా అక్కడ రంగురంగుల సీతాకోకచిలుకలు కనబడ్డాయి. మీరు ఒకదాన్ని పట్టుకోవాలని చూడగా ఆశ్చర్యంగా అది మీతో మాట్లాడింది. మీ సీతాకోక చిలుక ఏమని అందో, అందుకు మీరేమన్నారో ఊహించి సంభాషణల రూపంలో రాయండి.

**IV. పదజాలం/ వ్యాకరణాంశాలు**

**1. కింది వాటికి సూచించిన విధంగా సమాధానాలు రాయండి.** 5 × 1 = 5 మా.

(అ) పిసినారి పాపయ్య పశ్చాత్తాపంతో కుమిలిపోయాడు. గీత గీసిన పదానికి అర్థం రాయండి. ఆపదాన్ని ఉపయోగించి ఓ సొంతవాక్యం రాయండి.

________________

(ఆ) కింది వాక్యంలో గీతగీసిన పదానికి బహువచనంతో వాక్యాన్ని మళ్ళీ రాయండి.

మా ఊరిలో ప్రదర్శన ఏర్పాటు చేశారు.

(ఇ) కింది పదాన్ని వేరు వేరు సందర్భాలలో వేర్వేరు అర్థాలు వచ్చేలా వాక్యాలు రాయండి.

తేలు : ________________

________________

(ఈ) రైతు, కాపలా, పొలం, ఈ పదాలతో సొంతవాక్యాన్ని రాయండి.

________________

(ఉ) కింది పదాలను వరుసక్రమంలో ఉంచి రాయండి.

దారం, ప్రత్తి, దుస్తులు, నేయడం

________________

**2. కింది ప్రశ్నలకు సూచించిన విధంగా సమాధానాలు రాయండి.** 5 × 1 = 5 మా.

(అ) కవిత, అనిరుధ్‌లు సంతకు వెళ్ళారు. ఈ వాక్యం ఏ కాలాన్ని తెలియజేస్తుంది?

________________

(ఆ) రాధిక పాఠం చదివి, జవాబులు రాసింది. ఈ వాక్యాన్ని విడదీసి రెండు వాక్యాలుగా రాయండి.

________________

(ఇ) కింది వాక్యంలో విభక్తుల కింద గీత గీయండి.

భానుతేజ, వాఙ్మయితో బాసర ఆలయం యొక్క గొప్పదనం గురించి చెప్పాడు.

(ఈ) కింది వాక్యంలో కర్తకు ముందు విశేషణం చేర్చి వాక్యాన్ని తిరిగి రాయండి.

కుందేలు సింహాన్ని బావి వద్దకుతీసుకెళ్ళింది.

________________

(ఉ) కింది క్రియాపదాల ఆధారంగా సంశ్లిష్ట వాక్యాన్ని రాయండి.

తెచ్చి, నాటింది.

________________

# సంగ్రహణాత్మక మూల్యాంకనం – తెలుగు

## రాత పరీక్ష – ప్రశ్నపత్రం

విద్యార్థి పేరు : ____________________ తరగతి : 7వ తరగతి

క్రమసంఖ్య : ____________________ మార్కులు : 90

### I. ధారాళంగా చదవడం, అర్థంచేసుకోవడం

**1) కింది పద్యాన్ని చదవండి. పద్యం ఆధారంగా 5 ప్రశ్నలను తయారుచేయండి.** (10 మార్కులు)

సీ. వేణువులూదుచు వివిధ రూపములతో
గంతులు వైతురు కౌతుకమున,
గురుకంబళాదుల గోవృషంబులుబన్ని
పరవృషభము లని ప్రతిభటింతు
రల్లులు దట్టించి యంఘ్రుల గజ్జెలు
మెరయు దన్నుదు రోలి ముమ్మరముగఁ
బన్నిదంబులు వైచిఫలమంజరులఁ గూల్చి
వ్రేటులాడుదురు ప్రావీణ్యమొప్ప.

1వ ప్రశ్న ____________________

2వ ప్రశ్న ____________________

3వ ప్రశ్న ____________________

4వ ప్రశ్న ____________________

5వ ప్రశ్న ____________________

**2) కింది పేరా చదవండి. తప్పు (✗) ఒప్పు (✓) లను గుర్తించండి.** (5 మార్కులు)

శంకరాచార్యులు, మహావీరుడు, బుద్ధుడు, కబీర్, చైతన్యుడు, నామదేవ్ వంటివాళ్ళు భారతదేశంలో కాలినడకన తిరిగారు. వారు కావాలనుకొంటే గుర్రాలమీద తిరగగలిగేవారే. కాని వారంతా వేగంగా నడిచే వాహనాన్ని అభిలషించలేదు. ప్రజల ఆలోచనా ప్రక్రియలో మార్పు తేవాలని వారందరు అనుకోవడమే అందుకు కారణం. పాదయాత్రే తగిన యాత్రా సాధనమని వారు విశ్వసించారు. దేశమంతా కాలినడకన తిరిగారు. అయితే ఈనాటి యుగంలో పాదయాత్రని గురించి యోచించడమే విడ్డూరంగా ఉంటుంది. కాని ప్రశాంతంగా యోచిస్తే అంతకంటే మించిన మంచి సాధనం మరొకటి లేదని చెప్పక తప్పదు.

అ) ప్రజల ఆలోచనా ప్రక్రియలో మార్పుతేవడానికే పాదయాత్రను ఎంచుకున్నారు. (   )

ఆ) పై పేరాలోని అంశాన్ని శంకరాచార్యుడు చెప్పాడు. (   )

ఇ) ఈనాడు పాదయాత్ర గురించి ఆలోచించడం విడ్డూరమేమీ కాదు. (   )

ఈ) ప్రజల మధ్య తిరిగినప్పుడే ఆత్మవిశ్వాసం కలుగుతుంది. (   )

ఉ) మహావీరుడు, బుద్ధుడు, కబీరు, చైతన్యుడు, గుర్రాల మీదనే తిరిగారు. (   )

**3) కింది పేరా చదవండి. ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** (5 మార్కులు)

ఆసియా దేశాల్లో పేదలు తమ రోజువారీ ఆదాయంలో సుమారు 60 శాతం మేరకు ఆహారంపై ఖర్చుచేస్తారు. అందువల్ల ఆహారధరలు పెరిగితే ఆకలి సమస్య తీవ్రం కావడంతోబాటు, తమ పిల్లల విద్య, ఆరోగ్యంపై ఖర్చుచేయగల సామర్థ్యాన్ని కూడా వారు కోల్పోతారు. వాస్తవానికి ఇటీవలి కాలంలో సహస్రాభివృద్ధి లక్ష్యాల్లో ముఖ్యమైన పేదరికాన్ని తగ్గించుకునే దిశగా ఆసియా దేశాలు మంచి ఫలితాలను సాధించాయి. ఇందుకు కారణం ఆర్థిక వృద్ధి రేటును పెంచుకోవడమే. కానీ, ఇటీవల భారీగా పెరుగుతున్న ఆహార ద్రవ్యోల్బణం ఈ విజయాలను దెబ్బతీసే అవకాశం ఉంది.

అ) పై పేరాలో ఏ విషయం గురించి చెప్పబడింది?

ఆ) ఆహార ధరలు పెరిగితే కలిగే నష్టాలు ఏంటి?

ఇ) ఆసియా దేశాలు మంచి ఫలితాలను సాధించడానికి కారణం ఏంటి?

ఈ) పై పేరాలో మీరు ముఖ్యమని భావించిన 3 అంశాలు ఏవి?

ఉ) పై పేరాకు మీరైతే ఏమి శీర్షికను నిర్ణయిస్తారు?

**II. రాయడం (స్వీయరచన)**

**1. కింది ప్రశ్నలలో ఏవైనా 2 ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (వ్యాసరూప ప్రశ్నలు)** (2 × 10 = 20 మార్కులు)

అ) తెలుగు భాష గొప్పదనం గురించి మీ సొంతమాటల్లో రాయండి.

ఆ) పేదలకు ఉపకారం చేయడానికి ఏ ఏ దానాలు చేయవచ్చు. మీరైతే ఏం చేస్తారు? ఎలా చేస్తారు?

ఇ) బలరామకృష్ణుల ఆటల గురించి పాఠంలో చదువుకున్నారుకదా! మీరు మీ మిత్రులతో కలిసి ఇష్టపడి ఆడే ఆట ఏది? ఎలా ఆడతారో రాయండి.

ఈ) ఆవు, పులి కథకు 'ఆడినమాట' అనే పేరు సరైనదేనా మీ అభిప్రాయం రాయండి.

**2. కింది లఘుప్రశ్నలలో ఏవైనా 5 ప్రశ్నలకు 4 వాక్యాలలో సమాధానాలు రాయండి.** (5 × 2=10 మార్కులు)

అ) 'దయ కలిగి ఉండడం' అంటే ఏమిటి?

ఆ) 'ప్రకృతితో స్నేహం' గురించి మీరు ఏమి గ్రహించారు?

ఇ) మిమ్మల్ని 'ప్రకటన' తయారుచేయమంటే దేని గురించి తయారుచేస్తారు? ఎందుకు చేస్తారు?

ఈ) "ఆడపిల్లలు, మగపిల్లలు అందరూ సమానమే" దీన్ని మీరు ఎలా సమర్థిస్తారు?

ఉ) 'శిల్పకళ' గురించి మీ సొంత మాటల్లో రాయండి.

ఊ) కరపత్రం తయారుచేయమంటే మీరైతే దేని గురించి తయారుచేస్తారు? అందుకు ఏ ఏ అంశాలు మీకు తెలియాలి?

**III. సృజనాత్మకత** (2 × 10 = 20 మార్కులు)

**1. కింది వాటిలో ఏవైనా రెండింటి గురించి రాయండి.**

అ) 'ఆడపిల్లల చదువు' గురించి 5 నినాదాలను తయారుచేయండి.

ఆ) ఆవు–పులి కథ ఆధారంగా ఆవు ఏకపాత్రను (ఆత్మకథ) రాయండి.

ఇ) పుస్తకాల గొప్పతనాన్ని తెలుపుతూ ఒక కవిత రాయండి.

**IV. పదజాలం/ వ్యాకరణాంశాలు**

**1. కింది వాక్యాలలో గీతగీసిన పదాలతో సొంతవాక్యాలు రాయండి.** (1 × 5 = 5 మార్కులు)

అ) సాగర తీరంలో <u>సూర్యోదయం</u> అద్భుతంగా ఉంటుంది.

---

ఆ) శిల్పి అంత బాగా శిల్పాలు చెక్కడం <u>పూర్వజన్మ సుకృతం.</u>

---

ఇ) ఈ ఆట ఆడడం రాజేష్‌కు <u>కొట్టినపిండి</u>.

---

ఈ) కార్యదీక్షుడు ఎన్ని అవరోధాలు ఎదురైనా <u>లెక్కచేయడు</u>.

---

ఉ) మనకు మంచి మార్గం చూపేవాళ్ళే <u>మార్గదర్శకులు</u>.

---

**2. కింది పేరా చదవండి. సూచించిన విధంగా రాయండి.** (1 × 5 = 5 మార్కులు)

ఇసుకవేస్తే రాలనంతగా ప్రజలు గుంపులు గుంపులుగా వస్తున్నారు. కంగారుతో, భయంతో, ఏవేవో అనుమానాలతో గుసగుసలాడుతున్నారు. నిత్యం సహృదయులను, కళాభిమానులను ఆకర్షించే సాహిత్య చర్చలు, కళా ప్రదర్శనలు ఎవర్నీ ఆకర్షించడం లేదు. తమ స్వార్థం కోసం ఆలోచించే మనుషులు మాత్రం గుండెలు బాదుకుంటున్నారు.

అ) పై పేరాలో 'గుంపు' అనే పదానికి నానార్థాలను రాయండి.

---

ఆ) పేరాలో రెండు జాతీయాలు ఉన్నాయి. అవేంటో రాయండి.

---

---

ఇ) 'ప్రతిరోజూ' అనే అర్థం ఇచ్చే పదం పై పేరాలో ఏది ఉంది? దాన్ని ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి.

---

ఈ) పేరాలో స్వార్థం అనే పదానికి వ్యతిరేకార్థక పదంలో తిరిగి వాక్యం రాయండి.

______________________________

______________________________

ఉ) గుసగుసలాడుతున్నారు. ఇలా పునరావృత పదాలను ఏవేని రెండింటిని ఉపయోగించి వాక్యాలు రాయండి.

______________________________

______________________________

**3. కింది పదాలను విడదీయండి. సంధి పేరు రాయండి.** (1 × 5 = 5 మార్కులు)

అ) 'పట్టపగలు' ______________________________

ఆ) మధువొలికె ______________________________

ఇ) రాజేంద్రుడు ______________________________

ఈ) సమైక్యం ______________________________

ఉ) చిట్టడవి ______________________________

**4. కింది ప్రశ్నలను సూచించిన విధంగా రాయండి.**

అ) ప్రకృతిలో రంగు రంగుల సీతాకోక చిలుకలు, పచ్చని చెట్లు చూడడం వల్ల మనకు ఆనందం కలుగుతుంది. ఈ వాక్యాలలోని విభక్తి ప్రత్యయాల కింద గీత గీయండి. విభక్తిపేరు రాయండి. (2 మార్కులు)

______________________________

______________________________

ఆ) కింది సమాస పదాలకు విగ్రహవాక్యం రాయండి. సమాసం పేరు రాయండి. (2 మార్కులు)

రెండు జడలు ______________________________

కూరగాయలు ______________________________

ఇ) అంత్యానుప్రాస అలంకారానికి ఉదాహరణ రాయండి. (1 మార్కు)

______________________________

# सारांशात्मक मूल्यांकन - हिंदी (द्वितीय भाषा)
## लिखित प्रश्न पत्र - सातवीं कक्षा (7)

**छात्र का नामः..............................** **कुल अंक : 90**

**I. पढ़ो (10 अंक)**

1. **नीचे दी गयी कविता पढ़िए।** 5 अंक

मन करता है चिड़िया बनकर
चीं-चीं-चूँ-चूँ शोर मचाऊँ।
मन करता है चरखी लेकर
पीली-लाल पतंग उड़ाऊँ।

अब इन प्रश्नों के उत्तर सही विकल्प से दीजिए।

(अ) कवि क्या बनना चाहता है? ( )

(क) चिड़िया (ख) गाय (ग) आदमी

(आ) कवि कैसे शोर मचाना चाहता है? ( )

(क) कू-कू (ख) चीं-चीं-चूँ-चूँ (ग) भौ-भौ

(इ) कवि क्या उड़ाना चाहता है? ( )

(क) गुब्बारा (ख) पत्ता (ग) पतंग

(ई) चरखी का संबंध किससे है? ( )

(क) गुब्बारा (ख) पत्ता (ग) पतंग

(उ) इस कविता के कवि कौन हैं? ( )

(क) माखनलाल (ख) सुरेंद्र विक्रम (ग) कबीर

2. **नीचे दिया गया अनुच्छेद पढ़िए।** 05 अंक

मेरा नाम संगीता है। मैं सातवीं कक्षा में पढ़ती हूँ। मैं स्वास्थ्य समिति की सदस्या हूँ। हमारी पाठशाला में सोमवार को दाँतों की जाँच करते हैं। मंगलवार को सर और बालों की जाँच करते हैं। बुधवार को आँखों की जाँच करते हैं। गुरुवार को नाखून की जाँच करते हैं। शुक्रवार को हाथ-पैरों की जाँच करते हैं। शनिवार को पौष्टिक भोजन की जानकारी देते हैं।

**अब इन प्रश्नों के उत्तर दीजिए।**

प्रः सोमवार को क्या करते हैं।

उः ..........................................................

प्रः बुधवार को क्या करते हैं।

उः ..........................................................

प्रः संगीत किस कक्षा में पढ़ती है?

उः ..........................................................

प्रः नाखून की जाँच किस दिन करते हैं?

उः ..........................................................

प्रः पौष्टिक आहार की जानकारी कब देते हैं?

उः ..........................................................

3. **जोड़ी बनाइए।** 05 **अंक**

| | |
|---|---|
| कोयल | डरकर भागने लगा। |
| पेड़ | कंजूस था। |
| हिंदी | मीठे गीत सुनाती है। |
| खरगोश | हमारी राजभाषा है। |
| सेठ | हमें छाया देते हैं। |

4. **हाँ या नहीं में उत्तर दीजिए।** 05 **अंक**

**(अ)** पतंग दौड़ती है। (      )

**(आ)** चिड़िया उड़ती है। (      )

**(इ)** पेड़ चलते हैं। (      )

**(ई)** हाथी एक पक्षी है। (      )

**(उ)** हमें रोज स्नान करना चाहिए। (      )

## II. लिखो (10 अंक)

1. **नीचे दिये गये प्रश्नों में से किन्हीं दो के उत्तर** 6-8 **पंक्तियों में दीजिए।** 2X6=12**अंक**

**(अ) 'मन करता है' कविता का भाव अपने शब्दों में लिखिए।**

**(आ) हिंदी सीखने से क्या लाभ हैं?**

**(इ) पेड़ ने अमर की सहायता कैसे की?**

**(ई) 'आसमान गिरा' कहानी अपने शब्दों में लिखिए।**

2. नीचे दिये गये प्रश्नों में से किन्हीं छह प्रश्नों के उत्तर 2-3 पंक्तियों में दीजिए। 6X3=18अंक

(अ) 'मन करता है' कविता में बालक क्या-क्या बनना चाहता है?

(आ) हम हिंदी कैसे सीख सकते हैं?

(इ) खरगोश के पीछे कौन-कौन भाग रहे थे?

(ई) अड़ोस-पड़ोस की सफ़ाई के लिए क्या करना चाहिए? लिखिए।

(इ) 'कंजूस सेठ' कहानी से तुमने क्या सीखा?

(ई) पेड़ से हमें क्या-क्या लाभ हैं?

(उ) मेधा ने प्रधानाध्यापक को पत्र क्यों लिखा?

(ऊ) सेठ नारियल के पेड़ पर क्यों चढ़ा?

## III. सृजनात्मक अभिव्यक्ति


1. किसी एक विषय पर निबंध लिखिए। 1X8=8 अंक


(अ) हिंदी (आ) हमारा स्वास्थ्य

2. कोई एक पत्र लिखिए। 1X7=7 अंक

(अ) बीमार पड़ने पर छुट्टी माँगते हुए कक्षाध्यापक के नाम पत्र लिखिए।
(आ) मेला देखने की अनुमति माँगते हुए प्रधानाध्यापक के नाम पत्र लिखिए।

3. संकेत के आधार पर पेड़ के बारे में लिखिए। 1X5=5 अंक



## IV. भाषा की बात

### शब्द भंडार

1. शब्दों के अर्थ लिखिए। अपने वाक्यों में प्रयोग कीजिए। 3X2=6 अंक

(अ) आसमान (आ) पेड़ (इ) विद्यालय

2. रेखांकित शब्द का विलोम उसी वाक्य में पहचनाकर लिखिए। 2X1=2 अंक

(अ) वह <u>शहर</u> से बहुत दिनों बाद गाँव लौटा।

(आ) सेठ पेड़ पर <u>चढ़</u> गया, लेकिन उतर नहीं सका।

3. मुहावरे का वाक्य प्रयोग कीजिए। 2X1=2 अंक

(अ) मन करना (आ) अकड़ दिखाना

4. मुहावरे का वाक्य प्रयोग कीजिए। 2X1=2 अंक

(अ) मन करना (आ) अकड़ दिखाना

**व्याकरणांश**

5. रेखांकित शब्द का लिंग बदलकर वाक्य फिर से लिखिए। 3X1=3 अंक

(अ) <u>लड़का</u> दौड़ रहा है।

(आ) <u>शेर</u> शिकार करता है।

(इ) <u>सेठ</u> बड़ा कंजूस था।

6. रेखांकित शब्द का वचन बदलकर वाक्य फिर से लिखिए। 3X1=3 अंक

(अ) <u>तितली</u> उड़ रही है।

(आ) आम का <u>पेड़</u> हरा-भरा होता है।

(इ) <u>लड़की</u> पढ़ रही है।

7. शब्द-भेद पहचानिए। 2X1=2 अंक

(अ) वाक्य में संज्ञा शब्द लिखिए।

- अमर सो रहा है।

(आ) वाक्य में सर्वनाम पहचानिए।

- वह खेल रहा है।

8. वर्तनी शुद्ध कीजिए। 2X1=2 अंक

(अ) दोसत (आ) चरकी

## SUMMATIVE MODEL TEST PAPER

**Class: III** **Marks – 40** **Subject - English**

Name of the student: ....................... Roll No: .............

**Read the following conversation:**

Mr. Bat : The tea is good

Mr. Book : Yes it is

Mr. Bat : You know children like me very much

Mr. Book : They like me even more

Mr. Bat : I think children like playing

Mr. Book : But children enjoy reading too

Mr. Bat : Playing gives them joy and health too.

Mr. Book : Reading also is joyful and helps to learn.

**Task- 1** **(5 Marks)**

**I. Answer the following questions:**

1) Who are talking in the above conversation?

A. ______________________________________________

2) What are they talking about ?

A.______________________________________________

3) Which character do you like? Why?

A. ______________________________________________

**4. Read the following sentences. Arrange them in correct order.**


a) Children like both the bat and the book

b) The bat and the book were having tea

c) The book said that children liked it more

d) The bat thought that children liked it.

**Now look at the Picture of the bat and the book**



**Task – 2 :** **(5 Marks)**

Describe the above picture in about 5 sentences, in a paragraph.

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

**<u>Read the following narrative:</u>**

While the bat and the book were talking they heard a cry . "Help , help "

They saw a rat running away and a pencil laughing at the rat . The book walked towards the pencil and asked why it was laughing. The pencil told how it frightened the rat.

**Task- 3:** **(10 Marks)**

**What could be the possible conversation between the book and the pencil write it below.**

The book : - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

The pencil : - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

The book : ----------------------------------

The pencil : ----------------------------------

The book : Why did you draw a cat ?

The pencil : ----------------------------------

**Continue reading the narrative :**

Meanwhile the bat joined the book and the pencil . They started talking and laughing. Suddenly they became quiet . They saw Chintu coming into the room. He walked straight to them.

Chintu put the pencil in the box . And then he put away the book in his school bag.

**Task- 4:** **(5 marks)**

What other things would Chintu's bag have? Write them below.

| | |
|---|---|
| 1. ----------- | 6 ----------- |
| 2. ----------- | 7. ----------- |
| 3. ----------- | 8. ----------- |
| 4. ----------- | 9. ----------- |
| 5. ----------- | 10. ----------- |

**Continue the narrative:**

Chintu took out his homework book. He read the poem given in his notebook.

I have a book

To read and write

I have a pencil

To write and draw

**Task – 5 :** **(5 marks)**

**Add a few more lines to the above poem**

-------------------------------------------------------

-------------------------------------------------------

-------------------------------------------------------

**Task – 6:** **(2x5=10 marks)**

a) Read the following passage. Observe the underlined parts . Make necessary corrections and rewrite the passage.

One day the little (1) red hen found a grain of wheat . Who will plant this grain of wheat (2)

" Not I , " quacked the duck ? (3)

" Not I, (4) grunted the pig .

" Not I , Purred the cat (5)

b) Read the following passage . Complete the paragraph with the help of the words given below.

(under, on, over, through, along)

The train goes ________ forests. It also goes ________ rivers and passes ________ bridges. It also goes ________ mountains. It cannot run ________ roads.

## Class : 3 - Process of awarding marks

**Task – 1 ( Reading Comprehension – 5 marks)**

First three questions carry 1 mark each, If the child writes 1 of 2 sentences correctly using proper word order, given 1 mark each. 4th question carries 2 marks . If the child was able to arrange them in correct orders give 2 marks

**Task- 2 ( Description – 5 marks)** If the child describes the picture with relevant to the context, proper word order, without missing important words and correct word forms, give 5 marks

**Task- 3 ( Conversation – 10 marks)**

If the child writes all dialogues with relevance to the context, proper word order without missing important words and correct forms, (give 2 marks for each in initiation) give 10 marks

**Task- 4 : (Vocabulary - 5 marks)**

Each word with correct spelling carries ½ mark

**Task – 5 : ( Adding lines – 5 marks )**

If the child adds lines with relevant to the context of the rhyme / poem given, give 5 marks (give 1 mark for each line)

**Task – 6 : (Conventions of writing & Grammar - 10 marks)**

a) Each correction carries 1 mark

b) Each correct answer in the blank carries 1 mark

Note: marks for tasks 2,3,5 together carry 20 marks these marks are to be awarded under creative expression.

## Summative Model Test Paper

**Class : VIII** **Marks – 80** **Subject – English**

**Roll No.**

| Reading Comprehension | Conventions of writting | Vocabelary | Grammar | Written Discourses | Total Marks | Grade |
|---|---|---|---|---|---|---|
| | | | | | | |

### I. Read the following story:

Oliver twist was a poor orphan living in an orphanage. One day he asked for more food because the food given to him was very meagre . Asking for more food was considered a big mistake and the board ordered Oliver into instant confinement. A bill was next morning pasted on the outside of the gate offering a reward of five pounds to anybody who would take Oliver Twist off the hands of the parish . In other words , five pounds and Oliver Twist were offered to any man or woman who wanted on apprentice to any trade business or calling.

Now, there was a man who come to the parish to have a look at Oliver and take him away with him. Oliver was called to the white washed room once again. The man was introduced to Oliver as Mr. James Corner. He was thin, with a beard and reddish eyes. He said, " Dear Oliver , will you come with me ?" Oliver was afraid to go with anybody. He was afraid of the red eyes of Mr. James.

**TASK – 1**

**Answer the following:** **(5x2 = 10 Marks)**

1) Why was Oliver ordered into confinement ?

2) Why was a reward of five pounds placed on Oliver ?
What does this show?

3) What would be Oliver's answer to James' question ?

4) Will Mr. James take away Oliver with him? What would happen to Oliver ?

5) Do you think the Parish was right or wrong in selling Oliver ? Why ?

**Continue reading the narrative:**

Oliver had no chance to answer . The head of the board was looking at Oliver as if he would eat away Oliver. Oliver followed Mr.James out of the parish. Mr. James took Oliver to his house. There, James' wife Maria was surprised to see a small poor boy with Mr. James.

**TASK – 2**

**Answer the following questions. (2 X 2 ½ = 5 Marks)**

1. What kind of man was the head of the board?

A:

2. Why, do you think, Mr. James brought Oliver to his home?

A:

**TASK – 3 (1X 5 = 5 marks)**

**Write a possible conversation between Mr. James and his wife Maria.**

Maria : ........................................................................................

James : ........................................................................................

Maria : ........................................................................................

James : I will send him to School

Maria: ........................................................................................

James: ........................................................................................

**Continue reading the narrative:**

Mr. James and Maria had no children. So , they treated Oliver as their own son . They fed him well , and Oliver was admitted to a good school. The teachers there were very kind to Oliver.

" You can come to us whenever you have a problem " , they said to him. He also made friends with some of the boys. They were different from those at the orphanage.

**TASK- 4** **(5 Marks)**

**Write a paragraph on Oliver's thoughts at this point of the story.**

**Continue reading the narrative:**

Oliver continued to go to school for a week now. He started learning things. He felt the school a heaven. He read , played, song and painted. One evening he thought of his old friend, Henry at the orphanage . He wanted to write his experiences at school and home.

**TASK – 5** **(10 marks)**

**Imagine that you are Oliver and write a letter to Henry.**

**Continue reading the narrative:**

Next day when he reached school, he saw many children crowded near the notice board. He asked Rosy, "What's the matter? " Why are so many looking at the notice board? "

"Don't you know? There is a notice about the upcoming painting competitions. "

Oliver had a look at the notice.

*'Interested students shall register their names for the painting competition at Mr. William (Science Teacher).*

**TASK – 6** **(10 Marks)**

**Now prepare similar notices for the following situations.**

a) At a wash basin in a hotel :

b) At a ticket counter in a theatre / bus stop :

c) Near flower plants in a garden :

d) In a reading room of a library :

e) In a hospital :

**Continue reading the narrative :**

Oliver ran to his Science Teacher and registered his name for the painting competition. The next day he brought his colours and painted a beautiful picture.



**TASK- 7** **(10 Marks)**

**Describe the Oliver's picture in your own words.**

**TASK- 8** **(5 Marks)**

**Read the following paragraphs. Fill in the blanks in (b) with the opposites of the underlined words in (a).**

(a) The heads and workers at the orphanage were very <u>cruel</u>. He spoke very <u>harshly</u> to the children there. The children were given <u>meagre</u> food. Oliver was regularly <u>punished</u>. He felt like he was in <u>hell</u>.

(b) When Oliver, came to James's house, he found that Mr and Mrs. James were very ____________ to him. He was given __________ food and even sent to school . The teachers there spoke ______________ to him . He was ____________ for his achievements. The school was like ________ to him.

**TASK – 9**

**Make necessary corrections to the underlined parts in the following conversation .** **(5 Marks)**

The members <u>by</u> this board <u>was</u> very wise and philosophical <u>man</u>. As they turned their attention to the workhouse, they discovered that it was the regular place of public entertainment for the poorer classes. It was the place where they had breakfast, dinner, tea, and <u>the supper</u> all the year round and free; where it was all play and no work. This was really shocking state of affairs, they <u>are</u> of the opinion that <u>poor</u> should be <u>given</u> only two alternatives, Either to starve quickly outside the workhouse, <u>nor</u> gradually inside the house. With this view, they decided that the inmates of the workhouse would be issued three meals of thin gruel a day, with <u>a</u> onion twice a <u>weak</u>.

**TASK - 10**

**Read the following paragraph.** **(5 marks)**

'I heard somebody *comeing* in a car. Who is it'

'I told you, its Gopi.'

'But Gopi is in Delhi, isn't he'

'Yes, *Amma*, it's me Ive come from delhi.'

'Who did Gopi marry?' *Amma* said, suddenly lowering her voice 'I mean, what's his wife's name?'

'Don't say you've forgoten her name too. don't you remember, Vimala, District Collector Nambiar's eldest daughter?' Gopi's sister said

**Supply full stops (.), question marks (?), Commas (,) quotation marks ('.....' ) capital letters, apostrophes (') etc., wherever necessary and correct the wrongly spelt words in italicized parts.**

**Read the following passage**

Satyam was too big in his aspiration and too small in his achievements. He faced many hardships in his childhood. He had a strong desire to learn Kuchipudi. In spite of that, he was humiliated by a teacher in his village. The teacher said, "Don't attempt to learn Kuchipudi again. You are unfit for it". He made this comment in the presence of his friends! Some ridiculed him. Yet, some others sympathized with him. And then, died his father. He had to feed four sisters and mother. Beyond this Satyam was interested in nothing but his favourite art form with some rudimentary knowledge in it. That is hardly of any use to a person with a lofty desire!

**TASK – 11** **(5 Marks)**

Now, frame five questions based on the above paragraph. (Yes / No Questions or 'Wh' Questions)

1. ....................................................................................
2. ....................................................................................
3. ....................................................................................
4. ....................................................................................
5. ....................................................................................

**TASK – 12** **(5 Marks)**

**Read the following paragraph carefully. Write the different meanings of the word 'present' in the space provided.**

Last Sunday, I attended Lahari's birthday party. All her family members and friends were present (1) there. In the beginning of the party, Lahari's father presented (2) Ms.Mrunalini Guptha, the world number one Kathak artist at present (3). Ms. Guptha did present (4) a scintillating show. I enjoyed the party a lot. At the end, I gave Lahari a marvellous present (5).

1. ....................................................................................
2. ....................................................................................
3. ....................................................................................
4. ....................................................................................
5. ....................................................................................

***Challenges***

*"I have come to a frightening conclusion. I am the decisive element in the classroom. It is my personal approach that creates the climate. As a teacher I possess tremendous power to make a child's life miserable or joyous. I can be an instrument of inspiration or a tool of torture. I can humor or humiliate, heal or hurt. In all situations it is my response that decides whether crisis will be escalated or de-escalated, and a child humanized or dehumanized."*

# సంగ్రహణాత్మక (సమ్మేటివ్) ప్రశ్నా పత్రం - గణితం

**విద్యార్థి పేరు :** ______________________ **తరగతి : 3వ తరగతి**

## I. భావనల అవగాహన, సమస్యా సాధన (25 మార్కులు)

1\. ఎ) ఒక రోజు క్రికెట్‌లో ఇండియా జట్టు 326 పరుగులు చేసింది. శ్రీలంక ఆడుతూ 179 పరుగు చేసింది. అయిన శ్రీలంక గెలవడానికి ఇంకా ఎన్ని పరుగులు చేయాలి? (5 మార్కులు)

(లేదా)

బి) రమ వయస్సు 37 సంవత్సరాలు సీత వయస్సు రమ వయస్సు కన్నా 18 సంవత్సరాలు ఎక్కువ అయిన సీత వయస్సు ఎంత?

2\. ఎ) ఒక గ్లాసు 3 కప్పుల నీరుతో నిండుతుంది. అదే గ్లాసుతో 4 సార్లు నీటిని పోసి ఒక పాత్రను పూర్తిగా నింపవచ్చు. అయితే అదే పాత్రను పూర్తిగా నింపడానికి ఎన్ని కప్పుల నీరు అవసరమవుతుంది? (5 మార్కులు)

(లేదా)

బి) 5వ తరగతిలో 50 మంది విద్యార్థులున్నారు. వీరిని 5గురు చొప్పున గ్రూపులు చేస్తారు. అయితే ఎన్ని గ్రూపులు ఏర్పడినవి?

3\. 276 + 98 = ? ($2\frac{1}{2}$ మార్కులు)

4\. ఒకట్ల స్థానములో 5 ఉండే సంఖ్యలను 50 నుండి 100 మధ్యనున్న వాటిని రాయండి. ($2\frac{1}{2}$ మార్కులు)

5\. గౌరి 5 గంటల సేపు చదివింది. సాయంత్రం 4 గంటలకు చదవడం ఆపితే ఏ సమయానికి చదవడం మొదలు పెట్టింది? ($2\frac{1}{2}$ మార్కులు)

6\. 40 ÷ 4 = ? ($2\frac{1}{2}$ మార్కులు)

7\. 6, 0, 9 అంకెలచే ఏర్పడు మూడంకెల పెద్ద సంఖ్య ఏది? (1 మార్కు)

8\. 456లో పదుల స్థానములో ఉన్న అంకె ఏది? ($\frac{1}{2}$ మార్కు)

9\. సోమవారానికి, బుధవారానికి మధ్యలో ఏ వారం వస్తుంది? (1 మార్కు)

10\. △ ఆకారాన్ని ఏర్పర్చుడానికి కావలసిన కనీస పుల్లల సంఖ్య ____________. ($\frac{1}{2}$ మార్కు)

11\. ద్రవాలను కొలుచుటకు ఉపయోగించే ఖచ్చితమైన ప్రమాణం ____________. ($\frac{1}{2}$ మార్కు)

12\. స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఏ నెలలో జరుపుకుంటారు? ($\frac{1}{2}$ మార్కు)

13\. 5వ తేది బుధవారం అయితే, ఆ తరువాత బుధవారం ఏ తేది అవుతుంది? ($\frac{1}{2}$ మార్కు)

14\. 5 + 5 + 5 + 5 = ☐ × ☐ = ☐ ($\frac{1}{2}$ మార్కు)

## II. కారణాలు – నిరూపణలు (10 మార్కులు)

1\. ఎ) రాము, గీత కింది సమస్యను ఈ విధంగా చేశారు. (5 మార్కులు)

| రాము | గీత |
|---|---|
| 2 4 8 | 2 4 8 |
| + 4 5 | 4 5 |
| 2 8 13 | 2 9 3 |

ఎవరు సరిగా లెక్కించారు? ఎందుకు?


(లేదా)

బి) శాలిని మరియు షమీం ప్రస్తుత నెలలో వాడిన విద్యుత్ యూనిట్లను లెక్కించాలనుకొన్నారు. వారు ఇలా లెక్కించారు.

| | శాలిని | షమీం |
|---|---|---|
| ప్రస్తుత నెల రీడింగ్ | 2 5 0 | 2 5 0 |
| గత నెలలో మీటర్ రీడింగ్ | (–) 1 6 8 | (–) 1 6 8 |
| | 1 1 8 | 8 2 |

ఎవరు తీసివేతను సరిగా చేశారు? ఎందుకు? జవాబును ఎలా సరిచూడగలవు?

2\. రవి కింది గడియారంను చూసి సమయాన్ని రాశాడు. రవి రాసిన సమయం సరైనదేనా? కానిచో ఎందుకో కారణం తెలిపి సరిచేసి రాయండి. ($2\frac{1}{2}$ మార్కులు)



12:20 గంIIలు

3\. ఖాళీ గళ్ళలో సరైన అంకెలను రాయండి. ($2\frac{1}{2}$ మార్కులు)

```
      9  □  6
(–)   4  5  2
-------------
      □  8  □
```

## III. వ్యక్తపర్చుట (5 మార్కులు)

1\. తొమ్మిది వందల ఏడును అంకెలలో రాయండి. (1 మార్కు)

2\. కింది సంఖ్యల మధ్య గడిలో సరైన (>, <, =) గుర్తునుంచండి (1 మార్కు)

86 □ 68

3\.  గడియారంలలో సూచించే సమయాన్ని రాయండి. ($\frac{1}{2}$ మార్కులు)

4. 62కు దగ్గరగా ఉన్న సంఖ్యను గుర్తించి తెలుపండి. ( ) ($\frac{1}{2}$ మార్కులు)

(అ) 60 (ఆ) 70 (ఇ) 80

5. ఆరు వందల ఐదును సూచించే సంఖ్యను తెలుపండి. ( ) ($\frac{1}{2}$ మార్కులు)

(అ) 650 (ఆ) 6005 (ఇ) 605

6. ఒక కిలో టమాటా ఖరీదు ₹.5 అయిన 6 కిలోల టమాటాల ఖరీదు ₹.30. దీనిని సరైన గుర్తుల నుపయోగించి రాయండి. ($\frac{1}{2}$ మార్కులు)

7. 28 – 13 = ? ఒక రాత సమస్యను తెలుపండి. (1 మార్కు)

## IV. సంబంధాలు (5 మార్కులు)

1.ఎ) ఒక హాస్టల్‌లో విద్యార్థులకు రోజూ 24 లీటర్ల పాలను వినియోగిస్తారు. అయితే ఒక వారంలో వారికి ఎన్ని లీటర్ల పాలను వినియోగిస్తారు? ప్రతి విద్యార్థికి వారానికి 2 లీటర్ల పాలను ఇస్తారు. హాస్టల్‌లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు? (5 మార్కులు)

(లేదా)

బి) హరీష్, కవిత వారింటిలోని ట్యాంక్‌ను పూర్తిగా నీళ్ళతో నింపారు. హరీష్ తెచ్చిన నీళ్ళు 27 లీటర్లు, కవిత తెచ్చిన నీళ్ళు 23 లీటర్లు అయిన ట్యాంక్ పూర్తి పరిమాణం ఎన్ని లీటర్లు? కవిత ట్యాంక్‌లోని నీటితో బట్టలు ఉతికింది. ఇంకా ట్యాంక్‌లో 37 లీటర్ల నీరు మిగిలింది ఎన్ని లీటర్ల నీటిని కవిత వాడింది?

## V. ప్రాతినిధ్యపర్చడం (5 మార్కులు)

1.ఎ) మీ పాఠశాలలోని అన్ని తరగతులలోని విద్యార్థుల సంఖ్య, ఈ రోజు హాజరైన వారు. హాజరుకాని వారి సంఖ్యను మీ టీచర్ సహాయంతో వివరాలు ఈ కింది పట్టికలో నమోదుచేయండి.

| క్ర.సం. | తరగతి | మొత్తం విద్యార్థుల సంఖ్య | హాజరైన వారి సంఖ్య | హాజరుకాని వారి సంఖ్య |
|---|---|---|---|---|
| | | | | |
| | | | | |
| | | | | |

(లేదా)

బి) జస్తీ వీరప్ప గూడెం ప్రాథమిక పాఠశాలలోని గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీలలో వంశీ జట్టుకు 18 పాయింట్లు, శ్రీకాంత్ జట్టుకు 20 పాయింట్లు, సంధ్య జట్టుకు 16 పాయింట్లు వచ్చాయి. వాటిని గణన చిహ్నాల ద్వారా పట్టికలో చూపండి.

| క్ర.సం. | జట్టు పేరు | గణన చిహ్నాలు | మొత్తం పాయింట్లు |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |

# సంగ్రహణాత్మక (సమ్మేటివ్) ప్రశ్న పత్రం - గణితం

**విద్యార్థి పేరు :** ______________________ **తరగతి : 7వ తరగతి**

---

## I. భావనల అవగాహన, సమస్యా సాధన :

1. కింది సమస్యలలో ఏదేని ఒక సమస్యను సాధించండి. (10 మార్కులు)

   (a) ఒక దుకాణాదారుడు ఒక్కొక్క పెన్ను అమ్మడం వలన ₹1 లాభాన్ని, ఒక్కొక్క పెన్సిలు అమ్మడం వలన 40 పైసల నష్టాన్ని పొందుతున్నాడు.

   (i) ₹5 నష్టం పొందిన నెలలో అమ్మిన పెన్నుల సంఖ్య 45 ఐన ఎన్ని పెన్సిళ్ళు అమ్మినాడు?

   (ii) తర్వాత నెలలో ఎటువంటి లాభంగాని నష్టంగాని లేదు. 70 పెన్నులను అమ్మిఉంటే, ఎన్ని పెన్సిళ్ళు అమ్మినాడు?

   (b) రాము తండ్రి యొక్క ప్రస్తుత వయస్సు, రాము ప్రస్తుత వయస్సుకు 3 రెట్లు, 5 సం॥ల తర్వాత వారి వయస్సుల మొత్తం 70 సం॥ అయిన వారి ప్రస్తుత వయస్సులు ఎంతెంత?

2. కింది సమస్యలలో ఏదేని ఒక దానిని సాధించండి. (10 మార్కులు)

   (a) xy = 4.5 సెం.మీ., xz = 3.5 సెం.మీ. మరియు $y = \underline{|70^0}$ కొలతలతో $\triangle xyz$ ను నిర్మించండి నిర్మాణ క్రమాన్ని రాయండి.

   (b) NE = 6.4 సెం.మీ., $\underline{|N} = 50^0$ మరియు $\underline{|E} = 100^0$ కొలతలతో $\triangle NET$ ను నిర్మించి? నిర్మాణక్రమాన్ని రాయండి.

3. కింది సమస్యలను సాధించండి. ($2 \times 5 = 10$ మార్కులు)

   (a) మూడు సమాసాల మొత్తం $8+13a+7a^2$ వానిలో రెండు సమాసాలు $2a^2+3a+2$ మరియు $3a^2-4a+6$ అయితే మూడవ సమాసాన్ని కనుగొనండి.

   (b) ఒక త్రిభుజంలో బాహ్యకోణం $105^0$లు మరియు దీని అంతరాభిముఖ కోణాలు 2 : 5 నిష్పత్తిలోనున్న త్రిభుజంలోని కోణాలను కనుగొనుము.

4. కింది సమస్యలను సాధించండి. ($5 \times 1 = 5$ మార్కులు)

   (a) మధు మార్కెట్‌లో 5 కిలోల బంగాళదుంపలు కొన్నాడు. 2 కిలోల ధర ₹.30లు అయితే మధు ఎంత సొమ్ము చెల్లించాలి?

   (b) మొదటి 5 ప్రధాన సంఖ్యల సగటు ఎంత?

   (c) $5^6 \times 5^{2x} = 5^{10}$ ఐన x విలువ ఎంత?

   (d) వ్యాసార్థం 4.2 సెం.మీ.గా గల వృత్తం చుట్టుకొలత ఎంత?

   (e) రెండు కోణాల నిష్పత్తి 3:1 అందులో చిన్న కోణం $180^0$ ఐన పెద్ద కోణం ఎంత?

5. కింది సమస్యలను సాధించండి. ($10 \times \frac{1}{2} = 5$ మార్కులు)

(a) 4, 6, −2, 0, −5లను ఆరోహణ క్రమంలో రాయగా ______________.

(b) (−3) x ______________ = 27

(c) లవం 75 ఉండే విధంగా −15/36 కు సమానమైన అకరణీయ సంఖ్య ______________


(d) ఒక సంఖ్యను రెట్టింపుచేసి 7 కలుపగా 49 అయినది. అయిన ఆ సంఖ్య ______________

(e) ఒక దీర్ఘచతురస్రం యొక్క చుట్టుకొలత 72 మీ. వెడల్పు 12 మీ. అయిన పొడవు ______________ మీ.

(f) కింది ఆకారాలలో ఏది రేఖీయ సౌష్టతను కలిగి ఉంది ( )

(a) B (b)  (c)  (d) Y

(g) కింది క్రమ బహుభుజికి వీలైనన్ని సౌష్టవాక్షములను గీయండి.



(h) 3x+1 = 2x+4 ఐన x = విలువ ( )

(a) 1 (b) 2 (c) 3 (d) 4

(i) $2^0+3^0$=? ( )

(a) 0 (b) 5 (c) 1 (d) 2

(j) 5, 6, 3, 5, 4, 9, 4, 6, 4, 9, 5 దత్తాంశంలో బాహుళకం ( )

(a) 9 (b) 6 (c) 5 (d) 4

## II. కారణాలు చెప్పడం – నిరూపణలు చేయడం

6. కింది సమస్యలలో ఏదేని ఒక దానిని సాధించండి. (10 మార్కులు)

(a) చతుర్భుజ కోణాలు 1 : 2 : 3 : 6 నిష్పత్తిలో ఉండవు. ఎందువల్ల? కారణాలు తెల్పండి.

(b) $\triangle ABC, \angle A = 30^0, \angle B = 40^0$ మరియు $\angle C = 110^0$


$\triangle PQR, \angle P = 30^0, \angle Q = 40^0$ మరియు $\angle R = 110^0$

పై కొలతల ఆధారంగా ఒక విద్యార్థి కోణము, కోణము, కోణము నియమము ఉపయోగించి రెండు త్రిభుజాలు సర్వసమానం అనగా $\triangle ABC \cong \triangle PQR$ అని చెప్పాడు. సత్యమేనా? కారణం చెప్పండి.

7. కింది సమస్యలను సాధించండి. ($2 \times 5 = 10$ మార్కులు)

(a) రాము ABC త్రిభుజ వైశాల్యం $A = \frac{1}{2} \times 7 \times 5$ సెం.మీ.$^2$ అని చెప్పాడు. గోపి, అదే త్రిభుజవైశాల్యం $A = \frac{1}{2} \times 8 \times 5$ సెం.మీ.$^2$ అని చెప్పాడు.

ఎవరు సరిగా చెప్పారు? ఎందుకు?



(b) ఒక దత్తాంశ పరిశీలనలు, 16, 72, 0, 55, 65, 55, 10, 41. 'సున్న'ను పరిగణనలోకి తీసుకోకుండా చైతన్య బాహుళకాన్ని, మధ్యగతాన్ని కనుక్కొన్నాడు. చైతన్య చేసినది సరైనదేనా? కాదా? కారణాలు తెలపండి.

## III. వ్యక్తపర్చుట

1. కింది సమస్యకు సమాధానమివ్వండి. (5 మార్కులు)

సమీర వద్ద కొన్ని మామిడి పళ్ళు గలవు. పద్మ వద్ద సమీర కంటే 9 మామిడి పళ్ళు ఎక్కువ ఉన్నాయి. మేరి తన వద్ద సమీర, పద్మల వద్ద ఉన్న మామిడి పళ్ళ కంటే 4 ఎక్కువగా ఉన్నాయి అని చెప్పింది. అయితే మేరి వద్ద ఉ న్న మామిడి పళ్ళు ఎన్ని?

ఈ సమస్యను బీజీయ సమాస రూపంలోకి మార్చి చేయండి.

9. కింది సమస్యలకు సమాధానమివ్వండి. ($5 \times 1 = 5$ మార్కులు)

(a) $2y-5$ బీజీయ రూపాన్ని వాక్యరూపంలో రాయండి.

(b) "z యొక్క 3 రెట్లకు 5 కలిపిన" అను వాక్యాన్ని బీజీయ రూపంలో రాయండి.

(c) 35/50 ని శాతంలో తెలపండి.

(d) 5/8 ☐ 3/5 గడిలో సరైన (>, <, =) గుర్తును రాయండి.

(e) "సీత వద్ద కంటే 4 రెట్లు ఎక్కువ రూపాయలు రమ వద్ద నున్నవి" దీన్ని బీజీయ రూపంలో రాయండి.

10. కింది ఖాళీలు పూరించండి. ($10 \times \frac{1}{2} = 5$ మార్కులు)

(a) 190 గ్రా|| = ______________ కి.గ్రా.

(b) 0.7, 0.07లలో పెద్దది ______________.

(c) "yలో నాల్గవభాగం" దీన్ని బీజీయ రూపంలో రాయగా ______________.

(d) భూమి 'b', ఎత్తు 'h' కల్గిన త్రిభుజ వైశాల్యం A = ______________

(e) $1/(-2) \times 1/(-2) \times 1/(-2)$ ........... m సార్లు దీన్ని ఘాతరూపంలో రాయగా ______________.

(f) $\triangle PQR$, $\triangle PQS$ లు సర్వసమానాలు. దీన్ని సరైన గుర్తునుపయోగించి రాయండి ______________.

(g) 0.93ను భిన్న రూపంలో రాయగా ______________.

(h) $\frac{1}{2} \times 5$ అనగా 5లో ______________ భాగము.

(i) 54300000 దీన్ని ప్రామాణిక రపంలో వ్యక్తపర్చగా ______________.

(j) కింది సమాసాలలో బీజీయ సమాసం కానిది. (          )

(a) $11a^2+6b^2-5$ (b) $2+m+n$ (c) $-30+16$ (d) $3m^2$

## IV. సంబంధాలు

11. కింది సమస్యలను సాధించండి. ($2 \times 5 = 10$ మార్కులు)

(a) ఒక చతుర్భుజ కోణాలు 3 : 4 : 5 : 6 నిష్పత్తిలో ఉంటే ఆ కోణాలు కనుక్కోండి.

(b) ఒక భవనం నేలపై సమచతుర్భుజాకారంలో ఉన్న 3000 టైల్స్ పరుచబడి ఉన్నాయి. ఒక్కొక్కటైల్ యొక్క కర్ణాలు 45 సెం.మీ., 30 సెం.మీ. ఒక చదరపు మీటరు వైశాల్యం గల నేలను పాలిష్ చేయుటకు ₹25 ఖర్చు అయిన మొత్తం నేలను పాలిష్ చేయుటకు ఎంత ఖర్చగును?

## V. ప్రాతినిథ్యపర్చడం

12. కింది సమస్యలలో ఏదేని ఒక దానిని సాధించండి. (1 × 10 = 10 మార్కులు)

(a) కింది సమాచారానికి కమ్మీ చిత్రాన్ని గీయండి.

వివిధ సంవత్సరాలలో భారతదేశ జనాభా.


| సంవత్సరం | 1941 | 1951 | 1961 | 1971 | 1981 | 1991 | 2001 |
|---|---|---|---|---|---|---|---|
| జనాభా (మిలియన్లలో) | 320 | 360 | 440 | 550 | 680 | 850 | 1000 |

(b) కింది సమాచారాన్ని వినియోగించి పై (Pie) చిత్రాన్ని గీయండి.

| ఖర్చుల వివరాలు | ఆహారం | ఆరోగ్యం | దుస్తులు | విద్య | పొదుపు |
|---|---|---|---|---|---|
| జనాభా (మిలియన్లలో) | 320 | 360 | 440 | 550 | 680 |

13. కింది సమస్యను సాధించండి. (5 మార్కులు)

ఒక కుటుంబం ఒక నెలలో చేసిన ఖర్చు వివరాలను కింద ఉండే పై–చిత్రం సూచిస్తుంది. దానిని పరిశీలించి కింది ప్రశ్నలకు జవాబులివ్వండి.




(i) ఆ కుటుంబం దేనిపై ఖర్చు తక్కువ పెడుతోంది?

(ii) ఆ కుటుంబం దేనిపై ఖర్చు ఎక్కువ పెడుతోంది?

(iii) కుటుంబ ఆదాయం ₹9000 అయితే, అద్దెకు పెట్టిన ఖర్చు ఎంత?

(iv) ఆహారానికి పెట్టిన ఖర్చు ₹3000, అయితే పిల్లల విద్యకు పెట్టిన ఖర్చు ఎంత?

## సమ్మేటివ్ మాదిరి ప్రశ్నాపత్రం - 2

5వ తరగతి | పరిసరాల విజ్ఞానం | సమయం:

విద్యార్థి పేరు..................................,,,,,,.. సెక్షన్.....................,,నెంబర్....................

| I | II | III | IV | V | VI | పొందిన మార్కులు | గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | |

**I విషయావగాహన** (20 మా)

అ) ఈ క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒక దానికి సమాధానం రాయండి. (5 మా)

1. విసర్జక వ్యవస్థ అంటే ఏమిటి? దీనిలో ఉండే అవయవాలేమిటి ? అవి ఏం పనులు చేస్తాయి ?

లేదా

పురాతన కట్టడాలు, కోటల ద్వారా మనం ఏమేమి విషయాలు తెలుసుకోవచ్చు ?

ఆ) ఈ క్రింది ప్రశ్నలకు సమాధానలు రాయండి. (5 మా)

1. వ్యవసాయములో వచ్చిన ఆధునిక పనిముట్లు ఏవి ? వాటిని రైతులు ఏఏ పనులకు ఉపయోగిస్తున్నారు? (3 మా)
2. జంక్‌ఫుడ్ తినడం మంచిది కాదు అని తెలియజేయడానికి నీవు చెప్పే కారణాలు ఏమిటి ? (2 మా)

ఇ) క్రింది ప్రశ్నలన్నింటికి సమాధానం రాయండి. (5×1=5 మా.)

1. ద్వీసం, దీపకల్పానికి గల తేడా ఏమిటి ?
2. బాలల హక్కుల గురించి నీకు తెలుసుకదా! నీవు ఇంత వరకు ఉపయోగించుకోని హక్కు ఏమిటి?
3.. ఇంటిలో కుండీలలో పెంచుకునే మొక్కలకు ఏమేమి అవసరం?
4. సౌరశక్తితో పనిచేసే పరికరాలకు కొన్ని ఉదాహరణలివ్వండి?
5. అడవులను సంరక్షించుకోవడం మన బాధ్యత అనడానికి నీవు చెప్పే ముఖ్యమైన కారణం ఏమిటి?

ఈ) అన్నింటికి సమాధానాలు రాయండి. (5 మా)

ఖాళీలు పూరించండి :

1. గుండ్రని చంద్రబింబాన్ని చూడాలంటే______________ రోజు ఆకాశాన్ని పరిశీలించాలి.
2. టార్చిలైటు వెలగాలంటే ______________ ______________లను కలుపుతూ తీగలు ఉండాలి.
3. మన శరీరంలోకి ప్రవేశించిన రోగకారక క్రిములతో______________కణాలు పోరాడతాయి.
4. ఆటలలో బంతిని విసరాలంటే చేతిలో ఉండే ______________ ______________లు పనిచేయాలి..
5. ఉండలా చుట్టిన కాగితం బంతిని విసిరితే అది దూరంగా పడడానికి కారణం ______________

జతపరచండి :

| ప్రమాదము | | ప్రథమ చికిత్స |
|---|---|---|
| కుక్కకాటుకు | ( ) | ఎ) చల్లని తడిగుడ్డతో తుడవాలి |
| కరెంటు షాకు | ( ) | బి) చల్లని నీరు పోయాలి |
| ముక్కులోంచి రక్తస్రావం | ( ) | సి) సబ్బు నీటితో కడగాలి |
| వడదెబ్బ | ( ) | డి) గడ్డాన్ని పైకెత్తి పట్టుకోవాలి |
| కాలిన గాయం | ( ) | ఇ) ఎప్పుడు తలనివెనక్కి పెట్టకూడదు |

**II** ప్రశ్నించడం, పరికల్పనలు చేయడం

ఈ కింది వాటిలో ఏదైనా ఒకదానికిక సమాధానం రాయండి. (5 మా)

1. ప్రమోద్ వాళ్ల ఇంటికి గిరిజన ప్రాంతంలో నివశించే వాళ్ళ తాతయ్య వచ్చాడు. ఆ ప్రజల గురించి తెలుసుకోవడానికి ప్రమోద్ వాళ్ల తాతయ్యను ఏఏ ప్రశ్నలు అడిగి ఉంటాడు? రాయండి?

లేదా

నదిపైన ఆనకట్ట కట్టడం వల్ల ఏమి జరుగుతుందో ఊహించి రాయండి

**III** ప్రయోగాలు/ క్షేత్ర పరిశీలనలు(5 మా) (5 మా)

కింది వాటిలో ఏదైనా ఒకదానికి సమాధానం రాయండి.

1. పాలిథీన్ కవర్‌తో పారాచూట్ తయారుచేయడానికి ఏమేమి వస్తువులు కావాలి?దానిని ఎలా తయారు చేయాలో రాయండి?

లేదా

మొక్కల పెరుగుదలకు కాంతి అవసరం అని తెలుసుకోడానికి ప్రయోగాన్ని ఎలా చేయాలో రాయండి?

**IV** సమాచార నైపుణ్యాలు, ప్రాజెక్టు పనులు (5×2=10 మా)

1. మన అవసరాల కోసం రకరకాల జంతువుల పైన ఆధారపడుతున్నాం. అందుకు కొందరు కోళ్ల పెంపకం, గొర్రెల పెంపకం, గేదెల పెంపకం, పందుల పెంపకం వంటివి చేస్తున్నారు. వీటి నుండి గుడ్లు, పాలు, మాంసము, చర్మము, ఎరువు వంటివి పొందుదున్నారు. ఈ ఉత్పత్తులతో వ్యాపారం చేసి జీవనం గడుపుతున్నారు.

   పై సమాచారంలోని వివరాల ఆధారంగా కింది పట్టికలో విశ్లేషించి రాయండి.

| పెంపకం కేంద్రం పేరు | వేటిని పెంచుతారు | ఏమి ఉత్పత్తి అవుతాయి | అనుబంధ ఉత్పత్తులు |
|---|---|---|---|
| | | | |

5. కింది పట్టికను పరిశీలించండి. పట్టిక ఆధారంగా కిందిప్రశ్నలకు సమాధానాలు రాయండి. (5 మా)

| వారము | ఉష్ణోగ్రతలు కనిష్ఠ | గరిష్ఠ | వర్షపాతం |
|---|---|---|---|
| సోమ | $18^0$సి | $29^0$సి | ........ |
| మంగళ | $16^0$ | $27^0$సి | 5 సెం.మీ |
| బుధ | $19^0$సి | $31^0$సి | ........ |
| గురు | $16^0$సి | $24^0$సి | .......... |
| శుక్ర | $14^0$సి | $20^0$సి | 2 సెం.మీ వర్షపాతం |
| శని | $15^0$సి | $20^0$సి | 4 సెం.మీ వర్షపాతం |

1. వారంలో అత్యధిక గరిష్ట ఉష్ణోగ్రత ఏ రోజు నమోదైంది ?

   ____________________

2. మంగళవారం రోజు ఉష్ణోగ్రత తగ్గడానికి కారణం ఏమిటి?

   ____________________

3. 2 సెం.మీ వర్షపాతం నమోదైన రోజున కనిష్ట ఉషోగ్రత ఎంత ?

   ____________________

4. శనివారం నాటి గరిష్ట ఉషోగ్రతను బట్టి ఆదివారం రోజు వాతావరణం ఎలా ఉండవచ్చు?

   ____________________

5. అత్యల్ప వర్షపాతం నమోదైన రోజు ఏది ? ఆ నాటి గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు తెలుపుము .

   ____________________

**VI** పటనైపుణ్యాలు / బొమ్మలు గీయడం / నమూనాలు తయారు చేయడం ద్వారా భావ ప్రసారం (5మా)

కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. జీర్ణ వ్యవస్థ బొమ్మ గీసి భాగాలపేర్లు రాయండి .పెద్ద ప్రేగుల్లో ఆహారం పొందే మార్పుల గురించి రాయండి. (3మా)
2. భారతదేశ పటములో దక్షిణాది రాష్ట్రాలను గుర్తించండి. మన రాష్ట్ర ఎల్లలను రాయండి. (2 మా)

**VII** ప్రశంస, విలువలు జీవవైవిధ్యం పట్ల స్పృహ కల్గి ఉండడం (5 మా)

ఈ కింది ప్రశ్నలకు సమాదానాలు రాయండి.

1. మనం తినే ఆహారం వెనుక వ్యక్తుల శ్రమ దాగి ఉంది కదా! వారి కృషికి ధన్యవాదాలు చెప్పడానికి నీవు ఏమి చేస్తావు? (2మా)
2. నీరు, విద్యుత్తును పొదుపుగా వాడమని అందరికి తెలియజేయడానికి నినాదాలు రాయండి . (3మా)

## సమ్మేటివ్ మాదిరి ప్రశ్నాపత్రం - 2

8వ తరగతి భౌతిక రసాయన శాస్త్రం సమయం:

విద్యార్థి పేరు.......................................... సెక్షన్ .....................నెంబర్ ...................

| I | II | III | IV | V | VI | మార్కులు | గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | |

**I విషయావగాహన**

***అ) కింది ఏవేని రెండు ప్రశ్నలకు విపులంగా సమాధానాలు రాయండి.*** 2×10=20

1. లోహాలను తీగలుగా సాగగొట్టవచ్చు కదా! ఇలాంటి లోహాలకు ఉండే రసాయన ధర్మాలను ఉదాహరణలతో వివరించండి.
2. మీ ప్రాంతంలో ధ్వని కాలుష్యం కలిగించే అంశాలు ఏమిటి? దాని వల్ల మీ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న నష్టాలు ఏమిటి? వాటిని నివారించడానికి నీవు ఇచ్చే సూచనలు ఏమిటి?
3. రంగయ్య పశువులను మేపుకుంటున్నప్పుడు ఉన్నట్టుండి ఆకాశంలో ఉరుములు, మెరుపులు వచ్చాయి. ఇవి ఎలా ఏర్పడతాయి? ఆ సమయంలో రంరయ్య ఏమేమి జాగ్రత్తలు తీసుకోవాలి?

***ఆ) కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.*** 2×5=10

4. ఘర్షణ మానవాళికి మిత్రుడు మాత్రమేకాదు విరోధి కూడా అని జావీద్ చెప్పాడు. నీవు అతడిని ఎలా సమర్థిస్తావు?
5. సౌరకుటుంబం గురించి మీరు చదివారు కదా! దానిగురించి వ్యాసం రాయాలంటే మీరు ఎంపిక చేసుకునే ఏవైనా ఐదు ప్రధానాంశాలు తెలపండి. వాటిగురించి వివరంగా రాయండి.

***ఇ) కింది ప్రశ్నలకు ఒక్క వాక్యంలో సమాధానం రాయండి.*** 5×1=5

6. శుక్రగ్రహాన్ని వేగుచుక్క అని ఎందుకు పిలుస్తారు?
7. కాపర్ సల్ఫేట్ గుండా విద్యుత్‌ను పంపితే ఏమి జరుగుతుంది?
8. నీ ఉద్దేశ్యంలో ధ్వని కాలుష్యానికి ప్రధాన కారణం?
9. టూత్‌పేస్టు ట్యూబ్‌ను నొక్కడం, దిక్సూచిపై దండాయస్కాంత ప్రభావంలో పనిచేసే బలాలలో నీవు గమనించిన తేడా ఏమిటి?
10. శీఘ్రదహనం వలన కలిగే ఫలితం ఏమిటి?

***ఈ) ఖాళీలలో సరయిన సమాధానం రాయండి.*** 5×1/2=2 1/2

11. కృత్రిమ దారాలను..........................పదార్థాల నుండి సంశ్లేషిస్తారు.
12. యంత్రంలో ఘర్షణ తగ్గించడానికి నీవు ......................... ఉపయోగిస్తావు.

13. సుధీర్ మండుతున్న పుల్లను పరీక్షనాళిక చివరన ఉంచినప్పుడు టప్ మని శబ్దం వచ్చింది. అది........... వాయువు అయి ఉండవచ్చు.

14. ఆకాశం నుండి భూ వాతావరణంలోకి ప్రవేశించే చిన్నచిన్న అంతరిక్ష శిలలను .................... అని పిలుస్తారు.

15. సిస్మోగ్రాఫ్‌ను ఉపయోగించి కొలిచే అంశం. .........................

***ఈ) కింది ప్రశ్నలకు సరిపోయే సమాధానాన్ని గుర్తించండి.*** 5×1/2=2 1/2

16. కింది వానిలో ఏ వస్తువులను రాపిడి ద్వారా ఆవేశాన్ని కలిగించలేము

(ఎ) ప్లాస్టిక్ స్కేలు (బి) రాగికడ్డీ ( సి) గాలి నింపిన బెలూన్ (డి) కర్రముక్క

17. రేయాన్ దేనినుండి తయారవుతుంది

(ఎ) నేలబొగ్గు (బి) ఆక్సిజన్ (సి) నార (డి) సెల్యులోజ్

18. బొగ్గులో ముఖ్య అనుఘటకం

(ఎ) కార్బన్ (బి) ఆక్సిజన్ (సి) గాలి (డి) నీరు

19. కింది వానిలో విద్యుత్‌వాహకం ఏది

(ఎ) స్వేదనజలం (బి) త్రాగు నీరు (సి) కొబ్బరి నూనె (డి) కిరోసిన్

20. కింది వానిలో విద్యుత్ వాహకతను, ఉష్ణ వాహకతను చూపని పదార్థం

(ఎ) ఇనుము (బి) జింక్ (సి) రాగి (డి) సోడియం

**II. ప్రశ్నించడం, పరికల్పనలు చేయడం** 2×5=10

21. రాబోయే కాలంలో భూమిలోని అన్ని ఇంధనాలు అడుగంటి పోతున్నాయి. అప్పుడు మానవాళి జీవనం ఎలా ఉంటుందో ఊహించి రాయండి.

22. క్రికెట్ పిచ్ మీద దొర్లించే రోలర్‌పై పని చేసే వివిధ బలాల గురించి దీపక్‌కు అనేక సందేహాలు కలిగాయి. మీకైతే ఏమేమి సందేహాలు కలుగుతాయో ఊహించి రాయండి.

**III. ప్రయోగాలు - క్షేత్ర పరిశీలనలు** 1×10=10

23. మీ పాఠశాల సైన్సు దినోత్సవంరోజు మీకు విద్యుద్విశ్లేష్య ఘటం చేసి ప్రదర్శించే అవకాశం వచ్చింది. దానికోసం నీవు ఏఏ వస్తువులు సేకరిస్తావు. దానిని ఎలా తయారుచేస్తావో వివరంగా రాయండి

(లేదా)

నక్షత్రాలు, రాశుల కదలికలను పరిశీలించడానికి అనుసరించాల్సిన పద్ధతి ఏమిటి? ఈ పరిశీలనలో ఏమేమి జాగ్రత్తలు తీసుకోవాలి.

**III. సమాచార సేకరణలు - ప్రాజక్టు పనులు**

24. ఇంధనాల కెలోరిఫిక్ విలువలను తెలియజేసే కింది పట్టికలను పరిశీలించండి. సమాధానాలు రాయండి.

(ఇంధనాల కెలోరిఫిక్ విలువలు కిలో జౌల్/ కిలో గ్రాం. ప్రమాణాలలో ఉన్నాయి.) 1×10=10

| వ.సం. | సంవత్సరం | శక్తిలేమి % |
|---|---|---|
| 1 | పిడకలు | 6,000 – 8,000 |
| 2 | కలప | 17,000 – 22,000 |
| 3 | బొగ్గు | 25,000 – 30,000 |
| 4 | పెట్రోలు | 45,000 |
| 5 | సి.ఎన్.జి | 60,000 |
| 6 | బయోగ్యాస్ | 35,000 – 40,000 |
| 7 | హైడ్రోజన్ | 1,50,000 |

అ) పశువుల పేడను ఏరకపు ఇంధనంగా మార్చి ఉపయోగించుకోడం మంచిది?

ఆ) వాహనాలలో సి.యన్‌యజి వాడకం మంచిది అనడానికి కారణం ఏమిటి?

ఇ) కట్టెల పొయ్యిలో వెలువడడే ఇంధన కెలోరిఫిక్ విలువ ఎంత ఉంటుంది?

ఈ పట్టిక ప్రకారం మంచి ఇంధనం అని నీవు దేనిని ప్రతిపాదిస్తావు?

ఉ) 1కిలో పిడకలు మండిస్తే ఎంత ఉష్ణం ఉత్పత్తి అవుతుంది?

25. మీ గ్రామం/ పట్టణంలో పెట్రోలియం ఉత్పత్తుల వినియోగం గురించి నివేదిక తయారుచేయటానికి మీరు సేకరించవలసిన సమాచారం ఏమిటి? ఎవరెవరిని కలవాలి? దానిని నమోదు చేయడానికి సమాచార పట్టికను తయారుచేయండి.

**V బొమ్మలు గీయడం, నమూనాలు తయారుచేయడం ద్వారా భావప్రసారం** 2×5= 10

26. ఇనుప కడ్డీలో ఉష్ణ వాహకతను తెలుసుకోవడానికి నీవు చేసిన ప్రయోగాన్ని వివరించే బొమ్మ గీయండి. ఆ సందర్భంలో నీవు తీసుకున్న జాగ్రత్తలు రాయండి.

27. ఖాళీ ఇంజెక్షన్ సీసాలతో విద్యుత్ ఘటాన్ని తయారు చేయడానికి ఏమేమి పరికరాలు కావాలి? వాటి అమరికను తెలిపే బొమ్మ గీయండి.

**VI . ప్రశంస, విలువలు, జీవవైవిధ్యం, నిజజీవిత వినియోగం** 3×5= 15

28. ధ్వని పరిజ్ఞానం కలిగి ఉన్న వ్యక్తులు ఇతరులను ఆకట్టుకునేలా మాట్లాడవచ్చు అని జాన్ చెప్పాడు. దీనిని నీవు ఎలా సమర్థిస్తావు?

29. హరి తన తండ్రితో 'దగ్గరి పనులు చేసుకోవడం కోసం మోటర్ బైక్ బదులుగా సైకిల్ వాడడం వల్ల మనం చాలా ఇంధనాన్ని పొదుపు చేయగలుగుతాం' అని అన్నాడు. ఈ విషయం మీరైతే ఏమేమి సలహాలిస్తారు.

30. ఒక వాక్యంలో సమాధానాలు రాయండి

ఎ) చంద్రకళలను పరిశీలించినపుడు మీరు ఎలా అనుభూతి చెందారు?

బి) రీసైక్లింగ్ ప్రక్రియను ఉపయోగించడం వల్ల లాభం ఏమిటి?

సి) భూతాపం తగ్గించడానికి నీ వంతు కృషిగా ఏం చేస్తావు?

డి) నిత్యజీవితంలో మనం చేసే ప్రతి పనిలో ఘర్షణ పాత్ర ఉంటుంది అని నీవు ఎలా చెప్పగలవు?

ఇ) 'ప్లాస్టిక్‌ను విచక్షణారహితంగా వాడడం జీవవైవిధ్యానికి ప్రమాదం' అనే అంశంపై ఒక నినాదం రాయండి.

## సమ్మేటివ్ మాదిరి ప్రశ్నాపత్రం - 2

8వ తరగతి జీవ శాస్త్రం సమయం:

విద్యార్థి పేరు........................................... సెక్షన్ ......................నెంబర్ ....................

| I | II | III | IV | V | VI | మార్కులు | గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | |

**I విషయావగాహన**

*అ) కింది ఏవేని రెండు ప్రశ్నలకు విపులంగా సమాధానాలు రాయండి.* 2×10=20

1. వరి పండించడంలో వ్యవసాయదారులు పాటించే సోపానాలు ఏమిటి? వాళ్ళు ఏఏ దశలలో ఏమేమి చేస్తారో రాయండి?
2. సాధారణంగా జీవులలో ప్రత్యుత్పత్తి ఎన్ని రకాలుగా జరుగుతుంది? అవి ఏమిటి? బీజకణాలతో సంబంధం లేకుండా జరిగే ప్రత్యుత్పత్తిని ఉదాహరణలతో వివరించండి?
3. జీవవైవిధ్యం అంటే ఏమిటి? దాని ప్రాముఖ్యతను మీరు ఎలా గుర్తిస్తారు? జీవవైవిధ్య పరిరక్షణ కోసం నీవు ఏమేమి సూచనలు చేస్తావు?

*ఆ) కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.* 2×5=10

4. కొన్ని రకాల వ్యాధులు ఎప్పటికీ సోకకుండా చేయవచ్చునని సోము చెప్పాడు. ఎది ఎలా సాధ్యమవుతుందో వివరించండి.
5. మీ ప్రాంతంలో కలుషితమవుతున్న నీటి వనరులేమిటి? అవి ఎందుకు కలుషితమవుతున్నాయో కారణాలు రాయండి.

*ఇ) ఒక్కమాటలో సరియైన సమాధానాన్ని రాయండి.*

6. వ్యాధికారక క్రిములను ఒక జీవి నుండి మరొక జీవికి చేరవేసేవి?
7. భోపాల్ గ్యాస్ దుర్ఘటన ఎందుకు జరిగింది?
8. ఎపికల్చర్‌లో నీ ఉద్దేశంలో అత్యంత అవసరమైనవి ఏమిటి?
9. ఆవరణ వ్యవస్థలో విచ్ఛిన్నకారులు ఎందుకు ఉపయోగపడతాయి?
10. కిన్నెరసాని ఒక జంతు సంరక్షణ కేంద్రం. దీని వల్ల కలిగే లాభం ఏమిటి?
11. ఆడమ్స్ యాపిల్ శరీరంలో లేకపోతే ఏమవుతుంది?
12. మానవ శరీరంలో తోక కలిగి చలించే కణం ఉపయోగం ఏమిటి?
13. నీటిని కాచి చల్లార్చి త్రాగమంటారు. ఎందుకు?
14. కణత్వచానికి, కేంద్రకానికి మధ్యనున్న జిగురులాంటి పదార్థం వల్ల లాభం ఏమిటి?
15. కృత్రిమంగా గుడ్లను పొదిగించడానికి ఏ పరికరాన్ని ఉపయోగిస్తాము?

*ఉ) కింది ప్రశ్నలకు సరిపోయే సమాధానాన్ని గుర్తించండి.* 5×1/2=21/2

16. కింది వానిలో రంజనం కానిది ( )

ఎ) క్రిష్టల్‌వైలెట్ బి) సాఫ్రనిన్ సి) మెథిలిన్ బ్లు డి) టెట్రాసైక్లిన్

17. రొనాల్డ్‌రాస్ పరిశోధన చేసిన వ్యాధి ( )

ఎ) కలరా బి) మలేరియా సి) ఎయిడ్స్ డి) మెదడువాపు

18. అంతరించిపోతున్న జీవజీతుల సమాచారాన్ని తెలిపేది

ఎ) ఎకోబుక్ బి) ఎండమిక్ బుక్ సి) రెడ్‌డాటా బుక్ డి) ఆర్కిడ్ బుక్

19. వరిని విశ్వధాన్యపు పంట అని పిలువడానికి కారణం ( )

ఎ) ప్రపంచమంతటా ఆహారంగా ఉపయోగించడం

బి) ప్రపంచమంతటా విస్తారంగా సాగు చేయడం

సి) ప్రపంచంలో చౌకగా లభించడం

డి) ఎగుమతి దిగుమతులు ఎక్కువగా ఉండడం

20. చారిత్రక ప్రదేశాల పరిసర ప్రాంతాలను 'నో డ్రైవ్ జోన్' గా ప్రకటించడానికి కారణం

ఎ) రద్దీని తగ్గించడం బి) ఇంధనాన్ని పొదుపు చేయడం

సి) కాలుష్యం డి) నదీతీరం కావడం

20. చక్కెరలను ఆల్కాహాలుగా మార్చే ప్రక్రియను ...............................అంటారు.

21. అంతస్రావ గ్రంథుల స్రావాలను .............................. అంటారు

22. మడ అడవులు సాధారణంగా .............................. ప్రాంతాలలో విస్తరించి ఉంటాయి.

23. డైథేన్ యం 45 అనే దానిని రైతులు .................................కోసం ఉపయోగిస్తారు.

24. పాశ్చరైజేషన్ వలన కలిగే ఉపయోగం .....................

**II. ప్రశ్నించడం, పరికల్పనలు చేయడం** 2×5=10

25. వ్యాధి నిర్ధారణకోసం రక్త పరిక్ష చేయించుకోవడానికి వెళ్ళ వలసి వచ్చిందనుకుదాం, అప్పుడు నీవు వ్యాధులు, సూక్ష్మజీవుల గురించి అతడిని ఏమేమి ప్రశ్నలు అడుగుతావు?

26. ఆవరణ వ్యవస్థలో విచ్ఛిన్నకారులు లేకపోతే ఏమి జరుగుతుందో ఊహించి రాయండి.

**III. ప్రయోగాలు – క్షేత్రపరిశీలనలు** 1×10=10

27. అగ్గి పుల్లలో బెండు కణాలు పరిశీలించడానికి మీరు ప్రయోగశాలలో అనుసరించిన పద్ధతిని గురించి రాయండి.

( లేదా)

మీ పాఠశాల ఆవరణలో ఉన్న జీవవైవిధ్యాన్ని పరిశీలించడానికి నీవు అనుసరించే పద్ధతి ఏమిటి? దానిని చిత్తు పటం గీసి వివరించండి.

**IV. సమాచార సేకరణలు – ప్రాజక్టు పనులు**

28. రజియా కప్ప టాడ్‌పోల్‌ను పరిశీలించి కింది విధంగా పట్టికను తయారుచేసింది. దానిని పరిశీలించి విశ్లేషించండి 1×10=10

| వ. సం | పరిశీలించిన రోజు | పరిశీలించిన అంశాలు |
|---|---|---|
| 1 | 1వ | గుడ్లు గుండ్రంగా గుంపుగా ఉన్నాయి. |
| 2 | 7వ | టాడ్‌పోల్‌ను గుర్తించాను |
| 3 | 11వ | టాడ్‌పోల్‌లో మొప్పలు కనిపించాయి |
| 4 | 21వ | చేపమాదిరిగా ఈదుతోంది |
| 5 | 32వ | వెనుక కాళ్ళు కనిపించాయి |
| 6 | 48వ | కప్ప పిల్ల గెంతుతూ కనిపించింది |

అ) కప్ప అండాలు ఏఏ మార్పులకు గురయ్యాయి

ఆ) కప్పల్లో రూప విక్రియ జరుగుతుందనడానిక ఆధారాలు ఏమిటి

ఇ) కప్ప టాడ్‌పోల్ ఒక్కొక్కసారి చేపలా కనిపిస్తోందనడానకి కారణాలేమిటి

ఈ) కప్ప జీవిత చరిత్రలో ఏ దశలో మీరు స్పష్టమైన తేడాను గుర్తించారు.

ఉ) కప్ప జీవిత చరిత్రను అర్థం చేసుకోడానికి పై పట్టికలో ఇంకా ఏఏ అంశాలు చేర్చాలని నీవు అనుకుంటున్నావు.

29. కింది సమాచారం చదివి ఏమిచేయాలో రాయండి

రమ తమ గ్రామంలో పాడి పరిశ్రమ, పాలఉత్పత్తి, అమ్మకం మొదలైన వాటి గురించిన సమాచారం సేకరించి నివేదిక తయారుచేయాలనుకుంది. ఇందుకోసం ఆమె చేయవలసిన పనులేమిటో చెప్పండి.

అ) ఏమేమి సమాచారం సేకరించాలి?

ఆ) ఎవరెవరిని కలవాలి?

ఇ) సమాచారం నింపే పట్టికలో ఏమేమి అంశాలుండాలి?

ఈ) పట్టికతో పాటుగా సమాచారాన్ని మరొక విధంగా ప్రదర్శించాలంటే ఏమి చేయాలి?

ఉ) పాల ఉత్పత్తిని నమోదు చేయడానిక దేనిని యూనిట్‌గా తీసుకోవాలి?

**V బొమ్మలు గీయడం, నమూనాలు తయారుచేయడం ద్వారా భావప్రసారం** 2×5=10

30. మానవుని శుక్రకణం బొమ్మ గీసి భాగాలు గుర్తించండి. మెడ భాగంలో ఉండే మైటోకాండ్రియా ఎందుకు ఉపయోగపడుతుందో రాయండి.

31. చెరువు ఆవరణ వ్యవస్థలో ఆహార జాలకాన్ని సూచించే ఫ్లోచార్టు తయారుచేయండి.

**VI . ప్రశంస, విలువలు, జీవవైవిధ్యం, నిజజీవిత వినియోగం** 3×5=15

32. మీ గ్రామంలో అంటువ్యాధులు ప్రబలకుండా మీ గ్రామపంచాయితీకి నీవు ఇచ్చే సలహాలు ఏమిటి?

33. వ్యవసాయానికి పశుపోషణకు సంబంధం ఉందని నవీన్ చెప్పాడు. అలా అతను ఎందుకు అనుకున్నాడు?

34. ఒక్క వాక్యంలో సమాధానం రాయండి.

ఎ) గాలి కాలుష్య నియంత్రణపై ఒక నినాదం రాయండి.

బి) తేనెటీగలలో పని విభజనను నీవు ఎలా ప్రశంసిస్తావు?

సి) రంగయ్య తన పొలంలో విపరీతంగా క్రిమిసంహారక మందులు ఉపయోగించాడు. అతడు పండించే పంటలపై నీ అభిప్రాయం ఏమిటి?

డి) మజ్జిగ కాకుండా ఇంకా ఏ ఏ పదార్థాలు కలిపినపుడు పాలు పెరుగుగా మారుతాయి?

ఇ) కప్పలలో రూపవిక్రియ గురించి వ్యాసం రాయవలసి వస్తే దానిలో నీవు ఏ విషయానికి ప్రాధాన్యతనిస్తావు?

# సంగ్రహణాత్మక (Summative) ప్రశ్నపత్రం

## సాంఘికశాస్త్రం

విద్యార్థి పేరు : ____________________ తరగతి : 7వ తరగతి

సమయం : ____________________ మార్కులు : 100

---

**I. విషయావగాహన**

**a) ఏవైన రెండింటికి జవాబులు రాయండి.** (2 × 10 = 20 మా.)

1. వరదల నివారణలో, కరువు ప్రభావాన్ని తగ్గించడంలో అడవులు, వృక్షసంపదల సంబంధాన్ని వివరించండి.
2. పారిశ్రామిక విప్లవము వలన సంభవించిన ఫలితాలను విశ్లేషించండి.
3. వ్యవసాయ వస్తువుల ఉత్పత్తికి, రవాణా వ్యవస్థ ఏవిధంగా అత్యవసరమో ఉదాహరణలతో వివరించండి.
4. మున్సబ్‌దార్ మరియు జమీందార్‌కు మధ్యనున్న భేదాలేవి?

**b) ఏవైనా రెండింటికి స్వల్ప సమాధానాలు ఇవ్వండి.** (2 × 5 = 10 మా.)

5. ఐరోపా వాతావరణమును భారతదేశ వాతావరణముతో పోల్చుము.
6. మత్స్యకారుల కంటే మధ్యవర్తులకు ఎక్కువ ఆదాయం రావడానికి కారణాలేమిటి?
7. రైళ్ళ కంటే బస్సులు ఏ విధంగా భిన్నమైనవో వివరించండి.
8. కాగితం తయారి ప్రక్రియను మీ సొంతమాటల్లో రాయండి.

**c) కింది అతిస్వల్ప సమాధాన ప్రశ్నలకు జవాబులు రాయండి.** (5 × 1 = 5 మా.)

9. మత్స్యకారుల టూల్ కిట్‌లో ఏమేమి ఉంటాయి?
10. 'ఈఫిల్‌టవర్' ఏదేశం, ఏఖండంలో ఉంది?
11. మొఘల్ పాలకులలో మొదటివారు, చివరివారు ఎవరు?
12. మీ జిల్లా పేరు ఏమిటి? దాని ప్రధాన కార్యాలయం ఎక్కడుంది?
13. ప్రావిడెంట్ ఫండ్ (భవిష్యనిధి) అనగానేమి?

**d) కింది వాటిని పూర్తిచేయండి.** ($10 \times \frac{1}{2} = 5$ మా.)

14. వర్షపాతాన్ని కొలిచే పరికరాన్ని ________________ అంటారు.
15. నదులు సముద్రంలో కలిసేచోట ________________ ఏర్పడతాయి.
16. కాస్పియన్ సముద్రానికి, నల్లసముద్రానికి మధ్యలో ________________ పర్వతాలు ఉన్నాయి.
17. ఆఫ్రికాలోనే అత్యంత ఎత్తైన పర్వత శిఖరం ________________.
18. కర్కటరేఖకు, మకరరేఖకు మధ్య ప్రాంతాన్ని ________________ మండలము అంటారు.

**e) కింది వాటిని జతపర్చండి.**

19. జమీందార్ [ ] a) మార్వాడ్
20. అక్బర్ [ ] b) రెవిన్యూ అసైన్‌మెంట్
21. జాగీర్‌దార్ [ ] c) మెవాడ్
22. సిసోడియా రాజ్‌పూత్ [ ] d) వంశపారంపర్య అధిపతి
23. రాథోడ్ రాజ్‌పూత్ [ ] e) సుల్హ్-ఇ-కుల్

**II. ఇచ్చిన అంశాన్ని చదవడం, అర్థంచేసుకోవడం, వ్యాఖ్యానించడం.** (1 × 10 = 10 మా.)

24. a) ప్రభుత్వ పథకాల ద్వారా అణగారిన వర్గాలవారి అభ్యున్నతికి కృషిచేయడం, సమానత్వంకోసం ప్రభుత్వం అనేక చట్టాలుచేసి ప్రతిఒక్కరి హక్కులను కాపాడే ప్రయత్నంచేస్తుంది. చట్టాలతో పాటు ప్రభుత్వం అనేక పథకాల ద్వారా, అనేక శతాబ్దాలుగా అసమానతకు గురవుతున్న అనేక మంది అభివృద్ధి కోసం ప్రయత్నిస్తుంది.

1. దీనిపై మీ అభిప్రాయాన్ని రాయండి.

(లేదా)

b) బహిరంగ ప్రదేశాలలో, ప్రభుత్వ సంస్థలలో, ప్రభుత్వ వాహనాలలో పొగత్రాగడం నిషిద్ధం, పొగత్రాగకూడదు అనే బోర్డులను ఉంచడానికి సంబంధించిన సెక్షన్‌లు 5, 6, 10 లను ఉల్లంఘిస్తే అటువంటి వారికి 100 రూపాయల జరిమానా, రెండో తప్పుకు 200 రూపాయల నుండి 500 రూపాయల వరకు జరిమాన విధించి శిక్షించవచ్చు.

1. ఇది అమలు జరుగుతుందా? కారణాలు ఊహించండి.

**III. సమాచార నైపుణ్యాలు (15 మా.)**

25. దేశ జనాభాలో స్త్రీల సంఖ్య క్రమేపి తగ్గుతుంది ఎలాగంటే 1951 సం॥లో ప్రతివేయి మంది పురుషులకు 945 మంది స్త్రీలు ఉంటే, 1981 వచ్చేసరికి ప్రతి 1000 మంది పురుషులకు స్త్రీలు 931 మందే ఉన్నారు. 2011 సం॥లో స్త్రీల జనసంఖ్య కాస్త మెరుగై 940కి పెరిగింది. అదే ఆంధ్రప్రదేశ్ పరిస్థితిని పరిశీలిస్తే 1991 సం॥లో ప్రతి వేయి మంది పురుషులకు 972 మంది స్త్రీలు ఉన్నారు. 2011 నాటికి స్త్రీల సంఖ్య కాస్త పెరిగి 1000 మంది పురుషులకు 992 మంది స్త్రీలు ఉన్నారు. బాలబాలికల సంఖ్యను చూస్తే వరుసగా 1991లో 975, 2001లో 961, 2011లో 943 మంది బాలికలు ప్రతి వేయి మందికి ఉన్నారు.

పై సమాచారం ఆధారముగా కింది పట్టికను పూర్తిచేయండి. (1 × 5 = 5 మా.)

| సంవత్సరము | స్త్రీలు ప్రతి వేయి మందికి | | బాలికలు ప్రతి వేయి మందికి |
|---|---|---|---|
| | దేశంలో | రాష్ట్రంలో | ఆంధ్రప్రదేశ్‌లో |
| 1951 | | | |
| 1981 | | | |
| 1991 | | | |
| 2001 | | | |
| 2011 | | | |

26. కింది పట్టికను పరిశీలించండి. (2 × 5 = 10 మా.)

| క్రమ సంఖ్య | వివిధ రకాల కార్మికులు | జీతాలు | వారు పొందే సౌకర్యాలు |
|---|---|---|---|
| 1 | శాశ్వత కార్మకులు | నెలకు రూపాయలు 4,500 – 10,000 | ESI, PF, వైద్య పరీక్షలు, చికిత్స సెలవులు, విద్య అలవెన్సు, విహారయాత్ర అలవెన్సు నివాసవసతి, శిక్షణ, ఆరోగ్యభీమా, ఉద్యోగభద్రత, కార్మిక సంఘ ఏర్పాటు |
| 2 | బదిలి కార్మికులు | నెలకు రూపాయలు 3,000 – 4,000 | ESI, PF, నిర్ణీత కాలం తర్వాత సర్వీసు క్రమబద్ధీకరణ కార్మికం సంఘం ఉండదు. |
| 3 | కాంటాక్టు కార్మికులు (దినసరి కార్మికులు) | రోజుకు రూపాయలు 58.00 (8 గంIIకు) | ESI, PF, కార్మిక సంఘం ఉండదు. |

పై పట్టిక ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

a. ఒక ఫాక్టరీలో ఎన్ని రకాల కార్మికులు ఉండవచ్చు.

b. కార్మికులందరిలో ఎవరు, అత్యధిక సౌకర్యాలు, ఎలాంటివి పొందుతున్నారు?

c. ఏయే కార్మికులకు ఉద్యోగభద్రత ఉండదు.

d. పై సౌకర్యాలలో అందరికి ఉమ్మడిగా వర్తించే సౌకర్యాలు ఏమిటి?

e. బదిలీ కార్మికుల కంటే శాశ్వత కార్మికుల వేతనం ఎంత ఎక్కువ?

**IV. సమకాలీన అంశాలపట్ల ప్రతిస్పందన, ప్రశ్నించడం. (10 మా.)**

27. నేడు గ్రామంలో జనపదులు, పశుపక్ష్యాదులను, చెట్లను, పుట్టలను, పూజిస్తారు.

1. ఇలా ఎందుకు జరుగుతుంది?

(లేదా)

28. దసరా పండుగ సెలవులకు రమా వాళ్ళ తాతయ్య ఊరికి వెళ్ళింది. రమకు మతాల వారిగా పండుగలు, ఎందుకు జరుపుకుంటారు అని అనుమానం వచ్చింది. ఈ మతాల గురించి రమా వాళ్ళ తాతయ్యను ఏయే ప్రశ్నలు అడిగి ఉంటుదో రాయండి.

**V. పటనైపుణ్యాలు (15 మా.)**

29. మీకిచ్చిన భారతదేశపటంలో కింది వాటని గుర్తించండి. (5 × 1 = 5 మా.)

i) ఢిల్లీ ii) హైద్రాబాద్ iii) తిరువనంతపురం iv) చెన్నై v) కొల్‌కతా

30. యూరపు భౌతికపటంలో కింది వాటిని గుర్తించండి. (10 మా.)

   a. యూరపులోని పర్వతశ్రేణులను రాయండి.

   b. యూరపులోని నదులను పేర్కొనండి.

   c. యూరపు చుట్టూ ఉన్న సముద్రాలు ఏవి?

   d. యూరపు నుండి ఆసియాను వేరుచేయు పర్వతాలు ఏవి?

   e. కాకసస్ పర్వతాలు ఏయే సముద్రాల మధ్య ఉన్నవి?

**VI. ప్రశంస-సున్నితత్వం** (1 × 10 = 10 మా.)

31. మీ ప్రాంతంలోని "కులవివక్షను" నిర్మూలించే కొన్ని స్వచ్ఛంద సంస్థలు మీ పాఠశాలను సందర్శించాయి. దీని నిర్మూలనకు నీవు వారికి ఎటువంటి సూచనలు అందిస్తావు?

(లేదా)

32. అంబేద్కర్, జ్యోతిరావుపూలే, పెరియర్, నారాయణగురు లాంటి సంఘసంస్కర్తలలో మీకు నచ్చిన గుణాలు ఏవి? ఎందుకు?

   a. యూరపులోని పర్వతశ్రేణులను రాయండి.

   b. యూరపులోని నదులను పేర్కొనండి.

**పిల్లలు - సంభాషణ**

*పిల్లలకు తమ గురించి ఇతరులకు చెప్పడమంటే మహా పసందు. ఇతరులు వారు చెప్పే విషయాలను విన్నప్పుడు పిల్లలకు ఇతరులు కూడా మనల్ని గౌరవిస్తున్నారనే సంతోషం కలుగుతూ వుంటుంది. తన ఆనందాన్ని ఇతరులు కూడా పంచుకోవాలి అనేది మానవ ప్రకృతి. ఇతరులు తాము చెప్పే విషయాలను శ్రద్ధగా ఆలకిస్తున్నారని చూసినప్పుడు పిల్లలు ఎంతో సంతోషిస్తారు. వారు అనేక విషయాలు అవి ఎంత చిన్నవైనా పెద్దలకు వినిపించటానికి వారి వద్దకు పరుగెత్తుకొస్తారు. తమకు నచ్చని విషయాలను ఇతరులకు చెప్పడం వల్ల నెమ్మది కలుగుతుంది. మనస్సులోని మాటలను తమ వారికి తెలియజేయడం వల్ల మనస్సు తేలిక పడుతుంది. పరాయివాళ్ళు కూడా మనవారే. అందువల్లే మనం చెప్పే మాటలను వారు శ్రద్ధగా వుంటున్నారు. ఆ ఆలోచనే ఓ రకమైన శాంతిని ప్రసాదిస్తుంది. ఇవన్నీ చిన్నవారైనా, పెద్దవారైనా సంభాషణ ద్వారానే పొందగలరు. ఇతరుల గురించి మన అభిప్రాయాలు వారికి మన సమర్ధన లేక విమర్శ మొదలగునవి సంభాషణల ద్వారానే వ్యక్తీకరించబడతాయి. ఈ కారణాల చేతనే పిల్లలు తమ ఇళ్ళల్లో పెద్దలతో, తోబుట్టువులతో మాట్లాడటానికి సహజంగానే ఉత్సుకత చూపిస్తారు. పాఠశాలలో లేక ఇళ్ళలో కూడా ఇతరులతో మాట్లాడాలనే అవకాశం కోసం పిల్లలు ఎదురుచూస్తుంటారు.*

**- గిజుభాయి**

# 10. నిరంతర సమగ్ర మూల్యాంకనం - ప్రగతి నమోదు

## ప్రగతి నమోదు రిజిష్టర్, క్యుములేటివ్ రికార్డు ఎలిమెంటరీ స్కూల్ సర్టిఫికేట్

నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక మూల్యాంకనాలను నిర్వహించిన తర్వాత సమాధాన పత్రాలను దిద్దడం, గ్రేడులు లెక్కించడం ఎంత ప్రధానమో వాటి వివరాలను నమోదుచేసే రికార్డులు, రిజిష్టర్లు నిర్వహించడం కూడా అంతే ప్రధానమైన అంశం. పిల్లల ప్రగతిని సి.సి.ఇ రిజిష్టరులో నమోదు చేయాలి. అదే విధంగా పిల్లల ప్రగతిని క్యుములేటివ్ రికార్డులో నమోదు చేయాలి. వీటిని నింపడంలో సబ్జెక్టు ఉపాధ్యాయులు తరగతి బాధ్యత వహించే ఉపాధ్యాయునికి లేదా ప్రధానోపాధ్యాయునికి సహకరించాలి.

### పిల్లల ప్రగతి నమోదు రిజిష్టరు (సి.సి.ఇ. రిజిష్టరు)

- ఫార్మాటివ్, సమ్మేటివ్ మూల్యాంకనాలలో పిల్లలు సాధించిన గ్రేడులను ఈ రిజిష్టరులో నమోదు చేయాలి.
- ప్రగతి నమోదు రిజిష్టరులో తరగతి వారీగా, సబ్జక్టు వారీగా పేజీలు కేటాయించాలి.
- నిర్మాణాత్మక మూల్యాంకనంలో పిల్లల భాగస్వామ్యం-ప్రతిస్పందనలు, రాతపనులు, ప్రాజెక్టు పనులు, రాత పరీక్షలో నిర్దేశించిన సూచికల ఆధారంగా పొందిన మార్కులను, గ్రేడులను రాయాలి.
- సంగ్రహణాత్మక మూల్యాంకనంలో విద్యా ప్రమాణాల వారిగా విద్యార్థి పొందిన మార్కులను, గ్రేడులను నమోదు చేయాలి.
- సహ పాఠ్యాంశాలకు సంగ్రహణాత్మక మూల్యాంకనంలో మాత్రమే మార్కులు, గ్రేడు ఇవ్వాలి. వివరణాత్మక సూచిక రాయాలి. వీటికి FA ఉండదు.
- సి.సి.ఇ. రిజిష్టరును పాఠశాల సందర్శన సమయంలో మండల విద్యాధికారి/ ఉప విద్యాధికారితో ధ్రువీకరింపజేసుకోవాలి. "ప్రగతి నమోదు రిజిష్టరు నమూనా"ను పరిశీలించండి.

### సంవత్సరాంత సమగ్ర ప్రగతి నమోదు నివేదిక

విద్యా సంవత్సరం చివర అనగా ఏప్రిల్ మాసంలో తరగతి వారీగా ప్రగతి నివేదికను పర్యవేక్షణాధికారికి (ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు మండల విద్యాధికారికి, ఉన్నత పాఠశాలలు ఉప విద్యాధికారికి) నిర్ధారిత నమూనాలో సమాచార నిమిత్తం అందజేయాలి. దీనిలో తరగతి వారీగా మూల్యాంకనం జరిగిన తరువాత పై తరగతికి వెళ్ళిన విద్యార్థుల, వెళ్ళని విద్యార్థుల వివరాలు, కారణాల సమాచారం ఉండాలి.

### క్యుములేటివ్ రికార్డు, ఎలిమెంటరీ స్కూల్ సర్టిఫికెట్

పాఠశాలలో నిర్వహించే బోధనాభ్యసన ప్రక్రియలు పిల్లల శారీరక, మానసిక, సాంఘిక, ఉద్వేగ, వికాసాలను కలిగించడానికి దోహదపడతాయి. పిల్లలు పాఠశాలలో చేరినప్పటి నుండి వారికి అందించే బోధనాంశాలు, కళలు, సాంస్కృతిక విద్య, ఆరోగ్య వ్యాయామ విద్య, పని కంప్యూటర్ విద్య, విలువల

విద్య–జీవన నైపుణ్యాలు మొదలైన అంశాలన్నింటిలో పిల్లల ప్రగతిని పరిశీలించి నమోదు చేయాలి. దీని కోసం క్యుములేటివ్ రికార్డును నిర్వహించాలి.

ఒక విద్యార్థి పాఠశాలలో చేరినది మొదలు ఎలిమెంటరీ విద్య పూర్తి చేసేంత వరకు తరగతి వారీగా విద్యార్థి ప్రగతిని పాఠ్య, సహపాఠ్య అంశాలన్నింటిలోనూ పరిశీలించి నమోదు చేయాలి. ఒకవేళ విద్యార్థి ఒక పాఠశాల నుండి మరొక పాఠశాలకు వెళితే క్యుములేటివ్ రికార్డును చేరిన పాఠశాలలో అందజేయాలి. 8వ తరగతి పూర్తి చేసిన తరవాత విద్యార్థి ఏ పాఠశాలలో 8వ తరగతి పూర్తి చేశాడో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు క్యుములేటివ్ రికార్డు చివరి పేజీలో ఉన్న ఎలిమెంటరీ స్కూల్ సర్టిఫికెట్‌ను జారీ చేయాలి. దీనిని పాఠశాలల పర్యవేక్షణాధికారి (మండల విద్యాధికారి/ ఉప విద్యాధికారి) ధృవీకరించాలి. కొన్ని పాఠశాలల్లో ఐదో తరగతి వరకే ఉంటుంది. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థి ఆరో తరగతి చదవడానికి ఇతర పాఠశాలకు వెళతాడు. కాబట్టి అలాంటి పిల్లలకు ప్రాథమిక స్థాయి అనగా ఐదో తరగతి పూర్తి చేసినట్లు సర్టిఫికేట్ ఇవ్వాల్సి ఉంటుంది. అంటే పిల్లలు ఆ స్థాయికి సంబంధించిన సబ్జక్టుల వారీగా సామర్థ్యాలను సాధించారని అర్థం. కాబట్టి నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని జాగ్రత్తగా ఆధారాలతో నిర్వహించాల్సి ఉంటుంది.

ఈ క్యుమిలేటివ్ రికార్డు రెండు రకాలు

1. ఒకటి 1 నుండి 5వ తరగతి వరకు ఒక Book let.

2. రెండవది 6 నుండి 10వ తరగతి వరకు ఒక Book let.

దీనిని బడిలోనే భద్రపరచాలి. కాని ప్రతి Summative అప్పుడే తల్లిదండ్రులను పంపించి, సంతకం తీసుకోవాలి. పాఠశాల చివరిగా అనగా 5వ తరగతి, 10వ తరగతి తరువాత వదిలినప్పుడు పిల్లలకు ఇచ్చివేయాలి.

***గమనిక:* కుములేటివ్ రికార్డులో ఇచ్చిన సర్టిఫికెట్‌పై ప్రధానోపాధ్యాయుడు సంతకం చేసి ఇచ్చినా గాని, ప్రత్యేకంగా ధ్రువీకరణ పత్రాన్ని (సర్టిఫికెట్)ను వేరే పాఠశాలలో చేరడానికి విద్యార్థికి విడిగా కూడా ఇవ్వాలి.**

### ప్రాణుల పెంపకం

*పిల్లలకు ప్రాణులను పెంచడమంటే అత్యంత అభిమానంతో చేస్తారు. వారు కుక్క పిల్లలతోను, పిల్ల పిల్లలతోనూ తన్మయత్వంతో ఆడుకోవడం మనం చూస్తాము. ఆ సమయంలో వారి ముఖం ఆనందంతో వెలిగిపోతూ వుంటుంది. సాధారణంగా బాలలకు తమ పెంపుడు కుక్క పిల్లలన్నా, పిల్లి పిల్లలన్నా, చెల్లెలు, తమ్ముళ్ళు అన్నా మహా ప్రీతి. వాటికి వారు తిండి తినిపిస్తారు. నీళ్ళు త్రాగిస్తారు. వాటితో మాట్లాడుకుంటారు, నవ్వుకుంటారు. ఆటలాడుకుంటారు. పెంపుడు ప్రాణులు ఆనందంగా వుంటే ఆనందిస్తారు. ఇబ్బందిపడితే బాధపడతారు. ఆ ప్రాణులతో పిల్లల ప్రపంచమే వేరుగా వుంటుంది. బాలలు వాటితోనే పెరుగుతారు. వాటితోనే ఉండి తమ ప్రేమను వికసింపజేసుకుంటారు. ఇదేగాక ఆ పెంపడు ప్రాణులతో విభిన్న అనుభవాలు కూడా పొందుతూ ఉంటారు. వారు అభివృద్ధి చెందాలంటే పెద్దలమైన మనం ఇలాంటి సజీవ వాతావరణం వారికి అందించాలి.*

**– గిజుభాయి**

# 9. నిరంతర సమగ్ర మూల్యాంకనం – పిల్లల ప్రగతి నమోదు – రిజిష్టరు నమూనా

**తరగతి :** ________________ **విషయం:** ____________

| క్ర. సం. | విద్యార్థి పేరు | M/G | B.L. | నిర్మాణాత్మక మూల్యాంకనం | | | | | | | | | | | | | | | | | | | | సంగ్రహణాత్మక మూల్యాంకనం | | | | | | | | | | | | | | | | | | | | | వార్షిక ఫలితం | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | FA1 | | | | | FA2 | | | | | FA3 | | | | | FA4 | | | | | SA1 | | | | | | | SA2 | | | | | | | SA3 | | | | | | | 4వ FA + 3వ SA ల మొత్తం | |
| | | | | 1 | 2 | 3 | 4 | M | 1 | 2 | 3 | 4 | M | 1 | 2 | 3 | 4 | M | 1 | 2 | 3 | 4 | M | 1 | 2 | 3 | 4 | 5 | 6 | M | 1 | 2 | 3 | 4 | 5 | 6 | M | 1 | 2 | 3 | 4 | 5 | 6 | M | M | G |
| | | M | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | G | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | M | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | G | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | M | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | G | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | M | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | G | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |

***గమనిక:*** ప్రగతి నమోదు రిజిష్టరులో తరగతి వారీగా, సబ్జక్టు వారీగా వివరాలు నమోదు చేయాలి.

**FA** నిర్మాణాత్మక మూల్యాంకనం, **SA** సంగ్రహణాత్మక మూల్యాంకనం

**FA** లో 1. పిల్లల భాగస్వామ్యం – ప్రతిస్పందనలు, 2. పిల్లలు రాసిన అంశాలు, 3. ప్రాజెక్టు పని, 4. లఘు పరీక్ష, **M** పొందిన మొత్తం మార్కులు, **G** గ్రేడు

**SA** లో 1 నుండి 6 వరకు ఉన్న సంఖ్యలు విద్యా ప్రమాణాలను సూచిస్తాయి.

**ప్రారంభ పరీక్ష (BL - Baseline):** దీన్ని 134, 135వ పేజీలలో సూచించిన విధంగా నిర్వహించాలి.

**వార్షిక ఫలితం:** చివరి అనగా 4వ నిర్మాణాత్మక మూల్యాంకనం, 3వ సంగ్రహణాత్మక మూల్యాంకనంలోని మార్కులను కలిపి వార్షిక ఫలితాన్ని నిర్ణయించాలి.

## సంవత్సరాంత సమగ్ర ప్రగతి - నివేదిక

తరగతి: .........................

| క్ర. సం. | విద్యార్థి పేరు | నాల్గవ ఫార్మాటివ్‌లోని మార్కులు | | | | | | మూడవ సమ్మేటివ్‌లోని మార్కులు | | | | | | | | | | వార్షిక ఫలితం | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | T | H | E | M | Sci | SS | T | H | E | M | Sci | SS | HE | AE | WE | VE | మొత్తం మార్కులు | గ్రేడు |
| | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | |

***గమనిక:*** విద్యా సంవత్సరం చివర పై నమూనాలో పిల్లల ప్రగతిపై సమగ్ర నివేదికను రూపొందించి పాఠశాల పర్యవేక్షణాధికారికిసమర్పించాలి.

# పాఠశాల విద్యాశాఖ, ఆం.ప్ర

## క్యుములేటివ్ రికార్డు
## (1 నుండి 5 తరగతులు)

పాఠశాల పేరు : ______________________________

గుర్తింపు సంఖ్య : ______________________________

మాధ్యమం : ______________________________

విద్యార్థి పేరు : ______________________________

తరగతి : ______________________________

అడ్మిషన్ నంబరు : ______________________________

పుట్టిన తేది : ______________________________

తల్లి పేరు : ______________________________

తండ్రి పేరు : ______________________________

సామాజిక వర్గం : ______________________________

చిరునామా : ______________________________

______________________________

మొబైల్ నంబరు : ______________________________

మెయిల్ ఐ.డి. : ______________________________

| పాఠశాల లోగో |
|---|
| |

| పాఠశాల సూక్తి |
|---|
| |

| 1వ తరగతిలో చేరినప్పటి ఫొటో | 5వ తరగతి ప్రారంభంలో ఫొటో |
|---|---|

**(అ) రక్త వర్గం (బ్లడ్ గ్రూప్) వివరాలు :** ______________

**(ఆ) ఎత్తు, బరువు వివరాలు :**

| తరగతి | 1 | 2 | 3 | 4 | 5 |
|---|---|---|---|---|---|
| ఎత్తు | | | | | |
| బరువు | | | | | |

## గ్రేడు వివరాలు

| **శాతం** | **గ్రేడు** | **వివరణాత్మక సూచనలు** |
|---|---|---|
| 91-100 | $A^+$ | అత్యున్నత ప్రతిభను కనబరచారు. కొనసాగించండి. |
| 71-90 | A | చాలా బాగున్నది. అత్యున్నత ప్రతిభను కనబరచడానికి కృషిచేయండి. |
| 51-70 | $B^+$ | బాగుంది. మీరు కొంచెం కృషిచేస్తే ఇంకా పైస్థాయికి చేరగలరు. |
| 41-50 | B | ఫరవాలేదు. మీరు కృషిచేస్తే ఇంకా మంచి ఫలితాలు సాధించగలరు. |
| 0-40 | C | నామమాత్రంగా చేయగలుగుతున్నారు. ఉపాధ్యాయుడు ప్రత్యేక శ్రద్ధపెట్టాలి. |

## విద్యా విషయక సమాచారం

### నిర్మాణాత్మక మూల్యాంకనం (Formative Assessment) – ప్రగతి గ్రేడు

### ........ తరగతి

| క్ర. సం. | విషయం | మూల్యాంకనం | పిల్లల భాగస్వామ్యం/ ప్రతిస్పందనలు | రాత అంశాలు | ప్రాజెక్టు పనులు | లఘు పరీక్ష | గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|
| | తెలుగు | FA1 | | | | | |
| | | FA2 | | | | | |
| | | FA3 | | | | | |
| | | FA4 | | | | | |
| | ఇంగ్లీష్ | FA1 | | | | | |
| | | FA2 | | | | | |
| | | FA3 | | | | | |
| | | FA4 | | | | | |
| | గణితం | FA1 | | | | | |
| | | FA2 | | | | | |
| | | FA3 | | | | | |
| | | FA4 | | | | | |
| | పరిసరాల విజ్ఞానం | FA1 | | | | | |
| | | FA2 | | | | | |
| | | FA3 | | | | | |
| | | FA4 | | | | | |

## ఆరోగ్య సమాచారం

| వైద్య పరీక్ష నిర్వహించిన తేది | ఇచ్చిన సూచనలు, వైద్య వివరాలు | ఎత్తు | బరువు |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |

## సంగ్రహణాత్మక మూల్యాంకనం (Summative Assessment) - ప్రగతి గ్రేడు
## ....... తరగతి

| వ.సం. | విషయం | విద్యా ప్రమాణాలు | SA1 | SA2 | SA3 |
|---|---|---|---|---|---|
| 1. | తెలుగు | వినడం, ఆలోచించి మాట్లాడడం, ప్రశంస | | | |
| | | ధారాళం చదవడం, అర్థం చేసుకోవడం | | | |
| | | రాయడం (స్వీయరచన) | | | |
| | | సృజనాత్మకత | | | |
| | | పదజాలం/ వ్యాకరణాంశాలు | | | |
| | | గ్రేడు | | | |
| 2. | ఇంగ్లీష్ | Listening, Speaking | | | |
| | | Reading comprehension | | | |
| | | Conventions of writing | | | |
| | | Vocabulary | | | |
| | | Grammar | | | |
| | | Creative expression | | | |
| | | Grade | | | |
| 3. | గణితం | భావనల అవగాహన, సమస్యా సాధన | | | |
| | | కారణాలు - నిరూపణలు | | | |
| | | వ్యక్తపరచడం | | | |
| | | సంబంధాలు | | | |
| | | ప్రాతినిధ్యపరచడం, దృశ్యీకరణ | | | |
| | | గ్రేడు | | | |
| 4. | పరిసరాల విజ్ఞానం | విషయావగాహన | | | |
| | | ప్రశ్నించడం, పరికల్పనలు చేయడం ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు | | | |
| | | సమాచార నైపుణ్యాలు, ప్రాజెక్టు పనులు | | | |
| | | బొమ్మలు, పటాలు గీయడం ద్వారా భావ ప్రసారం | | | |
| | | ప్రశంస, విలువలు, జీవవైవిధ్యం పట్ల స్పృహ | | | |
| | | గ్రేడు | | | |

## సంగ్రహణాత్మక మూల్యాంకనం (Summative Assessment) - ప్రగతి గ్రేడు ....... తరగతి

| వ.సం. | విషయం | విద్యా ప్రమాణాలు | SA1 | SA2 | SA3 |
|---|---|---|---|---|---|
| 5. | ఆరోగ్య, వ్యాయామ విద్య | ఆటలలో పాల్గొనడం, క్రీడాస్ఫూర్తి | | | |
| | | యోగా, మెడిటేషన్, స్కౌట్స్, గైడ్స్, ఎన్.సి.సి. | | | |
| | | వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత - ఆరోగ్య అలవాట్లు | | | |
| | | కుటుంబ సంబంధాలు, భద్రత - ప్రథమ చికిత్స | | | |
| | | ఆరోగ్యం, పోషకాహారం, మంచి ఆహార అలవాట్లు | | | |
| | | గ్రేడు/ వివరణాత్మక సూచనలు | | | |
| 6. | సాంస్కృతిక విద్య, కళలు | బొమ్మలు గీయడం, నమూనాలు చేయడం రంగులు వేయడం, అలంకరణలు చేయడం | | | |
| | | ఒరిగామి, టాన్‌గ్రామి, కుట్లు, అల్లికలు | | | |
| | | నాటికలు, ఏకాంకికలలో అభినయించడం, కొరియోగ్రఫీ | | | |
| | | పాటలు పాడడం, వాద్య పరికరాల వినియోగం | | | |
| | | నృత్యం, స్థానిక కళారూపాలు ప్రదర్శించడం | | | |
| | | గ్రేడు/ వివరణాత్మక సూచనలు | | | |
| 7. | పని, కంప్యూటర్ విద్య | పనిముట్ల వినియోగం, వస్తువుల తయారీ | | | |
| | | కార్యక్రమాల్లో పాల్గొనడం, బాధ్యతలు నిర్వర్తించడం, అంతర్ కర్రికులం కార్యక్రమాలు | | | |
| | | కంప్యూటర్ ఆధారంగా నేర్చుకోవడం | | | |
| | | కంప్యూటర్‌ను వినియోగించడం | | | |
| | | సామాజిక కార్యక్రమాలు - శ్రమదానం | | | |
| | | గ్రేడు/ వివరణాత్మక సూచనలు | | | |
| 8. | విలువల విద్య జీవన నైపుణ్యాలు | మంచి చెడు విచక్షణా జ్ఞానం, సత్ప్రవర్తన | | | |
| | | రాజ్యాంగ విలువలు పాటించడం | | | |
| | | సహనం, దయ, తదానుభూతి, వ్యక్తిగత విలువలు | | | |
| | | జీవన నైపుణ్యాలు - భావ ప్రసార, సామాజిక, ఉద్వేగ నైపుణ్యాలు, ఆలోచనా నైపుణ్యాలు | | | |
| | | ఉపాధ్యాయులు, సహాధ్యాయులు, సమాజం, పాఠశాల, ప్రభుత్వ ఆస్తుల పట్ల సరైన వైఖరులు కలిగి ఉండడం | | | |
| | | గ్రేడు/ వివరణాత్మక సూచనలు | | | |

## హాజరు సమాచారం

| మాసం | జూన్ | జులై | ఆగస్టు | సెప్టె | అక్టో | నవం | డిసెం | జన | ఫిబ్ర | మార్చి | ఏప్రిల్ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| పని దినాలు | | | | | | | | | | | |
| హాజరైన దినాలు | | | | | | | | | | | |
| శాతం | | | | | | | | | | | |
| తరగతి ఉపాధ్యాయుని సంతకం | | | | | | | | | | | |
| ప్రధానోపాధ్యాయుని సంతకం | | | | | | | | | | | |
| తల్లి/ తండ్రి సంతకం | | | | | | | | | | | |

## వార్షిక ఫలితం

| క్ర. సం. | విషయం | నాల్గవ నిర్మాణాత్మక మూల్యాంకనంలోని గ్రేడు | మూడవ సంగ్రహణాత్మక మూల్యాంకనంలోని గ్రేడు | వార్షిక ఫలితం |
|---|---|---|---|---|
| 1 | T | | | |
| 2 | M | | | |
| 3 | EVS | | | |
| 4 | E | | | |
| 5 | HE | | | |
| 6 | AE | | | |
| 7 | WE | | | |
| 8 | VE | | | |
| 9 | సంవత్సరాంత గ్రేడు | | | |

## వివరణాత్మక సూచికలు

| **మూల్యాంకనం** | **వివరణాత్మక సూచికలు** |
|---|---|
| సంగ్రహణాత్మక 1 | |
| సంగ్రహణాత్మక 2 | |
| సంగ్రహణాత్మక 3 | |

## విద్యార్థి చదివిన పాఠశాలల సమాచారం

| వ.సం. | పాఠశాల పేరు | చేరిన తరగతి | చేరిన తేది | విడిచిన తేది | విడిచిన తరగతి | అడ్మిషన్ నెం. | ఇతర వివరాలు | ప్రధానోపాధ్యాయుని సంతకం |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | |

# ప్రైమరీ స్కూల్ సర్టిఫికెట్

**ప్రాథమిక పాఠశాల**

**విద్యా ధ్రువీకరణ పత్రం**

శ్రీ / కుమారి ..........................................................................................

తల్లి / తండ్రి ........................................ పాఠశాల ..................... గ్రామం ......................

మండలం ................... జిల్లాలో ప్రాథమిక విద్యను ................... విద్యా సంవత్సరంలో పూర్తి చేసినారు. 5వ తరగతి వరకు నిర్ధారించిన విద్యా ప్రమాణాలను సాధించినారని ధ్రువీకరించడమైనది.

తేది :

స్థలం :

ప్రధానోపాధ్యాయుడు
సంతకం

# పాఠశాల విద్యాశాఖ, ఆం.ప్ర

## క్యుములేటివ్ రికార్డు
## (6 నుండి 10 తరగతులు)

పాఠశాల పేరు : ______________________

గుర్తింపు సంఖ్య : ______________________

మాధ్యమం : ______________________

విద్యార్థి పేరు : ______________________

తరగతి : ______________________

అడ్మిషన్ నంబరు : ______________________

పుట్టిన తేది : ______________________

తల్లి పేరు : ______________________

తండ్రి పేరు : ______________________

సామాజిక వర్గం : ______________________

చిరునామా : ______________________

______________________

మొబైల్ నంబరు : ______________________

మెయిల్ ఐ.డి. : ______________________

| పాఠశాల లోగో | 6వ తరగతిలో చేరినప్పటి ఫొటో | 10వ తరగతి ప్రారంభంలో ఫొటో | పాఠశాల సూక్తి |
|---|---|---|---|
| | | | |

(అ) రక్త వర్గం (బ్లడ్ గ్రూప్) వివరాలు : ______________

(ఆ) ఎత్తు, బరువు వివరాలు :

| తరగతి | 6 | 7 | 8 | 9 | 10 |
|---|---|---|---|---|---|
| ఎత్తు | | | | | |
| బరువు | | | | | |

## విద్యా విషయక సమాచారం

### నిర్మాణాత్మక మూల్యాంకనం (Formative Assessment) – ప్రగతి గ్రేడు

........ తరగతి

| క్ర. సం. | విషయం | మూల్యాంకనం | పిల్లల భాగస్వామ్యం/ ప్రతిస్పందనలు | రాత అంశాలు | ప్రాజెక్టు పనులు | లఘు పరీక్ష | గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|
| | తెలుగు | FA1 | | | | | |
| | | FA2 | | | | | |
| | | FA3 | | | | | |
| | | FA4 | | | | | |
| | హిందీ | FA1 | | | | | |
| | | FA2 | | | | | |
| | | FA3 | | | | | |
| | | FA4 | | | | | |
| | ఇంగ్లీష్ | FA1 | | | | | |
| | | FA2 | | | | | |
| | | FA3 | | | | | |
| | | FA4 | | | | | |
| | గణితం | FA1 | | | | | |
| | | FA2 | | | | | |
| | | FA3 | | | | | |
| | | FA4 | | | | | |
| | విజ్ఞాన శాస్త్రం | FA1 | | | | | |
| | | FA2 | | | | | |
| | | FA3 | | | | | |
| | | FA4 | | | | | |
| | సాంఘిక శాస్త్రం | FA1 | | | | | |
| | | FA2 | | | | | |
| | | FA3 | | | | | |
| | | FA4 | | | | | |

## సంగ్రహణాత్మక మూల్యాంకనం (Summative Assessment) - ప్రగతి గ్రేడు
## ........ తరగతి

| వ.సం. | విషయం | విద్యా ప్రమాణాలు | SA1 | SA2 | SA3 |
|---|---|---|---|---|---|
| 1. | తెలుగు | వినడం, ఆలోచించి మాట్లాడడం, ప్రశంస | | | |
| | | చదవడం, అర్థం చేసుకొని చెప్పడం | | | |
| | | సొంతంగా రాయడం | | | |
| | | సృజనాత్మక వ్యక్తీకరణ | | | |
| | | పదజాలం, భాషాంశాలు | | | |
| | | గ్రేడు | | | |
| 2. | హిందీ | సున్‌నా, బోల్‌నా | | | |
| | | అర్థగ్రహణ్ కే సాత్ పడ్‌నా | | | |
| | | స్వియరచన్ | | | |
| | | సృజనాత్మక్ అభివ్యక్తీకరణ | | | |
| | | ప్రశంస | | | |
| | | వ్యాకరణ్, శబ్ద్‌భండార్ | | | |
| | | గ్రేడు | | | |
| 3. | ఇంగ్లీష్ | Listening, Speaking | | | |
| | | Reading comprehension | | | |
| | | Conventions of writing | | | |
| | | Vocabulary | | | |
| | | Grammar | | | |
| | | Creative expression | | | |
| | | Grade | | | |

## సంగ్రహణాత్మక మూల్యాంకనం (Summative Assessment) – ప్రగతి గ్రేడు

**........ తరగతి**

| వ.సం. | విషయం | విద్యా ప్రమాణాలు | SA1 | SA2 | SA3 |
|---|---|---|---|---|---|
| 4. | గణితం | భావనల అవగాహన, సమస్యా సాధన | | | |
| | | కారణాలు – నిరూపణలు | | | |
| | | వ్యక్తపరచడం | | | |
| | | సంబంధాలు | | | |
| | | ప్రాతినిధ్యపరచడం, దృశ్యీకరణ | | | |
| | | గ్రేడు | | | |
| 5. | సామాన్య శాస్త్రం | విషయావగాహన | | | |
| | | ప్రశ్నించడం, పరికల్పనలు చేయడం | | | |
| | | ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు | | | |
| | | సమాచార నైపుణ్యాలు, ప్రాజెక్టు పనులు | | | |
| | | బొమ్మలు గీయడం, నమూనాలు చేయడం ద్వారా భావ ప్రసారం | | | |
| | | ప్రశంస, విలువలు, జీవవైవిధ్యం పట్ల స్పృహ, నిజజీవిత వినియోగం | | | |
| | | గ్రేడు | | | |
| 6. | సాంఘిక శాస్త్రం | విషయావగాహన | | | |
| | | చదివి అర్థంచేసుకోవడం వ్యాఖ్యానించడం | | | |
| | | సమాచార నైపుణ్యాలు | | | |
| | | సమకాలీన, సామాజిక అంశాలపై ప్రతిస్పందన | | | |
| | | పట నైపుణ్యాలు | | | |
| | | ప్రశంస, విలువలు | | | |
| | | గ్రేడు | | | |

## సంగ్రహణాత్మక మూల్యాంకనం (Summative Assessment) – ప్రగతి గ్రేడు

........ తరగతి

| వ.సం. | విషయం | విద్యా ప్రమాణాలు | SA1 | SA2 | SA3 |
|---|---|---|---|---|---|
| 7. | ఆరోగ్య, వ్యాయామ విద్య | ఆటలలో పాల్గొనడం, క్రీడాస్ఫూర్తి | | | |
| | | యోగా, మెడిటేషన్, స్కౌట్స్, గైడ్స్, ఎన్.సి.సి. | | | |
| | | వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత – ఆరోగ్య అలవాట్లు | | | |
| | | భద్రత – ప్రథమ చికిత్స | | | |
| | | ఆరోగ్యం, పోషకాహారం, మంచి ఆరోగ్య అలవాట్లు | | | |
| | | గ్రేడు/ వివరణాత్మక సూచనలు | | | |
| 8. | సాంస్కృతిక విద్య, కళలు | బొమ్మలు గీయడం, నమూనాలు చేయడం రంగులు వేయడం, అలంకరణలు చేయడం | | | |
| | | ఒరిగామి, టాన్‌గ్రామి, కుట్లు, అల్లికలు | | | |
| | | నాటికలు, ఏకాంకికలలో అభినయించడం, కొరియోగ్రఫీ | | | |
| | | పాటలు పాడడం, వాద్య పరికరాల వినియోగం | | | |
| | | నృత్యం, స్థానిక కళారూపాలు ప్రదర్శించడం | | | |
| | | గ్రేడు/ వివరణాత్మక సూచనలు | | | |
| 9. | పని, కంప్యూటర్ విద్య | పనిముట్ల వినియోగం, వస్తువుల తయారీ | | | |
| | | కార్యక్రమాల్లో పాల్గొనడం, బాధ్యతలు నిర్వర్తించడం, అంతర్ కర్రికులం కార్యక్రమాలు | | | |
| | | కంప్యూటర్ ఆధారంగా నేర్చుకోవడం | | | |
| | | కంప్యూటర్‌ను వినియోగించడం | | | |
| | | సామాజిక కార్యక్రమాలు – శ్రమదానం | | | |
| | | గ్రేడు/ వివరణాత్మక సూచనలు | | | |
| 10. | విలువల విద్య జీవన నైపుణ్యాలు | మంచి చెడు విచక్షణా జ్ఞానం, సత్ప్రవర్తన | | | |
| | | రాజ్యాంగ విలువలు పాటించడం | | | |
| | | సహనం, దయ, తదానుభూతి, వ్యక్తిగత విలువలు | | | |
| | | జీవన నైపుణ్యాలు – భావ ప్రసార, సామాజిక, ఉద్వేగ నైపుణ్యాలు, ఆలోచనా నైపుణ్యాలు | | | |
| | | ఉపాధ్యాయులు, సహాధ్యాయులు, సమాజం, పాఠశాల, ప్రభుత్వ ఆస్తుల పట్ల సరైన వైఖరులు కలిగి ఉండడం | | | |
| | | గ్రేడు/ వివరణాత్మక సూచనలు | | | |

## ఆరోగ్య సమాచారం

| వైద్య పరీక్ష నిర్వహించిన తేది | ఇచ్చిన సూచనలు, వైద్య వివరాలు | ఎత్తు | బరువు |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |

## వివరణాత్మక సూచికలు

| మూల్యాంకనం | వివరణాత్మక సూచికలు |
|---|---|
| సంగ్రహణాత్మక 1 | |
| సంగ్రహణాత్మక 2 | |
| సంగ్రహణాత్మక 3 | |

## గ్రేడు వివరాలు

| శాతం | గ్రేడు | వివరణాత్మక సూచనలు |
|---|---|---|
| 91-100 | $A^{+}$ | అత్యున్నత ప్రతిభను కనబరచారు. కొనసాగించండి. |
| 71-90 | A | చాలా బాగున్నది. అత్యున్నత ప్రతిభను కనబరచడానికి కృషిచేయండి. |
| 51-70 | $B^{+}$ | బాగుంది. మీరు కొంచెం కృషిచేస్తే ఇంకా పైస్థాయికి చేరగలరు. |
| 41-50 | B | ఫరవాలేదు. మీరు కృషిచేస్తే ఇంకా మంచి ఫలితాలు సాధించగలరు. |
| 0-40 | C | నామమాత్రంగా చేయగలుగుతున్నారు. ఉపాధ్యాయుడు ప్రత్యేక శ్రద్ధపెట్టాలి. |

## హాజరు సమాచారం

| మాసం | జూన్ | జులై | ఆగస్టు | సెప్టె | అక్టో | నవం | డిసెం | జన | ఫిబ్ర | మార్చి | ఏప్రిల్ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| పని దినాలు | | | | | | | | | | | |
| హాజరైన దినాలు | | | | | | | | | | | |
| శాతం | | | | | | | | | | | |
| తరగతి ఉపాధ్యాయుని సంతకం | | | | | | | | | | | |
| ప్రధానోపాధ్యాయుని సంతకం | | | | | | | | | | | |
| తల్లి/ తండ్రి సంతకం | | | | | | | | | | | |

***సూచన:*** విద్యా విషయక సమాచారం, వివరణాత్మక సూచికలు, ఆరోగ్య సమాచారం హాజరు సమాచార పట్టికలకు 6 నుండి 10 తరగతులకు తరగతి వారీగా క్యుములేటివ్ రికార్డులో పేజీలు కేటాయించాలి.

## వార్షిక ఫలితం

| క్ర. సం. | విషయం | నాల్గవ నిర్మాణాత్మక మూల్యాంకనంలోని గ్రేడు | మూడవ సంగ్రహణాత్మక మూల్యాంకనంలోని గ్రేడు | వార్షిక ఫలితం |
|---|---|---|---|---|
| 1 | T | | | |
| 2 | H | | | |
| 3 | E | | | |
| 4 | M | | | |
| 5 | NS | | | |
| 6 | PS | | | |
| 7 | SS | | | |
| 8 | HE | | | |
| 9 | AE | | | |
| 10 | WE | | | |
| 11 | VE | | | |
| | సంవత్సరాంత గ్రేడు | | | |

## విద్యార్థి చదివిన పాఠశాలల సమాచారం

| వ.సం. | పాఠశాల పేరు | చేరిన తరగతి | చేరిన తేది | విడిచిన తేది | విడిచిన తరగతి | అడ్మిషన్ నెం. | ఇతర వివరాలు | ప్రధానోపాధ్యాయుని సంతకం |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | |

## ఎలిమెంటరీ స్కూల్ సర్టిఫికెట్

**మాధ్యమిక పాఠశాల**

**విద్యా ధ్రువీకరణ పత్రం**

శ్రీ / కుమారి ..............................................................................

తల్లి / తండ్రి ........................................ పాఠశాల ....................

గ్రామం............ మండలం .................. జిల్లాలో ఎలిమెంటరీ విద్యను .................. విద్యా సంవత్సరంలో పూర్తి చేసినారు. 8వ తరగతి వరకు నిర్ధారించిన విద్యా ప్రమాణాలను సాధించినారని ధ్రువీకరించడమైనది.

తేది :

స్థలం :

*ప్రధానోపాధ్యాయుడు*
*సంతకం*